ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

## *º$«§æþÐéÆæÿ…,  Ðèþ*Ça 28, 2001*

వాల్యూం -- **V** సంబరు -- **3**

శకసంవత్సరము – **1923,** చైత్రం –7

***WEDNESDAY, THE 28TH MARCH, 2001***

VOL-- V No. 3
7 - CHAITRA , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( నాల్గవ సమావేశము : ఇరవై ఏడవరోజు )**

**బుధవారము, మార్చి 28, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా కార్యక్రమము
7. సభా సమక్షంలో ఉంచిన పత్రము
8. 2001–2002 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . L -- పరిశ్రమలు

అభ్యర్థన నెం . LVI -- ప్రభుత్వ రంగ సంస్థలు

అభ్యర్థన నెం . XXIX -- ఆర్మిక ఉపాధికల్పన

9. సభా కార్యక్రమము

10. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

నీరు–మీరు కార్యక్రమము గురించి

11. సభా కార్యక్రమము

12. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో ఎఫ్.సి.ఐ. చే దాన్యం కొనుగోలు గురించి

13. ప్రభుత్వ బిల్లులు

1. 2001, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రెండవ సవరణ బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 23/2001)

2. 2001, ఆంధ్రప్రదేశ్ వ్యవస్థీకృత నేర నియంత్రణ బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 22/2001)

-------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ నోముల నరసింహయ్య (నక్రేకల్ ): నల్గొండ జిల్లా కరువుతో అల్లాడుతున్న జిల్లా. మాధవరెడ్డి కెనాల్ పూర్తికాలేదు. మార్చి నాటికల్లా పూర్తిచేస్తామని చెప్పారు, కాని పూర్తిచేయలేదు. మేము జిల్లాలో ముఖం చూపించే పరిస్థితి లేదు. ఇప్పుడు చర్చించకుంటే ఈ సమస్య పరిష్కారం కాదు. దయచేసి దీనిని ఇప్పుడు చర్చించాలి.

శ్రీ పి. లక్ష్మయ్య (జనగాం) : దయచేసి ఈ విషయంలో సంబంధిత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు హామీని ఇవ్వాలి.

శ్రీ నోముల నరసింహయ్య: అది పూర్తికాకపోతే ప్రాణత్యాగం చేస్తామని ఎమ్.పి.గారు అన్నారు. కాని అది పూర్తికాలేదు. అందువలన దయచేసి తమరు చర్చకు అనుమతించండి. ఎస్.ఎల్.బి.సి. తీసివేసి మాధవరెడ్డిగారి పేరు పెట్టినందుకైనా దీనిని పూర్తిచేయాలి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడ్) : నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు పెద్దయెత్తున నష్టం జరుగుతోంది. ఈ జిల్లాలు drought prone areas. వీటికి చాలా ద్రోహం జరుగుతోంది.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, కీర్తిశేషులు మాధవరెడ్డిగారి పేరు దీనికి పెట్టారు, చాలా సంతోషం. ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే ఈ కెనాల్‌ను పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలి.

శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ) : చనిపోయినవారిని కూడా మోసం చేస్తున్నారు

శ్రీ నోముల నరసింహయ్య: చర్చకు అనుమతించండి, డిస్‌ఎలౌ చేయకండి.

MADAM SPEAKER: First Adjournment Motion given notice of by Sri K. Jana Reddy, Sri U. Purushotham Reddy, Sri P. Govardhan Reddy, Sri D. Raghya Naik, Sri R. Srinivas, Sri K. Venkat Reddy, Sri D. Gopal, Sri N. Uttam Kumar Reddy, Sri K. R. Suresh Reddy, Dr. G. Chinna Reddy, Sri D.S. Redya Naik regarding failure on the part of the Government to release water through SLBC and shortage of funds to complete the same and particularly lift irrigation scheme in Nalgonda district - has been disallowed.

Second Adjourment Motion given notice of by Sri Nomula Narsimhaiah and Sri S. Rajaiah regarding failure in completion of Madhava Reddy canal i.e. SLBC by March 2001 due to non-release of funds thereby neglecting this area which is under drought - has been disallowed.

Third Adjourment Motion given notice of by Sri Asaduddin Owaisi and Sri Syed Sajjad regarding kidnapping of 16 years old girl from Jubillee Hills in broad day light raising question about law and order in the state - has been disallowed.

You all please come in another form, I will definitely allow you.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, కరువుతో అల్లాడుతున్న జిల్లా ఇది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: మాకు అన్యాయం జరుగుతోంది. హామీలు ఇస్తున్నారుగాని డబ్బులు ఇవ్వటంలేదు. మాకు న్యాయం చేయటంలేదు.

MADAM SPEAKER: You come in another form, then I will allow you to discuss. రేపు ఇవ్వండి.

శ్రీ నోముల నరసింహయ్య: తరువాత డిస్కస్ చేయటానికి టైమ్ లేదు. కనీసం గంట సేపు డిస్కషన్ పెట్టండి. దయచేసి ఎలౌ చేయండి. ప్రభుత్వం చెప్పిన మాటలు తప్పుతోంది. మాట తప్పటం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారింది.

MADAM SPEAKER: You come in another form either it is under rule 74 or 304, I do not have any objection. మీరు వేరే ఫామ్‌లో రండి, ఎలౌ చేస్తాను.

శ్రీ కె. జానారెడ్డి (చలకుర్తి) : ఈ సెషన్ లోపలే సమయం ఇస్తారా? 15 రోజుల క్రితమే 304 క్రింద ఇచ్చాము, అయినప్పటికీ డిస్కషన్‌కు రాలేదు.

మేడమ్ స్పీకర్: రేపు ఉన్నది, మీరు రూల్ 74 క్రిందగాని, 304 క్రిందగాని ఇవ్వండి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: ఇచ్చినా ఈ సెషన్‌లోపల డిస్కషన్‌కు ఎట్లా వస్తుంది మేడమ్?

శ్రీ కె. జానారెడ్డి: ఈ సెషన్‌లోపల షార్ట్ డిస్కషన్ క్రింద ఎలౌ చేయండి.

మేడమ్ స్పీకర్: షార్ట్ డిస్కషన్‌కు టైమ్ లేదు. మీకు ఉండేది రేపు ఒక్క రోజు మాత్రమే.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: ఇది చాలా ఇంపార్టెంట్ సమస్య. ప్రభుత్వం నల్గొండ జిల్లాకు ద్రోహం చేస్తోంది.

శ్రీ నోముల నరసింహయ్య: డిస్కషన్‌కు అరగంట టైమ్ ఇవ్వాలని తమరిని, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడు: రేపు ఇరిగేషన్ డిమాండ్స్ వస్తున్నాయి. ఇరిగేషన్ డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు. మీరందరూ ఇప్పుడే దీనిపై డిస్కస్ చేయాలని పట్టుపట్టటం మంచిది కాదు. నిన్న రాజశేఖరరెడ్డిగారితో మాట్లాడాము. ఇరిగేషన్ డిమాండ్‌పై మాట్లాడినట్లయితే మంత్రిగారు మీకు సమాధానం చెబుతారు. ఇప్పుడు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి ఇప్పుడే దీనిపై చర్చించాలనడం కరెక్ట్ కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) : మంత్రిగారు ఇరిగేషన్ డిమాండ్స్ రేపు వస్తాయని చెబుతున్నారు. డిమాండ్స్ వస్తాయన్న నమ్మకంలేదు. వచ్చినా సరైన సమాధానం వస్తుందన్న నమ్మకం అసలు లేదు. ఇరిగేషన్ డిమాండ్స్ రాకపోయినా కనీసం రేపైనా అరగంట చర్చకు అనుమతించండి.

MADAM SPEAKER: I will discuss with all the Floor Leaders after Zero Hour.

ఉ.8-40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాజమండ్రిలో భూగర్భ మురుగు నీటి పారుదల పథకం

ప్రశ్న నెం .221(2784-జి)

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజమండ్రి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ స్కీంను చేపట్టేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఆ) పై పథకాన్ని పాక్షికంగా రెండవ జోన్‌లో 10వ ఆర్థిక సంఘం నిధులతో అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం ఏ దశలో ఉంది?

ఇ) పై ప్రాజెక్టును ఎంత కాలంలో చేపట్టడమవుతుంది?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్. ఎండి. ఫరూక్) :**

అ) ప్రశ్నకు సమాధానం అవునండీ.

ఆ) ప్రశ్నకు సమాధానం– రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్ రుణం కోసం దరఖాస్తును హడ్కోకు పంపవలసి ఉంది.

ఇ) ప్రశ్నకు సమాధానం – నిధుల లభ్యతను బట్టి ఈ పథకాన్ని రెండు సంవత్సరాల లోపున పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, అత్యంత పురాతనమైనటువంటి రాజమండ్రి పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. ఉభయ గోదావరి జిల్లాలకు కేంద్రంగా ఉన్న ఈ పట్టణానికి రోజూ లక్షలాది మంది వ్యాపార పనుల నిమిత్తం గాని, ఇతరత్రా గాని వస్తుంటారు. ఈ పట్టణంలో మొత్తం మురుగునీరంతా రోడ్ల మీద ప్రవహిస్తున్న విషయం మంత్రి గారి దృష్టికి వచ్చిందా? దీని కోసం ఒక సమగ్రమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపుదిద్దుకున్న మాటయధార్థమేనా?

గతంలో G.O.Ms.No.667, dated 27.11.1999 ద్వారా రు.4.15కోట్లకు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇచ్చిన మాట యధార్థమేనా?ఆర్.ఎస్.నెం .1/2000-2001 లో 28-9-2000 నాడు టెక్నికల్ శాంక్షన్ ఇచ్చినప్పటికీ సంవత్సరం పాటు కాలయాపన చేయడానికి కారణమేమిటి? కేవలం ఈ క్వశ్చన్ అడ్మిట్ అయిన తరువాతనే కౌన్సిల్ రిజల్యూషన్ కోసం లెటర్ పెట్టడం జరిగింది. పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంటులో ఈ విధమైన కాలయాపన జరుగుతూ పట్టణ ప్రాంతాలన్నీ సర్వనాశనమౌతున్న విషయం తమ దృష్టికి వచ్చిందా లేదా? ఈవిధంగా కాలయాపన జరుగుతున్నందువల్ల పట్టణ ప్రాంతాల్లో అమలు జరుగుతున్నIDSMD నీరుగారిపోతున్న విషయం కూడా తమ దృష్టికి వచ్చిందా? ఈ విధంగా ఆలస్యం కాకుండా తక్షణమేఈ ప్రాజెక్టును చేపట్టవలసిన అవసరముందని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే మాకు నిధులున్నాయి. మీరు హడ్కో ద్వారా చేపట్టడానికి శాంక్షన్ ఇస్తే దానిని క్లియర్ చేయానికి సిద్ధంగా ఉన్నారు ఆదాయాన్ని కూడా 13 కోట్ల నుండి 20 కోట్ల రూపాయల వరకు పెంచుకోవడం జరిగింది. కాబట్టి ఇక ఏమాత్రం కాలయాపన లేకుండా శాంక్షన్ చేయవలసిన అవసరముంది. ఎందుకంటే ఇది జోన్-టు పరిధిలో ఉంది, అక్కడ చాలా పేయింగ్ కెపాసిటీ కూడా ఉంది. కనెక్షన్స్ తీసుకుంటే డబ్బును పే చేయడానికి, దానిని రీయింబర్స్ చేయడానికి వీలవుతుంది. కాబట్టి ఎప్పటిలోగా చేపడతారో చెప్పమని స్పష్టంగా కోరుతున్నాను. ఇప్పటికే చాలా అధ్వాన్న పరిస్థితుల్లో అక్కడ రోడ్లున్నాయి.పైగా రెండు సంవత్సరాల్లో పుష్కరాలు కూడా రాబోతున్నాయి. అప్పుడు లక్షలాది యాత్రికులు అక్కడికి వచ్చే అవకాశముంది కాబట్టి దానిని అత్యవసర ప్రాజెక్టుగా చేపట్టాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఎండి. ఫరూక్ః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు చెప్పిన విషయం వాస్తవం. ఇప్పటికే కొంత జాప్యం జరిగింది. దానవాయిపేట, ప్రకాష్ నగర్‌లకు రు.4.15 కోట్ల ఎస్టిమేట్స్‌తో ఇంకా కౌన్సిల్ రిజల్యూషన్ పంపవలసిన అవసరముంది. ఆ రిజల్యూషన్ వచ్చిన తక్షణమే ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, ఈ భూగర్భ డ్రైనేజి మధ్యరోడ్ల మీద సైడ్ కెనాల్స్ సెట్టడం వల్ల రోడ్డు కు ఇరుప్రక్కలా అటు మూడు, నాలుగు ఫీట్లు ఇటు మూడు,నాలుగు ఫీట్ల చొప్పున రోడ్డు పోవడమే కాకుండా భూగర్భ డ్రైనేజీ మధ్యలో సైడ్ కెనాల్స్ కంటే చౌకగా నిర్మాణం చేయవచ్చనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అటువంటప్పుడు ఈ సైడ్ కెనాల్స్ కాకుండా భూగర్భ డ్రైనేజి, అండర్‌గ్రౌండ్ పైప్ డ్రైనేజి వేయడానికి ప్రభుత్వం ఇబ్బంది పడడమెందుకు? మన పక్కనున్న తమిళనాడు వంటి రాష్ట్రాలలో 50 వేల జనాభా ఉన్న గ్రామాలలో కూడా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వేస్తున్నారు. మన దగ్గరకూడా ఆ రకంగా ప్రతి
మునిసిపాలిటీలోనూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టంను అమలు పరుస్తారా?

పదవ ఆర్థిక సంఘం యొక్క నిధులు రాకపోవడంతో అనేక పట్టణాలకు ఈ దుర్గంధం బాధ తప్పడం లేదు కాబట్టి ఈ డబ్బులు రిలీజ్ చేసి కేవలం అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు మాత్రమే చేపట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? దానివల్ల శానిటేషన్ ఎక్స్‌పెండిచర్ కూడా తగ్గిపోతుంది కదా. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, ఈ పదవ ఆర్థిక సంఘం యొక్క నిధులు ఏ మేరకువచ్చాయి? ఇప్పటివరకు ఏ ఒక్క మునిసిపాలిటీకైనా ఈ నిధులను ఇచ్చారా?దాదాపు 25 కోట్ల రూపాయలు గత బడ్జెట్‌లో పదవ ఆర్థిక సంఘం ద్వారా వచ్చినట్లు చూపించడం జరిగింది. కాని ఈ రోజు వరకు ఏ ఒక్క మునిసిపాలిటీకి ఇవ్వలేదు. నెల్లూరు మునిసిపాలిటీలో దాదాపు నాలుగు నెలల నుండి జీతాలు లేవు. గూడూరు మునిసిపాలిటీలో ఆరు నెలలు, కావలి మునిసిపాలిటీలో నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించడం లేదు. కాబట్టి ఈ పదవ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన నిధులు 1996 నుండి 2000 సంవత్సరం వరకు రు.18-49 కోట్లు ప్రతి సంవత్సరం వస్తున్నాయికాని ఈ డబ్బును ఇంతవరకు మునిసిపాలిటీలకు అలాట్ చేయలేదు. ఈ నిధులను త్రాగునీటి కొరకు మాత్రమే వాడు కోవాలా లేకడ్రైనేజి పనులకు కూడా వినియోగించుకొనవచ్చా?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్: మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న రాజమండ్రి మునిసిపాలిటీకి సంబంధించినది. కాని గౌ.సభ్యులు పదవ ఆర్థిక సంఘం నిధుల గురించి అడుగుతున్నారు. దానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం నా వద్ద లేదు. కాబట్టి వాటికి సంబంధించిన ప్రశ్నలను సెపరేట్‌గా అడిగినట్లయితే జవాబు చెప్పడానికి వీలుంటుందని గౌ.సభ్యులకు మనవిచేస్తున్నాను.
గౌ.సభ్యులు ఇంద్రసేనా రెడ్డి గారు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి గురించి అడగడం జరిగింది. అండర్‌గ్రౌండ్ డ్రైనీజి సిస్టం కావాలంటే మునిసిపాలిటీలకు తగిన ఆర్థిక స్తోమత ఉండాలి. అంతేకాకుండా బెనిఫిషరీస్ ముందుకు రావాలి.బెనిఫిషరీస్ ముందుకు రావాలంటే డిపాజిట్స్ కట్టాలి. సివరేజి ట్యాక్స్ ప్రతి నెలా కట్టవలసి వుంటుంది. అందువల్ల చాలా వరకు మునిసిపాలిటీలు ముందుకు రావడం లేదు. స్తోమత గలిగిన మునిసిపాలిటీలు ముందుకొస్తే వారికి హడ్కో ద్వారా లోన్ ఇప్పించడం జరుగుతుంది. హడ్కో 70 పర్సెంట్, మునిసిపాలిటీ 30 పర్సెంట్ చొప్పున కాంట్రిబ్యూషన్ చేసుకోవలసివుంటుంది. ప్రక్క రాష్ట్రాల గురించి ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. ఆ విషయం నా దృష్టికి రాలేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు నా ప్రశ్న సరిగా వినలేదు. నేను చెప్పేది ఏమంటే మనం సైడ్ డ్రైన్స్ కడుతున్నాము. సైడ్ డ్రైన్స్ కంటే అండర్‌గ్రౌండ్ పైప్ డ్రైనేజికి వెళ్లడం వల్ల చౌకగా అవుతుందన్న విషయం తెలుసా? అసలు ఈ సైడ్ డ్రైన్స్ కాస్ట్లీ అవుతుందా లేదా? నా ప్రశ్న అర్థం చేసుకొని జవాబు చెప్పమనండి. సైడ్ డ్రైన్స్ కంటే కూడా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి చౌకగా అవుతుంది. ఈ విషయం ఆలోచించండి. మీరు వస్తే నేను ప్రాక్టికల్‌గా చూపిస్తాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, మాకు మొదట ఈ జీఓ ఇచ్చినప్పుడు టెన్త్ ఫైనాన్స్ కమీషన్ నిధులతో మునిసిపాలిటీ నిధులను బ్యాలెన్స్ చేసుకుంటూ ఈ ప్రాజెక్టు కట్టాలని జీఓ ఇచ్చారు.ఆ తరువాత దానిని మార్చి హడ్కోస్కీమ్ ద్వారా చేయమని చెప్పారు. ఏదియేమైనా దాదాపు సంవత్సరంన్నర దాటింది. ధరలు అన్ని కూడా పెరిగిపోతూవున్నాయి. రాబోయే రోజుల్లో ఇంకా

ధరలు పెరగడం వల్ల ప్రాజెక్ట్ కాస్ట్ ఇంకా పెరిగిపోయే ప్రమాదముంది. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి మంత్రి గారు తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రాజెక్టు నివేదికలు తయారు చేసి వాటిని అమలు చేయడానికి ఎక్కువ సమయం పడుతున్నది కాబట్టి అప్పటికి ప్రాజెక్ట్ కాస్ట్ పెరిగిపోతున్నది. క్వాలిటీ ఆఫ్ వర్క్స్ చేస్తారని చెప్పే సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ కూడా సరిగా పని చేయకుండా ప్రాజెక్టులను నత్తనడకన నడిపిస్తున్నది. వారు కూడా లో-కాస్ట్ శానిటేషన్ పేరుతో చేపట్టిన ప్రాజెక్టు అసంబద్ధంగా ఆగిపోయింది. కాబట్టి దయచేసి IDSFD కాని, NSDP కాని, NRECP కాని ఈ ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తయ్యేందుకు ప్రత్యేకంగా రెవ్యూ చేసి డిపార్ట్‌మెంటును సమాయత్తం చేయవలసిన అవసరముందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు (కడియం) : మేడమ్ స్పీకర్, రాజమండ్రి మునిసిపల్ లిమిట్స్‌లో మా కడియం కాన్స్టిట్యుయన్సీలోని 11 వార్డులు కూడా ఉన్నాయి. గౌ.ముఖ్యమంత్రి గారు రాజమండ్రి పర్యటన చేసినప్పుడు నాలుగున్నర గంటల పాటు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్పుడు అక్కడి రోడ్ల మీద ప్రవహిస్తున్న మురికినీటిని చూసి భూగర్భ డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేసి రాజమండ్రిని సుందర నందనంగా తీర్చిదిద్దడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తానని చెప్పారు.మునిసిపల్ ఎలెక్షన్ల సమయంలో కూడా వారు...........

MADAM SPEAKER: You are not asking the question.

శ్రీ జక్కంపూడి రామమోహన రావుః అక్కడ ఆయన సర్వే చేయించినట్లుగా చెప్పారు.ఆ రోజు ఆయన అంత ఇంటరెస్ట్ తీసుకున్నారు.కాబట్టి ఆయన ఆ రోజు చెప్పిన విధంగా ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజి విషయంలో కాని ఇతరత్రా కాని రాజమండ్రి ని ససుందర నందనంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే అక్కడ పుష్కరా లు రాబోతున్నాయి. కనీసం ఆ పుష్కరాలను దృష్టిలో పెట్టుకునైనా అప్పటికల్లా రాజమండ్రి నగరాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టవలసిన అవసరముందని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ 8.50

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఓపెన్ డ్రైనేజ్ కన్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టంకు తక్కువ ఖర్చు అవుతుందని చెప్పారు. దానికి సంబంధించి ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేయమంటాం . నాకు తెలిసినంతవరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ చాలా కాస్ట్ అవుతుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వేయాలంటే బెనిఫీషరీస్ ముందుకు రావలసిన అవసరం వుంది, బెనిఫీషరీస్ ముందుకు రాకపోతే మనం ఏమీ చేయలేం . సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా పెట్టవలసిన అవసరం వుంది. ఇవన్నీ వున్నాయి కాబట్టి చాలా కాస్ట్ అవుతుందని చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మేడమ్, నేను చెప్పిన దానికి బెనిఫీషరీస్‌కు ఎక్కడ లింకు వుంది? నేను అడిగిందేమంటే, ఓపెన్ డ్రైనేజ్ కన్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ చీప్ అవుతుందనే విషయం మీకు తెలిసిందా? బెనిఫీషరీస్ ముందుకు రాకపోతే ఏమీ చేయలేమని చెబుతున్నారు .

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః అధ్యక్షా, రాజమండ్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కట్టాలని ముఖ్యమంత్రిగారు చెప్పిన తర్వాత ఒక సమగ్రమైన రిపోర్టు తయారు చేయాలని కమిషనర్‌కు తెలియజేస్తే, పదిశాతం మంది కూడా ముందుకు రాలేదనే విషయం సర్వేలో వెల్లడి అయింది. బుచ్చయ్య చౌదరి గారు కనీసం దానవాయిపేట, ప్రకాశ్‌నగర్‌లలో నైనా కొంత చేయవలసిన అవసరం వుందని కోరితే అప్పుడు బ్లాక్-2లో అది కూడా పార్షియల్‌గా చేపట్టడం జరిగింది. దానికి రూ.4.15కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది.

అందులో 30శాతం మున్సిపాలిటీ పే చేయవలసిన అవసరం వుంది. అదేవిధంగా 70 శాతం హడ్కో నుంచి లోను తీసుకోవలసిన అవసరం వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంతో మీరు స్యాటిస్‌ఫై అయ్యారా? ఓపెన్ డ్రైనేజ్ కన్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ చీప్ అవుతుందనే విషయాన్ని యాక్సెప్ట్ చేస్తూనే మరో రకంగా చెబుతున్నారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాజమండ్రి గురించి రెండు ముక్కలు చెబితే సంతోషంగా వుంటుంది. ముఖ్యమంత్రిగారు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం సందర్భంగా ఊరంతా తిరిగారు, హామీ ఇచ్చారు. కాబట్టి ఊరును బాగు చేస్తే బాగుంటుంది. ఆ సందర్భంగా ఆయన రాజమండ్రిలో ఒక పెద్ద ఉపన్యాసం కూడా ఇచ్చారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మేడమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకు సంబంధించి మెయిన్‌టెనెన్స్ నిల్ వుంటుంది. నేను ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, ఈవిషయానికి సంబంధించి ఒక కమిటీ వేయమనండి. ఈరోజు మనం ఓపెన్ డ్రైనేజీకు లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం . ఓపెన్ డ్రైనేజీ కన్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కు తక్కువ ఖర్చు అవుతుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీను రోజూ క్లీన్ చేయవలసిన అవసరం లేదు, రోడ్ల వెడల్పు కూడా పెరుగుతుంది. కాబట్టి ఒక కమిటీ వేయమనండి, అందులో మమ్మల్నందరినీ సభ్యులుగా వేయండి, మేము కొన్ని ఉదాహరణలు చూపిస్తాం . మాదగ్గర ఎల్.బి. నగర్, గడ్డి అన్నారం లలో ఏవిధంగా చేశామో చూపిస్తాం . Let them follow. We will show them as to how they have to go.

శ్రీజక్కంపూడి రామ్మోహన్‌రావుః అధ్యక్షా, దానయ్యపేట, ప్రకాశ్‌నగర్ వంటి రెండు పేటలకే ఈ స్కీము పరిమితం అవుతుందనే విధంగా చెబుతున్నారు. ఈ రాజమండ్రి చారిత్రాత్మకమైన, చాలా పురాతనమైన పట్టణం. డ్రైనేజీ సిస్టం సరిగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం . క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రిగారు రాజమండ్రి పట్టణంలో వూరంతా తిరిగారు, ప్రతి కార్నర్ కూడా తిరిగారు. ఆ సందర్భంగా ఆయన ఒక మాట ఇచ్చారు, ఆ మాటను నిలబెట్టుకోమని చెప్పండి. అడిషనల్‌గా మేము ఏదీ అడగడం లేదు కదా. ఆయన ఎక్కడకు వెళితే అక్కడ దాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని అంటున్నారు. కాబట్టి మేమంతా చాలా ఆశతో వున్నాం . ఈ డ్రైనేజీ సిస్టంను కనీసం పుష్కరాలు రాకముందే పూర్తి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః మేడమ్, మేము చాలా స్పెసిఫిక్‌గా కోరుతున్నాం . సమయం చాలా తక్కువగా వుంది, ఇప్పుడు అనుకుంటే గాని రెండు సంవత్సరాల లోపు పనులు పూర్తి కావు . గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే,రాబోవు రెండు సంవత్సరాల లోపల ఒక సమగ్రమైన ప్రణాళికను అమలుచేయవలసిన అవసరం వుంది. అపరిశుభ్రమైన వాతావరణాన్ని దృష్టిలో వుంచుకుని, రాబోయే పుష్కరాలను దృష్టిలో వుంచుకుని ఒక టైమ్‌బౌండ్‌లో ఈ ప్రణాళిక రూపు దిద్దుకునేలా చూడాలి. పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని త్వరగా ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుందని గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) ః అధ్యక్షా, రాజమండ్రి అండర్ గ్రౌండ్ డ్రైనేజీకు సంబంధించి సభ్యులు వేసిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం ఇస్తూ, Municipal Corporation of Rajahmundry has submitted..........

మేడమ్ స్పీకర్ః మీరెందుకు చదువుతారండీ, మీరు అడిగేదేదో అడగండి.

SRI D. NAGENDER : Madam, I am coming to the point. According to the availability of funds, works would be taken up అని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన సమయంలో మున్సిపాలిటీలకు రూ.800 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేశారు. ఎనౌన్స్ చేసిన ఫండ్స్ ఇచ్చారో లేదో ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి .

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం చాలా సుపీరియర్ సిస్టం . రోడ్ల వెడల్పు పెరుగుతుంది, సానిటేషన్ కూడా బాగా వుంటుంది, రెండు విధాలా మంచిగా వుంటుంది. It is a costly affair. There is no doubt about it. మంత్రిగారు ఒక మాట చెప్పారు. మున్సిపాలిటీలలో ప్రజలను మోటివేట్ చేసి, నార్మ్సుకు ఒప్పుకుంటే తప్పకుండా హడ్కో నుంచి అండర్‌గ్రౌండ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడానికి లోన్ ఇప్పిస్తామని చెప్పారు. It is a superior type and costly affair. మున్సిపాలిటీలలో బెనిఫిషరీస్ కూడా ముందుకు రావలసిన అవసరం వుందని చెప్పారు. మేము ప్రజలను మోటివేట్ చేస్తాం, మాకు హడ్కో నుంచి లోన్ ఇప్పిస్తారా? లేదా? డైరెక్ట్‌గా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్: అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. మున్సిపాలిటీ వయబిలిటీని బట్టి, 30శాతం ఖర్చును బేర్ చేసే కెపాసిటీ మున్సిపాలిటీకి వుంటే, బెనిఫిషరీస్ ముందుకు వస్తే తప్పకుండా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ టేకప్ చేస్తామని చెప్పాను. రాజమండ్రి విషయం కూడా చెప్పాను, కావాలంటే నేను స్వయంగా రాజమండ్రిలోనే కూర్చుంటాను. అక్కడ బెనిఫిషరీస్ ముందుకు వస్తే, మొత్తం రాజమండ్రి పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ తక్కు కాస్ట్ అవుతుందని చెప్పారు. పదేపదే ఓపెన్ డ్రైనేజ్ కన్నా అండర్‌గ్రౌండ్ డ్రైనేజే కాస్ట్‌లీ ఎఫైర్ అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు మున్సిపాలిటీలను చూస్తే, చాలా వరకు ఓపెన్ డ్రైనేజ్ వుండడం, కొన్నింటిలో విపరీతంగా ఎక్స్‌టెన్షన్స్ రావడం, గ్రామీణ ప్రాంతాల నుంచి అర్బనైజేషన్‌కు వచ్చి ఎక్కడికక్కడ ఇల్లీగల్‌గా, అనాథరైజ్‌డ్‌గా చాలా ఇళ్లు కడుతున్నారు. చాలా లే అవుట్స్ వస్తున్నాయి. హైదరాబాదు జనాభా పెరగడం లేదు కాని హైదరాబాదు చుట్టు ప్రక్కల వున్న 9,10 మున్సిపాలిటీలలో లేటెస్ట్ సెన్సెస్ ప్రకారం జనాభా విపరీతంగా పెరిగింది. కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మనం క్రియేట్ చేయలేకపోతున్నాం . ఇటీవల జరిగిన ఎన్నికలలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రతి మున్సిపాలిటీకి యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలి. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్ తదితర వాటికి ముందుగా మాస్టర్ ప్లాన్ తయారుచేసుకుంటే తప్ప అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌ను ఆపే పరిస్థితి వుండదు. నేను రాజమండ్రికి పోయినపుడు కూడా చూశాను, అక్కడ నేను 4.30గంటలు తిరిగిన మాట వాస్తవమే. అక్కడ వుండే డ్రైనేజ్ సిస్టంను ఏవిధంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు, క్లీన్‌లీనెస్ ఏవిధంగా వుంది, ఎక్కడెక్కడ సమస్యలున్నాయో చూశాను. అక్కడ స్టోన్ క్రషింగ్ వల్ల పొల్యూషన్ వుంది, చాలా భయంకరమైన వాతావరణం వుంది, డ్రెయిన్ నీళ్లు అంతా మంచినీళ్లకు సంబంధించిన మెయిన్ పైపులోకి రావడం జరిగింది. అక్కడ వున్న సమస్యలను చూసిన తర్వాత వాటిని ఏవిధంగా పరిష్కారం చేయాలో అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ, పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని త్వరగా నిర్ణయం తీసుకుని ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయమన్నారు. పుష్కరాల సమయానికల్లా రాజమండ్రి కోసం ఏమేమి చేయాలో అన్నీ చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. ఈవిషయానికి సంబంధించి తొందరలోనే ఒక మీటింగు పెట్టి ఫైనలైజ్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఇంద్రసేనారెడ్డిగారు తన నియోజకవర్గంలోని గడ్డి అన్నారం, తదితర ప్రాంతాల్లో కొన్ని ఎక్స్‌పర్మెంట్స్ చేశారు. కాస్ట్ బాగా తగ్గించి, స్టాఫ్‌ను తగ్గించి, సర్వీసెస్‌ను ప్రైవేటైజ్ చేసుకుని వచ్చే ఆదాయాన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు

పెట్టారు.   వారు చెప్పిన ప్రకారం అన్నిటి కంటె ముందు డ్రైనేజ్ సిస్టంను పర్‌ఫెక్ట్‌గా చేయగలిగితే మళ్లీ మళ్లీ రోడ్లను త్రవ్వే పని పోతుంది.  డ్రైనేజ్ పనులు పూర్తి చేసిన తర్వాత రోడ్లను వేస్తే బాగుంటుందని వారు సజెషన్ ఇచ్చారు.  అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టంను వారు బాగా అమలు చేశారు.  రాబోయే రోజుల్లో వీలైనంత వరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకే ప్రాధాన్యతను ఇస్తాం . డ్రైనేజ్ సిస్టం సరిగా లేకపోతే ఇబ్బందులు వస్తున్నాయి.  ఇప్పుడు ఎగ్జిస్టింగ్‌లో వున్న వాటిని అలాగే మెయిన్‌టెయిన్ చేస్తున్నాం, భవిష్యత్తులో మాత్రం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకే ప్రాధాన్యతను ఇస్తాం .

సూర్యనారాయణగారు మాట్లాడుతూ ప్రజలను మోటివేట్ చేస్తామని చెప్పారు.  చాలా సంతోషం .  వారు సిన్సియర్‌గా మాట్లాడుతున్నారు కాని కొంతమంది మాత్రం రాజకీయాల కోసమే మాట్లాడుతుంటారు.  రాజకీయాల కోసం మాట్లాడితే ఏమీ చేయలేం గాని, సిన్సియర్‌గా ప్రజలను మోటివేట్ చేయడానికి మీరు ముందుకు రాగలిగితే ............................

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) :   మీకు భజనలు చేస్తే సిన్సియర్‌గా మాట్లాడుతున్నారని అంటారు, వాస్తవాలను మాట్లాడితే రాజకీయాల కోసం మాట్లాడుతున్నారని అంటారు. ఈవిధంగా అయితే ఎలా సార్?

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు: అరవటం తప్ప మరొకటి చేతకాదు మనకు.

ఉ. 9.00

అసెంబ్లీలో అరవడం, స్టాల్ చేయడం తప్ప సమస్యల కోసం మాట్లాడడం లేదని చెబుతున్నాను.  ఎక్కడైతే ఎమ్.ఎల్.ఎలు మున్సిపల్ ఛైర్మన్స్, పబ్లిక్ కంట్రిబ్యూషన్‌తో వారిని మోబిలైజ్ చేయగలిగితే దీనిని ఏ విధంగా మ్యాచింగ్ పెట్టాలో పెట్టి అవసరమైతే హడ్కో తో కాని మిగిలిన వాటితో కాని చేసే అవకాశం ఉంటుంది.

శ్రీ డి.నాగేందర్: మున్సిపల్ ఎలక్షన్సు రు.800కోట్లు ఇస్తామన్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: మీకు చెప్పలేదు కదా.  మీకు చెప్పింది చేస్తున్నారు.  ఈ రన్నింగ్ కామెంటరీ వదలివేస్తే చాలా వరకు కంట్రోల్ అవుతుంది.  నేను ఎప్పుడూ కూడా రు.800 కోట్లని చెప్పలేదు.  నేను చెప్పింది డ్రింకింగ్ వాటర్ గురించి పదే పదే చెప్పాను.  ఈ రోజు కొన్ని మున్సిపాలిటీలలో హడ్కో లోను వచ్చిన తరువాత మున్సిపల్ కంట్రిబ్యూషన్ ఇవ్వకపోతే దానిని ఎగ్జెంప్ట్ చేసి ఈ హడ్కో లోను గవర్నమెంట్ కంట్రిబ్యూషన్ ఇచ్చామని చెప్పాను.  ఆ విధంగా డ్రింకింగ్ వాటర్‌కు ఎంత ఖర్చు పెట్టామనేది చెప్పాను తప్ప రు.800కోట్లు ఇస్తామని ఎక్కడ చెప్పలేదని తెలియచేస్తున్నాను.  మున్సిపాలిటీలలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది.  సుమారు 70, 75 మున్సిపాలిటీలలో డ్రింకింగ్ వాటర్ కంప్లీట్ చేయగలిగాము.ప్రధానంగా డ్రెయినేజ్ సమస్య ఉంది.  వీటికి సంబంధించి యాక్షన్ ప్లాన్ చేసుకున్నాము.  ఎప్పటికప్పుడు దాని ప్రకారం అండర్‌గ్రౌండ్ డ్రెయినేజికి కనెక్ట్ చేయాలి. ఏ ఏ ప్రాంతాలలో చేయడానికి వీలౌతుందో ఆ విధంగా చేస్తున్నాము.

## ఆంధ్ర జలాశయం క్రింద అదనపు ఆయకట్టు

ప్రశ్న నెం.222( 2121)

శ్రీ టి.సన్యాసి అప్పల నాయుడు (గజపతినగరం) :   గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ.విజయనగరం జిల్లాలోని ఆంధ్రా రిజర్వాయరు వద్ద, ఎడమకాలువ క్రింద అదనపు ఆయకట్టును ప్రభుత్వం ప్రతిపాదించిన మాట వాస్తవమేనా?
ఆ. అయితే, అది ఎప్పుడు పూర్తి కాగలదు.

**భారీ , మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు )**

అ . అవునండీ.
ఆ. రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ టి. సన్యాసి అప్పల నాయుడుః అధ్యక్షా, మంత్రిగారు ఈ కార్యక్రమం చేయడానికి ప్రతిపాదన ఉందని చెప్పారు. చాలా సంతోషం . కాని తేది 23-12-98న ఆంధ్రా రిజర్వాయరు గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీద ప్రారంభించినప్పుడు సభా ముఖంగా వారు నాలుగు వేల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది. వారు చెప్పి సుమారు రెండున్నర సంవత్సరాలు అయింది. ఇంతవరకు ఏ కార్యక్రమం చేపట్టలేదు. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన మాట వాస్తవమా , కాదా? చీఫ్ ఇంజనీరు నుంచి పి.ఎమ్./30/78 ఇరిగేషన్ ఐడి, 1/99/1-27-7-99న ఒక ప్రతిపాదన గవర్నమెంటుకు పంపడం జరిగిందా, లేదా? అలాగే సిఇ. లెటర్ నెం .54/08/95 తేది 7-8-99న సిఇ నుండి 3,500 ఎకరాలకు ఎడమ కాలువ క్రింద ప్రపోజల్ పంపించి గవర్నమెంట్‌లో పంపడం జరిగిందా, లేదా? రు.43లక్షలు ఖర్చు పెట్టి 9,600 ఎకరాలకు సాగునీరు అందిస్తే అందులో జమీందారి కాలంలో ఉన్న కాలువలు, చెరువుల ద్వారా ఏడు వేల ఎకరాల భూమికి నీరు సాగు అయితే కొత్త ఆయకట్టు 2,600 ఎకరాలు రు.43కోట్లు ఖర్చు పెడితే ఇరిగేషన్‌కు వచ్చిందా, లేదా? రు.43కోట్లు ఖర్చు పెడితే 9,600 ఎకరాలకు ఇరిగేషన్ ఇస్తే, కేవలం రు.1కోటి ఖర్చు పెడితే నాలుగువేల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమాన్ని ఇంతవరకు ఎందుకు వెనక్కు వేశారు? ఫైనల్‌గా మంత్రిగారు రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలనే కార్యక్రమాన్ని రూపొందించామని అన్నారు. అయితే రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలంటే టెక్నికల్ శాంక్షన్ కాని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కాని ఇచ్చి నిధులు మంజూరు చేయడం ఈ సంవత్సరం బడ్జెట్‌లో జరిగిందా, లేదా?

డా.పి.జగన్మోహన్ రావు (బొబ్బిలి) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో రెండు సంవత్సరాలని మనవి చేశారు. ఈ జలాశయం ఓపెనింగ్‌కు వచ్చినప్పుడు రెండున్నరం సంవత్సరాలలో ,త్వరలో చేస్తామని అన్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. అది ఓపెన్ చేసి రెండు సంవత్సరాలు పైన అయింది. సిఇ గారితో నివేదించినప్పుడు నీరు సరిపోతుందా, అంటే సరిపోతుందన్నారు. మా శాసనసభ్యులు చెప్పినట్టుగా రు.43కోట్లుకు 9,600 ఎకరాలు అంటే కాస్ట్‌బెనిఫిట్‌రేషియో తీసుకోవడం జరిగింది. అందులో ఏడు వేల ఎకరాలు జమీందారి చైన్ ఆఫ్ ట్యాంక్స్ కెనాల్స్‌కు స్టెబిలైజ్ అయినటువంటిది. కేవలం 2,600 ఎకరాలకు మాత్రమే రు.43కోట్లు ఖర్చు పెట్టినట్టు అవుతుంది. రు.1కోటి ఖర్చు పెడితే నాలుగు వేల ఎకరాలకు అదనంగా వస్తుంది. తక్కువ ఖర్చుతో, తక్కువ శ్రమతో అయ్యేది. దీనికి కూడా మంత్రిగారు మరల రెండు సంవత్సరాలు అంటున్నారు. నిధుల కేటాయింపులో మా జిల్లాకు అంతగా కేటాయించలేదు. మీరు టైమ్ బౌండ్ పెట్టి ఒక సంవత్సరం, సంవత్సరంన్నర కాలంలో మొదలు పెట్టి, నిధులు కేటాయించి త్రవ్వకాలు చేపడతారా? లేదా? అటువంటి ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి) : అధ్యక్షా, ఆంధ్ర రిజర్వాయరు విజయనగరంలోని గజపతి నియోజక వర్గంలో ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రు.43కోట్లకు రెండు వేల ఎకరాలని అన్నారు. ఆంధ్ర రిజర్వాయరు ఎప్పుడు మొదలు పెట్టారు? దానికి ఎప్పుడు పునాది రాయి వేయబడింది? అప్పుడు దాని ఎస్టిమేట్ ఎంత? ప్రారంభోత్సవం చేసింది ఎప్పుడు? ఎడమ

కాలువ క్రింద ఆయకట్టు ఎంత వస్తుంది? ఎడమ కాలువ క్రింద పూర్తి అయిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ రెండు కాని మూడు కాని పెడతారని అనుకుంటున్నారు, వాస్తవమా, కాదా?

శ్రీ ఎం. వెంకటేశ్వర రావుః అధ్యక్షా, ఈ ప్రాజెక్టు 1982లో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి 1983లో ప్రారంభమైన మాట వాస్తవము. ఆనాడు రు.5.40కోట్లతో ప్రాజెక్టు ఎస్టిమేషన్ తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ అది పెండింగ్ ప్రాజెక్టుగా ఇప్పటి వరకు నెట్టుకొచ్చారు. 1996-97లో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కృత నిశ్చయంతో, టై అప్ చేసుకొని , వాటిని కంప్లీట్ చేసే బాగంలోనే దీనిని తీసుకోవడం జరిగింది. ఇప్పటికి నాబార్డు ద్వారా రు.29కోట్లు ఖర్చు పెట్టాము. అంతకుముందు సంవత్సరాలలో రు.17కోట్లు మాత్రమే. అన్నీ కలిపి ఖర్చు అయ్యాయి. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. ఇందాక వారు చెప్పినట్లుగా ఆరువేల ఎకరాలకు స్టెబిలైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో అస్యూర్డ్ ఇరిగేషన్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది. అలాగే వారు చెప్పినట్లుగా దాదాపు ఆరు వేల ఎకరాలకు పోతుంది. మిగిలిన మూడు వేల ఎకరాలకు కొత్తగా వచ్చినట్టు ఆయకట్టుతోబాటు లెఫ్ట్ సైడ్ ఛానల్‌ను కూడా ఇంప్రూవ్ చేసే అవకాశం ఉంది. గతంలో లెఫ్ట్ సైడ్ ఛానల్‌కు ఇరిగేషన్ లేని సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేసిన సంధర్భంలో దీనికి ఇరిగేషన్ ఇస్తామని అన్నారు. మిగిలిన నాలుగువేల ఎకరాలకు తీసుకుంటామని చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా ఈ రోజు రిపోర్ట్సు వచ్చాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దానికి సంబధించిన ఎస్టిమేట్స్ అన్నీ గవర్నమెంట్ దగ్గరకు వచ్చాయి. త్వరలోనే ఆ కార్యక్రమం తీసుకోవాలని రెండు సంవత్సరాల ప్రోగ్రామ్ పెట్టడం జరిగింది. నాబార్డు స్కీమ్ పూర్తి అయినప్పటికీ ఇవన్నీ తీసుకొని దానికి కావలసిన కోటి రూపాయలు నాలుగువందల ఎకరాలకు మిగిలి న రు.26 లక్షలతో ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అన్ని విధాల ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్టు 1996 దగ్గర నుంచి తీసుకొన్న తరువాత ఎక్కడ జాప్యం జరగలేదు. మిగిలిన నాలుగువేల ఎకరాలకు ఇచ్చిన దానిలో ప్లాన్‌లో చేస్తే చేసుకొని తప్పకుండా టైమ్ బౌండ్‌లో రెండు సంవత్సరాలలో కంప్లీట్ చేసి నాలుగు వేల ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

## ' సూర్యలంక బీచ్‌ను ' పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

ప్ర. నెం. 223 (2784-టి)

సర్వశ్రీ ఎం .అనంతవర్మ (బాపట్ల) , కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. బాపట్ల నియోజక వర్గంలోని సూర్యలంక బీచ్‌ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఆ. అయితే ఎప్పటిలోపల పై పర్యాటక కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేస్తారు?

**పర్యాటక, చక్కెర శాఖామాత్యులు(శ్రీ ఇ.పెద్దిరెడ్డి)ః**

అ.అవునండీ
ఆ.భూమి వివరాలు, డెవలపర్ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నది.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో ఈ సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తారా అని అడిగితే దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ బీచ్‌కు పర్యాటక కేంద్రం కాకపోయినా ప్రతి శని , ఆది వారాలలో విపరీతంగా జనాలు వస్తున్నారు. కాబట్టి సూర్యలంక బీచ్‌ను డెవలప్ చేయడానికి మీరు చేపట్టిన చర్యలు ఏమిటి?
ఉ. 9 .10

రాష్ట్రంలో – సముద్రతీరంలో ఎన్ని బీచ్ రిసార్ట్సను డెవలప్‌చేయడానికి ఆలోచిస్తున్నారు . వాటి వివరాలు కావాలి . బీచ్ రిసార్ట్స పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ఒప్పందాలు ఏమైనా తీసుకున్నారా? ఎప్పటిలోగా ఈ ఒప్పందాలు తీసుకుని ఈ రాష్ట్రంలో వున్న బీచ్ రిసార్ట్సను అభివృద్ధి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ నరేంద్ర కుమార్ (పొన్నూరు) ః గౌరవమంత్రిగారు సమాధానంలో ప్రర్యాటక కేంద్రంగా అ్రభివృద్ధి పర్చాలని ప్రభుత్వం ఉద్దేశిస్తుందా అంటె – అవును . అన్నారు . ఎప్పటిలోగా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి కార్యక్రమం ఏర్పాటు చేస్తారంటె, స్పష్టమైన సమాధానం రాలేదు . వారి సమాధానంలో లేదని చెప్పారు . ఎందుకంటె, ఇది కేవలం బాపట్ల , నా నియోజవర్గంలో ప్రధానంగా విహార కేంద్రంగా విలసిల్లుతున్నది . సహజసిద్దమైన బీచ్ .. కొన్ని వేల మంది రోజూ వస్తుంటారు . విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చే పరిస్థితి వుంది . అక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితులున్నాయి . అక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బంధి లేకుండా సౌకర్యాలను కలుగచేయవలసిన అవసరం వుంది . కావలసిన కాటేజీలుగాని, మహిళలకు కావలసిన ఇతర సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వ పరంగా ఏమిచర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నాను . అట్లాగే, బాపట్ల నుంచి సూర్య లంకకు రావడానికి రహదారి చాలా అధ్వాన్నంగా వుండడం వల్ల పర్యాటకులు ఎంతో శ్రమ పడాల్సి వస్తున్నది. ఎప్పటిలోగా ఆ రహదారిని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, పర్యాటకులకు ఇబ్బంధులు లేకుండా చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను . దీనికి కూడా ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందిస్తుందా? రూపొందిస్తే, ఎప్పటిలోగా దానిని పూర్తి చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను .

డా . పి . శంకరరావు (షాద్‌నగర్) ః మహబూబ్‌నగర్‌లో పర్యాటక కేంద్రాలుగా ఏమైన ఐడెంటిఫై చేశారా? ....

మేడమ్ స్పీకర్ ః సెపరేట్ క్వశ్చన్ .....

డా . పి . శంకరరావు ః మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్ని ఐడెంటిఫై చేశారు . మా, షాద్‌నగర్ నియోజకవర్గంలో కాకునూరు అనే ప్లేసులో ప్రతిరోజూ, 1000 మంది వస్తుంటారు .......

శ్రీ ఎం. బుద్ధప్రసాద్ (అవనిగడ్డ) ః కృష్ణా జిల్లాలో మంగినపాడు బీచ్‌ను అభివృద్ధిచేయాలని ప్రతిపాదనలున్నాయ్యా?

శ్రీ ఇ. పెద్ది రెడ్డి ః గౌరవసభ్యులు నరేంద్రనాథ్‌గారు, సూర్యలంక బీచ్ డెవలప్‌మెంటు గురించి అడిగారు. మన రాష్ట్రానికి సుమారు వెయ్యి కి . మీ . కోస్టల్ బెల్టు వుంది . అందులో స్టడి రిపోర్టు ప్రకారంగా 14 బీచెస్‌ను డెవలప్ చేయాలని సంకల్పించడం జరిగింది . అందులో సూర్యలంక, బాపట్ల, గుంటూరు జిల్లాలో వుంది . ఆ బీచ్‌ను డొమెస్టిక్ టూరిస్టులకు ఉపయోగించే అవకాశం వుంది . కనుక దీనిని డెవలప్‌చేయాలని ఉద్దేశ్యంతో 18 . 10 . 2000న

అడ్వర్టయిజ్‌మెంటు చేయడం జరిగింది . 2000 న ఆ స్థలాన్ని డెవలప్ చేయడానికి ఒక ఇంటరెస్టెడ్ పార్టీ ముందుకు వచ్చింది . ప్రాసెస్‌లో వుంది . వీలైనింతవరకు ఆ ప్రాంతాన్ని కొద్ది రోజుల్లో డెవలప్ చేయాలని ఆలోచన ప్రభుత్వానికి వుంది . శ్రీ కె . అచ్చన్నాయుడుగారు, రాష్ట్రంలో ఎన్ని బీచ్ రిసార్ట్సును డెవలప్‌చేస్తున్నారని, అడిగారు? ఇప్పుడు చెప్పిన 14 బీచ్ రిసార్ట్సు డెవలప్‌చేయాలని వుంది. నెల్లూరులో, గొపాల మహిపాడు, ఈస్టుగోదావరిలో ఇంద్రాపతి బీచ్, ఉప్పాడురోడ్డు బీచి, కృష్ణా జిల్లాలో ముంగిన పాడు, ప్రకాశం ఓడరేవు, కొత్తపట్నం,కోటపల్లి, వెస్టుగోదావరిలో , గుంటూరులో సూర్యలంక, విశాఖపట్నంలో భీమువరం, రుషికొండ, మొదలైన 14 బీచులను ప్రత్యేకంగా అభివృద్ధి చేయడప జరుగుతుంది . వాటిని ఫేజ్డ్ మేనరల్‌లో డెవలప్‌చేయాలని అనుకుంటున్నాము . రుషికొండ బీచ్ ను అమెరికన్ సంస్థ ద్వారా 35 లక్షలతో డెవలప్‌చేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది . ముంగినపూడి విషయంలో ఎంఒయు లను ఎంటర్ చేసుకోవడం జరిగింది. రెండు కోట్లతో డెవలప్‌చేయడానికి అంగీకరించడం జరిగింది . సూర్యలంక బీచ్ అదికూడా ఫైనలైజ్ చేసే అవకాశం వుంది . ఫైనలైజ్ స్టేజిలో వున్నాయి . వీలైనంత త్వరలో వాటిని ఫైనలైజ్ చేస్లి బీచ్ రిసార్ట్సును ఇంప్రూవ్ చేయాలని ప్రభుత్వ పరిశీలనలో వుందని మనవిచేస్తున్నాను . శ్రీ శంకరరావుగారు మహబూబ్‌నగర్ గురించి అడిగారు . మహబూబ్‌నగర్‌లో సముద్రం లేదు . అక్కడ బీచెస్‌కు అవకాశం లేదు . ఏది ఏమైనప్పటికీకూడా అక్కడ వున్న పరిస్థితుల్లో పిల్లలమర్రి గాని, అలంపూర్ దేవాలయం గాని ఆ ప్రాంతంలో వున్న పరిస్థితులను బట్టి ఆ నియోజకవర్గంలో వున్న శ్రీశైలంగాని, వాటన్నిటిని కూడా డెవలపచేసే ప్రయత్నం జరుగుతా వుంది . గౌరవసభ్యులు శ్రీ బుద్ధప్రసాద్‌గారు , కోరినట్లుగా, వివిధరకాలైన, ప్రాజెక్ట్సును ఐడెంటిఫై చేయడం జరిగింది . బిచ్‌రిసార్ట్సుగాని, విహార కేంద్రాలుగాని డెవలప్ చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను .

## రోడ్లను వెడల్పు చేయు పనులకోసం కులీకుతుబ్‌షా నగరాభివృద్ధి సంస్థకు నిధులు

ప్ర . నెం . 224 (638)

సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసి (చార్మినార్) , అక్బరుద్దీన్ ఒవైసి (చాంద్రాయణగుట్ట) , ముంతాజ్ మహ్మద్ ఖాన్ (యాకుత్‌పురా) , సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) : గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియచేస్తారా?

అ. రోడ్లు అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని చేపట్టేందుకు కులీకుతుబ్‌షా పటణాభివృద్ధి సంస్థ వద్ద నిధులు లేవన్న మాట వాస్తవమా?

ఆ . అయితే, కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు నిధులను విడుదల చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**శ్రీ ఎస్ .ఎం .డి . ఫరూఖ్**

అ . లేదండి .

ఆ . రోడ్ల అభివృద్ధి పనుల నిమిత్తం కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు 23 .11 .2000 తేదీగల మున్సిపల్ పరిపాలన, ఎంఎస్‌నెం . 544 జీ.ఓ. లో రూ . 1 .20 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడమైనది .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, in May, 1999 when the Hon'ble Chief Minister had come to inaugurate the Rythu Bazar at Falaknuma, he had promised to give Rs.3 crores to Quli

Qutub Shah Urban Development Authority. I would like to know from the Hon'ble Minister as to when this money would be given to QQSUDA. Secondly, Madam Speaker, to my first question as to whether there are any funds with QQSUDA to take up road widening works, the answer given is 'no'. Would the Hon'ble Minister be kind enough to say that if the answer to Question 'a' is no, then what is the amount available with QQSUDA? As a matter of fact, Rs.2.04 crores has been promised for road development works. But only an amount of Rs.1.20 crores has been given. I would like to know as to when would the rest of the amount be given? Madam Speaker, QQSUDA was formed exclusively for the development of Old City. But the Chief Minister as the Chairman and the Minister as the Vice-Chairman had not convened even a single meeting. Lastly, Madam Speaker, in this year's Budget, only an amount of Rs.75 lakhs has been given to QQSUDA. The total salary bills of the Authority is Rs.1.20 crores. Then what is the point of running the Authority when the Government is not giving any financial assistance for the development of old city. Let the Hon'ble Minister be kind enough to reply specifically to all the questions I have raised. Madam Speaker, if road widening is not done, no development will take place and no economic development will take place.

శ్రీ ఎన్ .ఎండి . ఫరూఖ్ ః గౌరవసభ్యులు శ్రీ అసదుద్దీన్ ఒవైసిగారు కులీకుతుబ్‌షా – ఓల్డు సిటికి సంబంధించిన డెవలప్‌మెంటు కోసం ఏర్పాటుచేసిన దాని గురించి అడిగారు . కులికుతుబ్‌షా డెవలప్‌మెంటు కోసం, రు . 2 .40 లక్షలు వర్క్కు చేసిన మాట వాస్తవం . అందులో రు . 1 . 20 లక్షలు విడుదల చేశాము . ఇంకా రు . 1 . 20 లక్షలు నిధులు విడుదల చేయవలసి వుంది . గతంలో 1 కోటి రూపాయలు బకాయి ఉన్న మాట వాస్తవమే . 1 .20 విలువ గల బిల్లులు త్వరితగతిన వారికి ఇవ్వడానికి ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్ధంగా వుంది అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . రోడ్డు వైడెనింగు కింద, మీరాలం మండి రోడ్డు గురించి అడిగారు . ఎంసిహెచ్ వారు చేయడం జరుగుతుంది . దానిని పెద్ద ఎత్తున చేయడం జరుగుతుంది . కులికుతుబ్‌షా కింద చేయవలసిన కార్యక్రమాలు వున్నాయో, వాటిని ఎంసిహెచ్ ద్వారా చేయడం జరుగుతుంది . కొంతవరకు ఈ మధ్యకాలంలో కులికుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటి వారు కొన్ని కార్యక్రమాలు చేయడం లేదు .

ఉ. 9.20

SRI ASADUDDIN OWAISI: The road widening works which the Hon'ble Minister has just now mentioned, that has been taken up by MCH. I would like to know about the road widening work from Charminar to Falaknuma. When will this work be taken up? Also I would like to know as to whether this work will be taken up by QQSUDA or by MCH. Secondly, Madam Speaker, the total salary bills of QQSUDA is Rs.1.20 crores. But only an amount of Rs.75 lakhs has been given. I would like to know as to whether the Government wants to close QQSUDA. If that is the case, let them close it. Let the whole people know that the Government is not interested in the development of the old city.

శ్రీ డి. నాగేందర్ః కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీని 1981లో అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండగా పా త నగరంలో మత సామరస్యాన్ని కాపాడడానికి, అక్కడ అభివృద్ధి కుంటుపడుతోందని కనుక డెవలప్ చెయ్యాలని ప్రతి సంవత్సరం రు. 6 కోట్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. తరువాత రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత సబ్సిడీ రైస్ వంటి సమస్యల వల్ల అప్పటి నుండి రు. 4.5 కోట్లు ప్రతి సంవత్సరం ఇవ్వాలని నిర్ణయించారు. ఆ రకంగా ఎన్ని సార్లు ఇచ్చారు? కులీకుతుబ్‌షా బోర్డుకు విజయభాస్కర రెడ్డిగారి టైంలో కోట్లాది రూపాయలు ఇచ్చి, హైదరాబాద్ సిటీ డెవలప్‌మెంట్‌కు ఇచ్చి డెవలప్ చెయ్యాలని ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రిగారు ఈ మధ్యన రు. 3 కోట్లు ఇస్తామని చెప్పారు. కులీకుతుబ్‌షా బోర్డు అడ్మినిస్ట్రేటర్ రోడ్స్ డెవలప్ చేస్తామని మాతో లెటర్స్ తెప్పించుకున్నారు కానీ ఇంత వరకూ శాంక్షన్ కాలేదు. ఈ బోర్డు ఉండాలంటే, నిధులు ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటి? లేదా మూసివేస్తామని కేటగారికల్‌గా చెప్పమనండి. చర్చ అవసరం ఉండదు. పాత నగరంలో మన సామరస్యానికి పెట్టిన దానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఇంతకు ముందు ఈ జైల్ బోర్డ్స్ గురించి మాట్లాడినప్పుడు, ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిగారు గల బోర్డ్ మీటింగ్స్ కావడం లేదని చెప్పాము. వైస్ ఛైర్మన్‌గా మంత్రిగారు ఉంటారు కనుక కావచ్చును అన్నారు. గత 5, 6 సంవత్సరాలలో ఒక్క సమావేశం కూడా కండక్ట్ చెయ్యని విషయం, మంత్రిగారు కానీ ముఖ్యమంత్రిగారు కానీ హాజరు కాని విషయం వాస్తవమేనా? కులీకుతుబ్‌షా బోర్డుకు ఫండ్స్ ఇవ్వకుండా, నేచురల్‌గా దానంతట అదే కాలగర్భంలో కలిసిపోయేట్లు చెయ్యడానికి ఈ ప్రభుత్వం సిన్సియర్‌గా ఆలోచిస్తున్నదా,

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః దీనిని పాత నగరం డెవలప్‌మెంట్‌కు ఏర్పాటు చేశారు. బోర్డ్ మీటింగ్ గురించి అడిగారు. జరిగింది. నేను కండక్ట్ చేశాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఎప్పుడు? ఎన్ని సంవత్సరాల క్రితం?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః డేట్ ఇస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః వారికి శాలరీస్ లేవు. రోడ్డు డెవలప్‌మెంట్ లేదు. ఎందుకు ఆ రకంగా చెబుతారు?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః నేను కండక్ట్ చేశాను. రు. 1. 23 లక్షలు విడుదల చేశాము. మిగతా బకాయిలు రు. 1. 20 లక్షలు ఇస్తున్నాము. ఫైనాన్స్ వద్ద ఉంది. విజయభాస్కర రెడ్డిగారు కోట్లాది రూపాయలు ఇచ్చారని చెప్పారు. ఆ సమాచారం నా వద్ద లేదు. ఉంటే సర్క్యులేట్ చేస్తాము.

శ్రీ ప్రేంసింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్) ః మీటింగ్ పెట్టామని మంత్రిగారు అన్నారు. పాత నగరం శాసన సభ్యులను పిలవాలి. ఎందుకు సమావేశానికి పిలవలేదు? మూడు నెలలకు ముందు రు. 30 లక్షల దాకా ఫండ్స్ ఉన్నాయి, ఒక నియోజక వర్గానికి వర్క్స్ ఇస్తాము ఏ వర్క్స్ కావాలని అడిగారు. అడ్మినిస్ట్రేటర్ గారికి లిస్ట్ ఇస్తే టేకప్ చేస్తున్నాము, శాంక్షన్ అయినాయని చెప్పారు. రెండు వర్క్స్ మాత్రమే తీసుకుని, మిగతావి ఆపారు. మేము ప్రజలకు వర్క్స్ శాంక్షన్ అయినట్లు చెప్పాము. జవాబు చెప్పమనండి.

శ్రీ డి. నాగేందర్ః చిన్న క్లారిఫికేషన్ . . ..

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః ఎన్ని కోట్లు విజయభాస్కర రెడ్డిగారు ఇచ్చారని అడిగారు. వారికి సమాచారం పంపుతాను. మీటింగ్‌కు పిలవలేదని అన్నారు. నేను అధికారులతో మీటింగ్ పెట్టాము. శాసన సభ్యులను పిలవని మాట వాస్తవమే. పొరపాటయింది. తప్పకుండా వారిని పిలిచి, సమావేశం ఏర్పాటు చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. అఫిషియల్స్ మీటింగ్ వేరు. బోర్డ్ మీటింగ్ వేరు. బోర్డ్ మీటింగ్ కండక్ట్ చేశారా అని అడిగితే చేశామని చెప్పారు. ఇప్పుడు అధికారులతో మీటింగ్ పెట్టామని అంటున్నారు. బోర్డు మీటింగ్ జరగలేదు. జరిగితే మమ్మల్ని పిలవాలి. ఈ రకంగా చెప్పడం ఏమిటి? ఎన్ని సంవత్సరాలయింది బోర్డు మీటింగ్ పెట్టి?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః అధికారులతో పెట్టాము. పొరపాటయింది సభ్యులను పిలవలేదని చెప్పాను. త్వరలో ఏర్పాటు చేస్తాను.

## నల్గొండలో ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్. క్రింద ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం

ప్రశ్న నెం.225 (1643 -ఎం)

శ్రీ డి. గోపాల్ (సూర్యాపేట) ః గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నల్గొండ జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద త్రాగు నీటి కోసం ఎన్ని ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు?
ఆ) సూర్యాపేట నియోజక వర్గంలోని అనేక గ్రామాలలో ఓవర్‌హెడ్ ట్యాంకుల కోసం మజూర్లనివ్వని విషయం నిజమేనా?
ఇ) అయితే, అందు నిమిత్తం తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ( శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

అ) 590 ఓవర్‌హెడ్ ట్యాంకులు.
ఆ) సూర్యాపేట నియోజక వర్గంలో ఇదివరకే పదకొండు ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్లు ఉన్నాయి. 2000-01లో 22 ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్ల నిర్మాణం కోసం మంజూర్లనివ్వడమైనది.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. గోపాల్ః మంత్రిగారు 90 గ్రామ పంచాయతీలలో ఇప్పటికి 11 ఓవర్ హెడ్ ట్యాంక్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సంవత్సరం 22 ట్యాంకులు మంజూరు చేస్తున్నామన్నారు. 22 ట్యాంకులు గిరిజన వాడలలో, మారుమూల ప్రాంతాలలో ఎక్కడ ఏర్పాటు చేస్తారు?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః సూర్యాపేట నియోజక వర్గంలో 225 హ్యాబిటేషన్స్ ఉన్నాయి. ఇది వరకు 11 ఓవర్ హెడ్ ట్యాంకులున్నాయి. 118 మినీ పి. డబ్ల్యు స్కీములున్నాయి. ఫంక్షన్ చేస్తున్నాయి. అవే కాకురా బోర్స్ 34 ఉన్నాయి. 2000-01లో ఈ పథకం క్రింద ఓవర్ హెడ్ ట్యాంకులతో కలిపి 31 వర్క్స్ టేకప్ చేశాము. రు. 1.20 లక్షలు అంచనా వేశాము. టెండర్స్ పిలవడం జరిగింది. త్వరలో పనులు టేకప్ చేసి, పూర్తి చేస్తాము.

శ్రీ డి. గోపాల్ః 11 ఓవర్ హెడ్ ట్యాంకులలో 3 ట్యాంకులు కూలిపోయాయి. 8 మాత్రమే ఉన్నాయి. మిగతా వాటిని ఎప్పుడు పునరుద్ధరిస్తారు?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః త్వరలో పునర్ నిర్మాణం చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ ఆర్. డబ్ల్యు.ఎస్ క్రింద ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం చేశారు నల్గొండ జిల్లాలో. ఒక్కొక్క నియోజక వర్గంలో చూస్తే, బాగా ఇంబ్యాలెన్స్‌లు ఉన్నాయి. అవి మంత్రిగారి దృష్టికి వచ్చాయా? ఒక నియోజక వర్గంలో

రు. 1 కోటి ఇచ్చారు. ఒక చోట రు. 50 లక్షలు ఇచ్చారు. ఈ రకంగా ఫండ్స్ విషయంలో తేడాలు వచ్చాయి. బ్యాలెన్స్ చెయ్యడానికి ప్రతిపాదనలు ఉన్నాయా?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః జిల్లాలో ఇది వరకు చేపట్టిన పథకాలు కాకుండా ఈ సంవత్సరం తీసుకున్నవి కాకుండా, రాబోయే సంవత్సరాలలో అవసరాలను బట్టి, ఆ నియోజక వర్గాలలో తగిన ప్రతిపాదనలు చేసి పూర్తి చెయ్యడం జరుగుతుంది.

MADAM SPEAKER: Now it is 9.30 a.m. From now onwards, single supplementaries.

ఉ. 9.30

## తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రధాన కాలువల నిర్మాణం కొరకు భూసేకరణ

ప్రశ్న నెం. 226(2785-పై)

డా. ఎన్.సుధాకర రావు (చెన్నూరు) , శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు (తుంగతుర్తి) : గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) చెన్నూరు, తుంగతుర్తి నియోజకవర్గాలలోని శ్రీరామ్‌సాగర్ ప్రధాన కాలువ తవ్వకం కోసం భూమిని సేకరించాలని ప్రభుత్వ సమక్షంలో ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

(ఆ) అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**శ్రీ ఎం. వెంకటేశ్వర రావు**

(అ) అవునండీ.

(ఆ) శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు 2 వ దశకు చెందిన కాకతీయ ప్రధాన కాలువ చెన్నూరు నియోజక వర్గంలోని (1) తొర్రూరు మండలంలోని నాంచాలి మాదూర్ గ్రామం, చిన్నవంగర గ్రామం (2) కొడకండ్ల మండలంలోని పెద్దవంగర, గంట్లకుంట, రంగాపూర్, కొడకండ్ల, నర్సింగాపురం, ఏడునూతుల, పాకాల లలోని 306.107 కి.మీ నుండి 333.572 కి. మీ వరకు ప్రవహిస్తున్నది. ఈ గ్రామాలలో సేకరించాలని ప్రతిపాదించిన భూమి 715 ఎకరాల 30 గుంటలు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 2వ దశకు చెందిన కాకతీయ ప్రధాన కాలువ తుంగతుర్తి నియోజక వర్గంలోని తిరుమలగిరి మండలంలోని వెలిచల, బండ్లపల్లి, మామిడాల, ఫణిగిరి, ఏటూరులలో 333.572 కి.మీ నుంచి 345.932 కి.మీ వరకు ప్రవహిస్తున్నది. ఈ గ్రామాలలో సేకరించాలని ప్రతిపాదించిన భూమి 358 ఎకరాల 03 గుంటలు.

డా. ఎన్. సుధాకర రావు:- అధ్యక్షా, ఈ వైట్ పేపర్లో స్టేజ్ 2 ని ఇన్‌క్లూడ్ చేసినందుకు ముందుగా ముఖ్యమంత్రి గారికి, మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మెయిన్ కెనాల్ ఎలైన్‌మెంట్ అప్రూవ్ అయిందా? దీనిలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ట్రయల్ బిట్స్ కొరకు మరియు ల్యాండ్ అక్విజిషన్ ప్రొసీజర్ కొరకు ఇంతవరకూ స్పెషల్ కలక్టర్‌ని ఎవరినీ వరంగల్ జిల్లా చెన్నూరు నియోజక వర్గం నుంచీ అపాయింట్ చేయలేదు. దానిని గురించి మంత్రి గారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ల్యాండ్ అక్విజిషన్ కొరకు 2001-2002 సంవత్సరంలో ఏమైనా ప్రతిపాదనలు

ఉన్నాయా? కాలువలు నిర్మాణం చేస్తామని మంత్రి గారు తెలియజేసినందుకు మరొక సారి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్థిక సహాయం కోసం ఫైనాన్షియల్ ఏజెంట్స్‌ను వైట్ పేపర్లో తెలియజేసిన విధంగా సంప్రదించడం జరిగిందా? స్టేజ్ 2 మెయిన్ కెనాల్ తవ్వకం పని చేపడితే ఎప్పటి వరకు పూర్తి అవుతుంది? దాని కొరకు బ్రాంచెస్ కానీ, డిస్ట్రిబ్యూటరీస్ కానీ చేపట్టడం జరిగిందా? ఆయకట్ 700 ఎకరాలు అని తెలుపడం జరిగింది. కొడకండ్ల మండలంలో, తొర్రూరు చెన్నూరు నియోజక వర్గంలో నెల్లికుదురు నర్సింగాపురం లలో దీని క్రింద ఆయకట్ వస్తుంది అని తెలపడం జరిగింది. నెల్లికుదురులో పార్షియల్‌గా 5000 ఎకరాలను ఆయకట్ చేయడానికి ఉందని చెప్పారు. నర్సింగాపురం మండలం ఇంతవరకూ తీసుకోలేదు. అది కూడా తీసుకోవడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ కాలువ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరుగుతున్నది. అలాగే ప్రత్యేకంగా మైలు 287 నుంచి 289 వరకూ ఉన్నటువంటి 104 గ్రామాలలో భూమి తీసుకోవడం దానికి డిఎన్‌డిడి కూడా కంప్లీట్ చేయడం జరిగింది. అలాగే ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎలైన్‌మెంట్‌లో వచ్చిన భూములు తీసుకోవడం సర్వేలు పూర్తి చేయడం జరిగింది. దానికి ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాసెస్ అంతా చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించి ఇంకా కొన్ని రిపోర్టులు రావలసి ఉంది. ప్రత్యేకంగా ఇపిటిఆర్ఐ రిపోర్ట్స్ , ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించిన రిపోర్టులు రావలసి ఉంది. వారు కూడా త్వరలో పూర్తి చేసి ప్రభుత్వానికి ఇచ్చే పరిస్థితి ఉంది. అది రాగానే దీనికి సంబంధించిన రిపోర్టులు అన్నీ కూడా సంబంధించిన ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ కోసం సెంట్రల్ గవర్నమెంట్ కి పంపించడం జరుగుతుంది. దానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఫండింగ్ ఏజెన్సీల కొరకు కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది. వారు చెప్పినట్లు మెయిన్ కెనాల్ పూర్తి చేసి దానిలో వచ్చే కెనాల్స్ అన్నీ ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రత్యేకంగా వారు చెప్పిన మండలాలలో ఉన్న గ్రామాలకు వస్తుందా అని అడిగారు. ఆ విషయాలు అన్నీ వివరంగా తెలిసిన తరువాత వీలయినంతవరకు ఆ గ్రామాలకు కూడా ఎలైన్‌మెంట్ ఈ కె నాల్ క్రింద స్టేజ్ 2 క్రింద రావడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## చిత్తూరు జిల్లా, నిమ్మనపల్లెకు వెనుకబడిన తరగతుల నివాసానుబంధ పాఠశాల మంజూరీ

ప్రశ్న నెంబరు 227(2785–వి)

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి) : గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) చిత్తూరు జిల్లా, మదనపల్లి నియోజక వర్గంలోని నిమ్మనాపల్లికి వెనుకబడిన తరగతుల ఒక నైవాశిక పాఠశాలను మంజూరు చసిన మాట వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ పాఠశాలను ఎప్పుడు పూర్తి చేస్తారు?

### వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ ఎన్. నరసింహా రావు)

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి ఆర్. శోభ:– మదనపల్లి నియోజక వర్గంలోని నిమ్మనాపల్లికి బిసి రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసినది వాస్తవమా అని అడిగితే మంత్రి గారు లేదు అన్నారు. ఇదివరకు కూడా ఈ ప్రశ్న అడగడం జరిగింది. నిమ్మనాపల్లి మండలంలో బిసి పాప్యులేషన్ అధికంగా ఉంది. నిమ్మనాపల్లి మండలం పక్కనే ఉన్న పుంగనూరు నియోజక వర్గంలోని బిసి పాప్యులేషన్‌కు మదనపల్లి నియోజక వర్గంలో ఉన్న బిసి పాప్యులేషన్‌కు నిమ్మనాపల్లి లో కనుక బిసి రెసిడెన్షియల్ పాఠశాల స్థాపించినట్లయితే ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎప్పటిలోగా బిసి రెసిడెన్షియల్ స్థాపిస్తారో చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే చిత్తూరు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో బిసి రెసిడెన్షియల్ స్కూలు శాంక్షన్ చేస్తారో లేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు:– అధ్యక్షా, ఈ యొక్క నిమ్మనాపల్లి బిసి రెసిడెన్షియల్ స్కూల్ స్థాపించాలని ప్రపోజల్స్ ఉన్నాయి. అలాగే చిత్తూరు జిల్లాలో సత్తివీడు లో ఒక రెసిడెన్షియల్ స్కూలుకు అనుమతి ఇవ్వడం జరిగింది. అది ఎపిరెసిడెన్షియల్ సొసైటీ వారు టీచింగ్ స్టాఫ్‌ని ప్రొవైడ్ చేయవలసిన పరిస్థితి ఉంది. వారు ప్రొవైడ్ చేయగానే రేపు రాబోయే విద్యా సంవత్సరంలో ప్రారంభం చేయడానికి ప్రయత్నం చేస్తాము. అంతే కాకుండా వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు అవసరం అని ప్రభుత్వం గుర్తించి వెనుక బడిన ప్రాంతాలలో, వెనుకబడిన జిల్లాలలో కూడా ఈ ప్రపోజల్స్ పరిశీలనలోకి తీసుకుంటున్నది.

## కృష్ణా జిల్లాలో వక్ఫ్ ఆస్థి దురాక్రమణ

ప్రశ్న నెం.228(2613)

సర్వశ్రీ ఎమ్.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) , జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి) , కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ) , టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) :గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) కృష్ణా జిల్లాలో రు.200 కోట్లు విలువచేసే వక్ఫ్ ఆస్తిని అధికారుల లాలూచీతో ఆక్రమించుకుని, అక్రమంగా అమ్మివేసిన మాట వాస్తవమేనా?

(ఆ) వక్ఫ్ ఆస్తులపై సభా సంఘం కృష్ణా జిల్లాలోని అనేక అక్రమ కేసుల గురించి 3 సంవత్సరాల క్రితం ఒక నివేదికను కూడా సమర్పించిన మాట వాస్తవమేనా?

(ఇ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల శాఖ మంత్రి (శ్రీ ఎన్.ఎమ్.డి ఫరూఖ్)**

(అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం లేదండీ, లేదండీ, ఈ ప్రశ్నకు తావు లేదు అన్నారు కానీ 1997 లో హౌస్ కమిటీ విజయవాడ లో అయితేనేమి, కృష్ణా జిల్లా అయితేనేమి కొన్ని ఆస్థులకు సంబంధించి రిపోర్టు ఇచ్చారు. ఈ వక్ఫ్ ఆస్థుల వల్ల వచ్చే ఆదాయం డిస్ట్రిక్ట్‌లో కానీ, విడోస్‌కు కాని, స్కాలర్‌షిప్స్‌కు కాని మెడికల్ బెనిఫిట్స్ కు కాని, ఆర్ఫన్స్‌కు కానీ ఉపయోగ పడే విధంగా ఉపయోగించవచ్చు. కానీ ఎక్కడా ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు. ఈ విజయవాడలో ఉన్న ఆస్థులు చాలా విలువగలవి. అటువంటి ఆస్థులను చాలా మంది ఎన్‌క్రోచ్ చేస్తున్నారు. దాని మీద రిపోర్టు ఇచ్చారు. ప్రభుత్వం ఆ రిపోర్టు మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? వక్ఫ్ బోర్డుకు ఆస్థులను తిరిగి తీసుకునే హక్కు ఉందా? ప్రభుత్వ ఆస్థులను వెనుకకు తీసుకోవడానికి ఆలోచన చేస్తారా?
ఉ.9.40

అధ్యక్షా కృష్ణా జిల్లాలో గుంటుపల్లిలో ఉల్లూరు అశోక్ అనే మాఫియా గ్యాంగ్ లీడరు, రౌడీ షీటర్ వున్నాడు. ఇతడు 30 ఎకరాల భూమిని ఎకరా ఒక్కింటికి రు.12 లక్షల విలు వ చేసే దానిని ఎంక్రోచ్ చేయడం జరిగింది. అలాగే మారపూడి కృష్ణయ్య, మారపూడి మధుసూధన్ రావ్, మారపూడి భాస్కర్ రావు, వెంకట సుబ్బయ్య, రాజయ్య సర్వే నెం .66లో ఏడు ఎకరాల 85 సెంట్లు భూమిని ఎంక్రోచ్ చేశారు. రు.7లక్షలు దీని విలువ. జాస్తి తిరుపతి రావు, కోటేశ్వరరావు సర్వే నెం .77లో 17 ఎకరాల 35 సెంట్సు ఎకరా ఒక్కింటికి రు. 6 లక్షలు విలువ చేసే భూమిని ఎంక్రోచ్ చేశారు. జూలపల్లి రాజేశ్వరరావు, వల్లూరి అశోక్ ఇలా అందరూ భూమిని ఆక్రమించుకున్నారు. సర్వే నెం .249-1లో 16 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. దీని విలువ ఎకరాకు రు.10లక్షలు . సర్వే నెం. 235లో 30 ఎకరాలు, సర్వే నెం .66లో ఏడు ఎకరాలు, సర్వే నెం .77లో 17 ఎకరాల 35 సెంట్సు,ఈ విధంగా ఆక్రమించుకున్నారు. వారి పేర్లు కూడా చెప్పాను. ఈ విధంగా ఎంక్రోచ్ చేసిన వారి దగ్గర నుండి రీక్లెయిమ్ చేస్తారా?

శ్రీ ఎన్.ఎమ్.డి.ఫరూక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణా జిల్లా వక్ఫ్ ఆస్తుల గురించి చెప్పడం జరిగింది. వారు ఏవో పేర్లు చదివారు. మేము ఎవరమూ కూడా సెంటు భూమి కూడా అమ్మింది లేదు. ఒక్క అప్లికేషన్ కూడా వచ్చింది లేదు. మజ్దూర్ దర్వేషితకియా మశీదు 1994 ఫిబ్రవరిలో అమ్మారు. కొండపల్లిలో గాలిబ్ షా సాహబ్ దర్గాను 1993లో అమ్మారు. భవానీపురంలో గాలిబ్ షా షహిద్ దర్గాను, గొల్లపూడి హుస్సేన్ మశీదును కూడా వాళ్లే అమ్మి వేశారు. అందులో సంతకాలు కూడా ఉన్నాయి. కావాలంటే వారికి చూపిస్తాను. నేను మాత్రం ఎవరికీ అమ్మలేదు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి: అధ్యక్షా, నేను అడిగింది, గాలిబ్ షా సాహబ్ దర్గా విజయవాడ గురించి. దాని గురించి యాక్షన్ తీసుకోమంటున్నాను. కమాలుద్దీన్ అలీఖాన్ రిట్‌లో కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. ఈ దర్గా మీద యాక్షన్ తీసుకోమంటే హైకోర్టు వాళ్లు గవర్నమెంట్ ఇచ్చిన స్క్వాష్ చేశారు. తరువాత మీర్ అహ్మద్ ఖాన్ లిమిటేషన్ పోయేటట్లు అప్పీల్ చేయలేదు. ఇంకొక చోట పోరంకి విలేజ్‌లో కూడా జరిగింది. దానిలో కూడా మీర్ అహ్మద్ అలీఖాన్ ఉన్నారు. దాని మీద ఏమి చర్య తీసుకుంటారు? నేను అడిగిన దానిలో రెండు రకాల ప్రశ్నలున్నాయి. ఈ భూమిని అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్న వారి నుండి రీక్లెయిమ్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా అని అడిగాను. మంత్రిగారు సమాధానం చెబుతూ నాకు అప్లికేషన్ రాలేదు, నేను అమ్మలేదు అంటున్నారు. ఆయన అమ్మారని అనడం లేదు. ఇంతకుముందు ఒక రిపోర్టు వచ్చింది. దాని గురించి చర్యలు తీసుకున్నారా? అని అడిగాను. అన్యాక్రాంతంగా భూములను ఆక్యుపై చేసుకుంటున్నారు. వాటిని రీక్లెయిమ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: అధ్యక్షా, హౌస్ కమిటీ రిపోర్టులో తప్పు పట్టడం దరిగింది. గాలిబ్ సాహబ్ దర్గా గురించి వారు అడగడం జరిగింది. 84లో దాని గురించి జి.ఒ. ఇష్యూ చేయడం జరిగింది. అది హైకోర్టులో ఉంది. సబ్‌జ్యుడిస్ అని చెప్పి తెలియచేస్తున్నాను.

## రాజాం పట్టణానికి త్రాగు నీటి సరఫరా

ప్రశ్న నెం .229 (2786-కె)

శ్రీ కె. గణపతిరావు (పునుకూరు) ః గౌరవనీయులైన పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

శ్రీ కె. గణపతిరావు (పునుకూరు) ః గౌరవనీయులైన పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. శ్రీకాకుళం జిల్లా, రాజాం పట్టణానికి నాగవల్లి నది నుండి త్రాగునీరును అందించే ఉద్దేశంతో రు. 3.00 కోట్ల ఖర్చుతో వేసిన పైపులైన్లు, నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా వున్నమాట వాస్తవమేనా?
ఆ. ఈ వేసవికాలంలో పట్టణాలలో పైపులైన్లు వేసి, త్రాగునీటిని సరఫరా చేయాలని వుద్దేశిస్తున్నారా? అయితే ఆ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?
ఇ. రాజాంలో సారధి ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించిన మాట వాస్తవమేనా? అయితే దాని డిజైనును మార్చడానికి గల కారణాలు ఏమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ పి. శ్రీనివాసరెడ్డి)**

అ. లేదండీ. అవి పని చేస్తున్నాయి. వాటినుండి ఆరు జనావాసాలకు నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.
ఆ. లేదండీ.
ఇ. అవునండీ. రాజాం వద్ద స్థలం బాగా ఎత్తు ప్రదేశంలో వుండడం వల్ల మెరుగైన సరఫరాకు అనుకూలంగా వుంది.

శ్రీ కె.గణపతి రావుః మేడమ్ స్పీకర్, రాజాం సారధి వాటర్ స్కీమ్ క్రింద నిర్మించడం జరిగింది. మంత్రిగారు సమాధానంలో ఆరు జనావాసాలకు నీరు అందించడం జరుగుతుందని చెప్పారు. మెయిన్ విలేజెస్‌లో 25వేల పాపులేషన్ ఉంది. అక్కడున్న జనానికి నీరు అందడం లేదు. మంత్రిగారు దానిపై తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు ఆమోదం సమయంలో నాగావళి వద్ద నుంచి రాజాం వరకు సిమెంట్ పైప్స్ వేయడానికి ఆమోదం జరిగింది. సబ్‌సెక్వెంట్‌గా దానిని పివిసి పైపుల క్రింద మార్చడం జరిగింది. అందువల్ల ఏదైనా రిపేర్ వస్తే హైదరాబాదు నుంచి ఆ కంపెనీకి సంబంధించిన వారే రావలసిన అవసరం ఉంది. దానికి అప్పుడప్పుడు సమస్య ఏర్పడుతుంది. ఉంగరాడి మెట్ట దగ్గర ఓవర్ హెడ్ ట్యాంక్ కట్టి పైన గ్రావిటేషన్ 12 కి.మీ. నీరు పంపుతామనే ఎస్టిమేట్‌లో ఉంది. ఈ ప్రాజెక్టు అమలు జరిగే టైమ్‌లో ఉంగరాడి మెట్ట వద్ద ఓవర్ హెడ్ ట్యాంక్ 20 హెచ్‌పిని 50 హెచ్‌పి క్రింద మార్చి ఆ ఫోర్స్ మీద పంపడం వల్ల ఈ పైప్‌లైన్‌కు ప్రతీసారి రిపేర్ వస్తుంది. రాజాం సారధి ముందు రెండు విలేజెస్ ఉన్నాయి. వాటికి వేరు వేరు ట్యాంక్సు కట్టే ఉద్దేశ్యంతో అప్పుడు డిజైన్ చేయడం జరిగింది. దానినే రాజాంలో పెట్టడం వల్ల ఇంటర్నల్ పైప్‌లైన్‌కు ఎక్కువ ఎస్టిమేట్ ఆమోదం అవుతుంది. దీని వల్ల డిలే జరుగుతుంది. ఇంటర్నల్ పైప్‌లైన్‌ను ఎప్పటిలొగా పూర్తి చేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన మాట కూడా వాస్తవం . ఈ పది గ్రామాలకు కలిపి మొత్తం 27వేల జనాభాకు నిర్దేశించిన పథకం . ఆరు గ్రామాలకు ఇంతవరకు ఇస్తున్నాము. మిగతా నాలుగు గ్రామాలకు ఇవ్వవలసిన అవసరం

ఉంది. రాజాం దగ్గర ట్యాంక్ కట్టడానికి గల కారణం నాలుగు గ్రామాలకు నీరు వెళ్లవలసి ఉంది. లెవెల్స్ పర్మిట్ చేయకపోవడం వల్ల రాజాం దగ్గర 130 మీ. ఎత్తున్న ప్రదేశంలో కట్టారు. అయినప్పటికీ అక్కడి నుండి డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ నాలుగు గ్రామాలకు ఇవ్వాలి. అందులో గ్రామ పంచాయితీ వారు కంట్రిబ్యూషన్ ఇస్తామన్నారు. ఆ విధంగా వారి నుండి తీసుకొని మిగిలిన ఫండ్సును ప్రొవైడ్ చేసి డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్‌ను కూడా పూర్తి చేయడం జరుగుతుంది.

## టి.టి.డి. లో 'చేతి పట్టీ' ల తయారీలో నిధుల దుర్వినియోగం

క్వ .నెం .230 (795)

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) , శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) ః గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. తిరుమలలో సుదర్శనం కంప్యూటర్ టోకెన్ సిస్టం కోసం చేతి కంకణాలను తయారు చేయడంలో భారీ స్థాయిలో నిధులు దుర్వినియోగం అయిన విషయం నిజమేనా?
ఆ. అయితే బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యలేమిటి?
ఇ. చేతికంకణాల తయారీ కోసం టెండర్లను పిలిచారా?
ఈ. అయితే ఆ వివరాలేమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి. శివరామరాజు)**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. అవునండీ.
ఈ. ఈ విధానంలో రెండు భాగాలున్నాయి, అవి:

1. చేతి కంకణాల సరఫరా.
2. చేతి కంకణాలను కట్టేందుకు కౌంటర్లను నిర్వహించేందుకు కంప్యూటర్లు, నెట్ వర్క్‌తో పనివార్లను సమకూర్చడం .

చేతి కంకణాల సరఫరాకు సంబంధించి అతి తక్కువ టెండరుదారు అయిన హైదరాబాదులోని మెస్సర్స్ బార్‌ట్రోనిక్స్(ఇండియా) లిమిటెడ్‌కు కాంట్రాక్టును యివ్వడమయింది.

చేతి కంకణాలను కట్టేందుకు కౌంటర్లను నిర్వహించేందుకు కంప్యూటర్లు, నెట్‌వర్క్‌తో పనివార్లను సమకూర్చడానికి సంబంధించి అతి తక్కువ టెండరుదారు అయిన బెంగుళూరు లోని మెస్సర్స్ బిల్డింగ్ నెట్‌వర్క్ ఆటోమోషన్ ప్రయివేట్ లిమిటెడ్‌కు కాంట్రాక్ట్‌ను యివ్వడమయింది.

డా.కె.లక్ష్మణ్ః అధ్యక్షా, దీని మీద స్పష్టమైన సమాధానం ఇవ్వడంలో మంత్రిగారు సహకరించవలసిందిగా కోరుతున్నాను. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో రోజూ దాదాపు 40 నుంచి 50 వేల మంది తిరుమలేశుని దర్శనార్థం రావడం జరుగుతుంది. అందుకోసం 25వేల మందిని అకామడేట్ చేసే రీతిలో క్యూ కాంప్లెక్స్ కట్టడం జరిగింది.

(అంతరాయం)

క్యూకాంప్లెక్స్ కట్టి దర్శనం సులభతరం చేసిన తరువాత రిస్ట్‌బ్యాండ్ ఇంట్రడ్యూస్ చేయడంలో మీ ఉద్దేశ్యమేమిటి? మరల అదనంగా ఎల్ అండ్ టీ కంపెనీ ద్వారా క్యూ కాంప్లెక్స్ కడుతున్నారు. రిస్ట్ బ్యాండ్ ఇంట్రడ్యూస్ చేయడంలో గల పర్పస్ ఏమిటో తెలియచేయాలి.

ఉ.9.50

రిస్ట్ బ్యాండ్ సిస్టమ్ ఇంటర్‌డ్యూస్ చేసిన తరువాత మొదటి 8 నెలల్లోనే ఫేయిల్ అయినట్లుగా భావించడం జరిగింది. కొంత మంది పత్రికా విలేఖరులను కూడ సర్వే నిమిత్తం పంపించడం జరిగింది. బెంగళూరు సంస్థకు కాంట్రాక్టు ఇచ్చినట్లుగా చెప్పారు. మొదటి దశలో ఆ కంపెనీకి చెల్లించిన రేటు ఎంత, రెండవ దశలో ఇచ్చిన రేటు ఎంత? రిస్ట్ బ్యాండ్ కాస్ట్ ఎంత? దానిని నిర్వహించేందుకు మీరు చెల్లిస్తున్న కాస్ట్ ఎంత? అంతేకాకుండా, దేవస్థానంలో దాదాపు 13 వేల మంది ఉద్యోగస్తులుండగా, వారికి నిర్వహణా బాధ్యతలు అప్పగించకుండా, ప్రయివేట్ కంప్యూటర్ సంస్థలకు ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? తమ సంస్థల అడ్వర్టైజ్‌మెంట్ నిమిత్తం అనేక ప్రయివేట్ సంస్థలు రిస్ట్ బ్యాండ్‌ను ఉచితంగా సరఫరా చేసేందుకు ముందుకు వచ్చినప్పటికీ, వాటికి అనుమతినివ్వకుండా, సుమారు రెండు కోట్ల రూ.లు వెచ్చించి, బెంగళూరు సంస్థకు నిర్వహణా బాధ్యతలు ఎందుకు అప్పజెప్పారు? దానికి గల కారణాల గురించి మంత్రిగారు స్పష్టమైన సమాధానాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు : తమరు టైమ్ కొంచెం ఎక్కువ ఇస్తే, మళ్లీ ప్రశ్నలు అడగకుండా చెపుతాను. అమ్మా, తిరుమలకు వచ్చే భక్తులు క్యూ కాంప్లెక్స్‌లో దాదాపు 24 నుండి 30 గంటల వరకు వేచి ఉండి భగవంతుని దర్శనం చేసుకోవడం వల్ల భక్తులకు ఇబ్బంది కల్గుతున్నది. కాబట్టి వేచి ఉండే కాల వ్యవధిని తగ్గించి, ఆ సమయంలో ఇతర దేవాలయాల్ని సందర్శించుకొనే వీలు కల్పించేందుకు గాను , ఫలానా టైమ్‌కు భగవంతుని దర్శనం అవుతుందని ఒక నిర్దిష్ట సమయాన్ని సూచిస్తూ చేతికి కంకణాలు కట్టే పద్ధతి మొట్టమొదటిసారిగా 18-3-1999వ తేది ఉగాది రోజున ప్రారంభించబడింది. ఇటువంటి విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదు. ట్రయల్ బేసిస్‌గా, మొట్టమొదట ఆరు లక్షల టోకెన్సతో ప్రారంభించడం జరిగింది. అప్పుడు ఒక్కొక్క టోకన్ ధర రూ.2.50 పైసలు చొప్పున 15 లక్షల రూ.లు ఖర్చు అయింది. ఆ ఆరు లక్షల మంది భక్తులు సులభంగా నిర్దిష్ట సమయానికల్లా దర్శనం చేసుకొన్న పద్ధతి బాగుందని యాజమాన్యం భావించి, తదుపరిగా టెండర్లు పిలిచారు. అయితే క్వాలిఫైడ్ పర్సన్స్ ఎవరూ ముందుకు రాకపోవడంతో యాజమాన్యం వారితో మళ్లీ సంప్రదింపులు జరిపి, ఒక్కొక్క టోకన్‌కు రూ.2.30 చొప్పున 19 లక్షల టోకన్లును తీసుకోవడం జరిగింది. దానికి గాను 43 లక్షల 70 వేల రూ.లు చెల్లించడమయింది. అది అయిన తరువాత, టెండర్స్‌ను రెండుగా విభజించడం జరిగింది. ఒకటి రిస్ట్ బ్యాండ్‌ను సరఫరా చేయడం, రెండవది, రిస్ట్ బ్యాండ్స్‌ను భక్తుల చేతికి ధరింప చేసి, కంప్యూటర్‌లో ఫీడ్ చేయడం . ఈ రెండు పనుల్ని 1999, మే నెలలో ప్రవేశపెట్టారు. 1999వ సం .లో టెండర్లు పిలిచినపుడు,సిండికేట్ ప్రింటర్స్ లిమిటెడ్, నోయిడా 75 పైసలకు, బ్రాడ్‌లైన్ కంప్యూటర్స్ సిస్టమ్స్ , చెన్నై 52పైసలు, బార్‌ట్రానిక్స్ (ఇండియా) లిమిటెడ్, హైదరాబాద్ 39 పైసలకు, బిల్డింగ్ నెట్‌వర్క్ ఆటోమేషన్ ప్రయివేట్ లిమిటెడ్, బెంగళూరు రూ.6.65 పైసలకు, ఎస్.కె.లాబెల్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్, చెన్నై 70 పైసలకు టెండర్స్ వేశారు. 75 లక్షల టోకన్స్ సరఫరా చేసే పనిని హైదరాబాద్‌లోని మెసర్స్ బార్‌ట్రోనిక్స్ (ఇండియా) లిమిటెడ్‌కు అప్పజెప్పడమయింది. ఎందుకంటే వారే చాల తక్కువ కోట్ చేశారు. ఈ టెండర్స్ పరిశీలించి,ఆమోదించేందుకుగాను ఏడుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీలో ప్రొ.శఠగోపన్, డైరక్టర్, ఐఐఐటి, బెంగుళూరు, ప్రొ హెచ్.ఎన్.మహబల(రిటైర్డు), డిపార్టుమెంట్ ఆఫ్ సిఎస్ అండ్ ఇ, ఐఐటి, చెన్నై, ప్రొ.ఎం. ఎల్. సాయికర్, ప్రొఫెసర్ అండ్ హెడ్, ఐటి డివిజన్, ఐపిఇ, సికింద్రాబాద్, అంతేకాకుండా టిటిడి ఫైనాన్షియల్ అడ్వయిజర్, ఛీఫ్ఇంజనీర్, టి.టి.డి. కూడ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ అప్రూవ్ చేసిన తరువాతే అంగీకరించడమయింది. ఆ తరువాత 75 లక్షల టోకన్లును భక్తుల చేతికి కట్టి, కంప్యూటర్‌లోఫీడ్ చేసే బాధ్యతలను ఒక్కొక్క

కంకణానికి  గాను 36 పైసలు, నిర్వహణకు గాను రూ.1.10లు వెరసి, రూ.1.46పైసల చొప్పున బెంగళూరులోని బిల్డింగ్ నెట్‌వర్క్ ఆటోమేషన్ ప్రయివేట్ లిమిటెడకు ఇవ్వడమయింది. ఇందులో మిస్‌అప్రాప్రియేషన్ జరగడానికి ఎట్టి అవకాశం ఉందని మీరు భావించినా, మీ దగ్గర స్పెసిఫిక్ గా ఆధారాలు ఉంటే, వాటిని నాకు పంపితే, తప్పనిసరిగా మీరు కోరిన వారితో ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నాను.

డా.కె.లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, మంత్రిగారు తమ జవాబులోనే స్పష్టంగా చెప్పారు. మొట్టమొదట, రిస్ట్‌బ్యాండ్‌ల నిర్వహణ కొరకు రూ.2.50 లు ఇవ్వడం జరిగిందన్నారు. ఉగాది తరువాత దానిని మార్చడం జరిగిందని చెప్పారు. కాబట్టి ఇందులో రూపాయలు చేతులు మారాయని అర్థమవుతున్నది. రిస్ట్ బ్యాండ్ ఖరీదు 36 పైసలు, నిర్వహణకు రూ.1.10 అవుతుందని మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. అయితే టి.టి.డి.లో 13 వేల మంది ఉద్యోగస్తులున్నప్పటికీ, వారికి ఈ బాధ్యతలు అప్పజెప్పకుండా, కేవలం ఒక సంస్థను పెంచి, పోషించడానికి గాను ఒక్కొక్క కంకణాన్ని కట్టినందుకు రూ.1.10 చొప్పున సంవత్సరానికి కొన్ని కోట్ల రూపాయాల్ని అదనంగా దేవుడి సొమ్మును ఎందుకు వెచ్చించవలసి వస్తున్నది? ఒకవైపున క్యూ క్యాంప్లెక్స్‌లో భక్తులు గంటల కొద్దీ వేచి ఉండకుండా చేసే నిమిత్తమై ఈ రిస్ట్ బ్యాండ్ విధానాన్ని ప్రవేశపెట్టామని మంత్రిగారు చెపుతూ, మరోవైపున కొత్తగా మరో క్యూ కాంప్లెక్స్‌ను నిర్మించే బాధ్యతలను ఎల్ అండ్ టి కంపెనికీ ఎందుకు అప్పజెప్పవలసి వచ్చింది? అదనపు క్యూ కాంప్లెక్స్ యొక్క అవసరం ఏమిటి? ఇందులోకూడ అవకతవకలు జరిగాయని మంత్రిగారే చెప్పారు. ప్రతి ఒక్క రిస్ట్ బ్యాండ్ మీద మీరు అనవసరంగా రూ.1.50 పైసలు వృధా చేస్తున్నారు. కంకణం కట్టించుకున్న వాళ్లు భగవంతుని దర్శనం చేసుకున్నారో లేదో కూడ చూడటం లేదు. దాని వల్ల, ఈ కంపెనీ వారు రిస్ట్ బ్యాండ్‌లను కట్టిన అయిదు నిమిషాలకే మార్చేసి, తీసేస్తున్నారు. అక్కడి అధికారులు ఎవరూ ఇటువంటి అవకతవకలపైన చర్యలు తీసుకోవడం లేదంటే, వారంతా కుమ్మక్కు అయినట్లుగా స్పష్టమవుతున్నది. కాబట్టి మంత్రిగారు ఈ మూడు విషయాల మీద ఒక స్పష్టమైన జవాబు చెపితే, ఈ విషయాలన్నీ తేటతెల్లమవుతాయి. అంతేకాకుండా అన్ని విషయాలు బయటకు రావాలంటే, ఒక సభా సంఘాన్ని వేసినట్లయితే దేవస్థానానికి కల్గుతున్న కోట్లాది రూపాయల నష్టాన్ని నివారించడానికి అవకాశం ఉంటుంది. అక్కడి అధికారులు లక్షల రూపాయాల్ని స్వాహా చేస్తున్నారు. అవన్నీ బయటకు వస్తాయి. కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను ఒక సభా సంఘాన్ని నియమించవలసిందిగా.

ఉ. 10.00

శ్రీ డి.శివరామ రాజు :- అమ్మా, అతను ఆవేదన చెందుతున్నంత ప్రమాదం ఏమీ లేదు. దానికి మొత్తం ఖర్చు రూ. రెండు కోట్ల లోపే. పేపర్లో అందరం చూశాము. సిబ్బంది మేము చూస్తాము అన్నారు. అదనంగా యింకా ఎందుకు తీసుకు వస్తున్నారు అన్న దానికి సమాధానం ఏమంటే, ఒక వంద మంది ఎక్కువ కావాలన్నారు. అందుకు గాను రూ.60 లక్షలు ఖర్చు అవుతుంది. దాని వల్ల లాభం వచ్చేదేమీ లేదు. ఈ వందమంది ఉద్యోగులను పెంచి రూ. 60 లక్షలు ఖర్చు పెట్టేకన్నా , మామూలుగా నీతిగా జరుగుతున్నది. దీనికి వారు ఒప్పుకున్నారు. కంప్యూటరైజేషన్ సిస్టం కొని వారికి యిచ్చినట్లయితే , వంద మంది ఎక్కువ స్టాఫ్‌కి యిచ్చినంత పని జరుగుతుందన్న ఉద్దేశ్యంతో నిపుణుల కమిటీ ఆ నిర్ణయానికి వచ్చింది తప్ప మరో వ్యవహారం కాదు.

రెండవ విషయం క్యూ కాంప్లెక్స్‌లు దేనికంటే , దానిలో వెయిటింగ్ రూమ్స్ క్రింద వారికి అన్ని సౌకర్యాలు కల్పించే టైపులో ఆ క్యూ కాంప్లెక్స్ కట్టడం జరిగింది. దానికి మామూలుగా కాకుండా ఒక ప్రత్యేక మైన డిజైన్‌తో దానిని తీర్చిదిద్దు తున్నాము. తరువాత దర్శనానికి సౌకర్యార్థం ఈ కౌంటర్ మెయిన్టేన్ చేయడం కోసం కార్డుతో కుదిరేది కాదని ఈ నిర్ణయానికి రావడం జరిగింది. దానిని గూర్చి ఇదివరకే చెప్పాను.

తరువాత ప్రైవేట్ కంపెనీ, ప్రైవేట్ కంపెనీ అంటున్నారు. ఈ ప్రైవేట్ కంపెనీల ఈ సమయం ఓపెన్‌గా ఎక్కడా అవసరం లేదు. క్యూ కాంప్లెక్స్ టిటిడి కే చాలామంది వెళ్లడం ఫేల్ అవడం , ముగ్గురో, నలుగురో ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ పరిశీలించిన తరువాత జరిగింది మీకు యింకా అనుమానం అయితే మీవద్దకు స్పెసిఫిక్‌గా రిపోర్టులు ఏమైనా వుంటే యివ్వండి. తప్పని సరిగా వాటిని ఎంక్వయిరీ చేసి తమకు తెలియజేస్తామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

ఒక గౌరవ సభ్యుడు : హౌజ్ కమిటీ వేయండి .......

MADAM SPEAKER: No, I will not allow anybody.

(అంతరాయం )

శ్రీ డి.శివరామ రాజు :– దీనికి కూడా హౌస్ కమిటీ ఏమిటి? రిపోర్ట్ చేసి సవాళ్లు విసురుతారు. అంత మోసం లేదు. ఇది రూ. రెండు కోట్ల వ్యవహారము. మీరు చెప్పిన వారి చేత ఎంక్వయిరీ చేయిస్తాను. దీనికి పెద్ద హౌస్ కమిటీ అవసరం లేదు.

MADAM SPEAKER: No, I will not allow anybody.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :– ఇంద్ర సేనా రెడ్డి గారూ సింగిల్ సప్లిమెంటరీ . డా. లక్ష్మణ్ గారే అడగాలి.

డా కె.లక్ష్మణ్ :– అధ్యక్షా, స్పష్టంగా అడిగాను. మొట్టమొదటి సారిగా రూ.2.50 పైసలు యివ్వడం జరిగింది. సెకండ్ టైము 39 పైసలు రిస్ట్ బ్యాండ్ కోసం, రూ.1.30 నిర్వహణ ఖర్చు పేరుతో, ఆ సంస్థ ఖర్చు పెడుతున్నది. ఎందుకంత వ్యయాన్ని ఈ రోజు చేస్తున్నారు. అదీ కాకుండా టిటిడి కి సంబంధించిన సిబ్బంది 13 వేల మంది వున్నారు. వాళ్లకు అవకాశం యిస్తే వాళ్లు మేనేజ్ చేయడానికి సిద్ధంగా వున్నారు. అదేవిధంగా అనవసరంగా ప్రతి ఏడాది అదనంగా ఎందుకు వెచ్చిస్తున్నారు? ఒక వైపు క్యూ కాంప్లెక్స్ నిర్మిస్తారా? మరో వైపు ఈ క్యూ కాంప్లెక్స్ అన్నీ పారిశుద్ధం లేకుండ వున్నాయి ఎవరూ కూడా ఈ కాంప్లెక్స్‌లలోకి పోక పోవడం వల్ల అదంతా కూడా అన్ హైజెనిక్ అవుతున్నది. అదనంగా ఎందుకు ఈ వ్యయాన్ని భరిస్తున్నారు. ఎందుకు ఆ సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. క్రింద తిరుపతిలో యిస్తే అర్థం వుంటుంది పైన తిరుమలలో చేయవలసిన అవసరం ఏమిటి? ఆ విధంగా చేయడం వల్ల తిరుమలలో తిరిగి చూసే ప్రదేశాలేవీ ఎక్కువగా లేవు. జమ్మూలో వైష్ణవీ దేవి మాత వద్దకు వెళ్లేపుడు ఈ టోకెన్ సిస్టం, రిస్ట్ బ్యాండ్స్ ఇస్తే ఫరవాలేదు. ఎందుకంటే పైకి వెళ్లడానికి టైము పడుతుంది. ఈ లోపు క్రింద 4, 5గంటలు తిరిగి ఇతర ప్రదేశాలను చూడ వచ్చు. మరి ఇక్కడ మన క్రింద తిరుపతిలో అయితే ఫరవాలేదు కానీ, తిరుమలలో ఏప్రదేశాలున్నాయి అన్న ఉద్దేశ్యంతో మీరు ఇస్తున్నట్లు? దాదాపు 12 గంటలు, 24 గంటలు ఏమి చూస్తారని యిస్తున్నారు? కేవలం వాళ్లను పెంచి పోషించడానికే దీనిని చేస్తున్నారని, కనుక దయచేసి దీనిపై ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.శివరామ రాజు :– మేడమ్ స్పీకర్, వీరి అనుమానం అంతా రూ. 2.50 పైసలు, 2.30 పైసలు ఎందుకయిందని. ఆ కంపెనీలు నెగోసియేషను ఎక్కువ చేశారని. అమ్మా, ఆ కంపెనీ తర్వాత ఏ కంపెనీ కూడా దీని కోసం ముందుకు రాలేదు. That is only a trial basis. ఇది ఎలా ఉపయోగపడుతోందో అన్నదాని కోసం ఒక లక్ష కంకణాలు రూ.2.50 చొప్పున

తెచ్చాము. తర్వాత మళ్లీ వేరే టెండర్సు పిలిస్తే రాలేదు. ప్రపంచవ్యాప్తంగా పిలిచాము. అయినా ఎవరూ రాకపోతే నెగోసియేషన్సుతో గత సంవత్సరం రూ.2.50కి ఒప్పుకున్నారు కాబట్టి, దానిని తగ్గించి తీరాలని అడగటం జరిగింది. అది రూ.2.30కి తగ్గించడం జరిగింది. అప్పుడు 19 లక్షలు తీసుకున్నారు. అది కూడా రూ.2.30కి. తర్వాత టెండర్లో రూ.1.10కి ఖాయమైంది. అదే ఇప్పుడు నడుస్తున్నది.

సిబ్బంది, సిబ్బంది అంటున్నారు. దానికి లింక్ పెడితే కుదిరేది కాదని నిర్ధారణకు వచ్చి యాజమాన్యంతో సంప్రదించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాము.

(అంతరాయం )

That is the lowest quotation. అమ్మా అది స్పెషల్ వెరైటీ మామూలుది కాదు. ఏదో మామూలుగా రోడ్ కాంట్రాక్ట్, బిల్డింగ్ కాంట్రాక్ట్ కాదు. ఇది ఒక టైప్ ఆఫ్ కాంట్రాక్ట్. దానికి స్పెసిఫిక్‌గా వచ్చే వాళ్లు లేరు.

## నల్గొండ జిల్లా డి. కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీ వి. శ్రీనివాస్ కుటుంబానికి నష్టపరిహారాన్ని చెల్లించుట

స్వల్పవ్యవధి ప్ర. సెం. 230-ఎ (2791-జి)

S/SRI SANKINENI VENKATESWARA RAO, R. PRAKASH REDDY (Naarasampet) , DR. N. SUDHAKAR RAO, B. RAJA SEKHAR REDDY (Nandikotkur) : Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that Sri Velamakanti Srinivas, S/o. Sambaiah, D. Kothapalli village, Arva Palli Mandal Nalgonda District died in the Bandar Canal Penumalurru, Kankipadu Constituency, Krishna District on 26/2/2001 and not traceable;
b) Whether the government have made any enquiry in this regard for tracing of the dead body of the said person;
c) Whether any compensation has been paid to the family of the deceased;
d) If not, the reasons therefor?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RJU) :**

a) No Sir,
b) The matter has been referred to the Collector Krishna after this Question has been received for enquiry and report. The Collector after enquiry has reported that there was no such case of death registered with the Asst. Commissioners of Police, Division-I & II Vijayawada.
c) The Collector has referred the matter to Sub-Collector for enquiry. The Sub-Collector has enquired with the Asst. Commissioners of Police, Divisions-I & II of Vijayawada in this regard. The Asst. Commissioners of Police, Vijayawada, Division-I & II have reported that no such incident had happened in their Divisions. As no such incident has been reported or registered, the question of payment of any compensation does not arise.
d) As no such incident has been reported, the question of payment of compensation does not arise.

ఉ 10 . 10

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు : మేడమ్ స్పీకర్, నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో బలహీనవర్గాలకు సంబంధించి గౌడ కులానికి చెందినవ్యక్తి అరవపల్లి మండలం డి కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పొట్టకూటి కోసం కృష్ణాజిల్లా కంకిపాడు నియోజకవర్గం, పెనములూరు గ్రామానికి పనికోసం వెళ్లి బందరు కాలువలో పడిచనిపోవడమే కాకుండా శవం కూడా దొరకలేదు . అతనికి 4, 1 సంవత్సరం కల ఇద్దరు పిల్లలు వున్నారు . వారి ఫోటోలను తమద్వారా మంత్రిగారికి పంపుతున్నాను . ఇందుకు సంబంధించి రెవిన్యూ పరంగా గానీ, పోలీసు పరంగా గానీ కేసు నమోదు కాలేదు . కేసు నమోదు కాకపోవడం, పోస్ట్‌మార్టం కూడా జరగనందున ఇతనికి ఆపద్భంధు ద్వారా సహాయం వచ్చే అవకాశం కూడా లేదు . మీద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ప్రభుత్వపరంగా కేసు నమోదు చేసి విచారణ జరపడమే కాకుండా, ఈ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

SRI P. ASHOK GAJAPATHI RAJU: I don't dispute the poverty levels. The Hon'ble Member is asking for compensation for a missing person. I am not questioning his concern, but there are certain norms according to which the Government functions.

MADAM SPEAKER: Question No. 2792-B is postponed at the request of the Member.

## జీరో అవర్

శ్రీ జి. వెంకట రెడ్డి (దుగ్గిరాల) : అధ్యక్షా, ఈ విషయం మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించింది . ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిలాల్లో స్వర్గీయ యన్ టి రామారావు గారు 1985 లో పులిచింతల ప్రాజెక్టుకు ఫౌండేషన్‌స్టోన్ వేశారు. దీనికి ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి ఎకరానికి బస్తా చొప్పున ఇచ్చేవిధంగా అంగీకరించడం జరిగింది . అది కూడా ఆరోజు 1985 ఎస్టిమేషన్ ప్రకారం రు 500 కోట్లు కాగా, దానిని ఇప్పుడు రు 800 కోట్లుగా నిర్ధారించడం జరిగింది . 45 టిఎంసి వాటర్‌తో ఒక రిజర్వాయరును కట్టాలని శంకుస్థాపన చేశారు గానీ ఇంతవరకు ఒక ఇన్వెస్టిగేషన్ సర్కిల్‌ను ఏర్పాటుచేయడం గానీ, దానిపై ఒక్క రూపాయి ఖర్చుచేయడం గానీ జరగలేదు . దీనిద్వారా కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాలు మొదటిపంట, రెండవపంటకు నీరు కావాలంటే రిజర్వాయరు తప్పనిసరిగా నిర్మించాలి లేకపోతే ఎడారిగా మారే అవకాశం ఉంది . కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి జిల్లాల నుండి ఎకరానికి ఎంతకావాలో, ఆ రోజు బస్తా ప్రాజెక్టు పూర్తవుతుందని అన్నారు . ఈరోజు మంత్రిగారిని కోరేది ఎకరానికి రు 500 లు ఇస్తే 50 సరిపోతుంది కాబట్టి ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి ప్రాజెక్టును వెంటనే ప్రారంభం చేయకపోతే మొదటిపంట, రెండవపంటకు ఎస్యూరెన్స్ లేదు కనుక వెంటనే ప్రభుత్వం స్పందించి దీనిని టేకప్ చేయాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ కె.ఇ. ప్రభాకర్ : గౌరవ శాసనసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను . తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి) : అధ్యక్షా, ఈయొక్క అంశం కార్మిక శాఖ మంత్రిగారికి సంబంధించినది . రాష్ట్రంలోని ఇఎస్ ఐ హాస్పిటల్స్‌లో ప్రైవేటు మరియు లిమిటెడ్ కంపెనిలలో పనిచేసే కార్మికులు, కంపెనీ యాజమాన్యానికి డబ్బు చెల్లించడం ద్వారా ఇన్స్యూర్ చేసుకుని ఇన్స్యూర్డ్ పర్సన్స్‌గా ట్రీట్ అవుతున్నారు . అయితే ఆ కార్మికులకు ఇఎస్ ఐ హాస్పిటల్స్‌లో సరైన వైద్యం జరగడంలేదు . వారు కేవలం ఉచితంగా వచ్చినవ్యక్తులుగా చూడబడుతున్నారు . వారు ఇన్స్యూర్డ్ వ్యక్తులైనందున ప్రభుత్వం జాగ్రత్తగా ట్రీట్ చేయవలసి ఉండగా ఆ విధంగా జరగకపోగా గతంలో ఎక్కువ రోగాలబారిని పడినవారికి నిమ్స్ వంటి హాస్పిటల్స్‌కు పంపే అవకాశం ఉండేది . అయితే ప్రభుత్వం నుండి వారికి కోట్ల రూపాయల బకాయి రావలసి ఉన్నందున వారు ట్రీట్‌మెంట్ ఇవ్వడంలేదు . ఇక ధర్మాసుపత్రులైన గాంధీ, ఉస్మానియా

హాస్పిటల్స్‌కు వారిని పంపడం చాలా శోచనీయం. కాబట్టి మంత్రిగారిని తమద్వారా కోరేది ఇన్స్యూర్డ్ కార్మికులకు ట్రీట్‌మెంట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాబట్టి దీనిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . స్పెషల్‌కేసులకు సంబంధించి కూడా సీలింగ్ పెట్టారు . నాకు తెలిసిన ఒక ప్రైవేటు కంపెనిలో పనిచేసే కార్మికుని కొడుకుకు హార్ట్ ఆపరేషన్ చేయవలసి ఉండగా కేవలం 75 శాతం కంటే ఎక్కువ ఇవ్వలేమని చెప్పి ఆ కేసును పక్కన పెట్టడం చూస్తే వారికి సరైన న్యాయం జరగడంలేదని అనిపిస్తున్నది . ఇందుకు సంబంధించి మంత్రిగారు ఆర్థికశాఖ నుండి అనుమంతి పొంది, వారికి పూర్తిస్థాయిలో వైద్యసహాయం అందించేందుకు గాను ప్రభుత్వనిర్ణయాని మార్చవలసి ఉంది. ఇన్స్యూడ్ పర్సన్స్‌కు వైద్యం ఏ స్థాయిలో అవసరం పడినా తప్పకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . ప్రభుత్వం దీనిమీద సంపూర్ణమైన చర్యలు తీసుకుని నిమ్స్‌కు కట్టాల్సిన బకాయిలు కడితే కార్మికులకు ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . ఆ వైపుగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ సి కృష్ణా యాదవ్ : గౌరవసభ్యులు ఐ జి పేషెంట్స్ విషయం, బకాయిల విషయం గురించి చెప్పారు . తప్పకుండా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this is about slaughter house in New Boiguda which was constructed by Britishers more than 75 years ago. For the last 75 years, some people have been doing their business and more than 75% of them are belonged to minority community and they are called as 'Koreshis' This slaughter house is situated in five acres of land and now it is reduced to three acres. One acre land was taken over by the Collector, Hyderabad and issued pattas to weaker sections people and another one acre land was taken over by Hyderabad Metro Water Works and Sewarage Board. The Koreshis used to use this land for loading and unloading of cattles and goats. Out of remaining three acres of land, it was proposed by the Hyderabad Collector to give away one acre land to ICRISAT. In this connection, I request the Hon'ble Minister for Revenue to kindly take initiative and stop alienation of this land.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I have made a note of it and I will look into it.

ఉ.10.20

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ విషయం రెవిన్యూ మినిస్టర్ గారికి సంబంధించింది. గ్రామ సేవలకులకు సంబంధించిన సమస్యలపై ఈ రోజున హైదరాబాదులో వారి ర్యాలీ వుంది. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ల ద్వారా ఎం.ఆర్.ఒ.లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఏమిచ్చారంటే, administration has requested the MRO officers. The contents of the representation regarding not to participate in Chalo Assembly, Hyderabad on 28th March, 2001. అధ్యక్షా, ఏ నిబంధనల క్రింద ఎం.ఆర్.ఒ.ల ద్వారా దీనిని సర్క్యులేట్ చేయిస్తున్నారు? వాస్తవంగా వారి సమస్యలను ప్రభుత్వం పరిశీలించకుండా దాటవేసిన సంగతి మన హౌజ్‌లోనే రికార్డ్ వుంది. పైగా వారికి సంబంధించిన సమస్యలపై ఏమీ మాట్లాడకుండా ఈ ప్రభుత్వం ఇంత నీచానికి దిగజారింది అంటే, ఇంతకంటె ఘోరమైన విషయం మరొకటి వుండదు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడానికి కలెక్టర్లను వాడుకోవడమనేది ఇంకా నీచమైన విషయం. రెండు అసోసియేషన్లు వేరువేరుగా పరస్పరం కొట్లాడుకున్నాయి, మేము దానిలో ఇన్వాల్వ్ అయ్యామని ఆ మెమోలో వుంది. ఆ రెండు తయారు చేసింది ఎవరు? రెండిళ్లను తగులబెట్టి రొమ్ము గుద్దుకున్నాడని గ్రామాలలో ఒక నానుడి వుంది. ఇప్పటిదాకా 11,000 మంది సైకిళ్లకు దరఖాస్తు పెట్టుకుంటే, 1700 మందికి ఇచ్చామని స్వయంగా మంత్రిగారే ఒప్పుకున్నారు. వారి ఇళ్ల స్థలాలకు

సంబంధించిన సమాచారం జిల్లా కలెక్టర్లకు పోలేదు. కాని ఇది మాత్రం జిల్లా కలెక్టర్‌లకు, ఎం.ఆర్.ఒ.లకు సమాచారం పోయింది, వారిని ఆపుచేయమని అన్నారు.

ఈ రకంగా ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే దౌర్భాగ్యమైన పరిస్థితి వచ్చింది. కనీస వేతనం రు.55, రు.60, వుండాలని అంటున్నాము. పార్ట్‌టైమ్‌గా వారికి మనం ఎంత ఇస్తున్నాము? గ్రామ సేవకులు అంటే, ఆ పేరు లోనే వుంది. వారు గ్రామం మొత్తానికి సేవ చేస్తున్నారు. అడగందే అమ్మ అయినా పెట్టదని, ప్రభుత్వానికి చెప్పుకుందామని వస్తుంటే, దానికి కూడా అడ్డుపడి ఒక కొత్త సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు. దీనికి తగినట్లుగా మీకు ఖచ్చితంగా ఒక లెసన్ రాబోతోంది. దీనిని ఆలోచించవలసిన అవసరం వుంది. మీరు ఇప్పటికైనా సరే, ఈ రకమైన పరిస్థితిని విత్‌డ్రా చేసుకుని, మీరు ఒప్పుకున్న మేరకు వారి సమస్యలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించండి. వారిని ఇద్దరిని విభజించి ఒక వర్గానికి వకాల్తా పుచ్చుకోకండి. ఆ 50,000 మందిలో సుమారు 60 శాతం మంది అట్టడుగు వర్గాల వారు, దళితులు వున్నారు. వారిచేత ఊడిగం చేయించుకుంటే, చరిత్ర మిమ్మల్ని క్షమించదని మీద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు జీరో అవర్‌లో చాలా శాపాలు పెట్టారు మా మీద. గ్రామసేవకుల ర్యాలీ వుందని నాకు తెలియదు, ఇప్పుడే తెలుస్తోంది. కొన్నాళ్ల క్రితం 304 వచ్చింది, ఇక్కడే డిస్కషన్ జరిగింది. వారి సమస్యల గురించి ఇక్కడే చెప్పడం జరిగింది. ఏదిఏమైనప్పటికీ వారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. మానవతా దృష్టితో నోట్ చేసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సయ్యద్ యూసఫ్ ఆలి (కామారెడ్డి) : అధ్యక్షా, ఈ విషయం టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి సంబంధించింది. రాష్ట్రంలో ఈ ప్రభుత్వం 107 ఇంజనీరింగ్ కళాశాలలను అనుమతించడం జరిగింది. కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా రాష్ట్రంలో అన్ని డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌కు, ముఖ్య పట్టణాలకు కలిపి 107 ఇంజనీరింగ్ కళాశాలలను అనుమతించడం జరిగింది. అందులో భాగంగా, నిజామాబాదు జిల్లాలో, నా నియోజకవర్గమైన కామారెడ్డి డివిజన్ హెడ్‌క్వార్టర్స్ కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలోని 10 మండలాలు ఒక మునిసిపాలిటీకి సంబంధించినవి. ఆ డివిజన్‌లో 1999లో కర్షక్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని అనుమతించడం జరిగింది. మరి ఎ.ఐ.సి.టి. నార్మ్స్ ప్రకారం 2 సంవత్సరాలు టెంపరరీ అఫిలియేషన్ రాష్ట్రంలో ఎక్కడైనా పెట్టుకోవడానికి అనుమతి వుంది కాబట్టి 1999-2000 సంవత్సరంలో ఆ కళాశాలను సిద్ధిపేటకు మార్చడం జరిగింది.

అదే విధంగా 2001-02 సంవత్సరానికి హైదరాబాదులోని బోయినపల్లికి మార్చడం జరిగింది. 25 ఎకరాల పనికిరాని భూమిని, ఎకరానికి రు.1000/- చొప్పున కామారెడ్డికి 10, 15 కి.మీ. దూరంలో కేవలం అనుమతి కోసమే కొనుగోలు చేయడం జరిగింది. 2 సంవత్సరాల టెంపరరీ అఫిలియేషన్ కోసం ఒక బిల్డింగ్‌ను కట్టుకోవలసి వుండగా ఇప్పటి వరకు బిల్డింగ్ నిర్మాణానికి ఒక్క పనీ ప్రారంభించలేదు. ఇటీవల ఆ కర్షక్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, లింగ్విస్టిక్ మైనారిటీ పేరుతో మార్పిడి చేసుకోవడం జరిగింది. టెంపరరీ అఫిలియేషన్ ఈ ఆగస్టుతో ముగుస్తుంది కాబట్టి మా డివిజన్ హెడ్‌క్వార్టర్స్ అయిన కామారెడ్డికి కర్షక్ ఇంజనీరింగ్ కళాశాలను మార్చాలని మీ ద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.రాజేంద్ర ప్రసాద్ : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకోవడం జరిగింది. దీని మీద సమాచారాన్ని తెప్పించుకుని దానిని పరిశీలిస్తాను.

శ్రీ జె.బాబాజీరావు (గోపాలపురం) : అధ్యక్షా, నేను అడగబోయే ప్రశ్న ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి సంబంధించింది. మా ప్రాంతంలో ఎన్.హెచ్.5 వుంది. ఆ రోడ్డులో మూడు చోట్ల టోల్ గేట్స్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. అది కొవ్వూరు

నుంచి ఏలూరు మధ్యలో 90 కి.మీ. డిస్టెన్స్‌లో 3 చోట్ల టోల్ గేట్స్ పెట్టి డబ్బు కలెక్ట్ చేస్తున్నారు. వాస్తవానికి లారీ ఓనర్స్, టాక్సీ ఓనర్స్, కారు ఓనర్స్ చాలా ఇబ్బంది పడులతున్నారు. రూల్స్ ప్రకారం 50 కిలోమీటర్ల లోపల రెండవ చోట టోల్‌గేట్ టాక్స్ వసూలు చేయకూడదని వుంది. కొవ్వూరు, ఏలూరుల దగ్గర వుంచి, మధ్యలో కాపవరం దగ్గర వున్న దానిని క్యాన్సిల్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ సహాయం చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ.ఉమా మాధవ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్) : అధ్యక్షా, ఇది టాడీ టాపర్స్‌కు సంబంధించింది. ఎన్నిసార్లు టాడీ టాపర్లు పని చేస్తామని చెప్పినా కూడా, సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ కూడా ....

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

డా. జి.కుతూహలమ్మ (వేపంజరి) : అధ్యక్షా, వేపంజరి నియోజక వర్గంలోని గంగాధర నెల్లూరు మండలంలో 10 సంవత్సరాలుగా ఒక పోలీసు స్టేషన్ వుంది. ఇది అవుట్ పోలీస్‌స్టేషన్‌గానే వుంది. దానికి గెజెట్ నోటిఫికేషన్ ఇచ్చి, రెగ్యులర్ పోలీసు స్టేషన్‌గా మార్చాలని కోరుతున్నారు.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎం.హనుమంతరావు (మంగళగిరి) : అధ్యక్షా, ఇది ప్రకాశం బ్యారేజ్ యొక్క 70 షట్టర్స్‌ను మార్చే పని ......

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

ఉ.10.30

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) : అధ్యక్షా, ప్రభుత్వం అక్షర ఉగాది, అక్షర సంక్రాంతిఅనే మాటలు చెబుతున్నారు. ఇది గ్రంధాలయాలకు సంబంధించిన విషయం . లైబ్రేరియన్ పోస్టులు రాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయి. దానికి సంబంధించి పిటీషన్ పంపుతున్నాను.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ **ఆనం వివేకానందరెడ్డి** (నెల్లూరు) : అధ్యక్షా, నెల్లూరు పట్టణంలో 1996 సంవత్సరం ముఖ్యమంత్రిగారు వచ్చారు. ఫౌండేషన్ వేసిన ఫ్లైఓవర్ ప్రాజెక్ట్ త్వరగా నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది...దానికి సంబంధించి పిటీషన్‌ను పంపుతున్నాను.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

**శ్రీ మాతంగి నర్సయ్య (మైడారం)** : అధ్యక్షా, 6వ వేజ్ బోర్డ్ సింగరేణి కార్మికులకి ఏర్పాటుచేయవలసి ఉంది. అది ముఖ్యమంత్రి చొరవ తీసుకొన్న తరువాత డిసైడ్ అయ్యింది. కానీ ఇవ్వడంలో చాలా ఆలస్యం అవుతోంది. దయచేసి వారికి ఇప్పించవలసిందిగా పిటీషన్‌ను పంపుతున్నాను.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : నల్గొండ జిల్లా బైపాస్‌రోడ్డుకి సంబంధించి భూమిదారుడు బకాయిలు చెల్లించవలసిన వి వెంటనే చెల్లించాలని దానికి సంబంధించి పిటీషన్ పంపుతున్నాను.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

## సభా కార్యక్రమము

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు తమ అనుమతితో ప్రత్యేకంగా ప్రస్తావించదలచిన విషయం . తుమ్మల నాగేశ్వరరావుగారు మార్చ్ 25వ తేదీన కోదాడలో ఈనాడు చర్చావేదిక ఏర్పాటుచేస్తే, నల్గొండ జిల్లాకు సంబంధించి టైల్ ఎండింగ్ భూముల్లో నీరు సరిగ్గా రావడం లేదు. సరిగ్గా వచ్చే విషయాన్ని చర్చించడానికి చర్చావేదిక ఏర్పాటు చేశారు. తుమ్మల నాగేశ్వరరావుగారు ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్. అక్కడికి వెళ్లి రైతులను, అధికారులను చాలా అన్యాయమయిన పదజాలంతో దూషించడం జరిగింది. విమర్శించడం జరిగింది. నిజంగా, గడచిన రెండు సంవత్సరాలలో రాష్ట్ర, కేంద్ర పరిపాలనలో రైతాంగం నిజంగా దారిద్ర్యరేఖకు దిగువన దిగబడిపోయింది.

మంత్రిగారు అక్కడ ఆ సీక్వెన్స్ ఆఫ్ ఈవెంట్స్ చూస్తే ఏమనిపిస్తుందంటే, మంత్రిగారు ముఖ్యంగా ఆలస్యంగా వెళ్లారనీ, వెళుతూనే అక్కడున్న అధికారులను ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించిన సూపరింటెండింగ్ ఇంజనీర్‌ని, మిగిలిన అధికారులను సంభోదించి ' మీరు దరిద్రులు'అని వారిని అనడమే కాకుండా, రైతులను 'వారు కూడా దరిద్రులు, మీరు కూడా దరిద్రులే'అని అన్నారు. ఇది గమనించినట్లయితే ఒక్కటే అర్థమవుతుంది. ఈ ప్రభుత్వానికి రైతాంగంపట్ల ఏ కొంచెం కూడా స్పందన లేదు. వారి సమస్యలు ఏ కొంచెం పట్టించుకోవాలనే ఆలోచన లేదు. వారికి ఏదయినా మేలు చేయాలనే భావం ఏకొంచెమూ లేదు. వారికి ఉన్న సమస్యలు ఎలా ఉంటాయనే ఆలోచన లేకుండా, ఇదేదో ఒక తుమ్మల నాగేశ్వరరావుగారు అన్న విషయమే కాదు. ఇంతకుముందు వారి ప్రక్కన కూర్చున్న నాగం జనార్ధనరెడ్డిగారు మహబూబ్‌నగర్ జిల్లాలో, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే, రైతులు మతి భ్రమించి ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. రైతులు ఎక్స్‌గ్రేషియా కోసం ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. దయచేసి గమనించండని కోరుతున్నాను.

( కాంగ్రెస్ పార్టీ వైపు నుండి షేమ్, షేమ్ అని నినాదలు )

తెలుగుదేశంపార్టీ రైతాంగంపట్ల చేసేది మొసలి కన్నీరుతప్ప మరొకటి కాదు.

( అంతరాయం )

SRI Y.RAMAKRISHNUDU: I am on a point of order

DR.Y.S.RAJASEKHAR REDDY: He is not on a point of order. I am not yielding. If he is on a point of order, let him first quote the rule.

SRI Y. RAMAKRISHNUDU: My point of order is with regard to tradition. They are breaking of tradition. స్పెషల్ మెన్షన్ అధ్యక్షులవారు అనుమతించినందుకు మాకు అభ్యంతరం లేదు. స్పెషల్ మెన్షన్‌లో ఏదో ఒక సబ్జక్ట్ రైజ్ చేస్తారు. అక్కడ తుమ్మల నాగేశ్వరరావుగారితో మొదలుపెట్టి జనార్థన రెడ్డి వరకూ రావడం సంధర్భం కాదు. తుమ్మల నాగేశ్వరరావుగారు చెప్పారు నల్గొండలోఅని దాని గురించి రైజ్ చేశారు. మాకు అభ్యంతరం లేదు. మంత్రిగారు కూడా చెప్పడానికి రెడీగా ఉన్నారు. అక్కడ నుండి జనార్ధనరెడ్డిగారి విషయానికి వెళ్లారు. మరి అక్కడి నుండి బహూశా మైసూరారెడ్డిగారి దగ్గరికి వస్తారో ఎవరి దగ్గరికి వస్తారో తెలియదు. ఇది మంచి సాంప్రదాయం కాదు. ఏదో ఒక ఇష్యూకి స్టికాన్ అయితే మంచిది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఏ మాత్రమూ సబ్జక్ట్‌కి దూరం పోవడం లేదు. ఆ ప్రయత్నం లేదు. దయచేసి ఒక్కటే గమనించవలసిందిగా కోరుతున్నాను. నాగం జనార్ధనరెడ్డిగారు రైతులకు మతి భ్రమించింది, పిచ్చి పట్టిందని అన్నారు. ఎక్స్‌గ్రేషియా కోసం వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అంటారు, రైతాంగం పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి గమనించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు మరొకసారి అంటారు. అసలీ వ్యవసాయమే పూర్తిగా వేస్ట్ అంటారు. అన్ని రకాల ఇబ్బందులలో రైతాంగం ఉంటే, రైతులు దరిద్రులుఅని ఒక స్లాంగ్‌లోని వారిని విమర్శించే పద్ధతిలో వారిని తిట్టే పద్ధతి సరయినది కాదు. వారికి నైతికంగా బలం ఇచ్చే కార్యక్రమాలు చేయాలి. రైతులను విమర్శించారు అనేది ఒక ఆస్పెక్ట్ అయితే, ఈ సందర్భంగా మాట్లాడిన విషయంలో మరొక అతి ముఖ్యమయిన ఆస్పెక్ట్ రైతాంగం అక్కడ లెఫ్ట్ కెనాల్‌కి, రైట్ కెనాల్‌కి తేడాలు ఉన్నాయని చెప్పారు.

తెలంగాణా ప్రాంతానికి వచ్చే నాగార్జునసాగర్ కెనాల్‌లో లిఫ్ట్ పెట్టుకుంటే, ఆ లిఫ్ట్‌కి సంబంధించి పవర్ బిల్స్ వారి పైననే ఛార్జ్ చేస్తున్నారు. ఎడమ వైపు కాలువలకు ప్రభుత్వం ఇస్తోంది. వారికి మాకు ప్యారిటి మెయిన్‌టైన్ చేయమని రైతులంటే, అది తప్పుగా మంత్రిగారికి కనబడుతోంది. తెలంగాణాకి సంబంధించిన ప్రాంతాలలో ఇవ్వడం లేదు. వారికి సంబంధించి పవర్‌బిల్స్‌ని వారే కట్టుకోవాలని అంటున్నారు. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన కాలువలలో దానికి సంబంధించిన పవర్‌బిల్స్ ప్రభుత్వం భరిస్తోంది. రెండిటికి ప్యారిటీస్ మెయిన్‌టైన్ చేయాలంటే, దానికీ ఒప్పుకోవాలి. అంతకన్నా ముఖ్యంగా మంత్రిగారు అన్నారు. ర.300 కోట్లు కెనాల్ రిపేర్స్‌కి వాడుతున్నారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు భోజనం చేశారు. రు.300 కోట్లు అధికారులు భోజనం చేశారు. వారు అవినీతికి పాల్పడ్డారు, అంటే, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఫార్మ్ చేశాము. ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కి కాలువలు రిపేరు చేయమని ప్రభుత్వం డబ్బు ఇస్తే, మరొక రు.150 కోట్లు తిన్నారు.

అక్కడ రు.300 కోట్లు తింటే, ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ మరొక రు.150 కోట్లు తింటే మంత్రిగారు సెలవిచ్చింది ఏమిటంటే, ఇంతకుముందు సైకిళ్లకు గతిలేని వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ Most of them are definitely TDP people. వారు ఈ రోజు మోటార్‌సైకిళ్లువాడుతూ, బులెట్ మోటార్ సైకిళ్లు, మారుతీ కార్లలో తిరుగుతున్నారని అన్నారు. గడచిన రెండు సంవత్సరాలూ ఘోషిస్తున్నాము. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు జన్మభూమిపేరుతో, వాటర్ యూజర్స్ అసోసియేషన్ పేరుతో మరొక పేరుతో ఇబ్బడిముబ్బడిగా దోచుకుంటున్నారు. దీని మీద ఎంక్వయిరీ వేయమంటే వారు ఒప్పుకోలేదు. ఈ రోజు మంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు. దీని మీద ఎంక్వయిరీ కనీసం ఇప్పుడయినా వేయిస్తారా? రైతులకి వారు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఒక్కటే ఉంది. మంత్రిగారు నేను అనలేదని అంటున్నారట. అనలేదంటే మాకు అభ్యంతరం లేదు.

మంత్రిగారు సెలవిచ్చిన విధంగా, రు.300కోట్లు అధికారులు భోంచేసారు. దానికి సంబంధించి ఎందుకు ఎంక్వయిరీ వేయలేదు. రు.150 కోట్లు వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ భోంచేస్తే, దానికీ సంబంధించి ఎందుకు ఎంక్వయిరీ వేయలేదు. వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో నూటికి 99 శాతం తెలుగుదేశంపార్టీకి సంబంధించిన వారే ఉన్నారు. మొన్నటివరకూ సైకిల్‌కి గతిలేని వారు ఈ రోజు బులెట్‌మోటార్ సైకిల్స్, మారుతీ కార్లలో తిరుగుతూ ఉంటే, దీనికి సంబంధించి ఎంక్వయిరీ ఎందుకు వేయడం లేదు. దారిద్ర్యరేఖ నుండి బయటకు పడడానికి, ఈ రైతాంగం పైకి రావడానికి ఏ విధమయిన చర్యలు ప్రభుత్వం ద్వారా తీసుకుంటారో ఒక్కసారి సెలవిస్తే రైతులు చాలా సంతోషపడతారు.

ఉ.10.40

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమ కాలువకి సంబంధించి 1985 నుండి ప్రాజక్టు మొదట నుండి ఎల్.1 లిఫ్ట్ ఇరిగేషన్ అంటే ప్రాజక్టు మొదట్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌ని నేనే శంకుస్థాపన చేశాను. దీంట్లో, 18 కో-ఆపరేటివ్ లిఫ్ట్ ఇరిగేషన్‌వి ఉన్నాయి. 46 లిఫ్ట్ ఇరిగేషన్స్ లెఫ్ట్ కెనాల్‌పై ఆ రోజుల్లో మేజర్ మరియు మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉండి నేను చేపట్టడం జరిగింది. అదృష్టవశాత్తు ఆ కాలువపై ప్రాజక్టు దగ్గర నుండి చివరి వరకు ఆ రెండు, మూడు సంవత్సరాలలో ప్రతి మేజర్‌కి ప్రతి నీటి సంఘ అధ్యక్షునికి, రైతులతో కలిసిమెలిసి ఉండే అవకాశం నాకు వచ్చింది. ఆ రోజు జరిగిన చర్చా వేదికలో నాకు ప్రస్థుతానికి అవసరం లేకపోయినా, ఆ రైతాంగంతో, నీటి సంఘాలతో ఉన్న సంబంధముతో నేను చర్చా వేదికలో పాల్గొన్నాను. నేను, రైతుల చర్చా వేదిక సభ్యులు చర్చించుకొనే సందర్భంలో రైతాంగ విషయమై కొందరు రైతులు మాట్లాడుతూ, ఈ వ్యవస్థలో అధికారులు పట్టించుకొనవడం లేదని, వ్యవస్థ దరిద్రంగా తయారైయిందని మాట్లాడారు. ఔను, గత 30,40 సంవత్సరాలుగా ఈ వ్యవస్థని మనమే నాశనం చేసుకొన్నాము. మన కళ్లెదుటే ఇల్లీగల్‌గా ట్యాపింగ్ జరుగుతోందనీ, ట్యాంపరింగ్ జరుగుతోందని, కాల్వలను బ్రీచ్ చేస్తున్నారని, పై ప్రాంతాల్లో ఉన్న వారు తప్పు చేస్తే క్రింద ప్రాంతాల్లో వారికి నీరు వెళ్లే అవకాశం లేదు. కాబట్టి ఆ అవకాశం గత 30 సంవత్సరాల నుండి సరిగా చేయడంలేదన్న ఉద్ధేశ్యాన్ని గ్రహించిన మన గౌరవ ముఖ్యమంత్రి గారు మనకే ఆ బాధ్యతలు తీసుకోమని చెప్పారు. గతంలో ఖర్చు చేసిన సొమ్ము సద్వినియోగం కాలేదన్న ఉద్దేశ్యముతోటే రైతాంగానికి ఇవ్వాలని నీటి సంఘాలను ఏర్పాటు చేశాము. అవి 80,90 శాతం బ్రహ్మాండముగా పని చేయడం వల్లే రాష్ట్రములోని చివరి భూముల వరకు నీరు అందుతోంది. ఏ ఒక్కరు నీటిలో తప్పు చేసినా, అది మొత్తం వ్యవస్థనే తప్పు పట్టే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 1070 నీటి సంఘాల్లో ఏ ఒక్క సంఘం తప్పు చేసినా ఆ అప్రతిష్ట మొత్తం అన్ని సంఘాలకు వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి, రైతాంగాన్ని నమ్మి డబ్బిస్తే ఉండదని అధికార్లు ఆ రోజు చెప్పినా, మేము రైతాంగాన్ని నమ్మి, రైతు నీటి వద్ద ఎట్టి తప్పు చేయడని , పొలాలకి కావాల్సిన నీటిని వినియోగించుకోవడంలో పొరపాట్లు చేయడని చెప్పి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం రూ.150 కోట్లు నీటికాలువల మరమ్మత్తుల కోసం ఇస్తున్నామని చెప్పాను. అలా 80, 90 శాతం పనులను బ్రహ్మాండముగా చేసుకోవడం వల్లనే ఆంధ్ర రాష్ట్రములో ఉన్న అన్ని కాలువల ద్వారా, చివరి భూములకు నీరు తీసుకొచ్చాము. ముఖ్యంగా నాగార్జునసాగర్ లోని ముని మాణిక్యం కానీ, జాన్‌పాడు మేజర్ కానీ, పైదాపురం మేజరు కానీ, ముక్త్యాల మేజరు గానీ ప్రతి కాలువ దగ్గరకి నేను వెళ్లాను. అట్లా చూసుకొంటూనే ఇంకా కొన్ని పనులు చేసుకోవాలి. అధికారులు ఇప్పటికిప్పుడు పట్టించుకోలేదంటే వారికి అంత బాధ్యత ఉండదు. అధికార్లు ఈ రోజు ఈ ప్రాజక్టులో ఉంటారు, రేపు మరో ప్రాజక్టుకి వెళతారు. కానీ భూమిని నమ్ముకొన్న మనం, మన నీటిని సద్వినియోగం చేసుకొక, మనకున్న బాధ్యతలను విస్మరించి, మనకు వచ్చిన డబ్బుని సద్వినియోగం చేసుకోకపోతే మనకు దారిద్యం వస్తుందే తప్ప వేరే వారికి వచ్చే నష్టము ఏమి ఉండదు. కాబట్టి స్వతంత్రముగా నాకున్న ఇంటిమసీతో అధికార్లను, రైతులను మొత్తం చూసుకోవాల్సిన బాధ్యత ఉంది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ కి నీటి సంఘాల మదిరిగా డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారితో మాట్లాడాను. రైట్ కెనాల్‌లో సప్లిమెంటేషన్ స్కీమ్ ఇది డైరెక్టుగా మైన్ కెనాల్‌పై తీసుకొన్న

లిఫ్ట్‌లో వాటికి నీటికి వ్యత్యాసం లేకుండా చూడాలని ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా సాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకొంటూ మన భూములకు 20 లక్షల ఎకరాలకు ఎటువంటి ఇబ్బంది రాదు. కన్‌స్ట్రక్షన్ వ్యవస్థలోనే డిఫెక్ట్స్ ఉన్నాయి. దానిని సరి చేసుకోవాలి. మనకున్న డబ్బుని, బాధ్యతని సద్వినియోగం చేసుకోవాలి. మొత్తం అంతటినీ జాగ్రత్తగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. రైతాంగం పక్షంగా మాట్లాడిన మాట వాస్తవం. నాకున్న స్వాతంత్ర్యంతో మాట్లాడిన మాట వాస్తవం. నేను ప్రతి ప్రాజక్టు చూసినా, రైతాంగముతో కానీ, నీటి సంఘాల వారితో కానీ డైరెక్టుగా మాట్లాడే అవకాశం నాకు ఈ ప్రభుత్వం ద్వారా కలిగింది. నేను రైతు పక్షపాతిని కాబట్టి, ఆ నీటి సంఘాలపై కోరిక ఉన్న వాడిని కాబట్టి అక్కడకి వెళ్లిన మాట వాస్తవం. వారితో స్వతంత్రముగా మాట్లాడిన మాట వాస్తవం. వీరు తప్పు చేస్తే నన్ను కూడా క్షమించరని చెప్పిన మాట వాస్తవం. ఒకరిద్దరు, నీటిసంఘాల వారు తప్పు చేసినా నీటి సంఘాల వ్యవస్థనే తప్పు పట్టే పరిస్థితి వస్తుంది. కాబట్టి చేయవద్దని చెప్పాను. ఇటువంటి మంచి అవకాశం ఏ రాష్ట్రములోని రైతాంగానికీ రాలేదు. మన రాష్ట్రములోనే చేసుకొంటున్నాము. మన రాష్ట్రాన్ని చూసి ప్రక్క రాష్ట్రాల వారు దీనిని అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి, మనం ఈ వ్యవస్థని ఇంకా పటిష్టం చేసుకోవాలి. మని నీటిని సద్వినియోగం చేసుకోవాలి పెద్దలు మనకిచ్చిన ప్రాజక్టులను సద్వినియోగం చేసుకొని, భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడే విధంగా చేసుకోవాలని చెప్పాము. అందులో అధికార్లను, రైతులను నా సొంత సోదరులుగా, కుటుంబ సభ్యులుగా చూస్తూ నేను మాట్లాడిన మాట వాస్తవం. అందులో ఏ పొరపాటు ఉన్నా, ఎవరికైనా బాధ కల్గించినా నా పక్షాన రైతాగంగానికి మటుకు నా జీవితంలో రైతుని అవమానించే స్థాయికి నేను వస్తే నన్ను నేను అవమానించుకొన్నట్లు అవుతుంది. దీనిని గౌరవ సభ్యుల ద్వారా, ఈ సభ ద్వారా రాష్ట్ర రైతాంగానికి తెలియజేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, గత సంవత్సరం మా జిల్లాలో ఉన్న అనావృష్టి ల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. కొంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. అది వాస్తవం. నేను ఒక డాక్టర్ని. వై.ఎస్.రాజశేఖరరెడ్డి లాగా రాజకీయ కుటుంబం నుండి రాలేదు. నేను ఒక డాక్టరుగా ప్రజలకు సేవచేసి ప్రజలలో గుర్తింపు పొంది, ప్రజల అభిమానాన్ని చూరగొన్నాను. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తున్న ప్రజలకు నేను సేవచేస్తున్నను. నా విషయంలో ఆయన మాట్లాడడం సమంజసం కాదు. రైతులు మానసిక వత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతోందని ఆనాడు నేను ఒక డాక్టరుగా రైతుల కుటుంబాలను ఉద్దేశించి చెప్పాను. వారికి (రైతులకు) కౌన్సిలింగ్ చేయాల్సి ఉందని ఒక డాక్టరుగా చెప్పాను. దానిని తప్పుగా అర్ధంచేసుకొని నేడు వీరు చెపుతున్నారు. •★★ రైతుల కుటుంబాలను ఆదుకోడానికి నేను చేసిన ప్రయత్నాన్ని విమర్శించే విధంగా వారు మాట్లాడడం సమంజసం కాదు. ★★

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఈ సభలో మంత్రులు మాట్లాడినా, వారు (కాంగ్రేస్) మాట్లాడినా అవతల సభ్యులను అగౌరవ పరిచే విధంగా మాట్లాడడం మంచిది కాదు. మీరు వారికి చెప్పి విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. కొన్ని అన్ వాంటెడ పదాలు వాడారు.

MADAM SPEAKER : I am expunging from the record.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, రైతుల గురించి, నా గురించి మంత్రి గారు ఏ పద్ధతిలో మాట్లాడారో అంతా రాష్ట్ర ప్రజలు చూశారు. ఆయన విజ్ఞతకే వాటిని వదిలేస్తున్నాను. దాని గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన విత్‌డ్రా చేసుకొంటారా ? లేక మీరు ఎక్స్‌పంజ్ చేస్తారా అనేది ఆయన ఇష్టం.

---

• Expunged as ordered by the Chair.

MADAM SPEAKER : I am expunging from the record.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మా ఆవేదన ఆయనేదో అన్నట్టు, తమ్మల నాగేశ్వరరావు అన్నారని కాదు. ప్రభుత్వంలో అధికారంలో ఉన్న వారు రైతుల పట్ల ఎటువంటి స్పందన చూపించాలి ? రైతులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, కష్ట నష్టాల్లో ఉన్నప్పుడు, వారు ఆత్మహత్యలు చెసుకొన్నప్పుడు, ఏవిధంగా వారికి నైతిక బలం ఇవ్వాలన్న దాంట్లో వేరే ఆలోచన లేదు.
ఉ. 10.50

ఇదేదో ఆషామాషీ వ్యవహారం కానే కాదు. రైతులు ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వం యొక్క మాటల వల్ల నైతిక స్థైర్యం రైతులకు పెరుగుతుందా తగ్గుతుందా దయచేసి ఆలోచించండి. అంతేగాని మరొకటి కాదు. ఇది ' ప్రభాత వార్త' నుంచి కోట్ చేస్తున్నాను – తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ''లోగడ కాల్వల కోసం రూ.300 కోట్లు కేటాయిస్తే అధికారులు తిన్నారు. ఆ తర్వాత నీటిసంఘాలను ఏర్పాటు చేస్తే నీటిసంఘాల అధ్యక్షులు రూ.150 కోట్లు తిన్నారు. వారంతా ఇపుడు మోటారు సైకిల్సు పైన తిరుగుతున్నారు.'' అనే పద్ధతిలో మాట్లాడితే, ప్రభుత్వంలో అధికారులు ఇన్ని వందల కోట్ల రూపాయలు దుర్వినియోగ పరిస్తే, అన్నీ అన్యాక్రాంతం అయిపోతే, రైతులకు మేలు చేయవలసిన ఈ డబ్బు అంతా ఇలా అన్యాయంగా దోచుకు తింటూ వుంటే దీనికి సంబంధించి ఒక హైలెవెల్ కమిటీని వేయాలని ఎందుకాలోచించడం లేదు? ప్రభుత్వాన్ని గాని, మంత్రి గారిని గాని, మేమేదో ఇరకాటంలో పెట్టాలని కాదు. ఇన్ని వందల కోట్ల రూపాయలు అన్యాక్రాంతం అయిపోయినట్లు మంత్రి గారే స్వయంగా చెప్పినపుడు, దానిని గురించి ఆరా తీయాల్సిన అవసరం ఉందా లేదా? దయచేసి గమనించండి.

జనార్ధనరెడ్డి గారు నేను ఎప్పుడు మెడిసిన్ పూర్తి చేశానని అడిగేరు. నేను మెడిసిన్ పూర్తి చేశాక ఒక మిషినరీ హాస్పిటల్‌లో నాలుగైదు సంవత్సరాలు పనిచేశాను. నాలుగైదు సంవత్సరాలు స్వంతంగా ప్రాక్టీసు చేశాను. కాపీలు కొట్టి పాసయినాననుకుంటున్నారా? చాలా కష్టపడి ఐదున్నర సంవత్సరాల కోర్సు, ఐదున్నర సంవత్సరాలలోనే పూర్తి చేశాను. ఎప్పుడూ కూడా ఎడ్యుకేషనులో వెనుకబడి లేను. దయచేసి, ఇంకొక వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు విషయాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది. ఇంతకన్న ఎక్కువ అనడం లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, పెద్దలు రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లు రైతుల చర్చల సందర్భంగా రూ.300 కోట్లు అని అనలేదు. 30 సంవత్సరాల నుంచి రిపేర్సుకు డబ్బు ఇస్తూ వుంటే సక్రమంగా జరగడం లేదని, నీటి సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.150 కోట్లు ఇస్తున్నాము, అందులో ఏ ఒక్క తప్పు నీటి సంఘాలవారు చేసినా రైతాంగానికే అపప్రధ వచ్చే పరిస్థితి ఉంది, రైతులను నమ్మి ఇచ్చినందుకు రైతుల మేలు కొరకు ఖర్చు చేయాలన్నది వాస్తవం, అందరమూ జాగ్రత్తగా వుండి, రైతుల పనులు జరిగేట్లు చూసుకోవడం, నీటి సంఘాలు ఏమి చేస్తున్నాయో, ఏ పనులు టేకప్ చేసి, ఏ రకంగా చేస్తున్నాయో మీరు చూసుకోవాలని, కేవలం వారి మీద వదిలేస్తే, ఒకరు తప్పు చేశారని నెపం అధికారుల మీద, నీటి సంఘాల మీద నెట్టడం భావ్యం కాదని, బాధ్యత తీసుకోవాలని చెప్పిన మాట వాస్తవం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు పేపర్సు హౌసులో ' లే ' చేసే సందర్భంలో విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ విషయంలో 6 సంవత్సరాల రిపోర్ట్సు మన ముందు పెట్టారు. దీనిలో ప్రతి బ్యాలెన్సు షీటులో కూడ ఈ అసెట్సుకు సంబంధించి ఆడిట్ కామెంట్సు 6 సంవత్సరాలుగా చేస్తూనే ఉంది. కాని ప్రభుత్వం మాత్రం ఎప్పుడూ రెక్టిఫై చేయాలని ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చినట్లు లేదు. ఈ ఆడిట్ రిపోర్ట్సు కంటిన్యువస్‌గా 1991 నుంచి 1996 వరకూ ఇచ్చింది. ఈ రోజుకు కూడా బహుశా అదే పరిస్థితి ఉండిఉండవచ్చు. కనీసం మంత్రి గారు ఇప్పటికైనా రెక్టిఫై చేస్తామని చెబుతారా? దీనిలో ఎసెట్సుకి సంబంధించి, not conducting physical verification of assets అని మొదటి సంవత్సరం ఉంది. అదే రకమైన కామెంట్

మళ్లీ రెండవ సంవత్సరం 1992-93లో ఉంది. 3వ సంవత్సరం However, there was no record of evidence to show that the assets were verified periodically. ఆ తర్వాత కూడా, there was no record of evidence to show that the assets were verified periodically. 1996లో however there was no record of evidence to show that the assets were verified periodically. కాబట్టి ఇప్పటికైనా వీటిని సరి చేసుకుంటారా, వెరిఫై చేయడానికి ప్రయత్నిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: This is a very unexpected point raised by the Hon'ble Member. The information will be passed on to the concerned Minister.

SRI D.NAGENDER: He always raises such matters. The Government should be cautious.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను మంత్రి గారు హౌసులోనే ఉన్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మెంబరు చెబుతున్న సమయంలో మినిస్టరు గారొచ్చారు. మొదట్లో లేరు. మొత్తం ఇన్‌ఫర్మేషను అంతా ఆయనకు పాసాన్ చేస్తాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- వకాల్తా పుచ్చుకోనక్కర లేదు. ఆ మంత్రి గారు ముందు నుంచీ హౌసులోనే వున్నారు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I had raised the issue in zero hour during the last week regarding arrest of pseudonaxalites and helping of one senior Additional Superintendent of Police. He has gone to Task Force Office and taken away the seized car also. The Hon'ble Minister for Home had assured that he would give reply within a week. I would like to remind him that seven days have passed. I want a specific reply from the Hon'ble Minister as to what action has been initiated against the concerned.

SRI T.DEVENDER GOUD: The reply is ready. Madam Speaker, I will hand over.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, హోంమినిస్టరు గారి దృష్టికి ఈ విషయంలో కొన్ని తెస్తున్నాను. రిప్లయి ఇచ్చే ముందు ఈ పాయింట్సును కూడా ఇన్‌కార్పొరేట్ చేసి ఇస్తే బాగుంటుంది.

ఇది 22వ తేదీ 'ఈనాడు' పత్రిక లో వచ్చింది. '' అవినీతి అక్రమాల పర్వం, కాకలు తీరిన ఖాకీల దుర్నీతికి కాదనలేని సాక్ష్యాలు.'' ఇవన్నీ ఒవైసీ గారు మెన్షన్ చేసిన అడిషనల్ డిఎస్‌పి లెవెల్ ఆఫీసర్ ఒక పర్టిక్యులర్ పోలీసు స్టేషనులో సీజ్ కాబడ్డ ఒక మిత్సుబిషి లాన్సర్ కారుని తీసుకొచ్చారని అన్నారు. అధ్యక్షా, తీగ లాగితే డొంకంతా కదులుతోంది. దీనిలో చాలా పెద్ద అవినీతి బట్టబయలవుతోంది. ఒక పర్టిక్యులర్ ఇష్యూలో ఒక శ్రీనివాస్ అనే ఆయన ఇష్యూలో కనీసం ఒక ఐజి లెవెల్ అధికారి, ఇద్దరు డిఐజి లెవెల్ అధికారులు, కనీసం నలుగురు ఎస్‌పి లెవెల్ అధికారులు చాలా రకాలుగా వీరికి సంబంధించిన మనీని ఏ విధంగా ఆ సూడో నక్సలైట్ శ్రీనివాస్ వద్ద పెడుతున్నారు? పెద్ద మొత్తంలో శ్రీనివాస్ వద్ద దాచి, ప్రతి నెలా వడ్డీ తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ అధికారుల రాసలీలలకు నగరంలో స్టార్ హోటల్సులో, శివారులలో ఫారం హౌసులలో సకల ఏర్పాట్లూ చేస్తూ, అత్యంత ఆత్మీయుడైన వ్యక్తిగా మారేడు. శ్రీనివాస్ అరెస్టు కాకుండా శత విధాల ప్రయత్నం చేశారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్సు, సబ్ ఇన్స్‌పెక్టర్ల బదిలీ కేసుల దర్యాప్తులో తీగ లాగితే డొంకంతా కదిలేలా ఉంది. సీనియర్ ఐపిఎస్ ఆఫీసర్సు, పలువురు అదనపు ఎస్‌పి, డిఎస్‌పి స్థాయి వారు అనేకులు ఈ శ్రీనివాస్ అనుచరుడైన కృష్ణమూర్తి కుమ్మక్కై, కొన్నాళ్లుగా ఈ కార్యకలాపాలకు చేయూతనిచ్చిట్లు వెల్లడి అయింది. కొంతకాలంగా వయాగ్రా మందును కూడా సప్లయి చేస్తూ మంచి చేసుకుంటున్నారు. వీరు తెలంగాణా జిల్లాలో పని చేస్తున్న ఐజికి సన్నిహితుడు. ఆ అధికారి చార్జి తీసుకునే సందర్భంలో శ్రీనివాస్ అతనితోనే ఉండి హడావుడి చేయడం అధికారులకు ఆశ్చర్యాన్ని కలిగించింది.''

SRI P.ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, there is a lacuna in your ruling. You had given a ruling as to how zero hour shoud be governed.

MADAM SPEAKER: This is not zero hour. This is Special Mention.

SRI P.ASHOKGAJAPATHI RAJU: I am trying to bring to your kind notice about the Special Mentions also.

(INTERRUPTIONS)

SRI ASADUDDIN OWAISI: Speaker has got all the discretionary powers.

SRI P.ASHOKGAJAPATHI RAJU: Kindly allow me to formulate. I am not asking a ruling from Sri Asaduddin Owaisi or from Rajasekhar Reddy Garu. I am asking for your guidance.

(INTERRUPTIONS)

ఉ.11.00

DR.Y.S.RAJASEKHAR REDDY: I would like to bring to the notice of the Hon'ble Minister about a report published in "The Hindu" Newspaper dated 24-3-2001. The caption is "Who will police the police"? అధ్యక్షా,'' పోలీసులను'' ఎవరు ''పోలీస్ ''చేస్తారు. మన రాష్ట్రంలో ఎస్‌పిఎఫ్‌లో ముడుపుల నివారణ మరొక రిపోర్టు. I am sending the Report. అధ్యక్షా, డెరక్టర్ ఆఫ్ యాంటీ కరప్షన్ బ్యూరో 33 మంది ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్ల మీద ఎంక్వైరీ చేయాల్సిందిచెప్పి రాస్తే విజిలెన్సు కమీషన్ పర్టిక్యులర్‌ఫైల్‌ను తొక్కి పెట్టారు దానికి కారణాలు ఏమిటి? గ్రీన్‌గ్లోరీ నెల్లూరులో స్థాపించిన నరసయ్య అనే ఒక ఎస్.పి. లెవెల్ ఆఫీసర్, ఒక కరప్టు ట్రాన్సుపోర్టు కమీషనర్ మల్యాద్రిగారు, చిన్నస్వామి గురించి ఈ మధ్యనే చాలా రకాలుగా గోవర్ధనరెడ్డిగారు చెప్పారు. ప్రతి విషయంలోను కరప్షన్‌నే, ఈ కరప్టు ఆఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహిస్తుంది, పెంచిపోషిస్తుంది. వారి కొమ్ములను కాస్తుంది అనే విషయాలు ప్రభుత్వం తేల్చాలి. అధ్యక్షా, ఈ పేపర్సు అన్నీ మీకు పంపుతున్నాను. దయచేసి హోం మంత్రిగారి స్టేట్‌మెంటులో ఇన్‌కార్పొరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

SRI P.ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, if you allow me to formulate, I will formulate. You had given permission for Special Mention for a Member. Then another Member is substantiating as to what the Member has said. Zero hour mention rule mentions that no Member should substantiate or should supplement or should add to whatever another Member says. This is the ruling in the Bulletin. If there is no bulletin for Special Mentions, my request is to formulate the same so that we all know. If everybody could substantiate as to what one Member says, then let us all substantiate. Let there be equal application to all Members. This is what I am trying to bring to your notice. Please correct this lacuna.

MADAM SPEAKER: From now onwards, I will not give permission to Special Mentions.

శ్రీమతి పి.వరలక్ష్మి (విశాఖపట్నం) : అధ్యక్షా, నేను చెప్పబోయే సమస్య రెండు నెలల నుంచి ప్రయత్నం చేస్తున్నాను. క్వొశ్చన్ రూపంలోను, షార్టునోటీస్ క్వొశ్చన్, కాలింగ్ అటెన్షన్, ఆఖరికి జిరో అవర్లో ప్రయత్నం చేశాను కాని స్పెషల్ మెన్షన్‌లో నాకు అవకాశం లభించింది. మన ప్రభుత్వం అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. బడుగు బలహీన వర్గాల వారికి, మైనారిటిస్‌కి, షెడ్యూలు కులాల వారికి, షెడ్యూలు తెగల వారికి, స్త్రీలకు , వికలాంగుల సంక్షేమం అనేక పథకాలు చేపట్టారు. ఇటు బడుగుబలహీన వర్గాలలో బలహీనులైన ఒక వర్గం ఉన్నది. మైనారిటీస్‌లోమైనారిటీ,

ఆడవాళ్లుగా చెందక, వికలాంగులుగా చెందక ఒక వర్గం ఉన్నది. వీళ్ల గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. వీళ్ల సంక్షేమం గురించి మన ముఖ్యమంత్రిగారు కంకణం కట్టుకోవాలని ఈ సభా ముఖంగా అభ్యర్దిస్తున్నాను. ఇటు కొన్ని ఆడవాళ్ల లక్షణాలు, అటు మగవాళ్ల ఆకృతిని కొంతవరకు పుచ్చుకొని పుట్టిన ' ఇజ్డా ' అనే వాళ్లు ఇంగ్లీష్‌లో న్యూట్రల్ జండర్, అనే వర్గం ఉంది. ఇవాళ సామాజికంగా చాలా చులకనగా చూడబడుతున్నారు. దానికి సాక్ష్యం ఏమిటంటే ఇప్పుడే మన సభ్యులు ఇది మెన్షన్‌చేస్తే నవ్వడం జరిగింది. ఇవాళ ఇంత దిగజారి సామాజికంగా ఎంత నిర్లక్ష్య చేస్తున్నామో అనే విషయానికి ఇది ఒక ఉదారహణ. ఈ మధ్యనే నేను వారిని కలవడం జరిగింది. వాళ్ల బాధలు అన్నీ నాతో చెప్పడం జరిగింది. దక్షిణ భారత దేశం లో కంటే ఉత్తర భారత దేశంలో వాళ్లు చాలా మెరుగ్గా ఉన్నారు. రాజకీయాలలో కూడా వాళ్లలో కొందరు లీడర్సు ఉన్నారు. ఎంఎల్‌వి, మేయర్, 5గురు కార్పోరేటర్సు ఉత్తర భారత దేశంలో ఉన్నారు. మనదేశంలో మొత్తం 10 లక్షల మంది' ఇజ్డా'లు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 5 వేల మంది ఉన్నారు. విశాఖపట్టణంలో 150 మంది ఉన్నారు. ప్రభుత్వ పరంగా, సొసైటీ పరంగా ఎటువంటి గుర్తింపు లేకుండా ఉన్నందువల్ల వీళ్ల ఉపాదికి రెండే రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి సెక్సు వర్కర్సుగాను, రెండవది అడుక్కోవడం వీటి మీదనే ఆధారపడి వీళ్లు జీవనం సాగిస్తున్నారు. ఈ వర్గాల వారికి సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టడం వీళ్ల అభివృద్ధి గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. వీళ్లు సెక్సు వర్కర్సుగా ఉండడం వలన ఎయిడ్స్ మొదలైన వ్యాధులకు గురౌవుతున్నారు. వీళ్లు గురి అవడమే కాకుండా మిగతా వాళ్ల కు కూడా వచ్చే ప్రమాదం ఉన్నది.

వీళ్లని సమాజంలో మనతో సమానంగా యాక్సెప్టు చేయవలసిన అవసరం ఉన్నది. మనకు ప్రకృతిలో ఆడ, మొగ అని రెండు సెక్సులు ఉన్నాయి. వీళ్లను థర్డు సెక్స్‌గా మనం యాక్సెప్టు చేసి మనతో సమానంగా వీళ్లను చూడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రభుత్వ వీళ్ల గురించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే భారతదేశంలో ప్రప్రథంగా మన రాష్ట్ర ప్రభుత్వం అవుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ సబ్జెక్టు గురించి ఎవరు నోట్ చేసుకున్నారు. ఏ మంత్రిగారు నోట్ చేసుకున్నారు.

మేడమ్ స్పీకర్: ఎవరు నోట్ చేసుకున్నారండీ.

ఉ. 11.10

SRI Y.RAMAKRISHNUDU: Which subject has to be raised, it is left to the choice of the Member. Whatever is possible, the Government will try to do it.

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

"A copy in each of Audit Reports of (1) Kakatiya Urban Development Authority, Warangal for the years 1991-92 and 1992-93 (2) Visakhapatnam Urban Development Authority for the years 1992-93; 1993-94; 1994-95 and 1995-96 as required under Section 24(4) of A.P.Urban Areas (Development) Act, 1975 along with reasons for delay."

## 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI T.SEETHARAM : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.261,93,38,000/- under Demand No.L - Industries."

"That the Government be granted a sum not exceeding Rs.64,58,92,000/- under Demand No.LVI - Public Enterprises."

SRI C.KRISHNA YADAV, Minister for Labour and Employment: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.76,09,11,000/- under Demand No.XXIX - Labour and Employment."

MADAM SPEAKER: Demands moved. Cut Motion Nos.708 to 730 are deemed to have been moved.

MADAM SPEAKER; Now it is tea break for 15 minutes.

(The House then adjourned at 11.12 a.m. for tea break.)

---

( సభ తిరిగి ఉదయం గం.**11-49** నిలకు సమావేశమైనది.)

(డా. ఎం .వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభాకార్యక్రమము

డా.ఎం .వి.మైసూరా రెడ్డి: అధ్యక్షా, ఏమిటిది? 15 నిమిషాలు టీ బ్రేక్ అన్నారు. కాని ముప్పావు గంట అవుతున్నది. సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం ఎంతవరకు సబబు?ఏమైనా అంటే కాంగ్రెస్ పార్టీ వారి వల్లనే టైమ్ వేస్ట్ అవుతుందని మాటి మాటికీ అంటుంటారు. ఇప్పుడు ఎవరి వల్ల టైం వృధా అవుతున్నది?

ఛైర్మెన్: ముఖ్యమంత్రి గారు ఇప్పుడు ఒక స్టేట్మెంట్ ఇస్తారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు పదహైదు నిమిషాలు టీ బ్రేక్ అని చెప్పి ఎందుకు దాదాపు 45 నిమిషాల టైమ్ తీసుకుంటున్నారని అడుగుతున్నారు.

ము 11.50

అధ్యక్షా, మైసూరారెడ్డిగారు అడుగుతున్నారు కాబట్టి ఎందుకు 45 నిమిషాలు తీసుకున్నారో మెంబర్స్ చెబితే అది రాష్ట్రానికి కూడా పోతుంది. మైసూరారెడ్డిగారు అడిగిన తరాత చెప్పకుంటే మీరు డిలే చేశారనే అభిప్రాయం ఏర్పడుతుంది, అది మీకే వదలేస్తున్నాను.

## ముఖ్య మంత్రి స్టేట్‌మెంట్
## నీరు – మీరు కార్యక్రమము గురించి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః "నీరు–మీరు" కార్యక్రమానికి సంబంధించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈరోజు మీముందుకు వచ్చాం . రాష్ట్రంలో సమ్మర్ మళ్లీ వస్తోంది. రెండు, మూడు నెలల్లో నీరు–మీరు కార్యక్రమాన్ని మళ్లీ ఒకసారి చేస్తే తప్ప రాబోవు రోజుల్లో ఇబ్బందుల నుంచి తప్పించుకునే అవకాశం మనకు లేదు. రాష్ట్రంలో మొత్తం 275 లక్షల హెక్టార్ల భూమి వుంది. ఇందులో వేస్ట్ అండ్ డీగ్రేడెడ్ ల్యాండు 115 లక్షల హెక్టార్లలో అంటే 42శాతం వుంది. అదేమాదిరిగా రాష్ట్రంలో 896 మిల్లీ మీటర్ల సగటు వార్షిక వర్షపాతం ద్వారా సుమారు 24,44,000 లక్షల క్యూబిక్ మీటర్ల పరిమాణం గల వర్షపాతం పొందుతున్నది. 8631 టిఎంసిల వాటర్ మనకు రెయిన్ ద్వారా వచ్చే అవకాశం మనకు వుంది. 24,44,000 లక్షల క్యూబిక్ మీటర్ల రెయిన్ ఫాల్‌లో 41శాతం ఎవాపరేషన్, ఎవాపో ట్రాన్స్పిరేషన్ వల్ల పోతోంది. 40శాతం సర్ఫేస్ రన్ ఆఫ్ ద్వారా సీ లోకి పోతోంది. పది శాతం మాత్రం సాయిల్ మాయిశ్చర్ క్రింద కన్‌వర్ట్ అయ్యే అవకాశం వుంది. గ్రౌండ్ వాటర్ క్రింద 9శాతం రీఛార్జ్ అవుతోంది. ఎవాపరేషన్ క్రింద పోయే నీరు 3539 టిఎంసి లు , సర్ఫేస్ రన్ ఆఫ్ ద్వారా 3452 టిఎంసిలు వుంది. సాయిల్ మాయిశ్చర్ క్రింద కన్‌వర్ట్ అయ్యేది 8635 టిఎంసిలు వుంది, అది కూడా గ్రౌండ్ వాటర్‌గా కన్‌వర్ట్ అవుతోంది.

డా .ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, మాకు ఇంగ్లీష్, తెలుగులో రెండు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. తెలుగులోనూ, ఇంగ్లీష్‌లోనూ రెండింటిలోనూ చూస్తున్నాను, అయినా I am unable to follow what the Chief Minister is saying. శాసనసభలో స్టేట్‌మెంట్ lay చేసినపుడు అందులో వున్న దాని ప్రకారమే చదువ వలసివుంటుంది. అధ్యక్షా, మీరు ఒకసారి రూల్స్ చూడండి. హౌస్‌లో మంత్రులు స్టేట్‌మెంట్స్ lay చేసే విషయానికి సంబంధించిన రూల్స్‌ను చూడండి . ఏ స్టేట్‌మెంట్ అయితే టేబుల్ మీద పెడతారో అదే వాళ్లు చదవాలి. అలా చదవకుండా, ముఖ్యమంత్రిగారు ఈ విధంగా ఉపన్యాసం ఇస్తే ఎలా? వారు శాసనసభా నాయకుడిగా నియమ నిబంధనలను అనుసరించి అందరికీ మార్గదర్శకంగా వుండమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను టిఎంసి లలో కాదు, lakh cubic metres లో చెప్పాను. నేను మొత్తం స్టేట్‌మెంట్ చదవడం లేదు, హైలైట్స్ మాత్రమే చెబుతున్నాను. నేనేమీ ఉపన్యాసం ఇవ్వడం లేదు. సాంప్రదాయాల ప్రకారమే నడుచుకుంటున్నాం, నేను గత ఆరు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగా వుంటూ సభ యొక్క నియమ నిబంధనలను పాటిస్తున్నాను.

డా .ఎం .వి . మైసూరారెడ్డిః అధ్యక్షా, రూల్స్ బుక్‌లో వున్నాయి. ముఖ్యమంత్రిగారు సభా సాంప్రదాయాలను పాటించి అందరికీ మార్గదర్శకంగా వుండాలని కోరుతున్నాను. వారు చెబుతున్న ఫిగర్స్ మాకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కనిపించడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇంకా తక్కువ సమయం తీసుకోవడం కోసం, అందరికీ అర్థం కావడానికి బ్రీఫ్‌గా చెబుతున్నాను. ఈ సాంప్రదాయాన్ని సభలో ఎప్పటి నుంచో పాటిస్తున్నాం . స్టేట్‌మెంటులో వున్న ఫిగర్స్ అన్నీ చదువుతున్నాను. వారు లేవని చెబుతున్నారు. నేను చెప్పిన ఫిగర్స్ అన్ని స్టేట్‌మెంటులోని రెండో పేరాలో వున్నాయి. ఈరోజు మనం పది సంవత్సరాల వాటర్‌షెడ్ డెవలప్‌మెంటుకు సంబంధించి ఒక యాక్షన్ ప్లాను తయారు చేశాం . దీన్ని 1997లో ఎనౌన్స్ చేశాం . వంద లక్షల హెక్టార్లలో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని అనుకున్నాం . ఇప్పటికి 5472 వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేశాం . వీటి క్రింద 27లక్షల హెక్టార్ల బీడు భూములను, బంజరు భూములను కవర్ చేయడం జరిగింది. 6647 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేసి 16.60 లక్షల హెక్టార్ల ల్యాండును వీటి క్రింద కవర్ చేయాలని అనుకున్నాం . వాటర్‌షెడ్ పథకం యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని వాటర్ కన్జర్వేషన్ కమిషన్‌ను ఒకటి పెట్టాం . ఈనాడు ఒక హోలిస్టిక్ అప్రోచ్‌తో తీసుకెళ్లాలని ప్లానింగ్ కూడా ఒక యూనిఫార్మ్‌గా, అన్ని డిపార్టుమెంట్లను కలిపి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ మిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో దేశంలో ఎవరెవరైతే ఎక్స్‌పర్ట్స్ వున్నారో వారు మెంబర్స్‌గా వున్నారు . శ్రీ అన్నా హజారే, శ్రీ చాండి ప్రసాద్‌భట్, శ్రీ సిహెచ్.హనుమంతరావు, శ్రీ విలాసరావు సోలంకీ, శ్రీ రాజేంద్రసింగ్, శ్రీ టి .హనుమంతరావు మొదలైన ఎమినెంట్ పర్సన్స్ మెంబర్స్‌గా వున్నారు. వీళ్లు కొన్ని జిల్లాలను కూడా ఎడాప్ట్ చేసుకున్నారు. చిత్తూరు, నల్గొండ జిల్లాలను శ్రీ అన్నా హజారే ఎడాప్ట్ చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను శ్రీ ఆర్.ఎన్.అతవాలే ఎడాప్ట్ చేసుకున్నారు. శ్రీ టి. హనుమంతరావు రంగారెడ్డి జిల్లాను ఎడాప్ట్ చేసుకున్నారు. ఈవిధంగా జిల్లాలను ఎడాప్ట్ చేసుకుని డీటెయిల్డ్‌గా పరిశీలన చేస్తూ, ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. రెగ్యులర్ మీటింగులు పెడుతున్నారు. పరిస్థితులను పర్సనల్‌గా చూసిన తర్వాత వాటికి సంబంధించి రెమెడియల్ మెజర్స్‌గాని, ఇంప్రూవ్‌మెంట్స్‌కు సంబంధించిగాని ఎప్పటికపుడు సూచనలు చేస్తున్నారు.

ఈ నీరు–మీరు కార్యక్రమాన్ని ఇంకా పటిష్టపరచడం కోసం జిల్లా స్థాయిలో, మున్సిపాలిటీ, మండల, పంచాయితీ స్థాయిల్లో కూడా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఒక క్యాంపెయిన్ మోడ్‌గా తీసుకెళ్లాలని, ప్రజలకు అర్థం కావాలని, ప్రజలకు నీటి ప్రాముఖ్యత తెలిసే విధంగా, వారిలో చైతన్యం తీసుకరావాలనే ఉద్దేశ్యంతో 12వ జన్మభూమిలో మే 01,2000 నాడు ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేశాం . నీరు–మీరు కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్, ఫారెస్ట్, మైనర్ ఇరిగేషన్, రూరల్ వాటర్ సప్లై, మేజర్ ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్స్ అన్నీ కూడా ఇంటెన్సివ్‌గా పార్టిసిపేట్ చేయాలని, అంతేగాకుండా అన్ని డిపార్ట్‌మెంట్స్ వారివారి ఆఫీసుల్లో, వారివారి పరిధుల్లో ఈ నీరు–మీరు కార్యక్రమంలో ఇన్వాల్వ్ కావాలని చెప్పడం జరిగింది.

అదేమాదిరిగా ఇందులో వీలైనంత వరకు కాంట్రాక్టర్స్‌ను అవాయిడ్ చేయడానికి సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్, విఎస్‌ఎస్ లు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలు, సాగునీటి సంఘాలు, డ్వాక్రా గ్రూపులు, సిఎంఇవై, ఆయకట్టుదారుల కమిటీలను ఇన్వాల్వ్ చేశాం . గ్రామ స్థాయిలో సర్పంచులను కూడా ఇన్వాల్వ్ చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులచే పనులు చేయించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం . ఈ కార్యక్రమం క్రింద భారీ ఎత్తున రెయిన్ వాటర్‌ను హార్వెస్ట్ చేసి, గ్రౌండ్ వాటర్‌ను డెవలప్ చేయాలని వేరియస్ స్ట్రక్చర్స్‌ను ప్రపోజ్ చేయడం జరిగింది. ఎక్కడైనా ట్యాంక్స్ బ్రీచ్ అయి వుంటే ఆ బ్రీచెస్‌ను క్లోజ్ చేయమన్నాం, ఫీడర్ ఛానల్స్‌ను రిపేర్ చేయమన్నాం, చెరువులను డీసిల్టింగ్ చేయమన్నాం . గ్యాబియన్ స్ట్రక్చర్లు, గల్లి కంట్రోల్ వర్క్స్, స్మాల్ పెర్కోలేషన్ ట్యాంక్స్, డ్రింకింగ్ పాండ్స్, డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ వున్న దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్స్ ఎక్కువగా కట్టమని చెప్పాం . పెర్కోలేషన్ ట్యాంక్స్‌గా మైనర్ ఇరిగేషన్ స్కీమ్సును కన్వర్ట్ చేయమన్నాం . ట్యాంక్ బండ్స్‌ను ఇంప్రూవ్ చేయమన్నాం . స్లూయిస్, సర్ప్లస్ వేయిర్ రిపేర్లను ప్రయారిటీ బేసిస్ మీద ఇంప్రూవ్ చేయమన్నాం .

ఈ నీరు–మీరు కార్యక్రమం యొక్క మొదటి దశను 31.10.2000 వరకు అమలు చేయడం జరిగింది. ఇందులో రూ. 190.17 కోట్లను ఖర్చు చేసి దాదాపు 4,23,976 పనులను చేయడం జరిగింది. ఈవిధంగా చేయడం వల్ల 801.42 లక్షల క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పనులు చేసిన తర్వాత గ్రౌండ్ వాటర్ లెవెల్ బాగా పెరిగింది. ఈ సంవత్సరం రెండు మాన్‌సూన్లను చూస్తే 7శాతం డెఫిసిట్ రెయిన్‌ఫాల్ వచ్చింది. ఓవర్ ఆల్ రాష్ట్రమంతటా చూస్తే మే నుంచి డిసెంబర్,2000 వరకు మొత్తం ఎనలైజ్ చేస్తే 0.19 నుంచి 6.34 మీటర్లకు గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగింది. 7శాతం రెయిన్‌ఫాల్ తక్కువ వచ్చినా, యావరేజ్ కన్నా తక్కువ వచ్చినా, ఈరోజు గ్రౌండ్ వాటర్ బాగా పెరిగింది.

మ. 12.00

యావరేజ్ స్టేట్ అంతా చూస్తే 3.35 మీటర్సు గ్రౌండ్ వాటర్ పెరిగిందని తెలియచేస్తున్నాను. కోస్టల్ ఆంధ్రలో 2.67 మీటర్లు, రాయలసీమలో 3.5 మీటర్లు, తెలంగాణాలో 3.97 మీటర్లు పెరిగిందని తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా కొన్ని జోన్స్ పెట్టి రెయిజ్ చేస్తున్నాము. .05నుంచి 7.18 మీటర్ల వరకు పెరిగింది. మెయిన్ వాటరే కాకుండా సర్ఫేజ్ వల్ల కొంతవరకు ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. ఎక్స్‌పీరియన్స్ చూసిన తరువాత ఈ కార్యక్రమాన్ని ఒక సీజన్‌లోనే కాకుండా కంటిన్యూగా చేయాలని ఫేజ్–2 కార్యక్రమాన్ని 1–11–2000 నుంచి 30–4–2001 వరకు ఫేజ్–2 కార్యక్రమాన్ని ప్రారంభించాము. ఇందులో రు.239కోట్లు ఖర్చు పెట్టి నవంబర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 900లక్షల క్యూబిక్ మీటర్సు పని చేయాలని ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు 378.9లక్షల క్యూబిక్ మీటర్ల పని అయింది. రు.113.5కోట్ల పని అయింది. ఆ విధంగా చేస్తూ 1,97,802 పనులు అయ్యాయని తెలియచేస్తున్నాను. ఇవి ఎప్పటికప్పుడు మెజర్ చేసి గ్రౌండ్ వాటర్ ఎస్టిమేట్ 97 నార్మ్స్ మెథడాలజీ తయారు చేశారు. ఆ విధంగా ఇంప్లిమెంట్ చేస్తున్నాము. దీని ప్రకారం 390 స్ట్రెస్ మండలాలు గా తేలాయి. ఆ విధంగా గ్రౌండ్ వాటర్ ఇబ్బంది ఉంది. అటువంటి మండలాలను కంటిన్యూగా మానిటర్ చేస్తున్నాము. ఈ మండలాలకు ప్రెయారిటీ ఎక్కువ ఇచ్చి ఎక్కువ పనులు టేకప్ చేయమన్నాము. ఈ మూడు నెలలు అంటే వంద రోజులలో పనులు చేయాలి. కాబట్టి రాష్ట్రం మొత్తం మరల కొన్ని వనరులు మోబిలైజ్ చేశాము. ఇవన్నీ ఏడు డిపార్ట్‌మెంట్సులో ఎక్కువగా మోబిలైజ్ చేయడం జరిగింది. ఇంతకుముందు రు.239కోట్లు ఫేజ్–2 క్రింద పెట్టింది కాకుండా అదనంగా కొంత మోబిలైజ్ చేశాము. ఈ రోజు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్ఐడిఎఫ్‌లో రు.21కోట్లు వస్తుంది. మైనర్ ఇరిగేషన్‌లో ఎపిఇఆర్‌పిలో రు.163కోట్లు వస్తుంది. ఆర్ఐడిఎఫ్–7 క్రింద రు.117కోట్లు వస్తుంది. సెంట్రల్ మార్కెట్ ఫండ్ గురించి రు.11కోట్లు ఇచ్చాము. మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్ క్రింద వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు రు.90కోట్లు వస్తుంది. వంద రోజులలో రు.402 కోట్లు పనులు చేసే అవకాశాలున్నాయి. ఈ రోజు మన రాష్ట్రంలో పదకొండు వేల మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. ఇందులో 4,908 స్కీమ్స్‌ను టేకప్ చేసే అవకాశం ఉంది. పంచాయతీరాజ్‌లో ఏడువేల ట్యాంక్సు ఆర్ఐడిఎఫ్–7 క్రింద టేకప్ చేసే అవకాశం ఉంది. పదకొండవ ఫైనాన్సు కమీషన్‌లో రు.17కోట్లు వచ్చింది. ఎక్కడైనా ఈ డబ్బులు అందుబాటులో లేకపోతే కొన్ని ఏరియాస్ కవర్ కాకపోతే మార్కెట్ కమిటీల నుండి డబ్బులు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు ఇచ్చాము. ఆ విధంగా డబ్బులు ఉపయోగించుకోవచ్చని తెలియచేస్తున్నాను. మండల్ జనరల్ ఫండ్సు నుంచి 50 శాతం ఉపయోగించుకోవడానికి అవకాశం ఇస్తున్నాము. బడ్జెట్‌లో 2000–01లో రు.50కోట్లు నీరు–మీరుకు పెట్టామని తెలియచేసుకుంటున్నాను. అంతేకాకుండా హైదరాబాదులో నెదర్లాండ్ ప్రాజెక్టు క్రింద టాంక్స్ రిపెయిర్ చేయడం కోసం, మోడ్రనైజ్ చేయడం కోసం రు.160 కోట్లు ఇచ్చారు. ఇప్పటికే పని ప్రారంభించడం జరిగింది. రు.10కోట్లతో ఇమ్మీడియట్‌గా స్టార్ట్ చేస్తున్నారు. ఇవి అవ్వగానే మిగిలిన రు.150కోట్లు పనులు స్టార్ట్ చేస్తారని తెలియచేస్తున్నాను. ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. నేను ఇచ్చిన రెండు బుక్స్ చూస్తే little drops make an ocean లో ఆ ఊరిలో వరంగల్, కరీంనగర్‌లో ప్రజల యొక్క ఫీలింగ్సు వారియొక్క సెంటిమెంట్సు ఏ విధంగా ఎక్స్‌ప్రెస్ చేశారో వాటిలో ఇచ్చాము. నీరు మీరు క్రింద ఏ విధంగా స్ట్రక్చర్స్ వస్తాయో డీటెయిల్స్ ఏ విధంగా ఉంటాయని ఇవ్వడం జరిగింది. ఈ

రెండు బుక్సులో మీకు ఇచ్చిన తరువాత చాలామంది చాలా వరకు కామెంట్సు ఇచ్చారు. ఈ రోజు చూస్తే కొన్ని గ్రామాలలో నెమలి కొండ, వరంగల్ జిల్లాలో చూస్తే ఈ పథకం పెట్టకముందు, పెట్టిన తరువాత ఫీలింగ్సు చూస్తే , కొండ నుంచి వచ్చే నీటి వల్ల ఊరంతా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. ఇది చేసిన తరువాత వరదలు రాకుండా నిలిచిపోయాయని చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం జనవరి నాటికి వ్యవసాయానికి బావులు ఎండి పోయేవని, ఈ రోజు నీళ్లు అన్ని సమృద్ధిగా ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఒక పంట మాత్రమే వేసే వారని, ఇప్పుడు రెండు పంటలు వేస్తున్నారని తెలియచేస్తున్నాను. ఆ విధంగా నాలుగు వేల నుండి ఆరు వేల ఆదాయం పెరిగింది. వరంగల్‌లోని గాంధీనగర్‌లో వి.ఎస్.ఎస్‌లో నిరుద్యోగ సమస్య ఉండేది. 11వందల పనులు కల్పించబడ్డాయి. ఆ విధంగా చాలా మంది వారి ఫీలింగ్సు చెప్పారు. నేను వాటి గురించి ఎక్కువగా చెప్పనవసరం లేదు. అందరికీ తెలుసు. ఏ విధంగా కాస్ట్ అఫెక్టివ్‌గా చేయగలుగుతామో ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలగాలి. దాని ప్రకారం శ్రద్ధ చూపించాలని కోరుకుంటున్నాను. ఈ రోజు అందరూ అసెంబ్లీలో ఉన్నారు. తరువాత మీ నియోజకవర్గాలకు వెళ్లిన తరువాత ప్రతి ఒక్క నియోజకవర్గంలో నీరు మీరు కార్యక్రమాన్ని భారీయెత్తున చేపడుతున్నాము. మీరు జిల్లా లెవెల్‌లో మంత్రులతో, ఎమ్.ఎల్.ఎలతో ఒక కమిటీ వేశాము. మండల్ లెవెల్‌లో, గ్రామ స్థాయిలో వేశాము. నీరు మీరు కార్యక్రమంలో కాంటూర్ ట్రెంచెస్ బాగా ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నాయి. కాస్ట్ ఫర్ క్యూబిక్ మీటర్సుకు 21.92 అవుతుంది.

(అంతరాయం)

## సభా కార్యక్రమము

DR. M.V.MYSOORA REDDY: I am on point of order.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఎందుకు మైసూరా రెడ్డిగారు అంత బాధ పడతారు? ప్రజలకు అర్థం అయితే మీకెందుకంత బాధండీ?

డా.ఎమ్.వి .మైసూరా రెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ ఈ విషయంలో రూలింగ్ ఇవ్వమని అడుగుతున్నాను. మంత్రిగారు స్టేట్‌మెంట్ చేసే హక్కు ఉంది. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌ను డీవియేట్ చేసి మాట్లాడుతున్నారు. మాకు ఎజెండా ఉంది. మేము కూడా నోటీసులు ఇచ్చాము. మధ్యలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు ఉపన్యాసం చెబితే ఎలా? స్టేట్‌మెంట్ ఇవ్వండి కాదనడం లేదు. స్టేట్‌మెంట్‌లో లేని విషయాలు చెబితే ఎలా? ఇది సంప్రదాయం కాదు. శాసనసభా పక్ష నాయకుడిగా ఆయనను సంప్రదాయాన్ని నిలబెట్టమని అడుగుతున్నాను. స్టేట్‌మెంట్ ఎక్కడైనా ఉందా? మాకు ఎజెండా ఉంది. నేను రూలింగ్ ఇవ్వమని అడుగుతున్నాను. సంప్రదాయాలు లేకుంటే ఎలా?

CHAIRMAN: Do you want my ruling?

DR. M.V.MYSOORA REDDY: I am asking your ruling.

SRI Y. RAMAKRISHNUDU: Sir, the Government has every right to give statement.

DR. M.V.MYSOORA REDDY: Yes. I will accept.

SRI Y. RAMAKRISHNUDU: Sir, the statement can be either in writing or oral. So, the Government has already placed its written statement on the Table of the House. Only the gist of the statement is being explained by the Hon'ble Chief Minister. What is wrong in it? The second thing is that there is a tradition also on the floor of the House to explain in detail. ...
మ.12.10

శ్రీ మైసూరారెడ్డిగారు పాయింటు ఆప్ అర్డర్ రేజ్ చేశారు . వారు ఒక రూలును క్వోట్ చేసి చెప్పారు . 298 కింద చెప్పుతున్నాను . ఏమి వుందో చూడండి? గవర్నమెంటు స్టేట్‌మెంటు ఇవ్వవచ్చునని వుంది . ఎక్సుప్లేన్ చేయకూడదని, ఒరల్‌గా స్టేట్‌మెంటు ఇవ్వకూడదని ఎక్కడా లేదు . We want to explain. దాని గురించి చెప్పుతా వుంటె, మైసూరారెడ్డగారు అడ్డు పడుతున్నారు . ఈ హౌసులో ట్రాడిషన్స్ వునాయి . ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చినప్పుడు, దాని గురించి ఎక్సుప్లేన్ చేయడం జరుగుతున్నది . స్టేట్‌మెంటు ఇచ్చారు . దాంట్లో వుండె జిస్టును ఎక్సుప్లెయిన్ చేస్తున్నారు . పేషన్సు లేకుండా వుండడం చాలా దురదృష్టకరం అధ్యక్షా .

SRI D.SRINIVAS (Nizamabad) : It is self-contradictory. What he says is that any Minister or the Chief Minister can make statements. The statement could be either in writing or oral. It cannot be both. It is self-contradictory. He himself is saying that.

శ్రీ పి . అశోకగజపతిరాజు : మైసూరారెడిగారు లేవనెత్తిన పాయింటు ఆఫ్ ఆర్డర్ – it was a storm in a tea cup. I will draw your attention to page 408 of Kaul and Shakdher which is as follows. "A Minister has a right to make a policy statement at any time and in urgent cases, when a Minister proposes to make a statement extempore." What does it mean? Misusing Rule 302 to come against Rule 289. This is a blatant misuse but nothing else. It deserves to be just thrown out.

CHAIRMAN: There is no need for discussion now. It is closed. I am giving my Ruling.

DR.M.V.MYSOORA REDDY: You cannot be bound down by a majority. Under Rule 407, a Minister who desires to make a statement has to intimate in advance, the date on which he proposes to make a statement. .......... It should be sent as far as possible one day in advance so that the item may be included in the list of business. ఎప్పుడు బుద్ధి పుడితే అప్పుడు లేచి స్టేటుమెంటు ఇవ్వడం – దురదృష్టకరం అనడం అన్యాయం కాదా సార్ . స్టేట్‌మెంటు ఇవ్వకూడదు అనడం లేదు . మా సబ్జెక్ట్సు కూడా ఇంపార్టెంటే . మేము కూడా ప్రజా సమస్యలను గురించి ఇచ్చాము . నేను కాదు అనడం లేదు . హక్కు లేదు అనడం లేదు . వారు సంప్రదాయాన్ని పాటించడం లేదు .

CHAIRMAN: Where we are following the tradition and where we are not following the tradition, I will tell you.

శ్రీ వై . రామకృష్ణుడు : మేము ఫాలో అయ్యాం . అడ్వాన్సుగా నోటీసు స్పీకరుగారికి ఇచ్చారు . స్పీకరుగారు పర్మిషన్ ఇచ్చారు . ఓరల్‌గా కూడా చెప్పవచ్చు . రిటెన్‌గా కూడా చెప్పవచ్చు .

(INTERRUPTIONS)

What is this? How do you question the decision of the Chair? We have to give notice to the Chair, but not to the Members. Accordingly, we have given notice to the Chair and have taken permision from the Chair. We are making a statement. We are well within the Rules. Nowhere, it is mentioned that we should give notice to the Members Why should we waste time? You give a ruling and permit us.

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః ఎజెండాలో ఎక్కడ వుందో చూడండి? ..... మీరు రూలింగు ఇవ్వండి?

శ్రీ వై .రామకృష్ణుడు ః రూలింగు ఇవ్వండి?

ఛైర్మ న్ ః మైసూరారెడ్డిగారు, list of business is circulated to the Members if time permits. Otherwise, an announcement is made by the Chair and the notice is displayed on the notice board for the information of the Members. Let me tell you one thing. Notice has already been given and Madam Speaker has approved it.

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః ఆ రూల్సు అన్ని నాకు తెలుసు . సభాసమయాన్ని వృధాచేయవద్దు . ప్రజలు నమ్మవద్దా? .....

ఛైర్మన్ ః దాని గురించి డిస్కస్ చేశాము ....

శ్రీ ఇ . దయాకరరావు (వర్ధన్నపేట) ః అధ్యక్షా, ..........

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః ఆ విధంగా మాట్లాడడం దురదృష్టకరం – అయాం సారీ .. ...మినిష్టరుగారు ఎడాపెడా వాయిస్తున్నారు .....

ఛైర్మన్ ః మైసూరారెడ్డిగారు మీరు సీనియర్ మెంబరు . Don't talk like that. I am sorry to say that. There is no point in getting irritated like this. You are a senior Member. Please take your seat.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, మైసూరారెడ్డిగారు ఎందుకు ఆబ్జెక్టు చేశారో నాకు అర్థం కాలేదు అధ్యక్షా . ఇది కాంట్రొవర్షియల్ సబ్జెక్టు కాదు .

(అంతారాయం )

ఈ హౌజ్‌లో మనం ఆలోచిస్తే నేను ఎక్కడా ఎడాపెడా వాయించడం లేదు . వాస్తవాలు చెప్పుతున్నాను . మీరు భరించలేకపోతున్నారు . వాస్తవాలు భరించలేకపోతే ఎట్లా మైసూరారెడ్డిగారు . ప్రజలకు పనికి వచ్చే ఈ కార్యక్రమాలు తెలుసుకోవాలంటె, మేము తెలుసుకోము, అవసరం లేదు – నేను చెప్పేది నేను చెప్పుతాను అంటె ఎంత బాధగా వుంది . అందరికి ఉపయోగపడెది ప్రజలకు ఉపయోగపడేది ఆలోచించకుండా అనవసరంగా అడ్డుపడడం వల్ల మీకు ప్రతిష్ట రాదు . దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను . మళ్లీ వచ్చారు – ఇదే పనా? అధ్యక్షా, ఉదయం నుంచి హౌసును స్టాల్ చేయడం తప్ప వేరే కార్యక్రమం కనిపించడం లేదు . ఇంతవరకు మైసూరారెడ్డిగారు చేశారు .ఇప్పుడు కాంగ్రెసు పార్టీ లీడరు వచ్చారు . ఆయన చేస్తున్నారు . ఈ అసెంబ్లిలో ఒక్క విషయం కూడా చర్చించలేకపోయాము . ఒక మంచి సూచన కూడా కాంగ్రెసు పార్టీ వారు ఇచ్చే పరిస్థితి లేదు . ఈ మాదిరిగా వున్నది . మంచి స్టేటుమెంటు ఇస్తే తీసుకోలేమనడం చాలా బాధాకరం .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి : హౌజును స్టాల్ చేయడం, హౌసు జరుగపోవడానికి కారణం మేము అని ముఖ్యమంత్రిగారు చెప్పుతున్నారు . ఆయనకు సంబంధించిన రూల్సు గాని రైమ్‌గాని లేది . మేము చాలా మర్యాదగా, వినయంగా అడుగుతున్నాము . ఇంతకు ముందు, కేవలం అరగంట క్రితం ఫ్లోర్ లీడర్సును మీటింగుకు పిలిస్తే స్పీకరుగారిని మేము అడిగాము . అయ్యా, ఈ సమయం చాలడం లేదు . మరొక్క మూడు రోజులు పొడిగించండని చాలా గట్టిగా అంటె, పొడిగించడానికి సమయం లేదు అన్నారు . ఒక విషయం దయచేసి, గమనించాలని కోరుతున్నాను . కొన్ని రూల్సు ప్రొసీజర్సు వుంటాయి . ఆ రూల్సు వదలి పెట్టడం తప్పు . నీయ మీరు ప్రొగ్రామ్ అంటారు – ఒకసారి ప్లానింగు అంటారు . ఏ విధమైన ఇబ్బంధి లేని కార్యమ్రాలు ఇవి . అధ్యక్షా, ఇతర వాటితోపాటు ఇరిగేషన్ కు సంబంధించి చాలా ప్రాజెక్టులు వున్నాయి . ఇవాళ రాష్ట్రంలో పదుల ప్రాజెక్టులు – గోదావరికి సంబంధించి,
కృష్ణాకు సంబంధించిన ప్రాజెక్టులు ఫౌండేషన్ స్టోన్ వేసినవి, సమాధిరాల్లుగా వెక్కిరిస్తున్నాయి . వాటికి సంబంధించి మాట్లాడాలంటె, మాట్లాడము అంటారు . ఇది ఏమిటి అని అడుగుతున్నాను . నీరు – మీరు కు సంబంధించి, 15 – 20 నిముషాలు స్టేట్‌మెంటు ఇచ్చారు . ఆ స్టేట్‌మెంటు తరువాత గంటన్నర సేపు బాది బాది వదులుతున్నారు . ఇద ఏమిటి? ఇంకా కార్యక్రమాలు ఉన్నాయి . 304 వున్నాయి . ఎఫ్‌సిఐ కి సంబంధించి రైను కొనుగోలు సక్రమంగా జరగడం లేదని వుంది . 304 రోజూ రావడం లేదు . దాని గురించి డిస్కషన్ జరగాల్సి వుంది . అది ఎందుకు జరపడం లేదాని అడుగుతున్నాను .

మ. 12.20

శ్రీ వై. రామకృష్ణుడుః ''నీరు మీరు'' అనే ఇష్యూ మీద వివరణ ఇస్తున్నాము. సభ్యులు వేరే విషయాలు ఉంటే నోటీసు ఇవ్వమనండి. అంతే కానీ మార్కెటింగ్ గురించీ, మరొక దాని గురించి ఇప్పుడు మాట్లాడడం వల్ల సమయం వృధా అవుతుంది. ముందు స్టేట్‌మెంట్ కంప్లీట్ కానివ్వండి. వారేదయినా మాట్లాడాలనుకుంటే వేరే నోటీసు కానీ వేరే సందర్భంలో కానీ చెప్పమనండి. అప్రాప్రియేషన్ బిల్లు వస్తుంది. రేపు ఇర్రిగేషన్ డిమాండ్ వస్తుంది. మాట్లాడమనండి. మాకు అభ్యంతరం లేదు. The Government is prepared to answer.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఎక్కడ వస్తున్నాయండీ? ప్రతిరోజు రెండు 304 నిబంధన క్రింద అంశాలు రావాలి. 74 నిబంధన క్రింద రెండు అంశాలు రావాలి కదా? వస్తున్నాయా? ఈ సెషన్‌లో ఎన్ని వచ్చాయి చెప్పమనండి.

ఛైర్మన్ః రాజశేఖర రెడ్డి గారూ ఈ డిస్కషన్‌కు మీరు ఒప్పుకున్నారు. డిస్కషన్ జరుగుతోంది. అబ్జెక్షన్ ఎందుకు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః డిస్కషన్‌కి ఎవరూ ఒప్పుకోలేదు.

CHAIRMAN: The Speaker has already approved. The discussion is going on. We cannot stop it mid-way. If you have got more important problems, you can raise. There is nobody who is going to object it.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఆయన గారు స్టేట్‌మెంట్, స్టేట్‌మెంట్ అన్నారు. నోటీసు ఇచ్చారో, లేదో తెలియదు కానీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్టేట్‌మెంట్ తరువాత డిస్కషన్ అంటున్నారు.

CHAIRMAN: This is a very wild allegation. You are questioning the decision taken by the Speaker. You cannot question like this. If you want to question, you must come in a proper motion. The Speaker has already admitted it and the matter is before the House.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ రోజు అజెండాలో గల ఐటెమ్స్ సంగతేమిటి?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మీరు డిక్టేటర్ అనుకుంటున్నారా? you show me the Rules.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇదెక్కడి న్యాయం? అజెండాలో డిస్కషన్ తీసుకోండి. అజెండాని ఎట్లా వదులుతారు?

ఛైర్మన్ః అదీ చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అజెండా ప్రకారం పొండి...........

SRI S.VIJAYARAMA RAJU (Naguru) : You cannot disconnect the mike like this while the Leader of the Opposition is speaking.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

SRI P.ASHOKGAJAPATHI RAJU: I am on a point of order.

CHAIRMAN: Yes, what is your point of order?

SRI P.ASHOKGAJAPATHI RAJU: I would like to draw your attention to Rules 277 to 280. These are the Rules that govern a Member's presentation in this August House. Now violation of these Rules is being sought for regularly. వారికి ప్రజల సమస్యలు అక్కర లేదు. హౌస్ ఎట్లా నడవాలో అక్కర లేదు. రూల్స్‌కి వ్యతిరేకంగా ఉదయం వెళ్లారు.ఇప్పుడు కూడా వెడుతున్నారు. ఉదయం గౌ. స్పీకర్‌గారు స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇచ్చినప్పుడు కూడా రూల్స్‌కి వ్యతిరేకంగా వెళ్లారు. అంతే కాదు. కౌల్ అండ్ షగ్దర్ 921 చూడండి. దానికి కూడా వ్యతిరేకంగా వెళ్లారు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా . . . I am on a point of order?

CHAIRMAN: What is this? The Minister is quoting the rules. Do you want to spoil the debate?

SRI NOMULA NARASIMHAIAH: I know.

CHAIRMAN: What do you know about it? You better know that. Hon'ble Minister is speaking.

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః ఇప్పుడు కౌల్ అండ్ షగ్దర్ కూడా కోట్ చేస్తున్నారు. రూలఅ 408 క్రింద స్టేట్‌మెంట్ గురించి -- అది కూడా అక్కరలేదు అంటే, ఈ హౌస్ టైం ఎవరు పాడుచేస్తున్నట్లు? ప్రజల ఇష్యూను రాకుండా చేస్తున్నారు. వారి ఇష్టం వచ్చినట్లు నడుచుకోడానికి వారి ఇల్లు అనుకుంటున్నారా? ఇదేం పద్ధతి?

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, ఇంత వరకూ స్టేట్‌మెంట్ ఏ రకంగా ఉండాలి అనే దానికి క్లారిఫికేషన్స్, పాయింటాఫ్ ఆర్డర్స్ చెప్పారు. సడెన్‌గా మీరు డిస్కషన్‌కు పిలిచారు. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ తరువాత all of a sudden, the Hon'ble Chair has said that he has permitted for discussion. దాని మీద క్లారిఫై చేసుకుంటున్నాము. డిస్కషన్‌కు పర్మిట్ చేస్తున్నామని మీరు అన్నారు. ఇదెట్లా సాధ్యం? స్టేట్‌మెంట్ ఏ రకంగా చెయ్యాలి అనే దాని మీద క్లారిఫికేషన్స్ అడగడం, దాని మీద పాయింటాఫ్ ఆర్డర్స్ రావడం ఉంది. సడన్‌గా డిస్కషన్‌గా ఎట్లా మారుతుంది?

ఛైర్మన్: స్టేట్‌మెంట్ తరువాత ఆ విషయం క్లోజ్ చేస్తారు. దాని మీద క్లారిఫికేషన్స్, చర్చ ఉండదు. The matter closes. No clarification. No discussion. But from this rule, we have deviated several times. ముఖ్యమంత్రి గారు ''నీరు మీరు'' మీద ప్రకటన చెయ్యాలనుకున్నారు. Well, this was agreed upon. The Hon'ble Speaker has permitted and the Chief Minister has made a statement. If the Members want discussion, we will have discussion. If the Members want clarifications, all right. Otherwise, we will close the matter and go to next subject in the agenda.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: నో మోర్ డిస్కషన్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు ఏ సాంప్రదాయం పెట్టినా నాకు అభ్యంతరం లేదు. ఈ రోజు ఈ శాసన సభలో చూస్తే నాకు వచ్చిన సమాచారం ప్రకారం 170 గంటల పాటు చర్చ జరిగింది. అందులో కాంగ్రెస్ పార్టీ వారు 65 గంటలు తీసుకున్నారు. తెలుగు దేశం పార్టీ వారు 24 గంటలు తీసుకున్నారు. ఒక్క ప్రతిపక్షనాయకులు మాత్రమే 11 గంటల 30 నిమిషాలు తీసుకున్నారు. నేను సభానాయకుడిగా 10 నిమిషాలు తీసుకోవాలనుకుంటే, ఇంత అబ్జెక్షన్ వస్తోంది. మైక్ తీసుకుని గంటల తరబడి వదలరు. గొడవ పెడుతున్నారు. మళ్లీ ఇక్కడ అనడం. ప్రజలు ఏం ఆలోచిస్తున్నారు? అది ఆలోచించకుండా, ఒకే పరిస్థితి వస్తే ఎట్లా? దబాయించడం, వారి ఇష్టప్రకారం మాట్లాడడం, అసెంబ్లీలో వారే ఉన్నట్లు, ఇంకెవరూ లేనట్లు అనుకోవడం బాధాకరంగా ఉంది. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

( కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, . . . .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మళ్లీ లేచారు చూడండి. రెండు నిమిషాలకు ఒకసారి లేస్తారు. హౌస్‌కి ఒక విధానం ఉంది. ఇంత పేషెన్స్ లేకపోతే ఎట్లా? వారు మాట్లాడుతుంటే విన్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అజెండా ఎందుకు ఇచ్చారు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: సభా సాంప్రదాయాలు, ట్రెడిషన్స్ దాని ప్రకారం వస్తున్నాము. వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఏం చెప్పలేము. వారు కావాలని ఏదో ఒకటి చెయ్యాలని అంటున్నారు. వారితో మాట్లాడడానికి నేను సిద్ధంగా లేను. ప్రజల కోసం ఉన్నాము. కావాలని ఏదో మాట్లాడే పరిస్థితి లేదు. హౌస్‌లో చూస్తున్నారు. వారి పార్టీ వారే డిసైడ్ చేసుకోవాలి. ఇది పద్ధతేనా? ఒక పద్ధతి నిర్ణయించుకోమనండి. ప్రజలు చూస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: మీరు అట్లా,(వేలు ఊపుతూ ) మేము ఇట్లా? (రెండు చేతులతో అర్థించే విధంగా చూపుతూ) ఇది పద్ధతా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః దబాయించడం ఏమిటి? మళ్లీ మళ్లీ లేవడం, అనడం. ఇది పద్ధతేనా? ఇది హౌస్ అన్న మాట గుర్తుంచుకోవాలి. దబాయించడం పద్ధతా? హౌస్ హుందాతనం ఉంది. గౌరవ మర్యాదలు ఉంటాయి. ప్రతీసారి దబాయించడం, మైక్ ఇవ్వమని అడగడం ఏమిటి? ఇది హౌస్ అన్నమాట వారు డిసైడ్ చేసుకోవాలి.

( కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీల సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

వారే నిర్ణయించుకోవాలి.

CHAIRMAN: Please resume your seats. రాజశేఖర రెడ్డిగారు అజెండా గురించి అడుగుతున్నారు. నేను ఇప్పుడొక విషయం చెబుతాను. మీరు కూర్చోండి. ప్రతి రోజు అజెండా నుండి డీవియేట్ అవుతున్నాము. ఈ రకంగా అబ్జెక్షన్స్ రాలేదు. I just wonder as to why you are taking such objection about Neeru Meeru Programme and the Statement by the Chief Minister. I just do not understand as to why you are doing that. If you do not want discussion, we will stop it. We will go to the next agenda. What is there? The Chief Minister wanted to make a statement. He will make a statement and go.

మ. 12.30

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ మేము ఏదో రూల్సు వయొలేట్ చేశాము, సంప్రదాయాలను వయొలేట్ చేశాము అన్నట్లుగా మాట్లాడుతున్నారు. మార్నింగ్ అజెండాలో లేనిది మనకు సిస్టంలో లేనిది అదే విధంగా ట్రెడిషన్స్‌లో లేనిది స్పెషల్ మెన్షన్ క్రింద ఒకటి మెన్షన్ చేస్తాము అంటే స్పీకర్ గారు పర్మిషన్ ఇస్తే నాలుగు మెన్షన్ చేశారు. అయినప్పటికీ కూడా మేము వారు ఏమి చెబుతారో అని స్పీకర్ గారు పర్మిషనవ్ ఇచ్చిన తరువాత మేము కామ్‌గా ఉండి రాజశేఖర రెడ్డి గారు ఏమి చెబుతారో అని విన్నాము. ట్రెడిషన్‌లో లేనిది ఇచ్చినప్పటికీ కూడా కామ్‌గా ఉండి ప్రొద్దున విన్నాము. ఎందుకంటే the supreme authority to regulatge the business of the House is the Speaker. అదే విధంగా ఇప్పుడు మేము రూల్స్ ప్రకారంగా 298 రూలు క్రింద ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని స్పీకర్ గారికి నోటీసు ఇచ్చాము. ఆ నోటీసు ఇచ్చిన తరువాత స్పీకర్ గారు పర్మిట్ చేశారు. 298 క్రింద ఒకే ఆబ్లిగేషన్ ఉంటుంది. స్పీకర్ గారి కన్సెంట్ తీసుకోవాలి. స్పీకర్ గారి కన్సెంట్ తీసుకున్నాము. రూల్సు ప్రకారం హౌస్‌లోకి వచ్చాము. రూల్సు ప్రకారం హౌసులోకి వచ్చిన తరువాత రిటెన్ స్టేట్‌మెంట్ పెట్టారు. ఓరల్‌గా దానిని ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారు. What is wrong in it ? రాజశేఖర రెడ్డి గారు 298 రూలు చూడండి. A statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker, but no question shall be asked at the time statement is made. It is very clear. Where is the violation? Why do you waste the time of the House?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, గవర్నమెంటు యాక్చ్యువల్‌గా అయితే ముందే నోటీసు ఇవ్వాలి. ఫలానా రోజున స్టేట్‌మెంట్‌తో వస్తామని చెప్పి చెప్పాలి. అయినా కూడా మేము అప్పటికప్పుడు నోటీసు ఇచ్చాము, అప్పటికప్పుడు స్టేట్‌మెంట్‌తో వస్తాము అన్నారు. సరే మంచిదే. స్టేట్‌మెంట్ కూడా అయిపోయింది. ఇప్పుడు మొత్తం కోస్తా ఆంధ్రా కూడా సంబందించిన "Purchase of paddy by F.C.I." 304 నిబంధన క్రింద జరగవలసి ఉంది. ఇవ్వాళ్టి రోజున రు.335 లకు కూడా క్వింటాలు ధాన్యం కొనడం లేదు. చాలా ఇబ్బందికర పరిస్థితులలో రైతాంగం ఉంది.

(అంతరాయం)

దానిని గురించి చర్చించకుండా ఇదేమి న్యాయం? నీరు-మీరు కు సంబంధించి స్టేట్‌మెంట్ ఇచ్చారు. మళ్లీ చర్చ అంటున్నారు. చర్చ ఎందుకు ఇప్పుడు?

(అంతరాయం)

ఎందుకండీ చర్చ ఇప్పుడు?

CHAIRMAN: We have already wasted much time. The matter is over. We are going to take it up.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అజెండా ప్రకారం వెళ్లండి. మళ్లీ రెండవ తారీఖు తరువాత 4 రోజులు సమావేశం పెట్టండి. చర్చించండి. మాకు అభ్యంతరం లేదు .

(అంతరాయం)

CHAIRMAN: No, No. I have allowed five minutes to you.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మేము మాట్లాడేటప్పుడు మైకు కట్ అవుతుంది.

CHAIRMAN: You are jumping from one subject to another. I am really sorry.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మేము మాట్లాడినప్పుడే మైకులు ఎందుకు కట్ కావాలి?

CHAIRMAN: Neeru-Meeru should have been completed by now. You are unnecessarily wasting time. I am cutting everybody's mike. Normally I am not stopping anybody. But if someone holds mike for hours together, I cannot allow. Normally I don't cut the mike. You have taken reasonable time to speak. Simply going on speaking for hours together is not good.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, మైకులు అందరికీ కట్ చేస్తాము అంటే మేము అందరమూ ఇబ్బంది పడతాము. Sir, according to page 123 of Kaul and Shakdher, the principal duty of the Speaker is to regulate the proceedings...

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు) :- మేము అందరమూ మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము. మాకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

చైర్మన్:- వారి పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో విననివ్వండి. స్వామి దాసు గారు కూర్చోండి. Let us listen to his point of order. Why are you in a hurry?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, మీ స్థానం మీద మాకు అత్యంత గౌరవం ఉంది. మీరు ఇచ్చిన రూలింగును మేము తప్పకుండా పాటిస్తాము.

(అంతరాయం)

చైర్మన్:- ప్లీజ్ కూర్చోండి.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మీరు వినండి సర్. మీరు ఆ స్థానంలో ఉండి మమ్ములను ఒక మాట అన్నారు. దురదృష్టకరం.

చైర్మన్:- ఏమన్నాను?

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఈ పాటికి స్టేట్‌మెంట్ అయిపోయి ఉండేది. మీరు స్టాల్ చేయకపోతే అన్నారు. దురదృష్టకరం. మీరు అనడం అభ్యంతరం కాదు. ఐ యామ్ కోటింగ్ ది రూల్. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి మంత్రి గారు నోటీసు ఇవ్వాలి. ఇవ్వలేదు. మీకు ఏదో ఇప్పుడు ఇచ్చాము అన్నారు. దానికి మేము ఏమీ అనడం లేదు. స్టేట్‌మెంట్ ఇవ్వండి బంగారంలాగ. దాని మీద డిస్కషన్ అన్నారు. మాకు దానికే అభ్యంతరం. 304 క్రింద సబ్జెక్టులు ఉన్నాయి. మేము మాట్లాడవలసిన అవసరం ఉంది. సర్ మీ దృష్టికి తీసుకు రావాలి. మీరు మమ్ములను ఆ మాట అనడం దురదృష్టకరం. మేము ఏమీ అనలేదు. The principal duty of the Speaker is to regulate the proceedings of the House and to enable it to deliberate on and decide the various matters coming before it. Thus in considering various notices or points raised before him the Speaker should always bear this in mind and where in doubt he should act in favour of giving an opportunity to the House to express itself. The Speaker should not so conceive his duties or interpret his powers as to act independently of the House or to override its authority or to nullify its decisions. The Speaker is a part of the House drawing his powers from the House for the better functioning of the House and in the ultimate analysis a servant of the House not master of the House. నేను ఆ వర్డ్ కూడా తీసుకోవడం లేదు. కొంచెం మా సబ్జెక్టులు ఉన్నాయి. అజెండా ఉంది. ఎప్పుడు పడితే అప్పుడు అడిగారని మీరు ఇస్తే వేవల్ చేస్తాము అంటే మేము ఇబ్బంది పడతాము. కనీసం అజెండాలో పెట్టినవి మేము డిస్కస్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రతి సబ్జెక్టులో మీరు వేవల్ చేస్తామంటే ఎట్లా? నీరు-మీరు గతంలో కూడా ఇంప్లిమెంట్ అయింది. ఇప్పుడు రెండవ స్టేజ్. కొత్తదనం ఏముంది ఇందులో? కొంచెం నోటీసు ఇవ్వవచ్చు కదా? ఆల్‌రెడీ సెకండ్ స్టేజ్.

(అంతరాయం)

ఫైనాన్స్ మినిస్టర్ గారిని బడ్జెట్‌లో రిప్లయ్ ఇవ్వమనండి. మేము కాదనడం లేదు. మేము సభా సమయం వృధా చేయడం లేదు. మీరు రూలింగ్ ఇస్తే సరిపోయి ఉండేది.

(అంతరాయం)

చైర్మన్:- మైసూరా రెడ్డి గారూ మీరు చెప్పారు. అజెండా మేము స్ట్రిక్ట్‌గా ఫాలో కావాలి అని. రూల్సు జాగ్రత్తగా అబ్జర్వ్ చేయాలి అని. There must be adequate discussion on every subject in the House before any decision is taken. These were all things we are to follow. The discussion is on. Discussion is going on. It is stopped midway. Please listen to him.

SRI Y.RAMAKRISHNUDU: The Government is making a statement now. Whether discussion is ncessary or not, it is left to the House. మెంబర్స్ కావాలి అంటే డిస్కస్ చేయవచ్చు. లేకపోతే లేదు. We will go ahead. Let us complete the statement. If they want to ask clarifications we are ready to give. If they want to debate we are ready. If they do not want clarifications, we will go to the next subject.

CHAIRMAN: If you do not want clarifications, we will leave it.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఎలా చేయాలా, లేదా అన్నది రాజశేఖర రెడ్డి గారి ఇష్టం కాదు. స్పీకర్ గారి ఇష్టం.

మ. 12.40

We are ready. If they do not want clarifications we will go to the next subject.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, సమస్యల్లా ఎక్కడ వచ్చిందంటే '' నేను డిస్కషన్ ఎలా చేశాను '' అని అన్నారు మీరు. అధ్యక్షా, డిస్కషన్ కాదు, మీరు ఎలా చేసింది స్టేట్‌మెంట్. స్టేట్‌మెంట్‌కే లిమిట్ కాండి. స్టేట్‌మెంట్ చదువుతే ఫరవాలేదు, కానీ స్టేట్‌మెంట్ కాకుండా గంటలు, గంటలు సుత్తి కొడుతూ వుంటే ఎట్లా?

CHAIRMAN: If you do not want statement, it is alright.

(ఇంటరప్షన్స్)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, టైమ్ వేస్ట్‌కు యిదే పెద్ద ఉదాహరణ. అలా అలా తిరిగి మరలా అక్కడకే వచ్చాము. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తామంటే పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని, అదని యిదని అన్నారు. స్టేట్‌మెంట్ ఒక్కటే ఎలా చేయడం జరిగింది తమరు. స్టేట్‌మెంట్ కంప్లీట్ కాలేదు. మధ్యలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు. వన్ అవర్ వేస్టయింది. హౌస్‌లో మీరే కాదు చాలామంది మెంబర్స్ వున్నారు. అందరు మెంబర్స్ క్లారిఫికేషన్స్ కావాలంటే స్పీకర్ గారు పర్మిషన్ యిస్తే క్లారిఫికేషన్స్ యిస్తారు. లేకపోతే క్లారిఫికేషన్స్ వుండవు. దీని కోసం వన్ అవర్ వేస్ట్ కావలసిన అవసరం లేదు. I request the Hon'ble Chairman to permit the Hon'ble Chief Minister to complete the statement.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు నేను మాట్లాడిందంతా సుత్తి కొడుతున్నానని, అనవసరంగా మాట్లాడుతున్నానని అంటున్నారు. నిన్న సెన్సస్ వచ్చాయి. భారత దేశం అంతా ఎదురు చూస్తోంది.

(ఇంటరప్షన్స్)

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి: ఇంతకు స్టేట్‌మెంట్ యిస్తున్నారా, లేదా? స్టేట్‌మెంట్ చదవమని చెప్పండి. మీ సుత్తి మాకెందుకు? ఆయన్ను స్టేట్‌మెంట్ చదవమనండి. Let him read out the statement.

CHAIRMAN: Leader of the House is ready with the statement. In another five or ten minutes it will be over.

శ్రీ డి. నాగేందర్: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ లేచి నిలబడితే మైక్ ఎందుకు యివ్వరు?

CHAIRMAN: I am not asking him not to speak. W always respect him. We are very reasonable.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ నిలబడితే మైక్ యివ్వడం గౌరవించడం అవుతుంది. వారికి మైక్ యివ్వండి.

CHAIRMAN: We always respect him. Whenever he asks, we are giving him liberally.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, గవర్నమెంట్ తరపున ఎప్పుడైనా యిస్యూస్ వచ్చినప్పుడు మేము స్టేట్మెంట్ చేస్తామని వారు చెప్పడం, స్టేట్మెంట్ చదివేటప్పుడు కాపీస్ మన దగ్గర పెట్టడం జరుగుతుంది. రిటెన్ స్టేట్మెంట్ పెట్టిన తరువాత జస్ట్ ఎక్స్టెంపో మాట్లాడతారు. కొన్నిసార్లు చర్చ పెట్టుకుంటాము. కొన్నిసార్లు చర్చ పెట్టము. చర్చ కావాలనుకుంటే హౌస్ మూడ్ను బట్టి మీరు డిసైడ్ చేస్తారు. ఈరోజు వారు స్టేట్మెంట్ యిస్తారు కాబట్టి త్వరగా పూర్తి చేసుకొని, హౌస్ మూడ్ను బట్టి క్లారిఫికేషన్స్కు అవకాశం యివ్వండి. అంతటితో దానికి ఫుల్స్టాప్ పెట్టి ఫర్దర్ ఎజండాకు పోదాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు మీరు చూస్తే , వేసవికాలం వచ్చింది. పోయిన సంవత్సరంకూడా . .

(" త్రాగడానికి నీరు లేదు‘‘ అని కాంగ్రెస్ సభ్యులనుండి కామెంట్స్ )

ఒక సాంప్రదాయం లేదు. రన్నింగ్ కామెంటరీలు, అడ్డం పడడం చేస్తున్నారు. ఇది ఎంత బాధాకరంగా వుందంటే, చెప్పలేను. కనీసం లైవ్ పెట్టిన తరువాతైనా కొంచెమైనా మారతారని అనుకున్నాము. వీరు ఏమాత్రం మారే పరిస్థితిలో లేరనడానికి యిది తార్కాణం అని తెలియజేస్తున్నాను. నాకు బాధ లేదు అధ్యక్షా. వాళ్లు ఎంత అడ్డం పడినా ప్రజల కోసం చెప్పాలనుకుంటున్నాను. వాళ్లు ఎన్ని అన్నా పడతాము. ప్రతిరోజు అంటున్నారు. ప్రజానీకం కోసం మీరెన్ని అన్నా పడడానికి సిద్ధంగా వున్నానని తెలియజేసుకుంటున్నాను. ఒక్కొక్కసారి బాధ వేస్తుంది. మనిషిగా పుట్టాము కాబట్టి తిడుతూ వుంటే బాధగా వుంటుంది. ప్రజల కోసం వింటున్నాము తప్ప, మీకు భయపడి కాదని మరొకసారి మీ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారు లేనిపోని ప్రేమ ఒలకపోస్తున్నారు. నేను అడుగుతున్నాను. ఐదు రోజుల నుండి ఈ యిస్యూ వస్తూ వుంది. యఫ్సిఐ ద్వారా రైస్ ప్రొక్యూర్ చేయాలి. తెలుగు దేశం పార్టీ 304 నిబంధన క్రింద నోటీసు యిస్తే ఐదు రోజులుగా రాకుండా చేసి , ఇప్పుడేదో తెలుగుదేశం పార్టీ రాకుండా చేసినట్లు , అడ్డం పడుతున్నట్లు మాట్లాడుతున్నారు. ప్రజలు అర్థం చేసుకోలేరని మీరనుకుంటే బాధాకరమని తెలియజేసుకుంటున్నాను. 304 మాది. తెలుగుదేశం పార్టీ తరపున యిచ్చాము. ఐదు రోజులుగా యిస్తున్నాము. ఉదయం నుండి చూస్తున్నాము. లేనిపోని యిస్యూస్ తెచ్చి, గంటలతరబడి అసెంబ్లీని స్టాల్ చేస్తున్నారు. మంచి కార్యక్రమాల కోసం, పాపులేషన్ గురించి, యితర విషయాలను గురించి మాట్లాడాము. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా ఆంధ్ర రాష్ట్రం జనాభా నియంత్రణ చేసింది అధ్యక్షా. ఈ రోజు మీరు ఆలోచిస్తే , చదువు గురించి చెప్పాము. ఊరూరు వెళ్లి చెప్పాము. అసెంబ్లీలో చెప్పాము. భారతదేశంలో 11 శాతం లిటరసీ పెరిగింది. 54 శాతం నుండి 65 శాతానికి లిటరసీ రేటు పెరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో 44 శాతం నుండి 61 శాతానికి అంటే 17 శాతం లిటరసీ రేటు పెరిగింది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఒక ప్రతి పక్ష సభ్యుడు ః అన్నీ దొంగ లెక్కలు

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అన్నీ దొంగ లెక్కలు. ఈ లెక్కలు తప్పు. మీ దగ్గర లెక్కలు వ్రాయించుకోవాలి. సెన్సస్ లెక్కలు కూడా మీ దగ్గర తీసుకోవలసిన పరిస్థితి వుంది. నేను ఈరోజు ఏమి సబ్జెక్ట్ చెప్పాను? నీరు మీరు గురించి ఓవైసి గారు కూడా చెప్పారు. అసెంబ్లీ జరగకుండా చూడడం కావాలి మీకు. ఏమి మాట్లాడతారు?

( శ్రీ అసదుద్దీన్ ఓవైసీ నుండి ఇంటరప్షన్స్ )

ఓవైసీ గారూ, మీకు కాదు, నేను వారికి చెబుతున్నాను.

( ఇంటరప్షన్స్)

CHAIRMAN: Let him complete. In another five minutes it will be over.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారు అపార్థం చేసుకుంటున్నారు. నేను వారిగురించి ఎప్పుడూ చెప్పలేదు. ఓవైసీ గారు నీరు మీరు గురించి చెప్పారని చెప్పాను. ఇంకొక విషయం కూడా చెప్పలేదు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను సబ్జెక్ట్‌కే వచ్చాను. నన్ను కంప్లీట్ చేయనీయండి.

( ఇంటరప్షన్స్)

ఇది అన్యాయం అధ్యక్షా. నన్ను కంప్లీట్ చేయనీయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,

CHAIRMAN: Let him complete.

శ్రీ యస్. విజయరామరాజు: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ లేచినిలబడితే మైక్ యివ్వరా? మైక్ యివ్వండి.

శ్రీ డి. శ్రీనివాస్: ఇది టోటల్ డీవియేషన్ అధ్యక్షా.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఓవైసికి చెప్పాను. వారిని గురించి అనలేదని చెప్పాను. నేను ఎక్స్‌ప్లయిన్ చేసినా కావాలని మాట్లాడడం బాధాకరం . నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఓవైసీ గారికి వారిని గురించి అనలేదని చెప్పాను. ఇంతకంటే ఏమి కావాలి వారికి?

DR.Y.S.RAJASEKHARA REDDY: He is threatening us, Sir.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నాకు త్రెటెన్ చేయవలసిన అవసరం లేదు. వారు మమ్మల్ని త్రెటెన్ చేస్తున్నారు తప్ప నేను ఎవరినీ త్రెటెన్ చేయలేదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ యస్. విజయరామరాజు: అపోజిషన్ లీడర్‌కు మైకు ఎందుకు ఇవ్వరు? ఇవ్వండి. ఇస్తారా, లేదా?

చైర్మన్: ప్లీజ్, కూర్చోండి. మీరు అలాగే మాట్లాడుతున్నారు. నేను మైక్ యివ్వను, కూర్చోండి. మైక్ యిస్తారా? లేదా అంటూ ఏమి మాట్లాడుతున్నారు మీరు? He is not threatening anybody. That is a mode of expression.

శ్రీ యస్. విజయరామరాజు: మేము గొంతు చించుకొని అరవాలా? అపోజిషన్ లీడర్ మాట్లాడేటప్పుడు మైక్ యివ్వవలసిందే.

మ.12.50

ఛైర్మన్ : రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడండి.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడేంతవరకు మైక్ ఇస్తాను అంటేనే నేను మాట్లాడుతాను. వారికి ఎప్పుడు పడితే అప్పుడు మైక్ ఇవ్వడం ఇది న్యాయమా? ఇది పద్ధతేనా అని అడుగుతున్నాను. ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

కొంచెం దయచేసి వినండి. మా గొంతుల్ని నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంలో ఎక్కడా న్యాయం కాదు. ప్రతిపక్షానికి సంబంధించి గొంతులు నొక్కుతూ మేమే ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామని అనుకోవడం తప్పు అవుతుంది అధ్యక్షా . దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. ...

(శ్రీ జి.బుచ్చయ్య చౌదరి నుండి అంతరాయం)

శ్రీ ఎస్. విజయరామరాజు: బుచ్చయ్య నువ్వు కూర్చో ..

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడేది పూర్తయ్యేవరకు మైక్ ఇస్తాను అంటే మాట్లాడుతాను. లేకపోతే నిమిషమో, అర నిమిషమో ఇస్తానంటే అది మమ్మల్ని అగౌరవపరిచినట్లే అవుతుంది....

CHAIRMAN: There is no point in getting agitated. We will have to sit together and solve the problems.

డా. వై . ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, రెండవ విడత నీరు-మీరు కార్యక్రమానికి సబంధించి స్టేట్‌మెంట్ ఇస్తామంటే మాకేమి అభ్యంతరం లేదు. స్టేట్‌మెంట్ చదవమనండి. తయారుచేసుకొని వచ్చిన స్టేట్‌మెంట్‌ను అయిదో, పది నిమిషాలో మాట్లాడుతామంటే మాకెట్టి అభ్యంతరం లేదు. అయితే ఆ స్టేట్‌మెంట్ చదివిన తరువాత, దాని మీద చర్చ

మొదలుపెడతామంటే, మనకు ఎన్నో అంశాలున్నాయి చర్చించుకోవడానికి. ఈ రోజు ఎఫ్.సి.ఐ. ఇష్యూ మీద 304 ఉంది. ఆ 304 వాళ్లదే అని అంటున్నారు. మాకేమి అభ్యంతరం లేదు. అది అందరికీ సంబంధించిన ఇష్యూ. అది హౌజ్ ప్రాపర్టీ. ...

CHAIRMAN: Rajasekhar Reddy Garu, once the statement on Neeru-Meeru to be given by the Chief Minister is over then we can go to that subject.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, మేము మాట్లాడుతుండేసరికి ఓపికలు ఉండటం లేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు , వారి మంత్రులు మాట్లాడేటప్పుడు మీరు ఇదే విధంగా డిస్టర్బ్ చేస్తున్నారా? ఏ విధంగా హౌజ్‌ను నడిపిస్తున్నారో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. వారు ఎట్లా ఉంటున్నారు, మేము ఎట్లా ఉంటున్నాం, మీరు ఎట్లా ఉంటున్నారో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.

ఈవేళ 304 ముఖ్యమైన అంశం . రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించిన ఇష్యూ . ఎఫ్.సి.ఐ. ధాన్యం కొనుగోలు చేయడం లేదు. చాల రకాలుగా ఇబ్బందులు పెడుతున్నది. క్వింటాల్ ధాన్యానికి కనీసం 330 రూ.లు కూడ రావడం లేదు.....
దాని గురించి మాట్లాడనీయకుండా ఉండేందుకు గాను పూర్తిగా సబ్జెక్టును డైవర్ట్ చేస్తున్నారు. నీరు-మీరు కార్యక్రమానికి సంబంధించి త్రెటనింగ్ చేస్తూ మాట్లాడుతున్నారు. ఇది న్యాయమేనా? మేము ఏమైనా రౌడీలమా? గూండాలమా? ఎట్లా కనపడుతున్నాం మేము . మేము ఎప్పుడైనా మాట్లాడాలనుకొంటే, అయ్యా, అప్పా, అక్కా అని ఇలా చేయి పెట్టి అడుక్కొంటామే తప్ప మేము ఏనాడు అయినా ఎవరిని అయినా వేలు పెట్టి బెదిరించామా? మేము ఎప్పుడైనా త్రెటనింగ్ చేశామా? మీరు గమనించండి, ముఖ్యమంత్రిగారు ఎప్పుడు మాట్లాడినా త్రెటనింగ్ చేస్తూ మాట్లాడుతారు. అది న్యాయమైన పద్దతేనా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, నీరు-మీరు గురించి స్టేట్‌మెంట్ అన్నారు. దాని గురించి వదలివేసి, రాష్ట్రంలో పాప్యులేషన్ గురించి చెపుతారు. రాష్ట్రానికి సంబంధించి లిటరసీ గురించి చెపుతారు.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇదెక్కడి న్యాయం? వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అది సబ్జెక్టు అవుతుంది మేము మాట్లాడితే అది సబ్జెక్టు కాకుండా పోతుందా? ఇది న్యాయం కాదు.

CHAIRMAN: It is only a small deviation.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : సమయం గురించి మాట్లాడారు. మేము ఎక్కువ సమయం తీసుకొన్నామని చెప్పారు. మేము తీసుకున్న సమయంలో మంత్రులు మాట్లాడిన సమయం కూడ కలిపి చెప్పండి. మంత్రులు, తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తీసుకొన్న సమయం కూడ చెప్పండి. మేము ఎంత సమయం తీసుకొన్నామో అది కూడ లెక్కలు వేసి చెప్పండి, మాకేమి అభ్యంతరం లేదు. కాని త్రెటనింగ్ చేస్తూ మాట్లాడే పద్ధతి చాల తప్పు అధ్యక్షా ....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

ఛైర్మన్ : ఏమిటండీ, హౌజ్‌లో ఇంకా ఎవరు మాట్లాడవద్దా? You have raised a point of objection and taking half-an-hour. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఈ హౌజ్‌లో జరుగుతున్న విషయాలు చూస్తూ ఉంటే, నాకు ఒక విషయం గుర్తుకు వస్తున్నది. కాలేజీ రోజుల్లో ఏదో ఫీజు గురించి, ఎగ్జామ్స్ గురించి స్ట్రైక్ చేసే వాళ్లం . చేసిన తరువాత మధ్యలో ఎవరో పోలీసుల మీద రాళ్లు విసిరితే, అసలు ఇష్యూని వదిలిపెట్టి, పోలీసుల మీదకు రాళ్లు ఎవరు విసిరారు, ఎందుకు విసిరారు అంటూ ఆ ఇష్యూని టేకప్ చేసే వాళ్లు. అలాగే అసలు ఇష్యూని ప్రక్కన పెట్టి వేరే దాని గురించి మాట్లాడటం సరైనటువంటి పద్ధతి కాదు. మైసూరారెడ్డిగారు ఎప్పుడూ రూల్స్ మీద, ఇష్యూస్ మీద పోయే వ్యక్తి. కాని ఈరోజున చంద్రబాబునాయుడుగారు ఏదయితే ఇష్యూని స్టేట్‌మెంట్ రూపంలో చెప్పాలనుకొన్నారో దాని గురించి రిటన్ స్టేట్‌మెంట్ ఇవ్వాలా, ఓరల్‌గా ఇవ్వాలా అనే దాంట్లోకి పోయి, అసలు ఇష్యూని ప్రక్కకు పెట్టి మిగతా అన్ని డిస్‌కస్ చేయడం జరుగుతున్నది. ఓరల్‌గా అయినా స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు. రిటన్‌గా అయిన ఇవ్వవచ్చు. ఆ విధంగా మనకు రూల్స్ ఉన్నాయి. ఇంతకుముందు మనం అనేకసార్లు మాట్లాడుకున్నాం . దానినే కంటిన్యూ చేద్దాం . ఓవైసీగారు వెనక ఉన్నారు. వారు సరిగ్గా ట్రాన్స్‌లేషన్‌ను వినలేదు. వినకుండా దాని మీద అబ్జక్షన్ చేసి మాట్లాడారు. గట్టిగా వాయిస్ పెంచినపుడల్లా, ఈ హౌజ్ డిస్టర్బ్ అవుతున్నది . నేను రెండు వైపుల వారికి చెపుతున్నాను. మనం ఇష్యూ నుండి ప్రక్కదారిలోకి పోకుండా ఈ సబ్జెక్టును క్లోజ్ చేసి వెంటనే ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చేటట్లు ముందుకు పోనీయండని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ : స్టేట్‌మెంట్ ఎప్పుడో అయిపోయిదండీ!

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అక్కడ నుండి స్టేట్‌మెంట్ అయిపోయిందని చెపితే, మేము క్లారిఫికేషన్స్ అడుగుతాం . మా అభిప్రాయం కుడా చెపుతాం .

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తీసుకున్న నీరు-మీరు సబ్జెకు మంచిదే. మనమందరం కలిసి నీటిని ఏ విధంగా హార్వెస్టు చేసుకోవాలో నేర్చుకోవలసిన అంశమే. అయితే నేను చెప్పేదేమిటంటే, మీరు మా ముందు అన్ని పేపర్లు ఉంచారు కదా! వాటిని చూడమని చెప్పారు. ఇప్పుడే ఇచ్చి చెప్పమంటే కష్టం . కాస్త మాకు టైమ్ ఇచ్చి ఉంటే బాగుండేది. ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లుగా శాసనసభను మాత్రం దయచేసి కబడీ గ్రౌండ్‌గా భావించరాదు అని నేను మిత్రులను కోరుతున్నాను. ఎందుకంటే ఒకవైపు పాయింట్స్ ఎక్కువ అయిన తరువాత, ఏదో రకంగా టైమ్ వేస్ట్ చేస్తే మనం విన్ అవుతాం అనే ఆలోచన వద్దు. దీనికి తోడు నా విజ్ఞప్తి ఏమిటంటే, అయ్యా మీరు మంచి విషయాన్ని ఇప్పుడు చర్చకు తీసుకున్నారు. ఈవేళ ఉదయం మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే టైమ్ లేదని చెప్పారు. మేము కూడ నీటి సమస్య గురించే పొద్దున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం . మీ బాధ్యత ప్రకారం మీరు చెప్పవలసిందే, మేము వినవలసిందే, ప్రజలు స్వీకరించవలసిందే. అయితే పెండింగ్ ప్రాజెక్టుల గురించి కూడ ఒక చర్చ పెట్టండి. ఏ స్టేజ్ లో ఏ ప్రాజెక్టు ఎందుకు ఆగిపోయిందో చెప్పండి. అది చెప్పకుండా ముఖ్యమంత్రిగారు ఏదో వేలు చూపించి మాట్లాడితే, మేము పిల్లలం, మాకు కొద్దిగా భయమవుతుంది. ఆ విధంగా చేయవద్దు. సహజవనరు అయిన నీటిని ఏ రకంగా వాడుకోవాలి, ఇందులో ప్రభుత్వం యొక్క తప్పిదం ఏదైన ఉందా కూడ ఆలోచించాలి. అదే విధంగా పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఏమి చేయబోతున్నారో చర్చకు పెట్టండి. దానికి మా బాధ్యత ఏమిటో చెప్పండి. అప్పుడు మా బాధ్యతను సీకరిస్తాం . ప్రజల బాధ్యత ప్రజలు స్వీకరిస్తారు. మా దగ్గర కూడ 1998 నుండి వాటర్‌షెడ్ కార్యక్రమం ఉంది. కాని ఒక్క చుక్క నీరు లేదు. ఈ విషయం గురించి కూడ చెప్పాలి. అటువంటివి వదలిపెట్టి, నీరు-మీరు కార్యక్రమం గురించి మాట్లాడుతామని చెప్పడం న్యాయం కాదు.

శ్రీ ఎన్.శివప్రసాద్ : అధ్యక్షా, తమరి ద్వారా .......

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, ఆయనకు ఎట్లా మైక్ ఇచ్చారు? నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నా ఇవ్వరు. ఆయనకు ఎట్లా ఇచ్చారు?

మ. 1.00

శ్రీ ఎన్.శివప్రసాద్ :– అధ్యక్షా, ఈ సభలో ఒక హ్యాండ్ మూవ్‌మెంట్, ఒక ఫింగర్ మూవ్‌మెంట్ గురించి ఇంతగా చర్చ జరుగుతున్నది . కాబట్టి ఒక ఆర్టిస్టుగా ,ఒక డైరెక్టరుగా నేను ఒక విషయం చెప్పదలచు కున్నాను.

(అంతరాయం )

ఛైర్మన్ :– పాయింటాఫ్ ఆర్డర్ రూల్ చెప్పండి.

శ్రీ డి.నాగేందర్ :– అధ్యక్షా, రూల్ 33 ని మీరు చూడండి. " A list of business for the day shall be prepared by the Secretary, and a copy thereof shall be made available for the use of every Member. " సెక్రటరీ గారు మాకు యిచ్చిన ఎజెండా ప్రకారం మనం పోవాలి. దురదృష్టం ఏమిటి అంటే నీరు మీరు గూర్చి ముఖ్య మంత్రి గారు స్టేట్‌మెంట్ యిచ్చారు. ఎవరో యిచ్చారు. మేము అడిగినప్పుడు మేము ఏదైనా మాట్లాడుతూ వుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు రన్నింగ్ కామెంటరీ అంటారు. వాళ్ల మంత్రులు, ఇతర సభ్యులు మాట్లాడేదేమిటి? వాళ్లు చేసేది కామెంటరీ కాకపోతే ఏమిటి? ఒక ప్రక్కన మీ విషయాలు తీసుకు రావాలి. ఏదయితే ముఖ్యమయిన ఇష్యూ వుందో, ఎప్పుడయితే యిలాంటి ఇష్యూ వుందో వాళ్లను మాత్రమే ఇంట్రస్ట్‌తో మాట్లాడనిస్తారు. నీరు మీరు అని పెట్టుకుంటారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :– అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన విషయం. ఈ స్టేట్‌మెంట్ యివ్వమంటే యిస్తాను. ఇబ్బంది అనుకుంటే మానేస్తాను. కానీ ఇంత సమయం అంతా వృధా చేయడం మంచిది కాదు. హౌస్‌కు , ప్రజలకు గౌరవము కాదు . కాబట్టి నేను మిమ్ములను అడిగేది అందరూ స్టేట్‌మెంట్ కావాలంటే యిస్తాను. రాబోయే రోజులలో ఏమీ వద్దు, మేము చెప్పినట్లు మీరు వినండి, మేము చెప్పినట్లు స్టేట్‌మెంట్ యివ్వండి అంటే , మేము చెప్పినట్లు చర్చించండి అంటే నాకు అభ్యంతరం లేదు. నేను మీ నిర్ణయానికి, ఈ హౌస్ నిర్ణయానికి వదలి పెడుతున్నాను. అది మీరు ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం )

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :– అధ్యక్షా , స్టేట్‌మెంట్‌లో మాకు క్లారిఫికేషన్స్ వున్నాయి. వాటిని అడగాలను కుంటున్నాను. స్టేట్‌మెంట్ చివరలో వుంది. కన్‌క్లూడ్ చేసినట్లయితే మేము కొన్ని క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం వుంటుందని కోరుతున్నాను.

ఛైర్మన్ :– ముఖ్యమంత్రి గారూ స్టేట్‌మెంట్ కంప్లీట్ చేయండి.

(అంతరాయం )

## ముఖ్య మంత్రి స్టేట్‌మెంట్
## నీరు – మీరు కార్యక్రమము గురించి (కొనసాగింపు)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఏదైతే ఈ నీరూ మీరూ కార్య క్రమం వుందో ఫేజ్ –2 కాకుండా, ఇంకా కొంత అదనంగా నిధులు కేటాయించడం జరిగింది. ఆవిధంగా రూ. 402 కోట్లు ఈ డిపార్ట్‌మెంట్‌లో నిధులు కేటాయిస్తున్నాము. అదేవిధంగా ఈ రోజు ఎపి వాటర్ ల్యాండ్ అండ్ ట్రీస్ అథారటీస్ క్రింద ఒక బిల్లు తీసుకు రావడం జరిగింది. ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి రెఫర్ చేశాము. తొందరలోనే ఈ బిల్లు కూడా వస్తుందని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఈ రాష్ట్రంలో నీరు మీరు ఒక హోలిస్టిక్ అప్రోచ్ తీసుకుని , ఏదో కరువు వచ్చినపుడు బాధపడటం కాకుండా మామూలుగా మనకు వర్షం వచ్చినప్పుడు ఆ జలాలను భూగర్భజలాలుగా మార్చుకుని ఈ రాష్ట్రంలో కరువు లేకుండా చూసుకోవాలి. అందు కొరకు ఈ కార్యక్రమాన్ని తయారు చేస్తున్నామని , అందుకని ఈ రోజు రాష్ట్రంలో వుండే ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. నిధులు కేటాయించాము. ఈ నిధులు కేటాయించడమే కాకుండా , కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత అందరికీ వుంది. అలాగే గ్రామాలలో గానీ, మండలాలలో గానీ, జిల్లాలలో గానీ అక్కడ వుండే పరిస్థితులను బట్టి నిధులను సద్వినియోగం చేయవలసిందిగా ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. ఆవిధంగా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి ఎవరెవరి గ్రామాలలో, ఎవరెవరి ప్రాంతాలలో వారు నీరు మీరు కార్యక్రమాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తితో తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రాబోయే 100 రోజులలో దీనికి చాలా ముఖ్యం. అలా ఆ వంద రోజులు కష్టపడగలిగితే అక్కడ కొంత వరకు వేజ్ ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. పని దొరికే అవకాశం వుంటుంది. ఈ విధంగా వారు చేసినట్లయితే తాత్కాలిక కూలీలు కాకుండా లాంగ్ రేంజ్ లో ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు వచ్చేవిధంగాను, శాశ్వతంగా సమస్యను పరిష్కరించేందుకు కూడా అవకాశం వుందని తెలియజేస్తున్నాను ఇప్పుడు ఖర్చు పెట్టిన డబ్బులకు కాకుండా యింకా మనం చూస్తే రూ.520 కోట్లు దగ్గర దగ్గర జిల్లాలలో అందుబాటులో వుంది ఆ డబ్బును ఖర్చు పెట్టుకోవలసిందిగా, అంతే కాకుండా ఈ రోజు వాటర్ కన్సర్వేషన్ మిషన్ ద్వారా ఈ కార్యక్రమాలను మనం చూస్తున్నాము. డబ్బులు సద్వినియోగం కావడం కోసం , ఈ కాంకరెంట్ ఆడిట్ కోసం చెపుతున్నాను. ఏదో విధంగా ఎప్పటికప్పుడు ఎజి ద్వారా కాంకరెంట్ ఆడిట్ చేయించాలి.ఈ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జయప్రదం చేయాలని దయచేసి ఇక్కడి ప్రజలను, శాసన సభ్యులను దయచేసి బాధ్యతగా తీసుకుని వారి కర్తవ్యంగా భావించి, రాష్ట్రాన్ని శాశ్వతంగా కరువు నుంచి బయట వేయడం కోసం అందరూ ముందుకు రావాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, దీనిలో ఈ రోజు ముఖ్యమంత్రి గారు యిచ్చిన స్టేట్ మెంట్ కు 2, 3 క్లారిఫికేషన్స్ వున్నాయి. రూ. 170 కోట్లతో హైదరాబాదులో కొన్ని పనులు చేపడతామని చెప్పారు. కానీ ఎక్కడా కూడా ఎమ్.ఎల్.ఏ లను ఇన్వాల్వ్ చేయలేదు. ఇందులో యిబ్బందులు వున్నాయి ఇంతకు ముందు హైదరాబాదులో ఫ్లడ్స్ వచ్చినపుడు , హైదరాబాదు సిటీకి ఫ్లడ్స్ రిలీఫ్ నిమిత్తం రూ. 15 కోట్లు యిచ్చారు. అక్కడా ఎమ్ఎల్ఏలను ఇన్వాల్వ్ చేయలేదు. ఆఫీసర్లు ఏమి చెపితే అది చేశారు. మరి యిప్పుడు కూడా యిదే రకంగా పరిస్థితి వుంది. అదే విధంగా వన సంరక్షణ సమితి దీనిలో భాగంగా వుంది అన్నారు. మా అభిప్రాయమేమంటే ,ముఖ్యంగా వనసంరక్షణ సమితులు బావున్నాయి. దీనిలో ఇండివిడ్యుల్‌గా ఎవరయితే వున్నారో వాళ్లకు కొంత ఏరియా గానీ, చెట్లు గానీ సొంతం చేయడానికి అవకాశం వున్నట్లయితే కొంత డబ్బు పర్సెంటేజ్ యివ్వాలని చెప్పాము. ఇంతవరకు యివ్వలేదు. మండల కమిటీలు వున్నాయంటున్నారు తప్ప అవి ఎక్కడ వున్నాయో మాకు తెలియలేదు. అదే విధంగా యిప్పుడు కొన్ని యిచ్చినటువంటి కమిటీలపై ఒక బిల్లు తెచ్చారు. మొన్న సెలక్టు కమిటీ అడిగిన బిల్లు తెచ్చారు. ఆ బిల్లు గురించి మేము మాట్లాడుతూ అది సక్రమంగా లేదని , అందువల్ల దానిని సెలక్టు కమిటీకి పంపించమని చెప్పాము. అది సెలక్టు కమిటీ నుంచి పూర్తిగా రాకుండానే ఈ రోజు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో కొన్ని అందులోని అంశాలు

వున్నాయి . బావులను రిజిష్ట్రేషన్ చేసుకోవాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో పంపింగు నిషేధిస్తామన్న నిబంధనలకు విరుద్ధంగా తవ్విన బావులను మూసి వేస్తామని చెప్పారు. దాని వల్ల నష్టమే తప్ప లాభం జరుగదని, ఈ రోజు హైదరాబాదు సిటీలో కొన్ని అపార్ట్‌మెంట్స్ కట్టినా ఇండివిడ్యువల్ నీరు వాడకుండా వున్న ప్రాంతంలో పంపింగ్ చేసుకొని వచ్చి ప్రైవేట్ మోటార్స్‌తో వాళ్లు నీరు సప్లై చేస్తున్నారు.

మ . 1 . 10

ఎవరికి ఎంత నీళ్లు కావాలంటే అంత ఇస్తామని గవర్నమెంట్ ఎస్యూర్ చేస్తుందా ? ఈ ప్రైవేటు కమర్షియల్ బావులను నిషేధిస్తామని అంటున్నారు . మీరు ఎవరినీ అమ్మనివ్వరు, కొనేవారిని కొననివ్వరు. మీరు సప్లయి చేయరు . ఆపుచేస్తామని అంటే వారి పరిస్థితి ఏమిటి ? ఇటువంటి సీరియస్ ప్రాబ్లం రాబోయేరోజులలో వస్తుంది . కార్యక్రమం మంచిదే అమలుచేసే పద్ధతిలో ఫర్‌దర్‌గా అనేక అధికారాలు ఆఫీసర్స్‌కు ఇచ్చి మామూలు ప్రజల ప్రాథమిక అవసరాల విషయంలో ఇబ్బందులకు గురిచేయవద్దని కోరుతున్నాను . దీనిపై ప్రభుత్వం ఏరకంగా ఆలోచిస్తుందో చెప్పాలి . లేదా సెలక్ట్‌కమిటీకి ఈ ఇష్యూను పంపి నీటి విషయంలో సెలక్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్టును ఆధారం చేసుకుని ముందుకు వెళ్లాలి గానీ ఈ స్టేట్‌మెంట్ ఆధారం చేసుకుని ఇంప్లిమెంటేషన్‌కు రావద్దని నా అభిప్రాయం .

డా . కె . లక్ష్మణ్ : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఈ వాటర్ కన్‌జంప్షన్ గురించి చట్టం గురించి ప్రస్తావించడం, సెలక్ట్ కమిటీకి పంపడం జరిగింది . వాస్తవంగా ఇది చట్టరూపంలో తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని నేను భావిస్తూ, ఓవర్ ఎక్స్‌ప్లాయిటేషన్ ఈవిధంగా డ్రింకింగ్ వాటర్ పరిస్థితి మీరం తా దృష్టిలో పెట్టుకుని ఇంతకుముందుగా మా నాయకుడు మాట్లాడినప్పుడు, గతంలో నగరంలో ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఈయొక్క ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను ఒక ప్రాజెక్టు తయారుచేయమని చెప్పడం భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు పునరావృతం కాకుండా హుస్సేన్‌సాగర్ నాలాను పూర్తి వైడెన్, డీపెన్ చేసి రీచార్జింగ్ ఏరియాలలో ఎటువంటి స్ట్రక్చర్లకు అనుమతి ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం వైపునుండి ఉన్నా ఈరోజు మల్టీ స్టోరీడ్ కాంప్లెక్సులు, రెసిడెన్షియల్ , కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతి ఇవ్వడం జరిగింది . దీంట్లో అనేక స్ట్రక్చర్స్ రావడం వలన గతంలో చెప్పిన మాదిరి మొన్న వచ్చిన కలామిటీ ఎపార్ట్ ఫ్రం న్యాచురల్ కలామిటీ ఇది మ్యాన్ మేడ్ కలామిటీ అని చెప్పడం జరిగింది. భవిష్యత్తులో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రాజెక్టును తీసుకుని దానిని ప్రభుత్వం ఏ విధంగా అమలుచేస్తుందనే దానిని కూడా ముఖ్యమంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతూ రీచార్జి ఏరియాలు ప్రొటెక్ట్ చేయాల్సిన అవసరం ఉంది . నాలాను ఆనుకుని వున్న ఏరియాను రిక్రియేషన్ జోన్‌గా పరిగణించి దానిని కూడా కాపాడవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారిని కోరుతూ, గతంలో నీరు మీరు కార్యక్రమంలో ప్రభుత్వం వైపు నుండి ఇచ్చిన కార్యక్రమం పబ్లిక్ పార్టిసిపేషన్ 50 శాతం కాగా గవర్నమెంట్ కంట్రిబ్యూషన్‌కు సంబంధించి ఏ డిపార్ట్‌మెంట్ ముందుకు రాకపోవడం 50 శాతం ఇవ్వకపోవడం వలన ఈ కార్యక్రమం ముందుకు పోలేని విషయం గమనించాలని కోరుతూ, హైదరాబాద్‌లో ఈరోజు ఏదయితే లో లైయింగ్ ఏరియాలు, శివారు ప్రాంతాలలోని చెరువులను రిజర్వాయర్లను ప్రొటెక్ట్ చేసి డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది . హైదరాబాద్‌లో బతకమ్మ కుంటలో అనేక రకాలైన ఎన్‌క్రోచ్‌మెంట్లు రావడంవలన డెవలప్ చేయలేకపోతున్నాము కాబట్టి దీనిని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది . ఈ బతకమ్మ కుంట చెరువును డెవలప్ చేయడానికి ప్రత్యేకమైన పథకాన్ని ప్రభుత్వం చేపట్టాలి . శివారు ప్రాంత చెరువులను డెవలప్ చేయడానికి ప్రత్యేకమైన ప్రణాళికను ప్రభుత్వం చేపడుతుందా అని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ నీరు మీరు కు సంబంధించి శాశ్వత నివారణ సామాజిక బాధ్యత అని గౌరవ పెద్దలు ముఖ్యమంత్రిగారు చెప్పారు . 1997 నుండి వాటర్ షెడ్ కార్య క్రమం గాని, గత సంవత్సరం మనం

ప్రవేశపెట్టిన నీరు మీరు వలన గానీ భూగర్భ జలాల శాతం ఎంత పెరిగింది ? ఈ కార్యక్రమం మొదలు పెట్టిన తరువాత ఆ ప్రాంతాలలో భూగర్భజలాలు పైకి వచ్చాయా ? నా స్వంత గ్రామం నోములపాలెంలో వాటర్‌షెడ్ కార్యక్రమం నడుస్తున్నది . ఎప్పుడూ భూగర్భజలాలు పెరిగినట్లనిపించలేదు . ఇది మొత్తం అక్కరకు రాదు బంద్ చేయమని చెప్పడం కాదు . అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి వాడకం ఉపయోగం కలుగుతుంది తప్ప దీనివలన ఇంకుడుగుంతల ద్వారా ఎంత వృద్ధి చేయగలిగాము ? వీటన్నింటిని ఒక ప్రచార ఉద్యమంగా, ప్రచార యుద్ధంగా కాకుండా రైతాంగానికి, ప్రజలకు ఉపయోగపడే పరిస్థితి కోసం శాశ్వత నివారణ పరిష్కారమార్గం ఇంకా ఏదన్నా ఉందా లేదా ? ఆంధ్రదేశంలో జీవనదులు ఉన్నాయా లేదా ? ఆ నీరు వాడుకోవలసిన అవసరం ఉందా లేదా ? అది మర్చిపోయి సామాజిక బాధ్యత అంటే సామాజిక బాధ్యతతో శాశ్వత కరువు నివారణ జరుగుతుందా ? సాధ్యం కాదు . కార్యక్రమం మంచిదే మన నీరు మనం ఆదా చేసుకోవడం మంచిదే కాని నెలరోజుల క్రితం నీరు మీరు కార్యక్రమం ప్రభుత్వం ద్వారా ప్రారంభించాము . తీరా అధికారులను ప్రశ్నించితే అప్పుడు వచ్చిన డబ్బులే మిగిలిపోయాయని అన్నారు . ఇది వాస్తవం . నేను రికార్డుద్వారా వస్తున్నాను . ఇది కేవలం ప్రచారయుద్ధం అంటే లాభం లేదు . ఆ విధంగా కాకుండా శాశ్వత నివారణ కోసం సహజ వనరులను, జీవనదులను వాడడం కోసం ప్రభుత్వ బాధ్యతను విస్మరిస్తుందా ? దీనికి ప్రధాన కారణాలను ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందా లేదా అని అడుగుతున్నాను .

శ్రీ టి వెంకట రామణా రెడ్డి (మెట్‌పల్లి) ః అధ్యక్షా, ఈరోజు దేశం మొత్తం మీద సుమారు 10 వేల వాటర్‌షెడ్ పథకాలు ఉంటే అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది . వాటర్‌షెడ్ పథకాలను ఆంధ్రప్రదేశ్ 24 శాతం, మధ్యప్రదేశ్ 17 శాతం, ఉత్తరప్రదేశ్ 10 శాతం, గుజరాత్ 8 .6 శాతం తమిళనాడు 7 శాతం అమలుచేస్తున్నారు . ఈ గొప్పదనం ముఖ్యమంత్రిగారిదే అని గుర్తుచేస్తున్నాను .

( అంతరాయం )

నిజం చెబుతున్నాను నమ్మండి . ఇది ఫ్యాక్ట్ . ముఖ్యమంత్రిగారు కంప్యూటరైజేషన్ చేపట్టడం జరిగింది . అందులో విషయాలన్నీ ఫీడ్ చేయడం జరుగుతుంది . నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే ప్రతి చెరువు, ప్రతికుంట కూడా ముఖ్యమంత్రిగారి ఛాంబరులోని కంప్యూటర్‌లో మొత్తం రిపోర్టు ఫొటోగ్రాఫ్‌తో సహా తెప్పించి ఉంచాలని కోరుతున్నాను . ఇది చాలా మంచి కార్యక్రమం . చెరువుల పూడికతో పాటు ఫీడర్‌ఛానల్స్‌ను కూడా రిపేర్ చేయించాలని కోరుతున్నాను . కేంద్రానికి ఎన్నో వాటర్‌షెడ్ పథకాలు పంపుతున్నారు కానీ అధికారులకు సరైన అవగాహన లేక పంపిన పథకాలు వాపసు రావడం జరుగుతోంది . ముఖ్యంగా గత సంవత్సరం మెట్‌పల్లి మండలం లోని ఖతలాపూర్ మేడిపల్లి వాటర్ షెడ్ గురించి పంపితే రిటర్న్ అయింది . జనవరిలో రు 5 కోట్లు మంజూరు చేశాము .

మ.1.20

(అంతరాయం)

అధ్యక్షా, చెరువుల పూడికల కార్యక్రమం విషయంలో, మా నియోజక వర్గంలో లింగాపూర్ గ్రామంలో 5 కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కేసులను ఇచ్చినట్లయితేనే చెరువుల పూడికలు చేస్తామని అధికారులు అంటున్నారు. దీనిమీద ఎంక్వైరీ చేసి, ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, ప్రతి కుటుంబమూ కుటుంబ నియంత్రణ తమకు అవసరమని తెలుసుకున్నారు. ప్రజలలో చైతన్యం వచ్చింది. అలాగే 'నీరు–మీరు' కార్యక్రమాన్ని 4 నెలలకే పరిమితం

చేయకుండా 12 మాసాలూ కొనసాగించాలని కూడా కోరుతున్నాను. అదే విధంగా, మండల పరిషత్తు నిధులను నీరు–మీరు కార్యక్రమానికి డైవర్ట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సెపరేట్‌గా దానికి నిధులను ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎం.పెదరత్తయ్య (ప్రత్తిపాడు) : అధ్యక్షా, 'నీరు–మీరు' కార్యక్రమాన్ని గత సంవత్సరం మా ప్రాంతంలో చాలా పెద్దఎత్తున చేపట్టాము. చేసిన ప్రతి ఒక్కరూ దాని ఫలితం ఏమిటి, దాని ఉపయోగం ఏమిటి అనేది తెలుసుకోవడం జరిగింది. అలాగే ఇంకొక సమస్యను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. గ్రౌండ్ వాటర్ లెవెల్ ఇంప్రూవ్‌మెంట్ అనేది మంచినీరు వున్న చోట పనికి వస్తుంది. మా ప్రాంతాలలోను, ఇంకా అనేక జిల్లాలలోనూ ఉప్పునీరు వుంటుంది. మీరు నిపుణులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఇప్పుడు కాకపోయినా, లాంగ్ రేంజ్‌లో మంచినీరుగా మార్చడానికి మార్గాలేమైనా వుంటాయా అనేది ఆలోచించి ఆ విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, 'నీరు–మీరు' అనేది ఒక మంచి కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ఆ ప్రాంతంలో వున్న భౌగోళిక స్వరూపాన్ని బట్టి, భూమి స్వరూపాన్నిబట్టి రూపొందించవలసిన అవసరం ఎంతైనా వుంది. గ్రౌండ్ వాటర్ వున్న మా ప్రాంతం లాంటి ప్రాంతాలలో సంవత్సరాల తరబడి నీటిని వాడడంవల్ల అది సాల్ట్ వాటర్‌గా మారిపోవడాన్ని చూస్తున్నాము. అటువంటి చోట్ల ఇంకుడు గుంతలు లాంటివి సరియైన ఫలితాలను ఇవ్వడం లేదు. అటువంటి చోట్ల, బ్లాక్ కాటన్ సాయిల్స్, నీరు అవైలబిలిటీ వున్న ప్రాంతాలలోనూ, ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ఏదైనా తీసుకుంటారా అని అడుగుతున్నాను.

రెండో విషయం ఏమిటంటే, వివిధ జిల్లాలలో, వివిధ రకాలుగా ఈ 'నీరు–మీరు' కార్యక్రమాన్ని తీసుకుంటున్నారు. ఇందువల్ల కలెక్టర్ల మధ్యన పోటీ ఏర్పడితే ప్రజలు కూడా కొన్ని ఇబ్బందులను పడే పరిస్థితులు వున్నాయి కాబట్టి వాటికి ప్రత్యేకమైన విధి విధానాలను రూపొందించే విషయం గురించి ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు (అనకాపల్లి) : అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో మొత్తం చిన్న తరహా సాగునీటి ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువగా ఈ 'నీరు–మీరు' కార్యక్రమాన్ని అమలు చేయవలసి వుంది. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, అక్కడ మాత్రం కేవలం చెరువులకు సంబంధించిన పనులే చేపట్టబడుతున్నాయి తప్ప సాగునీటికి సంబంధించిన పనులను చేపట్టడం లేదు. దానికి సంబంధించిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడమే కాకుండా నిధులను కూడా ఇవ్వాలి. అదే కాకుండా ఈ సంవత్సరం కేవలం రు.24.00 లక్షలు కేటాయించబడ్డాయని చెబుతున్నారు. మిగిలిన పనులకు సంబంధించి రైతులు ముందుకు వచ్చి కంట్రిబ్యూషన్స్ చెల్లించినప్పటికీ కూడా, వాటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇవ్వడం లేదని కూడా నేను తెలుపదలచుకున్నాను. నిధుల వివరాలను కూడా సభ్యులకు సెపరేట్‌గా సర్క్యులేట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ నిధులు కూడా ఏ జిల్లాకు ఎంత కేటాయించారో ముఖ్యమంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర రావు : అధ్యక్షా, గత వేసవి కాలంలో కొంచం లేట్‌గా 'నీరు–మీరు' కార్యక్రమాన్ని చేపట్టారనే విమర్శ కొంత వచ్చింది. అయితే రాష్ట్రంలో వున్న ప్రొక్లెయినర్లను కూడా ముఖ్యమంత్రిగారి చొరవతో తీసుకుని 'నీరు–మీరు' కార్యక్రమాన్ని చేయడం జరిగింది. మన రాష్ట్రంలోనే కాకుండా, బయట రాష్ట్రాల నుంచి కూడా, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని, యుద్ధ ప్రాతిపదిక మీద అవసరమైన ఏర్పాట్లను చేసి 'నీరు–మీరు' కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మా జిల్లాలో ఈ కార్యక్రమం బాగా సక్సెస్ అయింది. నా నియోజక వర్గంలో 40 చెరువులను పోయినసారి చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు కూడా ఉత్సాహం చూపుతున్నారు. వారిని కూడా ప్రోత్సహించవలసిన అవసరం వుంది.

ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారిని ఒకటి కోరుతున్నాను. గతంలో ప్రొక్లెయినర్లను ఉపయోగించినపుడు ఆ ప్రకారంగా రేటు ఇవ్వడం జరిగింది. లేబర్‌తో చేస్తే, లేబర్‌కు కూలీ ఇవ్వడం జరిగింది. కాని ఈ సంవత్సరం జిల్లా కలెక్టర్ గారిని అడిగినా, అధికారులను అడిగినా, మాకు గైడ్‌లైన్స్ రాలేదు, ఏ రూపంలో చేస్తారో తెలియదని చెప్పడం జరుగుతోంది. అందుచేత పోయినసారిలాగ ప్రొక్లెయినర్లను, లేబర్‌ను కూడా ప్రభుత్వం వాడుకున్నట్లయితే, ట్రాక్టర్స్ మీద వుండే లేబర్ ఛార్జ్‌ను రైతులు పెట్టుకునేలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని, దానికి కూడా ముఖ్యమంత్రిగారు సరియైన క్లారిఫికేషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ (సికింద్రాబాద్) : అధ్యక్షా, భవిష్యత్తులో వాటర్ ఏ విధంగా స్టోర్ చేయాలి అనే మంచి ఉద్దేశ్యంతో ఈ 'నీరు-మీరు' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమిటంటే, హైదరాబాదు జంట నగరాలలో, ముఖ్యంగా మునిసిపల్ కార్పొరేషన్, మెట్రో వాటర్ వర్క్స్ వారు కో-ఆర్డినేట్ చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించినట్లయితే, ఇది సక్సెస్ అవడానికి అవకాశం వుంది. ఎందుకంటే, అక్కడ ప్రజలు వాలంటరీగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేస్తామని చెబుతున్నప్పటికీ కూడా రెండు డిపార్ట్‌మెంట్ల మధ్యన సమన్వయం లేని కారణంగా, జంట నగరాలలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను .......

(మైకు కనక్షన్ తొలగించబడింది)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు రెండు 304లు లిస్ట్ అయి వున్నాయి. ఇప్పుడు టైమ్ 1.30 అయింది. దీనిని ఇట్లాగే ఇంకొక అరగంట సేపు లాగినా అభ్యంతరం లేదు. అరగంట తరువాత ఎఫ్.సి.ఐ. వారు మన రాష్ట్రంలో రైతుల దగ్గర వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సంబంధించిన 304 తీసుకుంటామంటే, అరగంటే కాదు, కంటిన్యూవస్‌గా రాత్రి 8.30 వరకు ఈ హౌజ్‌ను రన్ చేయడానికి ఏ విధమైన అభ్యంతరమూ మాకు లేదు. We will stay back. లేదా మీరు ఇదే సుత్తి కొట్టుకుంటామంటే చెప్పండి, మీ ఇష్టం. మీరు అది కాని, ఇది కాని చెప్పండి.

ఇదయిన తరువాత 304 పెడతారా లేదా? ఈ ఇష్యూ అయిన తరువాత 304 ఇప్పుడే కంటిన్యూ చేస్తున్నారా? అది తేల్చండి. రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. మేము టైమ్ వేస్ట్ చేస్తున్నామా, వారు టైమ్ వేస్ట్ చేస్తున్నారా అనేది చూస్తున్నారు. భోజనం లేకపోయినా వుంటాము, ఆకలైనా అభ్యంతరం లేదు. ఇది అయిపోయిన తరువాత 304 కంటిన్యూ చేస్తున్నారా లేదా అనేది తేల్చండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : సర్, మా అభిప్రాయం కూడా వినండి. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన 304 చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. చాలా రోజుల నుంచి పోస్ట్‌పోన్ అవుతూ వస్తోంది. కాబట్టి మా రిక్వెస్ట్ ఏమిటంటే, ఈ స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత దానిని కంటిన్యూ చేయండి. Let us finish that particular subject. Then we will go for lunch and sit again in the evening.

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : నాకు జవాబు రాలేదు

(అంతరాయం)

ఛైర్మన్ : విజయ రామరాజు గారూ, you have to control your tongue. Otherwise, I will have to name you. మీరు స్పీకర్ మీదనే అరుస్తున్నారేమిటండీ?

SRI S.VIJAYARAMA RAJU: Are you giving me warning?

CHAIRMAN: You have to behave yourself.

మ.1.30

మీరు అడిగారు నేను చెబుతాను . ఎందుకు అంత తొందర .

శ్రీ పి బ్రహ్మయ్య (రాజంపేట) : అధ్యక్షా, ఈ కార్యక్రమం వలన మా జిల్లాలో ముఖ్యంగా వాటర్‌షెడ్ ప థ కం వలన వాటర్ లెవెల్ పెరిగింది . మీద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేసేది ఏమిటంటే, మా జిల్లా కలక్టరుగారు సప్లయి ఛానల్స్‌కు, చెరువులకు పూడిక తీయించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు . మా కడప జిల్లాలో పైన కమలాపురం, ఇటువైపు చిత్తూరు లో గాని పాపాగ్ని, పెన్న, చెయ్యేరు నదులు స్ప్రింగ్‌చానెల్స్ క్రింద నీరుమీరు చేయడానికి వీలులేదని అంటున్నారు . వూటకాలువల వలన ప్రతిగ్రామానికి మంచినీరు కాలువ క్రింద మూడు నాలుగువందల ఎకరాలు సాగు అవుతుంది . అందువలన నీరు మీరు కార్యక్రమంలో స్ప్రింగ్‌చానెల్స్‌ను ఇన్‌క్లూడ్ చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడుతూ ఇదివరకు కమిటీలు వేశారు ఆ కమిటీలు ఉన్నాయా అని మాట్లాడారు . జిల్లాల్లో కమిటీలు కానిస్టిట్యూట్ చేశాము . జిల్లాస్థాయిలో ఎవరయితే ఇన్‌చార్జి మంత్రిగా వున్నారో వారిని ప్లానింగ్‌బోర్డు ఛైర్మన్‌గానూ, జిల్లా కలక్టరును ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గానూ, ఎంపిలు, ఎంఎల్ఏలు, జడ్‌పిపి ఛైర్‌పర్సన్, మేయరాఫ్ మునిసిపల్ కార్పొరేషన్, కలక్టరుతో నామినేట్ చేయబడిన ఇండస్ట్రియలిస్ట్ , ముగ్గురు ఎన్‌జివోలు, ఇద్దరు వాటర్ కన్‌జర్వేషన్ ఎక్స్‌పర్ట్స్‌ను హైదరాబాద్‌లో కానిస్టిట్యూట్ చేస్తాము . మండల లెవెల్లో , మునిసిపల్ లెవెల్లో పంచాయతి లెవెల్లో కమిటిలను వేయడం జరిగింది . ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌ను ఇన్‌వాల్వ్ చేశాము . అదేవిధంగా ఈరోజు వన సంరక్షణ సమితుల గురించి మాట్లాడారు . ముఖ్యంగా ల్యాండ్‌గాని, భూమిగానీ, చెట్లు గానీ ఇండివిడ్యుయల్ గా భారత ప్రభుత్వ ఆదేశానుసారం సభ్యులకు వర్తించదు . ఇందులో వచ్చే ప్రాఫిట్ వారికి ఇస్తాము . ఈరోజు చేసిన రెవ్యూ ప్రకారం సంవత్సరానికి రు 500 కోట్లు ఫలసాయం అందులోని సభ్యులకు ఇస్తున్నారు . ఏ పి వాటర్ ల్యాండ్ ట్రీస్ అథారిటీ క్రింద చట్టం తెచ్చాము . మీరు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం సెలక్ట్ కమిటికి పంపాము . అందులో క్షుణ్ణంగా చర్చించిన తరువాత ఇంప్లిమెంట్ చేస్తున్నాము . ఆర్డినెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉంది . సెలక్ట్ కమిటి నుండి వచ్చిన తరువాత ఇంప్లమెంట్ చేయబోతున్నాము . లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ హుస్సేన్‌సాగర్ గురించి, మూసీ గురించి మాట్లాడారు . స్ట్రక్చర్స్ రావడం వలన పోయిన సంవత్సరం ఇబ్బంది పాలయ్యాము . దీనికై ఒక యాక్షన్‌ప్లాన్ తయారుచేసి సిటీ మొత్తం ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పిన విధంగా కమిటీ వేసి దాని ప్రకారం చేస్తాము . ఇవన్నీ మ్యాన్ మేడ్ . మనము సృష్టించుకున్నవే . దానివలన ఇబ్బంది పడుతున్నాము . రెయిన్ వాటర్ అయితే 19 శాతం సాయిల్ ఇంకుతున్నది . అది గ్రౌండ్‌వాటర్‌గా కన్వర్ట్ అవుతోంది . 80 శాతం ఎవేపొరేట్ అయి, సముద్రంలోకి వెళుతున్నది . ఈ రోజు 50 శాతం కంట్రిబ్యూషన్ ఇస్తున్నారు, ప్రభుత్వం దగ్గర నుండి రావడంలేదని అంటున్నారు . చాలా క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇస్తున్నారు . నర్సింహయ్యగారు నీరు మీరు గురించి మాట్లాడుతూ లాభం లేదనేవిధంగా

మాట్లాడారు . రిపోర్టులలో చాలా స్పష్టంగా ఉంది . నీరు మీరు కార్యక్రమం పోయిన సంవత్సరం పెట్టుకున్న తరువాత రాష్ట్రం మొత్తం మీది వాస్తవాలు మీరు చూస్తే మనకు 7 శాతం డెఫిసిట్ రెయిన్‌ఫాల్ వచ్చినా కూడా రాష్ట్రం మొత్తం మీద మే, డిసెంబరు మాసాలలో చూచినపుడు 0 . 19 నుండి 6 . 3 వరకు భూగర్భజలాలు పెరిగాయి . ఇందులో రాష్ట్రం అంతటా కలిపి 3 . 35 పెరిగింది, కోస్తాలో 2 . 67, రాయలసీమలో 3 . 5, తెలంగాణాలో 3 . 97 భూగర్భజలాలు పెరిగాయని తెలియజేస్తున్నాను . వాస్తవాలు ఈవిధంగా ఉంటే కాదని అంటే మనం ఏమీ చెప్పలేముగానీ ఫండ్స్ లేవని చెప్పి అన్నారు . ఇక్కడ క్లారిటీ ఇవ్వాలన్నా వినే పరిస్థితి లేదు . క్లారిటి ఇవ్వడం కోసం ఏ జిల్లాకు ఎంత కేటాయించడం జరిగిందో ఆ జిల్లా ఎంఎల్ఏలకు కన్సరన్ మంత్రిగారు పంపుతారు . వెంకట రమణా రెడ్డిగారు మాట్లాడుతూ దేశం మొత్తంలోనే మ ఆంధ్రరాష్ట్రంలో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలు ఎక్కువ వున్నాయని అన్నారు . దేశం మొత్తం మీద 10 వేలు ఉంటే, మన రాష్ట్రంలో 24 శాతం సుమారు 5,600 ఉండడం మనకందరికీ గర్వకారణం . ఫీడర్ ఛానల్స్ ఏదయితే వున్నాయో నీరు మీరు కార్యక్రమంలో పెట్టి ఎస్టిమేట్ తయారుచేయాలని అన్నాము . మళ్లీ కంట్రాక్టు కాకుండా గ్రామాలలో ఉండే సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, పంచాయతీ బోర్డు అధ్యక్షులు, ఆయకట్టుదారులు చేసుకునేవిధంగా గైడ్‌లైన్స్ ఇస్తున్నారు . దీనిని మీ అందరికీ సర్క్యులేట్ చేస్తాము . పెదరత్తయ్యగారు మాట్లాడుతూ సాల్ట్‌వాటర్ గురించి ప్రస్తావించారు . ఈ కార్యక్రమం వలన సాల్ట్‌వాటర్, ఫ్లోరైడ్ కంటెంట్స్ కొంతవరకు మెరుగుపడే అవకాశం ఉంది . దీనిపైన డీటెయిల్డ్‌గా స్టడిచేసి త్రాగునీరు సమస్య ఉంటే ఏవిధంగా చేయాలనేది డీటెయిల్డ్ టెక్నాలజీ ఉంది . ఇవన్నీ ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేస్తున్నాను . నరేంద్రగారు మాట్లాడుతూ బ్లాక్‌కాటన్ సాయిల్‌లో కూడా బ్రాకిష్‌వాటర్ వస్తున్నది దీనికి ఏవిధంగా చేస్తారని అడిగారు . దీనిపై కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాము . వీరభద్రరావుగారు మాట్లాడుతూ ట్యాంకులకు డబ్బులు ఇచ్చారుగాని కాలువలకు ఇవ్వలేదని అన్నారు . విశాఖపట్నం జిల్లాలో ఈసారి సాగునీటికి రు 90 కోట్లు ఖర్చుచేసి రాబోయే మూడు నెలల్లో పనిచేస్తాము . దయాకర రావుగారు ఎన్‌జివోలను ఇన్‌వాల్వ్ చేయాలని అన్నారు . సమాజంలో ఎక్స్‌పర్ట్స్‌ను, ప్రజాప్రతినిధులను అందరి సహకారం తీసుకుని ఈ కార్యక్రమం ఏవిధంగా జయప్రదం చేయాలో అందరినీ ఇన్‌వాల్వ్ చేస్తున్నాము . హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, మెట్రో, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ మూడింటినీ సమన్వయం చేసి ఏ విధంగా ముందుకు పోవాలో ఆ విధంగా పోతామని తెలియజేస్తున్నాను . బ్రహ్మయ్యగారు వూటకాలువల గురించి ప్రస్తావించారు . వూటకాలువలు కొన్ని సంవత్సరాల నుండి పూర్తిగా పూడిపోయాయి . దీనిని కూడా నీరు మీరు కార్యక్రమంలో తీసుకుంటాము . వూటకాలువలు ఉంటే కొన్ని వందల ఎకరాలకు పారడానికి అవకాశం ఉంది . వాటిని రివైవ్ చేసుకోవలసిన అవసరం ఉంది . దీనిని కూడా ఆలోచిస్తున్నాము . ఇంకా చాలామంది సభ్యులకు చాలా డౌట్లు వున్నాయి . వీటిని పదే పదే అర్థం అయేవిధంగా ఈ సబ్జక్టును టేక ప్ చేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు . ప్రజలను సమాయత్తం చేయాలి . సమస్యలు మనకు మనమే సృష్టించుకుంటున్నాము . వర్షపునీరు భూగర్భజలాలుగా మార్చుకునేదానికి శ్రద్ధ చూపకుండా, కరువు వచ్చినపుడు ఇక్కడ కూర్చుని కరువు వచ్చింది కాబట్టి మీరేమిటి చేస్తున్నారు అని అంటారు . ఈ హౌస్‌లోనే మీరు చూశారు . ఒక మంచి పనిచేయాలంటే అవరోధాలు వస్తున్నాయి . ఈ హౌస్ దానికి ఉదాహరణ అని చెబుతున్నాను . ఏది ఏమైనా నేను ఒకటి కోరుతున్నాను . ఈ సమస్యను ఏవిధంగా ప్రజల దగ్గరకు తీసుకుని పోవాలో, ప్రజలను ఏవిధంగా సమాయత్తం చేయాలో మంచిపనులు చేయడం కోసం ప్రజల సహకారం ఏవిధంగా తీసుకోవాలనేదానికి ప్రజాప్రతినిధులు ఆదర్శవం తంగా ఉండాల్సిన అవసరం ఉంది . మంచిపనులు కూడా ప్రజలకు వక్రీకరించేవిధంగా చెబితే చెడు పరిణామాలు కలుగుతాయి తప్ప మంచి జరగదని తెలియజేస్తున్నాను .

మ. 1.40

అందుకని అధ్యక్షా, ఈ సభలో ఉన్న ప్రతి ఎమ్.ఎల్.ఏ. ని, రాష్ట్రంలో ఉన్న ప్రజా ప్రతినిధులను, ఎన్.జి.ఓ. లను, మరియు ఎక్స్‌పర్ట్స్‌ని కోరుతున్నాను. భారతదేశం మొత్తములో ప్రవీణులుగా ఎవరైతే ఉన్నారో వారు మండు టెండల్లో జిల్లాల్లో

తిరుగుతున్నారు. ప్రజలను బాగా ఎడ్యుకేట్ చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని అనుకొంటున్నారు. ఎంతో మంది సహకరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వారి వారి నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాను. పదే పదే ఈ కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తే తప్ప ప్రజలు అర్థం చేసుకొనే పరిస్థితుల్లో ఉండరు. కాబట్టి, ప్రజలను ఎడ్యుకేట్ చేసి వారిలో చైతన్యం తేవాలి. అందరి భాగస్వామ్యముతొ శాశ్వతంగా ఆంధ్ర రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలంటే "నీరు – మీరు "కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకు వెళ్లాలని రాష్ట్రంలోని ప్రజలందర్ని, సభలో ఉన్న సభ్యులందర్ని కోరుతున్నాను.

CHAIRMAN: The first 304 'Purchase of paddy by Food Corporation of India in the State' will be taken up at 4.30 PM today.

The Call Attention matters are postponed.

Dr. Y.S.RAJASEKHAR REDDY: The other 304 regarding Industrial Pollution and related issues in the State may also be taken up.

CHAIRMAN: Yes. Depends upon availability of time.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, 304 నిబంధన క్రింద ఉన్న ఎఫ్.సి.ఐ.కి సంబంధించిన అంశాన్ని సా. 4.30 ని. లకు తీసుకోవడం సబబు. అయితే ముఖ్యమైన బిల్స్ కూడా ఉన్నాయి. అవి కూడా సాయంత్రమే తీసుకోవాలి. రెండవ 304 అంశాన్ని కావాలంటే రేపు తీసుకోవచ్చు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- మంత్రి గారు చెప్పిన విధంగా బిజినెస్ పూర్తి చేద్దాము. ఈ రోజే రెండవ 304 కూడా కంప్లీట్ చేద్దాము.

డా. కె.లక్ష్మణ్ :- అధ్యక్షా, హైదరాబాద్‌కి సంబంధించిన మంచినీటి ఎద్దడి కృష్ణా వాటర్ డైవర్షన్ విషయంలో నిన్న రావాల్సిన చర్చ పోస్టుపోన్ అయ్యింది. ఈ రోజు సాయంత్రం అది వచ్చేట్లు చూడండి. ఇది ముఖ్యమైన సబ్జెక్ట్.

CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 PM today.

(The House then adjourned at 1.43 PM to meet again at 4.30 PM .)

---

( సభ తిరిగి సా.4.30 గంటలకు సమావేశమైనది.)
(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, ఈ సాయంత్రం చాలా ఎజెండా ఉంది. రెండు ఇంపార్టెంటు బిల్సు ఉన్నాయి. 304కి ఉదయం సమయం లేనందున ఇప్పుడు తీసుకున్నాం. 304కి మీరు టైము ఫిక్సు చేస్తే బాగుంటుంది. లేకపోతే అర్ధరాత్రి అయిపోయే పరిస్థితి వస్తుంది హౌసులో. 304కి ఒక గంట టైము పెట్టి, మిగతాది బిల్సుకి ఫిక్సు చేస్తే తప్పు , పూర్తి చేయలేము. రేపు ఒక్క రోజుకి ఫుల్ ఎజెండా ఉంది. ఎల్లుండి ఫ్రీడే. 31న ఎప్రాప్రియేషను బిల్లుంది. కాబట్టి మనకి ఉన్నది రెండు రోజులే. అందుచేత కరెక్టుగా టైము పిన్‌పాయింట్ చేసి, చేయకపోతే ఇంపార్టెంటు ఇష్యూస్ డిస్కషన్ రానటువంటి ప్రమాదం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– 304 వన్ అవర్‌లో పూర్తి చేద్దాం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– మాకు దీని మీద అభ్యంతరం లేదు అధ్యక్షా. టైము ఫిక్సు చేయండి స్పీకర్సుకి. గవర్నమెంటు కూడా పాజిటివ్‌గా రియాక్టు అయి, స్పందిస్తే త్వరగా క్లోజ్ చేయవచ్చు.

డా. కె. లక్ష్మణ్ :– అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు బిల్సు పూర్తి అయిన వెంటనే 304 కాకుండా ముందు ట్విన్ సిటీస్‌కు డ్రింకింగ్ వాటర్ షార్ట్ డిస్కషన్ తీసుకుంటే మంచిది. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. వన్ వీక్ నుంచి పోస్టుపోన్ అవుతూ వస్తున్నది. 304కి ఇస్తే షార్టు డిస్కషన్ కింద ఇస్తామన్నారు. ఇది క్యాపిటల్ సిటీ హైదరాబాదుకు సంబంధించిన సమస్య. సమ్మర్ వల్ల సమస్య ఎక్కువగా ఉన్నందున దయచేసి డిస్కషన్‌కు ఒక నిర్ణయానికి రావాలి. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నపుడయితే బాగుంటుంది. దయచేసి దీనికి ప్రయారిటీ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– 304 తీసుకుంటామని కమిట్ అయ్యారు. First we will take up the matters posted under Rule 304.

శ్రీ వై. రామకృష్ణుడు :– బిల్సు తీసుకున్నాక, షార్టు డిస్కషన్ తీసుకోవాలి. ముఖ్య మంత్రి గారితో అందరు ఫ్లోర్ లీడర్సు ఇదే ఇష్యూ మీద మీటింగు అవుతోంది. బిల్సు అయినాక షార్టు డిస్కషన్‌కు అభ్యంతరం లేదు.

MR.DEPUTY SPEAKER:Meeting is going on. If time permits, we will take up.

డా. కె. లక్ష్మణ్ :– 304 అయిన తర్వాత షార్టు డిస్కషన్ ఉంటుందా? This has nothing to do with the meeting. Let the meeting go on. It is a very important issue. This issue has to be discussed.

MR.DEPUTY SPEAKER: You are interrupting. Please cooperate with the Chair. Let us not misuse the time. If time permits, we will definitely take up the matter. If all the Hon'ble Members

cooperate with the Chair and adhere to their time, we will definitely take it up for discussion. Now let us not lose time.

డా. కె. లక్ష్మణ్ :- ఆ మీటింగుతో దీనికి పని లేదు. We want the issue to be discussed in the House because the issue cannot be solved across the Table.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- టైము పర్మిట్ చేస్తే అది కూడా ఉంటుంది.

డా. కె. లక్ష్మణ్ :- ఉంటుందంటే మాకు అభ్యంతరం లేదు.

MR.DEPUTY SPEAKER: Now, let us not waste time. Please resume your seat.

డా.కె. లక్ష్మణ్ :- ముఖ్యమంత్రి గారి మీటింగుతో పని లేదు. దానికి దీనికి సంబంధం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చాలా క్లియర్‌గా చెప్పాను.

డా.కె. లక్ష్మణ్ :- డిస్కస్ చేద్దామని చెప్పండి. మీటింగు అవుతోందని కాదు.

MR.DEPUTY SPEAKER: Now let us take up the first matter posted under Rule 304, i.e. "Purchase of paddy by Food Corporation of India in the State."

## 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో ఎఫ్.సి.ఐ. చే ధాన్యం కొనుగోలు

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ముఖ్యంగా వరి ధాన్యం పండిస్తున్న రైతాంగం తీవ్ర మైన ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈరోజు ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక వల్ల గాని, లేక రైతాంగం ప్రోగ్రెసివ్‌గా ఆలోచించడం వల్ల గానీ, లేక ప్రభుత్వం ఇస్తున్న 9 గంటలు విద్యుత్ సప్లయి వల్ల గాని, ఇరిగేషను కెనాల్సును అభివృద్ధి చేసిన కార్యక్రమం వల్ల గాని, రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలలో యాడ్వెర్స్ కండిషన్సు ఉన్నప్పటికీ ఖరీఫ్ పంట అద్వితీయంగా పండుతోంది రాష్ట్రంలో. దాదాపు ఖరీఫ్‌లో 82 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించుకోగలిగాము. అదే విధంగా రబీలో కూడా 38 లక్షల టన్నులు ఈరోజు పంట వస్తుందని మనకు తెలుస్తోంది. అంతేకాకుండా గుంటూరు, నెల్లూరు, ప్రకాశం వంటి కొన్ని జిల్లాలలో 5 నెలల్లో పండించే పంట ఆలస్యంగా ప్యాట్రన్ తీసుకోవడం వల్ల ఈరోజు రైతాంగానికి చేతికి వస్తున్నాయి. అంటే అక్కడ ఖరీఫ్ కూడా పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణాలలో రబీతో బాటు మార్కెట్‌లోకి వస్తున్నాయి. మీకు కూడా తెలుసు, ఈ మధ్యకాలంలో రైతాంగం దగ్గర ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయి. ఎఫ్‌సిఐ మార్కెట్‌లోకి రాక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, మంత్రి మండలి ఉపసంఘం ఏర్పాటు చేయడం, పార్లమెంటు సభ్యుల ద్వారా మన ఆందోళనను తెలియబరచడం, పార్లమెంటులో కూడ మనవాళ్లు గట్టిగా దెబ్బలాడేక కేంద్రప్రభుత్వం ఎఫ్‌సిఐను కదిలించి, పర్యవసానంగా మార్కెటులోకి కొంతవరకూ రావడం జరిగింది. ఈవేళ ముఖ్యంగా కొత్త మార్కెట్ వెదుక్కోవలసిన పరిస్థితిలో మనం ఉన్నాము. ఒకనాడు వెస్టుబెంగాల్, ఒరిస్సా, అస్సాం, కేరళ, తమిళనాడులకు ఆంధ్ర రైస్ ఎక్స్‌పోర్టు అయ్యేది. కాని ఈనాడు అక్కడ కూడా పంట ఉత్పత్తి పెరిగింది. అక్కడ వీటి అవసరాలు తగ్గాయి. ఎక్స్‌పోర్టు చేసుకునే అవకాశాలు

తగ్గిపోయాయి. రెండు మూడు సంవత్సరాల క్రితం మన రాష్ట్రం నుంచి కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేయడం జరిగింది. మార్కెట్‌లో విదేశాలతో పోటీ పడలేని స్థితి. పాకిస్తాన్, తైవాన్ నుండి వచ్చే బియ్యం ధర తక్కువగా ఉండటం వల్ల మన రాష్ట్రం నుంచి ఎగుమతులు తగ్గిపోతున్నాయి. డబ్ల్యుటిఓ సంతకం పెట్టేక ఏ దేశం నుంచి అయినా ఉత్పత్తులు వచ్చిపడే పరిస్థితిలో ఎగుమతి, దిగుమతుల విధానం మార్కెట్‌లోకి తెచ్చాక ముఖ్యంగా మన రాష్ట్రం తీవ్రమైన ఇబ్బందులకు గురవుతోంది. ఈరోజు డబ్ల్యుటిఓ వల్ల ఎక్కడ నుంచైనా దిగుమతులు వస్తున్నాయి. మనం కూడా ఒక పోలసీ చేసుకోకపోతే రాబోయే రోజులలో ఈ సమస్య మరింత జటిలమైపోతుంది. కారణం, అభివృద్ధి చెందిన దేశాలు అక్కడ మాత్రం దిగుమతి సుంకాలను ఎక్కువ చేసి, ఆరోగ్య ప్రమాణాల పేరిట మన ఆహారధాన్యాలను తీసుకోవడంలో ఇబ్బందికరమైన పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఆ విధంగా మన ఉత్పత్తులు బయటకు వెళ్లలేకపోతున్నాయి. కాని ఈ విధానం మన చేతులలోనిది కాదు. కేంద్రప్రభుత్వం చేతులలో ఉంది. కేంద్రప్రభుత్వం సకాలంలో స్పందించి, దిగుమతులు మీద ప్రమాణాలు, సుంకాలు విధించి మన రైతాంగానికి ఊరట కల్పించాలి. ధాన్యానికే కాదు, చెరకు, మినుములు పేటికైనా దిగుమతి సుంకం విధించి ఆ డబ్బు తిరిగి రైతాంగానికి ఉపయోగించవలసిన అవసరం కనబడుతోంది.

సా.4-40

వచ్చిన సుంకాన్ని మరొక రకంగా ఉపయోగించడం రైతాంగానికి మొండిచేయి చూపడం సరైన విధానం కాదనిచెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. వ్యవసాయానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీలు క్రమేపి తగ్గిపోతున్నాయి. సాగుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయి వ్యవసాయానికి గిట్టుబాటు కాని పరిస్థితి వుంది. కనుకనే దీనికి సరైన విధానం సృష్టించుకోవలసిన అవసరం ఏర్పడతావున్నది. ఈ సంవత్సరం రైతుల దగ్గర 120 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రెండు పంటలకు కలిపి దిగుబడి అయినది. ఎఫ్‌సిఐ తీసుకొన్న ధాన్యం నాకు తెలిసినంతవరకు కేవలం 50 లక్షల టన్నులు మాత్రమే తీసుకున్నది. మార్కెట్‌లో 70 లక్షల టన్నులు బియ్యం నిలబడిపోయింది. రైతాంగానికి అమ్మపోతే అడవిలాగా తయారు అయినది . రైస్ మిల్లర్సు ఫైన్ వెరైటీ రకాలు ఎ గ్రేడ్ అయితే 540 రూపాయలు సపోర్టు ప్రయిస్, కామన్ వెరైటీకి 510 రూపాయలుగా ధర నిర్ణయించారు. ఈ రోజున మార్కెట్‌లో 400,420 రూపాయలు కంటే మించి ఒక్క రైస్ మిల్లరు కూడా ధాన్యం కొనడానికి ముందుకు రావడం లేదు.గత ంలో తీసుకొన్న ధాన్యానికి ఎఫ్‌సిఐ 290 కోట్ల రూపాయలు రైస్ మిల్లర్సు బకాయి పడినందువల్ల ఆ బకాయిలు రావడం లేదు. స్వర్ణమసూరి, 1001, ఎప్పటివరకు ఎ గ్రేడ్ క్రింద తీసుకుంటారో తెలియని పరిస్థితి వున్నది. మేము కొనమని వారు స్పష్టం చేయడం జరుగుతోంది. రాష్ట్రంలో ఉన్న వెరైటీస్‌లో ఎంటియు 1001, ఎల్‌ఆర్, ఎంటియు 7, 29 స్వర్ణమసూరుకు , 2067, 2077, ఈ రకాలు ఎ గ్రేడ్‌లో కాని కామన్ వెరైటీలో కాని ఉన్నాయి. వీటి అన్నీటిని కొనుక్కోడానికి ముందుకు రాని పరిస్థితి ఉన్నది. కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము వారు మాదగ్గర నిల్వ ఉంచుకోడానికి గోడౌన్సు లేవని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మన ముఖ్యమంత్రిగారు 3 సార్లు డిల్లీ వె ళ్లి మాట్లాడి తీవ్రమైన ఒత్తిడి తేవడం జరిగింది. సకాలంలో చర్యలు తీసుకోకపోతే సరైన ఫలితాలు ఇవ్వవు, ఆలశ్యం అయి మీరు నిర్ణయాలు తీసుకొంటే మధ్యదళారీ వ్యవస్థకే ఫలితాలు వెళతాయి కాని రైతాంగానికి ఫలితాలు అందని పరిస్థితి వుంటుంది. కేంద్ర ప్రభుత్వం వారు సకాలంలో నిర్ణయం తీసుకోకపోతే రైతులు అయినకాడకి అమ్ముకొని ఈ నిల్వలు అన్నీ రైస్ మిల్లర్సు దగ్గరకు వెళ్లిన తరువాత ప్రభుత్వం అందించే ఫలితాలు లాభాలు అన్నీ రైస్ మిల్లర్సుకే వెళతాయి కాబట్టి రైతాంగానికి అందవని కేంద్ర ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ రోజు 70 లక్షల టన్నుల మిగిలిపోతాయి, దాంట్లో కనీసం 40 లక్షల టన్నులు డొమెస్టిక్ కన్‌జ్యూమర్సుకు పోతాయి ఇంకా 30 లక్షల టన్నులు మిగిలిపోయే పరిస్థితి ఉన్నది. తక్షణమే ఇవి బయటకు వెళ్లేలాగా చూడవలసిన అవసరం ఉన్నది. ఎక్స్‌పోర్టుకు పర్మిషన్ ఇవ్వాలంటే ఇంటర్‌నేషనల్ మార్కెట్ లో మనం నిలబడాలంటే దానికి ప్రభుత్వం సబ్సీడీ ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతుంది. అమెరికా, యూరోపియన్ కంట్రీస్‌లో రైతాంగానికి విపరీతంగా సబ్సిడీలు ఇస్తున్నారు. సబ్సిడీల ఎత్తి వేయమని మన మీద ఒత్తిడి తీసుకొని వస్తున్నారు. రైతాంగం కోసం ప్రతి ఎకరానికి సంవత్సరానికి 65,70 వేల రూపాయలు సబ్సిడీలు ఇస్తున్నారు. ఎక్స్‌పోర్టు చేయడానికి మనం కొత్త విధానం అవలంబించవలసిన అవసరం ఉన్నది. ఎక్స్‌పోర్టు, ఇంపోర్టు ట్యాక్సేషన్‌లో సరైన డ్యూటీ విధించి

వారికి ఎక్స్‌పోర్టు సపోర్టింగ్‌లో మనం సబ్సిడీలు ఇవ్వకపోతే ఎక్స్‌పోర్టు అయ్యే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్స్‌పోర్టు సబ్సిడీ ఇస్తేనే కాని ఈ దేశంలో నుంచి బియ్యం వెళ్లని పరిస్థితి వచ్చింది. అంతే కాకుండా ఎఫ్‌సిఐ సేకరించి విధానంలో లోపాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. పంజాబ్, హర్యానాలో పండిన బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చి నిల్వచేస్తున్నారు. ఉత్తర భారత దేశంలో పండిన పంటను దక్షిణ భారత దేశం తీసుకొచ్చి అధిక ఖర్చులు పెట్టి తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో మరల ఇక్కడ నుంచి మరొకచోటకు తరలించడంవలన ఎఫ్‌సిఐకి ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. పంజాబులో పండిన పంటలను పశ్చిమ బెంగాల్‌కు తీసుకొని వెళ్లి నిల్వ చేసుకోడానికి వీలు అవుతుంది. అక్కడ నుంచి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌లో కర్నాటకలో నిల్వచేయడం అది భావ్యం కాదు. ఆంధ్రప్రదేశ్‌లో గోడౌన్‌లు లేక నిల్వచేసే విదానం లేక ఇబ్బంది పడుతూవుంటే అక్కడ నుంచి ఇక్కడ పెట్టడం వలన ఎఫ్‌సిఐ చర్యలు కారణంగానే నష్టాలు వస్తున్నాయని మీద్వారా మనవిచేస్తు న్నాను. వారికి రాయితీలు అప్పుడే ఈ ఇబ్బంది కరమైన పరిస్థితి. యాడ్‌మిక్చర్, మాయిచ్చర్ విషయంలో సకాలంలో నిర్ణయం తీసుకోవాలి. ఒకవైపు అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతింటే వాళ్లకి రిలాక్సేషన్ ఇవ్వాలి, పంజాబులో ఒక విధానం, ఆంధ్రప్రదేశ్‌లో ఒక విధానం అనుసరించడం సరైన విధానం కాదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. గతంలో కూడా ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు ఆలశ్యంగా రావడం వలన రైతాంగం నష్టపోయింది. ఇకముందు ఆ విధంగా జరగకుండా చూడవలసిన అవసరం వుందని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. నెల్లూరులో ఈ మార్చి 30 దాటితే మేము సేకరణ ఆపివేస్తామని ఎఫ్‌సిఐ నెల్లూరులో చెబుతున్నారు. నెల్లూరులో ఇప్పుడే పంటలు కోతలకు వచ్చి నూర్పిడులు చేయడం జరుగుతావున్నది. మేము తీసుకోమని చెప్పడం ఇది భావ్యం కాదు. మార్చి 31 తరువాత మొత్తం మిల్లర్ల దగ్గర నుంచి మేము ధాన్యం తీసుకోమని ఎఫ్‌సిఐ వాళ్లు చెబుతావుంటే మిల్లర్లు రైతాంగం దగ్గర నుంచి ధాన్యాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. కనుక దీనిని ఎక్సెటెండ్ చేయవలసిన అవసరం ఉన్నది. మొదట ఖరీఫ్ పంటవచ్చే గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో దీనిని ఎక్సెటెండ్ చేయవలసిన అవసరం ఉన్నది. అగస్టు వరకు కూడా దీనిని ఎక్సెటెండ్ చేసి ఈ ధాన్యాన్ని తీసుకోవలసిన అవసరం ఉన్నది. తాత్కాలిక ప్రాతిపదికన రేటు నిర్ణయం చేయకుండా పర్మినెంటుగా స్వర్ణమసూరిధాన్యాన్ని ఎ గ్రేడు క్రింద తీసుకోవలసిన అవసరం ఉన్నది. పంజాబులో కంటే మన రాష్ట్రంలో పండే కామన్‌వెరైటీ చాలా మంచి ధాన్యం ఉత్పత్తి అవుతుంది. బాస్‌మతి సూపర్‌ఫైన్ వెరైటీ తప్పితే కామన్ వెరైటీస్‌లో మొత్తం భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పండే పంటలు చాలా బాగున్నాయి. ఈ రోజు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది.ఎఫ్‌సిఐ విడుదల చేయవలసిన బకాయిలను వెంటనే విడుదల చేయించి మిల్లర్లకు ఇచ్చి మిల్లర్లను రంగంలోకి దింపి రైతాంగం దగ్గర నుంచి కొనవలసిన అవసరం ఏర్పడింది. మినిమమ్ సపోర్టు ప్రయిస్ కామన్ వెరెటీస్‌కు 510 రూపాయలు గ్రేడ్ ఎకి 540 రూపాయలు ఎక్కడ కూడా ఒక్క రూపాయి తగ్గకుండా రైతులకు దక్కేలగా చూడవలసిన అవసరం ఉన్నది. మాయిచ్చర్ పర్శంటేజి కొన్ని ప్రాంతాలలో దానిని 14 శాతం నుంచి 15 శాతానికి ఇన్‌క్రీజ్ చేశారు అది కంటిన్యూ చేయవలసిన అవసరం వున్నది. స్వర్ణమసూరి యాడ్‌మిక్చర్ శాతాన్ని 10 నుంచి 13 శాతానికి పెంచారు దానిని కూడా కంటిన్యూ చేయవలసిన అవసరం ఉన్నది. మనకు ప్రొడక్టివిటీ హెక్టారుకు 3వేల కేజిలకు పెరిగింది. అంతకు ముందు 2529 కేజిలు ఉండేది పెరిగిందని మనం సంతోషిస్తున్నా ఆ ప్రొడక్టివిటీ సరిపోవడం లేదు. చైనా లాంటి దేశాలతో పోల్చుకుంటే మన ప్రొడక్టివిటీ చాలా తక్కువగా ఉన్నాయి. ఖర్చులు తగ్గే విధంగా ప్రొడక్టివిటీ పెంచే విధంగా మన రైతాంగాన్ని చైతన్యం చేయవలసిన అవసరం ఉన్నది. పెస్టిసైడ్సు వాడుతున్నాము దీని పర్యవసానంగా డబ్ల్యూటిఒ ఒప్పందం ఫలితంగా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. దానిలో ఎఫ్ఎఒ,డబ్ల్యుహెచ్ఒ కొడెక్స్ ప్రకారంగా వీటి అన్నీటిని కూడా రిస్ట్రిక్టు చేసి మన దగ్గర నుంచి వస్తువులు తీసుకోకుండా వుంటున్నారు. వీటిని మనం అడ్డుకోవడం కోసం పెస్టిసైడ్ వినియోగాన్ని ఆపు చేయవలసిన అవసరం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్ల కేంద్ర ప్రభుత్వం కొంత కదిలి సకాలంలో వారు దీని మీద నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఆహారశాఖ మంత్రితో, కేంద్ర అధికారులతో , మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎప్పటికప్పుడు చర్చించి తగిన నిర్ణయాలు తీసుకొంటున్నారు.కేంద్రంలో ఉన్న మంత్రిగారు, అధికారులు వెంట,వెంటనే స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడతావున్నది. సకాలంలో నిర్ణయం చేయకపోతే చాలా నష్టాలు ఏర్పడుతున్నాయి. ఈ సందర్భంగా 30 లక్షల టన్నులు

కాకుండా  కేవలం 10 లక్షల టన్నులు తీసుకుంటామని  చెప్పారని తెలిసింది.  కేవలం తూర్పుగోదావరి జిల్లాలోనే  మూడు లక్షల టన్నులు తీసుకోవలసిన అవసరం ఏర్పడతావున్నది. పశ్చిమ గోదావరి జిల్లాలో  దాదాపుగా 4 లక్షల టన్నులు , ఈ రెండు జిల్లాలో కలిపి7 లక్షల టన్నులు వెంటనే  బయటకు వెళితే కాని  అక్కడ రైతాంగం  దగ్గర నుంచి  నిల్వలు కదలని పరిస్థితి వున్నది.
సా .4.50

మీద్వారా మనవిచేసేదేమంటే కనీసం రూ.20 లక్షల టన్నులు సత్వరమే తీసుకోవలసిన అవసరం ఉన్నది.  విదేశాలకు ఎగుమతి చేయటానికి కేంద్రప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం ఉన్నది  కనుక ఈ శాసనసభ ద్వారా కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేస్తున్నాను.  ఈ రైతాంగాన్ని ఆదుకోవటం కోసం సరైన నిర్ణయాలు తీసుకోవాలి.  ఈ రాష్ట్ర ప్రభుత్వ కృషివల్ల అధిక పంటల ఉత్పత్తి జరుగుతుంది.  అయితే పండిన పంటను అమ్ముకోవటానికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకుండా ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్నటువంటి గోడౌన్స్  ధాన్యం నిల్వకు సరిపోవటంలేదు.  కనుక ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ ఎఫ్.సి.ఐ. క్రొత్తగా గోడౌన్ల నిర్మాణం చేపట్టి ధాన్యం నిల్వచేసుకోవాలి.  ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని మార్కెట్‌యార్డ్‌లలో మరియు ఎక్కడెక్కడ గోడౌన్స్ అవసరమో అక్కడ వారికి ఆయా వసతులు కల్పించటానికి సిద్ధంగా ముందుకువచ్చారు.  గతంలో రైతాంగానికి మద్దతుధర కల్పించాలనే ఉద్దేశ్యంతో లక్ష టన్నులు ధాన్యం సేకరించటానికి ఒప్పుకుని చేతులు కాల్చుకునే పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందుకువచ్చింది.  మద్దతుధర కోసం డబ్బు కేటాయించి రైతులను ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమే.  రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు.  ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఈనాడు రైతులు మంచి ఉత్పత్తి సాధించారు.  ఈనాడు కొన్ని జిల్లాలో ఎకరానికి 60 బస్తాల దిగుబడి సాధించారు.  ప్రొడక్టివిటి పెరుగుతోంది.  మార్కెటింగ్ కొరకు శాశ్వతమైన ఏర్పాట్లు చేయాలి.  రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న  ఈ అంశాన్ని  సక్రమంగా ఉపయోగించుకోవాలంటే మెరుగైన చర్యలు తీసుకోవాలని, ఆ విషయాన్ని కేంద్రానికి తెలియపరచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావాలని విజ్ఞప్తిచేస్తున్నాను.  ఎక్కువ టైమ్ కూడా లేదు.   హార్వెస్టింగ్ కూడా జరగటానికి అవకాశం లేదు కాబట్టి తక్షణమే చర్యలు తీసుకుని రెండు, మూడు రోజుల లోపే సరైన నిర్ణయం తీసుకోకపోతే ఉపయోగం ఉండదు.  అందుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.  గతంలో ఎంతో చొరవ తీసుకుని సత్ఫలితాలు సాధించిన ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) :  ఎఫ్.సి.ఐ. ద్వారా ధాన్యం సేకరణ చేయడం ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య.  భారతదేశంలో ధాన్య సేకరణకు రైతులకు సహాయపడే సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.  ధాన్యం నిల్వచేసి సివిల్ సప్లైస్ ద్వారా ప్రజలకు అందించే సంస్థ ఇది.  భారతదేశం మొత్తంలోనే ఈవిధమైన పేరును తెచ్చుకున్న ఈ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ రైతులకు, వినియోగదారులకు సహాయపడలేని ఒక పెనుభూతంగా మారిందంటే అందులో ఆశ్చర్యపడాల్సిన విషయమేమీ లేదు.  రైతు పండించిన ధాన్య సేకరణలో సహాయపడటానికిగాను కేంద్రప్రభుత్వం ధాన్యానికి మద్దతుధరను నిర్ణయించింది.  అంతకంటే తక్కువ ధర రైతుకు గిట్టుబాటు కాదు కాబట్టి రైతు అన్యాయమైపోకుండా ఎఫ్.సి.ఐ. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం కొనాలి.  కాని దురదృష్టవశాత్తు గత సంవత్సరం, ఈ సంవత్సరం ఎఫ్.సి.ఐ. ధాన్యం కొనటం  మానివేసింది.  రైతు వీధినపడ్డాడు.  రైతులకు మద్దతుగా మేమందరం వీధుల్లో పడ్డాము.  నిరసన ప్రదర్శనలు చేశాము. రైతులు ముఖ్యమంత్రిని నిలదీసిన సందర్భాలు కూడా ఉన్నాయి.  పార్లమెంట్‌లో ఆలస్యంగానైనా మన ఎమ్.పి.లు ధర్నాలు నిర్వహించారు.  కేంద్ర సివిల్ సప్లైస్ మంత్రి  హైదరాబాదుకు వచ్చి ముఖ్యమంత్రిగారితో కలిసి  10 లక్షల టన్నుల ధాన్యం సేకరిస్తామని ప్రకటనలు ఇవ్వటం జరిగింది.  రైతుకు కొంత మేలవుతుందేమోనని మేమంతా ఆశించాము.   కాని సేకరించిన ధాన్యం ఎంతో ఈ శాసనసభలో ఒక్కసారి చెప్పమనండి.  మాకు తెలిసినంతవరకు ముష్టి 46,000 టన్నులు మాత్రమే సేకరించారు.

పొరుగు రాష్ట్రాలు సేకరించిన అంకెలను మనం ఈ సందర్భంగా ఒక్కసారి పరిశీలించవలసిన అవసరం ఉన్నది. కర్ణాటకలో రూ.100 కోట్లు మార్కెట్ కమిటీలకు డబ్బు ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయమని ఆదేశాలు ఇచ్చారు. కాని మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి ఆవిధంగా చేయలేదు. కేంద్రప్రభుత్వంనుండి ధాన్యం కొనుగోలు నిమిత్తం వచ్చిన రూ.120 కోట్లు ఏమి చేశారో చెప్పమనండి. ఎంత ధాన్యాన్ని కొన్నారో తెలియచేయవలసినదిగా కోరుతున్నాను. మార్కెట్ కమిటి నిధులను ఉద్దేశించినదానికే ఉపయోగించి రైతులకు సహాయపడటానికి బదులు ఇతరత్రా పనులకు మళ్లించటం శోచనీయమని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాము. ఈరోజు ఉదయం వారు చెప్పిన ''నీరు – మీరు'' కార్యక్రమానికి ఆ నిధులు మళ్లించటం జరిగిందని చెప్పటానికి నాకెటువంటి సంకోచం లేదు. దాని పర్యవసానంగా రైతులకు మార్కెట్ కమిటీలు ఇచ్చిన చెక్స్ తిరస్కరించబడుతున్నాయి. కావలిలో ఈ సంఘటన జరిగింది. కావాలంటే ఎవరైనా వెళ్లి చూస్తే ఇది చక్కగా అవగతమవుతుంది. పరిస్థితులు ఈరకంగా ఉంటే గన్నీ సంచుల కొనుగోలులో కమిషన్, ఉల్లిపాయల కొనుగోలులో కమిషన్, చింతపండు కొనుగోలులో కమిషన్ వసూలు చేస్తున్నారు. పేర్లు చెప్పటం నాకు ఇష్టం లేదు. ఇవన్నీ పత్రికల్లో వచ్చాయి. అందరికీ తెలిసిన విషయాలే. ఈ పరిస్థితిపై ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఈ ఘోర లంచగొండితనంలో భాగం ఎంతని ప్రశ్నిస్తున్నాను. వీటన్నింటిపై సరైన ఏజన్సీ ద్వారా దర్యాప్తు జరపాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట అమ్ముకోవటానికి నానా ఇబ్బందులుపడుతున్న ఈ దయనీయ పరిస్థితిలో ఆత్మహత్యలు, కిడ్నీలు అమ్ముకోవటాలు చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. మన ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వమని, అవినీతికి ఆమడదూరమని, తప్పుచేసినవారిని క్షమించేదే లేదని పదేపదే ముఖ్యమంత్రిగారు చెప్పే డైలాగ్స్ ప్రజలను తృప్తి పరచటానికి మాత్రమేనని చెప్పకతప్పదు. కేంద్ర ప్రభుత్వానికి ఎఫ్.సి.ఐ. పరిస్థితి వివరించి వారిని ధాన్యం కొలుగోలు చేసేట్లు చేయటానికి ఏరకమైన ఒత్తిడి తీసుకువస్తారో చెప్పాలని కోరుతున్నాను. మీరు ఏ చర్య తీసుకున్నా మా పార్టీ రైతు శ్రేయస్సు కోసం ఏ త్యాగానికైనా సిద్ధమేనని తెలియచేస్తున్నాను. మాటలతో రైతులను మోసం చేయవద్దని కోరుతున్నాను. ఈ విషయాన్ని వారికి మరీమరీ మనవిచేస్తున్నాను. రాష్ట్రానికి కావలసిన ధాన్య సేకరణ రాష్ట్ర ప్రభుత్వాలే చేసుకోవాలని ఉత్తర్వులు వచ్చాయి కదా? పత్రికలలో వారు చూశారు కదా? దీనికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందో, లేదో తెలియచేయాలని మీద్వారా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ధర్మారావు (హనుమకొండ) : అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రానికి దేశ ధాన్యాగారమని మారుపేరు ఉన్నది. 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత నాకు తెలిసినంతవరకు మొట్టమొదటిసారిగా తెలంగాణా ప్రాంతంలో అత్యధికంగా వరి దిగుబడి వచ్చింది. అనేక సంవత్సరాలుగా కరువుబారినపడిన నల్గొండ జిల్లాలో అధికమైన వరి దిగుబడి మొట్టమొదటిసారిగా వచ్చింది. నల్గొండతోపాటు వరంగల్, కరీంనగర్‌లలో కూడా ఈ సంవత్సరం అత్యధికమైన దిగుబడి రావటం జరిగింది. తీవ్రమైన వర్షాలు ఉన్నందువల్ల కోస్తా ఆంధ్ర ప్రాంతంలో వరి దిగుబడి కొంతమేరకు తగ్గిన మాట వాస్తవమే. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వరిపంట విస్తీర్ణం, వరి ధాన్య సేకరణ తగ్గిపోయింది, వాస్తవమే. లెక్కల ప్రకారం ఈ విషయాలు మనకు కన్పిస్తున్నాయి. మనకున్న పద్ధతి ప్రకారం 50% ధాన్యాన్ని మిల్లర్స్ ప్రొక్యూర్ చేసి, ధాన్యాన్ని రైస్‌గా మార్చి దానిని ప్రతి సంవత్సరం ఎఫ్.సి.ఐ.కు అమ్మటం జరుగుతోంది. ఎఫ్.సి.ఐ. వారు 50% ప్రొక్యూర్‌మెంట్ చేసిన తరువాత మిగిలిన 50% బయట మార్కెట్‌లో అమ్ముకోవటానికి మిల్లర్స్‌కు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వారు లైసెన్స్ ఇస్తారు.

సా. 5.00

దానిని ఈ సంవత్సరం ఎందుకు పాటించడం లేదు. అనేక సంవత్సరాలుగా వస్తున్న సిస్టమ్‌ను ప్రక్కకు పెట్టి, 50 శాతం ప్రొక్యూర్ చేస్తేనే, లైసెన్స్ విధానం ఉండేది. ఈ సంవత్సరం దానికి తిలోదకాలిచ్చి, ఎంతయితే ప్యాడీని సేకరించాలో, అంతకంటే దానికి మార్కెట్‌లోకి వెళ్లి, తక్కువ ధరకు ఎక్కడ దొరికితే అక్కడ తీసుకుని వరి ధాన్యం సేకరించి, దాని ద్వారా రైస్‌ను ప్రొక్యూర్ చేసి, దానినంతా తెచ్చి, ఎఫ్.సి.ఐ గోడౌన్స్‌లో నింపుదామని మిల్లర్స్ దురాశతో తాపత్రయపడుతుంటే, ప్రభుత్వం యొక్క సిస్టమ్‌ను

మిల్లర్స్ అధిగమించడం జరిగితే, ఏ పత్రికా వ్రాయలేదు, లైసెన్సులను క్యాన్సిల్ చేసినది లేదు. ఏ రైస్ మిల్లర్ లైసెన్స్ కూడా క్యాన్సిల్ కాలేదు. అంతే కాదు. 1997-98లో మాత్రమే మొదటిసారిగా భారత ఆహార సంస్థ బియ్యం కాకుండా ధాన్యాన్ని డైరెక్ట్‌గా పర్చేజ్ చేసింది. ఈ సంవత్సరం అధిక పంటను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పదే పదే అడిగిన తరువాత వెంటనే స్పందించి కేంద్ర ఆహార శాఖ మంత్రి శాంతకుమార్‌గారు రాష్ట్రానికి రావడం జరిగింది. వారి వెంట బండారు దత్తాత్రేయగారు కూడా వచ్చారు. కరీంనగర్, నిజామాబాద్ మార్కెట్స్‌ను చూశారు. రాష్ట్ర ప్రభుత్వం కోరగానే వారు వెంటనే స్పందించారు. సివిల్ సప్లయిస్, మార్క్‌ఫెడ్‌తో పాటు ఎఫ్.సి.ఐ కూడా డైరెక్ట్‌గా ప్యాడీని కొనడం జరిగింది. ప్యాడీని కొనే అలవాటు లేనిది మొదటిసారిగా మార్కెట్‌లో ప్రవేశించి 42 వేల టన్నులకు పైగా ఎఫ్.సి.ఐ కొన్న మాట వాస్తవం కాదా? చాలా సంవత్సరాల నుంచీ ఎఫ్.సి.ఐ కొంటున్నది అన్నారు. కానీ అది వాస్తవం కాదు. 1995-96వ సంవత్సరం తరువాత 2000-01లో మాత్రమే డైరెక్ట్‌గా ఎఫ్.సి.ఐ సేకరించడం జరిగింది. ఎప్పుడూ కూడా డైరెక్ట్‌గా ప్యాడీని కొనలేదు. బియ్యం సేకరించి, నిలువ చేసే ఆస్కారం ఉంది. ఆ విధంగా జరుగుతుంటే గత 50 సంవత్సరాల నుంచీ గోడౌన్స్ ఏర్పాటు, నిర్మాణం ఏ రకంగా జరిగాయో పరిశీలించాలి. నిర్మాణం సక్రమంగా జరగలేదు. పంట ఒకేసారి వచ్చి, స్టోరేజి కెపాసిటీ లేకపోవడం వల్ల ఇబ్బంది ఏర్పడిన మాట వాస్తవం. దాని వల్ల ఎఫ్.సి.ఐ ఎంత ముందుకు పోవాలో అంత పోలేకపోతున్న విషయం వాస్తవం. రైస్ ప్రొక్యూర్‌మెంట్ విషయానికి వస్తే, ఈ సంవత్సరం రైస్ ప్రొక్యూర్‌మెంట్ ఖరీఫ్, రబీ సీజన్స్ రెండూ తీసుకుంటే సుమారు 65 లక్షల టన్నుల బియ్యం సేకరించాలని ఆదేశిస్తే, 55 లక్షలు సేకరించడం జరిగింది. ఇంతకంటే ముందు గోడౌన్స్‌లో వర్షాకాలం నాటికి ఉన్న నిలువలను కర్నాటక, తమిళనాడు, పాండిచ్చేరి, కలకత్తాలకు ఉప్పుడు బియ్యం పేరుతో తరలించారు. రెండవ క్రాప్ తరువాత, రబీ తరువాత మాత్రమే గోడౌన్స్ నిలువలు మొత్తం తీసేసి పెడతారు. నాకు తెలుసు. వరంగల్‌లో గోడౌన్స్‌లో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నాటికి ప్రతి నెలలో 15 ర్యాకుల చొప్పున ప్రతి నెలా లిఫ్ట్ చేశారు. రాష్ట్రం కానీ కేంద్రం కానీ ఉమ్మడిగా ధాన్యాన్ని కొని, రైతులకు నష్టం లేకుండా ఆదుకోవడం వాస్తవం కాదా? బాయిల్డ్ రైస్ రెండవ పంట వచ్చిన తరువాత, సేకరించిన తరువాత లిఫ్ట్ చేసే కార్యక్రమం ఉండేది. కానీ ఈ సారి మొదటిసారిగా తీసివేశారు. దాని వల్ల నూటికి 131 శాతం ఎఫ్.సి.ఐ గోడౌన్స్‌లో స్టాక్ పెట్టడం, లిఫ్ట్ చేసి, తరలించడం జరిగింది. గత 32 సంవత్సరాలుగా ఏవరేజ్‌గా చూస్తే 82 శాతం మాత్రమే గోడౌన్స్ ఉపయోగ పడేవి. ఈ సారి 131 శాతం ఎఫ్.సి.ఐ గోడౌన్స్‌ను ఉపయోగించుకోవడం జరిగింది. దాంతో పాటు ప్రొక్యూర్‌మెంట్ రేషియో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు 70:30 గా ఉంది. 30 శాతం కేంద్రం సేకరించాలి. 70 శాతం రాష్ట్రం సేకరించాలి. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రు. 125 కోట్లు క్రెడిట్ క్రింద కొనడానికి ఏర్పాటు చేస్తే, ఎంత ఖర్చు చేశారు? ఎంత వరకూ స్టోర్ చెయ్యడానికి ఏర్పాటు చెయ్యగలిగారు? ముఖ్యంగా 'రా రైస్' , పేరా బాయిల్డ్ రైస్ నిలువలు గోడౌన్స్‌లో ఎన్ని ఉన్నాయి? రేపు రాబోయే రోజులలో ఏ విధంగా వేరే రాష్ట్రాలకు తరలించే అవకాశం ఉంది? గోడౌన్స్ ఫెసిలిటీ అంటే ఒకసారిగా గోడౌన్ కట్టడం జరిగేది కాదు. ఒక నెలలో కాదు. అనేక సంవత్సరాలు ప్లాన్ చేసి, పద్ధతిగా కట్టాలి. ఆ రకంగా కట్టకపోవడం జరిగింది. అనేక సంవత్సరాలుగా లోపభూయిష్ట విధానాల వల్ల, 30,40 సంవత్సరాలుగా ఈ నిర్మాణాలు సక్రమంగా కాకపోవడం వల్ల ఈ ఉపద్రవానికి ఆస్కారం ఏర్పడింది. దాని వల్ల రైతుల పొట్ట కొట్టింది ఎవరు? 40,50 సంవత్సరాల నుంచీ పరిపాలించిన వారు దీనికి కారకులు కాదా అని అడుగుతున్నాను.

మొక్కజొన్న రాష్ట్రం మొత్తంలో తెలంగాణాలో చాలా ఎక్కువగా పండింది. మొదటిసారిగా ఎఫ్.సి.ఐ రంగంలో ప్రవేశించింది. 30,400 మెట్రిక్ టన్నులను ప్రొక్యూర్ చేసింది. సివిల్ సప్లయిస్, మార్క్‌ఫెడ్ కలిపి 24,000 మెట్రిక్ టన్నులను ప్రొక్యూర్ చేసింది. ప్రొక్యూర్‌మెంట్ అనేది వెంటనే సాధ్యం అయ్యేది కాదు. 1977లో వరంగల్ నియోజక వర్గంలో గోడౌన్ ఫెసిలిటీ లేక, ఆ రోజున ఎయిరోడ్రమ్‌లో పెట్టి, పైన తార్పాలిన్ కప్పారు. అప్పటి లోపభూయిష్ట విధానాల వల్ల ఈ రోజున ఇబ్బంది కలుగుతోంది. పంట కూడా అధికంగా మార్కెట్‌కు వచ్చి, ఈ పరిస్థితి ఏర్పడింది. దానిని అధిగమించడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలసి ఉమ్మడిగా సామర్థ్యం పెంచడానికి కార్యక్రమాన్ని చేపట్టారా? సామర్థ్యం పెంచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి? రాబోయే రబీలో ప్రొక్యూర్‌మెంట్ విధానాలను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, అన్నపూర్ణగా పేరు పొందిన ఆంధ్రప్రదేశ్, రైతే వెన్నెముక అని చెప్పుకుంటున్న ఈ రోజులలో రైతు పరిస్థితి చాలా దయనీయంగా తయారయింది. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఐ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి, 10 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. కానీ మన రాష్ట్ర ఉదాసీన వైఖరి వల్ల ఆ పని కాలేదు. ముఖ్యమంత్రిగారు చేసిన హడావుడి తప్ప, ఏ కేంద్రంలో కూడా కొనుగోలు చెయ్యలేదు. 10 లక్షల టన్నులు కొంటామని చెప్పి, కేవలం 93 వేల టన్నులు మాత్రమే కొన్నది. ఎఫ్.సి.ఐ 3 లక్షల టన్నులు, ఎస్.టి.సి 3 లక్షల టన్నులు, – మొత్తం 10 లక్షల టన్నులు కొంటామని చెప్పి, కేవలం 1 లక్ష టన్నులు కూడా కొనలేని పరిస్థితి ఉందంటే కేవలం ప్రచార ఆర్భాటం తప్ప రైతులను ఆదుకునే పరిస్థితిలో మన రాష్ట్రం లేదు. ముఖ్యమంత్రి గారి నుండి మంత్రుల వరకూ అంతా జిల్లాలలోని మార్కెట్స్‌లో హడావుడి తప్ప, వాస్తవంగా కొనేది లేదు. ఎఫ్.సి.ఐ 124 కేంద్రాలన్నారు.

సా. 5.10

నెల్లూరు, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలు అనంతపురం జిల్లాలలో కేవలం పవర్స్ మాత్రమే ఉన్నాయి తప్ప ధాన్యం కొనుగోలు చేయలేదు. రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. మరల వేసవి పంట కూడా వస్తుంది. ఆనాడు పది లక్షలు అనడంలోనే పూర్తిగా అన్యాయం జరిగింది. కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం చెందింది. కేంద్రప్రభుత్వం నుండి శాంత కుమార్ మన రాష్ట్రానికి వచ్చినపుడు ఉభయులు కలిసి రాష్ట్రంలో ఉన్న ధాన్యాన్ని మద్దతు ధర ప్రకారం కొనాలని అన్నారు. రేయనక పగలనక కష్టపడి పండించిన పంటకు వేరే చోట గిట్టుబాటు ధర వస్తుందేమోనని తీసుకువెళితే ఎఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్ రుడ250లకు కొని , రు.540, రు.550లకు అమ్ముతున్నారు. అంటే మిల్లర్స్, వ్యాపారస్తులకు కొమ్ముకాసే పరిస్థితి ఉంది. వేసవి పంటకూడా వస్తుంది. రైతాంగం చాలా ఆందోళనలో ఉంది. వేసవి పంటను ఎఫ్‌సిఐ కొంటుందనే నమ్మకం రైతాంగానికి లేదు. కొంటుందో , కొనదో తెలియదు. ఎండాకాలంలో, రాత్రి పగలు కుటుంబం అంతా కష్టపడి , అప్పులు తెచ్చి పండించిన పంటను కొంటుందో లేదో తెలియని పరిస్థితితో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవి పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనే పరిస్థితి లేదని పత్రికలలో, వార్తలలో వస్తున్నాయి. తెలంగాణా జిల్లాలలో వేసంగి పంట పండించిన రైతు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎఫ్‌సిఐ 55 లక్షలు టన్నులు కొనాలనే దానిలో కేవలం బియ్యం వాటిలో 45లక్షల టన్నులు కొని చేతులు దులుపుకునే పరిస్థితి ఉంది. మద్దతు ధర ఇచ్చి కొనుక్కోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. మన ప్రభుత్వం రైతును ఆదుకుంటుందని, స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను సాధిస్తామని చెబుతుంది. కాని చేయడం లేదు. రైతులు చాలా ఆందోళనతో ఉన్నారు. వేసవి పంటను కొనాలని, వాటిలో ఏ అవకతవకలు లేకుండా ప్రభుత్వం పూనుకోవాలని సిపిఎమ్ పార్టీ శాసన సభ్యుడిగా డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్ర రాజు (ఉండి) : అధ్యక్షా ........

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా , మూడ్ ఆఫ్‌ది హౌస్ చూడండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: క్లారిఫికేషన్సులో కొంచెం టైమ్ ఇస్తాము. రాజుగారు కూర్చోండి. జీవన్ రెడ్డిగారు మీరు సీనియర్ మెంబర్.

(అంతరాయం)

పార్టీకి ఒక మెంబర్ చొప్పున అవకాశం ఇస్తాను.

శ్రీ కె. రామచంద్రరాజుః అధ్యక్షా రైతుకు సంబంధించిన 304 బాలారిస్టాలు దాటి ఈ రోజు టేకప్ చేసినందుకు ధన్యవాదాలు. రైతుకు గిట్టుబాటు ధర లేని పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు గిట్టుబాటు లేని స్థితిలో ఎఫ్‌సిఐ రైతుల దగ్గర నుండి తీసుకోము, మీ బాధలు మీరు పడండి అనే పరిస్థితి వచ్చింది. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు రైతు పరిస్థితి ఉంది. ఈ దుస్థితి రావడానికి కారణం ఎవరు? మీరు రైతుకు అవసరమైన వాటన్నిటికీ రేట్లు పెరిగినందు వల్ల ఈ రోజు రైతు సాగు చేయాలంటే పెట్టుబడి కూడా రాని పరిస్థితి. ఎరువుల ధరలు విపరీతంగా పెంచుతున్నారు. పురుగు మందులు మార్కెట్‌లోకి వెళ్లే సరికి పెరిగిపోతున్నాయి. రైతుకు అవసరమైన డీజిల్ పెరిగి పోవడం వల్ల కూడా రైతు వ్యవసాయం చేసి గిట్టుబాటు ధర లేని పరిస్థితులున్నాయి. ఏమి చేయాలో వారికి అగమ్యగోచరంగా ఉంది. కేంద్రంలో కుంబకోణం జరిగినా, యూరియా కుంబకోణం జరిగినా , దాని పర్యవసానం రైతు మీద పడుతుంది. ఆ విధంగా విపరీతంగా రేట్లు పెంచుతున్నారు. రైతులు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో, మేము ఇంతకంటే కొనుగోలు చేయమంటే ఎలా? సోదర శాసన సభ్యులు మాట్లాడుతూ, ఎఫ్‌సిఐ ఎప్పుడూ ధాన్యాన్ని కొనలేదన్నారు. రైతుకు అవసరం వచ్చినప్పుడు ఎంత ధాన్యం ఉంటే అంత కొనాలి. పూర్వం కేంద్ర ప్రభుత్వానికి ఎఫ్‌సిఐ బియ్యంలేని పరిస్థితులలో రైతులకు లెవీ విధించి, పండిన పంటలో ఐదు బస్తాలు ఇవ్వాలని తీసుకున్న రోజులున్నాయి. రైతుకు అవసరం వచ్చినప్పుడు కనీసం మీరు కొనుగోలు చేయని పరిస్థితిలో లేనప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేశారు. అదనంగా పది లక్షలు కొంటామని కేంద్ర ప్రభుత్వం నుంచి ఒప్పుకున్నారని తెలిసింది. పది లక్షల టన్నులు చాలదు. రెండవ పంట పూర్తిగా తీసుకోవాలంటే 25 లక్షల టన్నులు రైతుల దగ్గర నుంచి తీసుకుంటే కాని వారి సమస్య సాల్వ్ కాదు. బియ్యం అవసరమైనప్పుడ. ఆంక్షలు పెట్టింది. ఈ రోజు పరిస్థితి ఒకసారి ఆలోచించండి. రైతు మీద ఆంక్షలు పెడుతున్నారు. మిగతా వాటి మీద, దేని మీద ఆంక్షలు లేవు. రాష్ట్రంలో సిమెంటు రేట్లు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నారు. దాని మీద ఎవరైనా ఆంక్షలు పెట్టారా? రైతు అమ్మడానికి వచ్చినప్పటికీ ఆంక్షలు పెట్టారు. రైతు దివాలా తీసే పరిస్థితిలో ఉన్నప్పుడు రాష్ట్రప్రభుత్వం ఖచ్చితంగా రైతును ఆదుకోవడానికి 25లక్షల టన్నుల బియ్యాన్ని స్వీకరించాలి. సభ్యులందరూ సహకరించి ఏకగ్రీవ తీర్మానం చేసి రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకోవాలి. మనమంతా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నాను.

సా. 5 .20

ఆలస్యం చేస్తే జరగదు . బస్తాకు రు . 300 – 310 అంటున్నారు . 415 రూపాయలకు పండించిన బస్తా ధా న్యానికి 310 కి కొనే పరిస్థితి వుంది . రైతు ఏ రకంగా బ్రతుకుతారు? రైతుల దగ్గర ఖచ్చితంగా 25 లక్షల టన్నులు సేకరించాలి . పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో బాగా పండింది . ఏసంవత్సరంలో లేని విధంగా పంట పండించడం జరిగింది . సుమారు మూడు జిల్లాలకు 10 లక్షల టన్నులు కావాలి . తెలంగాణా, రాయలసీమలో కూడా ఈ సంవత్సరం బాగా పండింది . రైతు ను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవాలి . సబ్సిడీ ఇవ్వాలి . రైతు చేతికి పంట రావాలంటె ఎలుకలు, చిలుకలు, గుడ్డివారు, కుంటివారు తినాలి. దొంగలు తినాలి . తరువాత రైతు చేతికి పంట వస్తుంది . రైతు ఇంతమందిని పోషించాలి . ఆ రైతులకు సబ్సిడి ఇవ్వాలి . ఎంత ఇచ్చినా రైతు తట్టుకునే పరిస్థితి లేదు . కారణం ఏమిటంటె, విపరీతంగా రేట్లు పెరిగాయి . రైతును ఆదుకోవాలంటె, అందరు కలిసి కృషిచేయాలి . ఈ సంవత్సరం 25 లక్షల టన్నులు సేకరించాలి . భవిష్యత్తులో ఉత్పత్తి రేట్లను తగ్గించాలని కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు (ముదినెపల్లి) ః అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు . గ్రేడ్‌వన్ ధాన్యానికి రు . 540, కామన్ వెరైటికి 510 అని మీరు ఇచ్చిన పేపరులో వుంది . గత రెండు సంవత్సరాల నుంచి స్వర్ణమసూరి, 1001 కామన్ వెరైటికి ఇవ్వాలి . నిజానికి, కామన్ వెరైటి , ఫైన్ వెరైటి అని ఎఫ్‌సిఐ లో వుండదు . బ్రిడ్త్ అండ్ లెంత్ అని వుంటుంది . 2ః 5 వుండాలి . రెండు సంవత్సరాల ముందర వున్న రేషియోకు ఇప్పుడున్న

రేషియోకు ఏమైనా తేడా వచ్చిందా? రైతులు పండించిన ధాన్యం స్వర్ణమసూరిగాని, 1001 వెరైటి గాని ఎక్కడ నుండి వచ్చిన కూడా సేమ్ లెంత్, బ్రెడ్త్ వస్తుంది . కేవలం రెండు సంవతరాల నుంచి ఎందుకు ఆబ్జెక్షన్ పెడుతున్నారు ? మొన్న ఖరీఫ్ లో ముఖ్యమంత్రిగారు పోట్లాడారు, ఢిల్లీకి మూడు సార్లు వెళ్లి వచ్చిన తరువాత ధాన్యం రేటు పెంచారని చెప్పారు . పెంచడం పెంచారు కాని, నవంబరులో హార్వెస్టింగ్ జరిగిన తరువాత డిసెంబరు 5 – 6 తారీఖుల్లో వచ్చింది . 60 పర్సెంటు రైతాంగం అప్పటికే ధాన్యాన్ని అమ్ముకోవడం జరిగింది . అవి అన్ని కూడా మిల్లర్లకు పోయాయి . శ్రీ బుచ్చయ్యచౌదరిగారు చెప్పినట్లు మధ్యదళారీలకు ఉపయోగపడింది తప్పితే రైతులకు ఉపయోగపడలేదు . ముఖ్యమంత్రిగారికి గుర్తుచేస్తున్నాను . డిసెంబరు 23న ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు చెప్పాను . అయ్యా, సింగిల్ వెరైటి విధానాన్ని ప్రవేశపెట్టండి? ఆంధ్రప్రదేశ్‌లో సింగిల్ విధానానికి రెకమండ్ చేసి, ఢిల్లీకి పంపించండి . సింగిల్ వెరైటి పెడితే, ఈ వివాదం రాదు . ఫైన్ వెరైటి, కామన్ వెరైటి అవి వివాదం రాదు . దానికి చొరవ తీసుకోవాలి . రబీ సీజన్ తొందరగా వస్తున్నది . ఖరీఫ్ సిజన్‌లో చివరకు చేశారు . చివరి నిముషంలో పోట్లాడితే జరిగింది . అదేవిధంగా రాబోయే రబీ సీజ న్‌లో జరుగుతుంది . కాబట్టి ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి రెండు,మూడుసార్లు విజ్ఞప్తిచేయడం జరిగింది . చూస్తాం, చేస్తామని చెప్పారు . మంత్రిగారికి మొన్న చెప్పాను . డిమాండుపై మాట్లాడినప్పుడు మంత్రిగారితో చెప్పితే మార్చి 31 లోపల నిర్ణయం శాసనసభలో ప్రకటిస్తారని హామీ ఇవ్వడం జరిగింది . ఇప్పుడు ప్రకటిస్తారని నేను ఆశిస్తున్నాను . ఎఫ్‌సిఐ ప్రొక్యూర్ చేయాలంటె, గొడౌన్ను ప్రాబ్లము వుంది . ఆంధ్రప్రదేశ్‌లో వున్న గొడౌన్నును ఖాళీ చేయవలసిన పరిస్థితి వుంది . రబీలో వచ్చే ధాన్యాన్ని తప్పకుండా రైతుల నుంచి తీసుకోవాలి . కోతలు మొదలు అయ్యాయి . మొన్న మార్చి 21 నుంచి కోతలు మొదలు అయ్యాయి . రైతుల దగ్గరకు ధాన్యం వస్తుంది . మిల్లర్లు మాకు వద్దు అంటున్నారు . మిల్లర్లు ఒక అండర్‌టేకింగు వ్రాసి ఇచ్చారు . ఎఫసిఐ కనుక మార్చి నెలలో డబ్బులు ఇవ్వకపోతే ఏప్రిల్‌లో ఇచ్చినా తీసుకుంటామని అండర్‌టేకింగు రు . 100 స్టాంపు పేపరుపై వ్రాసి ఇవ్వడం జరిగింది . మిల్లర్ల పరిస్థితి ఏమిటంటె, ఖరీఫ్‌లో ఇబ్బడిముబ్బడిగా కొన్న ధాన్యాన్ని ఆడించి ఎఫ్‌సిఐకి పంపిస్తే, రాబోయే రబీ సీజన్‌లో మాకు సంబంధం లేదు అంటున్నారు . ఎఫ్‌సిఐ దగ్గర డబ్బు అయిపోయింది అంటున్నారు . ఎఫ్‌సిఐని శాసించే హక్కు ఈ రాష్ట్రానికి లేదు . ఈ రాష్ట్రం చెప్పిన మాటలను కేంద్రప్రభుత్వం వినడం లేదు . కాబట్టి రేపు రబీలో ధాన్యం తీసుకునే పరిస్థితి లేదు . రైసు మిల్లర్లు మాకు అక్కర లేదు అంటున్నారు . మీరు ఇస్తే రు . 300 లకు ఇవ్వండి అంటున్నారు . రైతుకు బస్తాకు రు. 400 అవుతుంది . మిల్లర్లు ఆవిధంగా ప్రయత్నం చేస్తున్నారని మనవిచేస్తున్నాను . ఈరోజు రైతుకు వచ్చిన ధాన్యాన్ని ఎక్కడ పెట్టాలి . మిల్లర్లు తీసుకోకుంటె మా పరిస్థితి ఏమిటి? అని ఆలోచిస్తున్నారు . కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో కేవలం 10 లక్షల టన్నులు వరకు వాటా మాకు కావాలి అంటున్నారు . మొన్న కృష్ణా జిల్లాలో 52 లక్షల టన్నులు ఇచ్చారు . దానికి 6 . 21 లక్షల టన్నులు వచ్చింది వాటా కింద ఇప్పుడు 10 లక్షల టన్నులు వాటా కింద లెక్క వేసినా 1 . 1 లక్షల టన్నులు కృష్ణా జిల్లాకు రావలసి వుంది . కాని, గోదావరి జిల్లాలలో వున్న పెద్ద మనుష్యులు వారికి ఎక్కువ వాటా తీసుకొని, కృష్ణా జిల్లాకు 40 వేలు, 50 వేల టన్నులు తీసుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది . ఏది అయితే దామాషా ప్రాకం 52 లక్షల టన్నుల దామాషా వుందో ఈ సంవత్సరం కూడా కృష్ణా జిల్లాలో తీసుకోవాలని కోరుతున్నాను . శాసనసభలో వున్న 294 మంది సభ్యులలో 250 మంది సభ్యులు వ్యవసాయరంగం నుండి వచ్చినవారు వున్నారు . రైతులు ఆశిస్తున్నది చేయాలి . ఆపార్టీ, ఈ పార్టీ యని కాకుండా, విమర్శ చేయకుండా , పంటలు కోతకు వచ్చాయి కాబట్టి, రైతాంగానికి ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాలని మినిస్టరుగారిని కోరుతున్నాను . ఎఫ్‌సిఐ . ఏరకంగా ప్రొక్యూర్‌మెంటు చేస్తారు అనేదానిని ప్రత్యేకంగా తెల్పి చెప్పాల్సిన అవసరం వుంది అని మంత్రిగారికి మనవి చేస్తున్నాను . తప్పకుండా సరైన నిర్ణయాన్ని – పాజిటివ్ నిర్ణయాన్ని తెలియచేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

డా. మెట్ల సత్యనారాయణరావు (అమలాపురం) ః అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వున్న రైతులందరూకూడా తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు . కనీస మద్దతు ధర ఇంకా ప్రభుత్వం నుంచి ప్రకటన రాలేదని ఆతురుతతో వున్నారని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను . కారణం ఏమిటంటె, మొన్న రబీ సీజన్‌లో నిర్ణయం అందుతుందా? అందదా, పంట చేతికి వస్తుందా, రాదా అనే పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు టేయిల్ ఎండ్‌కు కూడా వెళ్లి ప్రత్యక్షంగా చూసి, పంట ఎండిపోకుండా అన్ని చర్యలు తీసుకున్నారు . ఉభయ గోదావరి జిల్లాలలో కూడా చక్కటి దిగుబడి వచ్చే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను .

సా 5.30

అదేవిధంగా పంట చేతికి వస్తుందో రాదో అనే ఆందోళనతో ఆనాడు రైతులు వున్నారు. ఈనాడు మద్దతు ధర వస్తుందో లేదో అనే ఆందోళనతో రైతాంగమంతా వుంది. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాల్లో పది శాతం కటింగ్ వచ్చింది. ఈ నెలాఖరు లోపల మొత్తం కటింగ్ వస్తుంది. సరైన మద్దతు ధర లేక రైతులందరూ నష్టపోతున్నారు. ఈరోజు పదిశాతం కటింగ్ అయిన దాన్ని మిల్లర్స్ గాని ఇతరులు ఎవరైనా కొనుగోలు చేయడానికి వెళ్లిన వాళ్లు 75 కేజీల బస్తాను రూ.300లకు ఇవ్వమని, రూ.280లకు ఇవ్వమని రైతులను అడిగే పరిస్థితి వుంది. రైతులందరూ కూడా మద్దతు ధర కోసం ఆశతో ఎదురు చూస్తున్నారనే విషయం ఈ సభలో వుండే శాసనసభ్యులందరికీ తెలుసు. రైతులకు మేలు చేయాలన్నదే ప్రతి శాసనసభ్యుని ఉద్దేశ్యం . ఈ ప్రభుత్వం ద్వారా రైతులకు మంచి రేటును ఇప్పించాలనే తాపత్రయంతో సభ్యులంతా వున్నారని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక సబ్‌కమిటీని వేసి, దాని ద్వారా ఫైన్ వెరైటీ గాని, కామన్ వెరైటీగాని నిర్ణయించి, వాటికి రేట్లను నిర్ణయించారు. ఆ నిర్ణయించిన రేట్లకు సంబంధించి ఈనాడు దాన్ని ప్రత్యేక సబ్జెక్ట్‌గా తీసుకుని ముఖ్యమంత్రిగారు ఈ కమిటీని ఇమ్మీడియేట్‌గా కేంద్రం వద్దకు పంపించి చర్చలు జరిపి రైతులకు సరైన మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈవిధంగా చేయకపోతే రైతులందరూ అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుంది, పండించిన పంటలవల్ల లాభం రాక నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికే కటింగ్ అయిన దాని విషయంలో మద్దతు ధర ఇవ్వడం కోసం సబ్ కమిటీని కేంద్రం వద్దకు పంపించి, ఎక్కడికక్కడ జిల్లాల్లో జాయింట్ కలెక్టర్స్ ఇన్‌స్పెక్షన్స్‌లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, మేము ఉన్నామని మరొకసారి రుజువు చేసి , నిరూపించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. మద్దతు ధర గురించి, ఎఫ్‌సిఐ కొనుగోలు విషయం గురించి ఈరోజు నాకు మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి . జీవన్‌రెడ్డిః అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో రైతాంగం ఉత్పత్తి వ్యయం పెరిగిపోయి ఆర్థిక భారంతో బాధ పడుతుంటే, ఇంకొకవైపు పండించిన పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్న విషయం మీకు తెలియంది కాదు. భారత ఆహార సంస్థ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులకు కల్పించడానికి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. ఏనాడైతే మార్కెట్‌లో రైతుకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం జరుగదో ఆనాడు తప్పనిసరిగా భారత ఆహార సంస్థ మార్కెట్‌లోకి ఎంటర్ అయి ధాన్యాన్ని, మొక్కజొన్నను గాని ఖరీదు చేసే బాధ్యత దాని మీద వుంటుందని చెప్పక తప్పదు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల గాని, రాష్ట్ర అధికార యంత్రాంగం యొక్క నిర్లిప్తత వల్ల గాని ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో రైతాంగం మొత్తం తీవ్రమైన అన్యాయానికి గురైందనే విషయాన్ని చెప్పక తప్పదు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి సెప్టెంబర్ 27 నాడు జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జరిగినపుడు, టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గౌరవ రాజేంద్రప్రసాద్‌గారు మాజిల్లాకు ఇన్‌ఛార్జ్, వారి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల వాళ్లం కలిసి ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశాం . కరీంనగర్ జిల్లాలో రైతాంగానికి మద్దతు ధర లభించడం లేదు, వెంటనే భారత ఆహార సంస్థ మార్కెట్‌లోకి ప్రవేశించి వరి ధాన్యం, మొక్క జొన్న తదితర వాటిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానం చేశాం . సెప్టెంబర్ 25 తదుపరి కూడా స్థానిక ప్రజాప్రతినిధులం ఎప్పటికపుడు ఈ మద్దతు ధర విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి, అధికార

యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాం, ఎన్నో విజ్ఞప్తులు కూడా చేశాం . స్వయంగా ముఖ్యమంత్రిగారే డిసెంబర్ 6 నాడు కరీంనగర్ జిల్లా సందర్శనకు వచ్చారు. ముఖ్యమంత్రి గారు రాక ముందు కలెక్టర్‌గాని, జాయింట్ కలెక్టర్‌గాని ఎక్కడైనా ఒక్క మార్కెట్ ను సందర్శించిన దాఖలాలు వుంటే పరిశీలన చేయండి. ఆనాడు ముఖ్యమంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేశాం . రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లిప్తంగా వ్యవహరించినపుడు, వారు బాధ్యతగా వ్యవహరించేలా చర్యలు తీసుకునే రెస్పాన్సిబిలిటీ ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద వుంటుంది. ముఖ్యమంత్రిగారు డిసెంబర్ 6 న జిల్లా పర్యటనకు వచ్చిన తర్వాత జిల్లాలో భారత ఆహార సంస్థ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన చేశారు. దానికి తోడు డిసెంబర్ 10,11 తేదీల్లో కేంద్ర ఆహార శాఖామాత్యులు శాంతాకుమార్‌గారు కరీంనగర్ జిల్లా పర్యటకు వచ్చారు. ఆయన వచ్చినపుడు పెద్దలు ధర్మారావు గారు మాట్లాడుతూ, గతంలో ఎప్పుడూ కూడా భారత ఆహార సంస్థ ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని, ఇప్పుడే మొట్టమొదటి సారిగా కొనుగోలు చేస్తున్నారన్నారు. 98-99 తర్వాత భారత ఆహార సంస్థ ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఉత్పన్నం కాలేదంటే మార్కెట్‌లో రైతులకు గిట్టుబాటు ధర లభించింది కాబట్టి ఆ పరిస్థితి రాలేదు. 98-99 కు ముందు ఏ సంవత్సరం అయినా తీసుకోండి, ప్రతి సంవత్సరం భారత ఆహార సంస్థ మార్కెట్‌లో ఎప్పటికప్పుడు కొనుగోలు చేయడం జరిగింది. శాంతకుమార్‌గారు అక్కడికి వచ్చినపుడు ప్రారంభించబడిన కొనుగోలు కేంద్రాలు కూడా మూతపడ్డాయి . ఉదాహరణకు జగిత్యాల మార్కెట్‌యార్డులో వున్న కొనుగోలు కేంద్రం ఆరోజే మూత పడింది. ఎందుకు మూతపడిందంటే గన్నీ బ్యాగ్స్ లేవని అంటున్నారు. కరీంనగర్ జిల్లాలో రెండు లక్షల గన్నీ బ్యాగ్స్ ఆగస్ట్ మాసం లోపల ప్రొక్యూర్ చేసే అవసరం వుంటుందనే విషయం తెలిసీ, రెండు లక్షల గన్నీ బ్యాగ్స్‌ను పంజాబ్‌కు తరలించిన విషయం వాస్తవం . దీని పైన ఏమి చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను. పంజాబ్ రాష్ట్రానికి అవసరం వుందని రెండు లక్షల గన్నీ బ్యాగ్స్‌ను మన రాష్ట్రం నుంచి పంపిస్తే, జిల్లా అధికార యంత్రాంగం ఏమి చేస్తోందో ఒక్కసారి ఆలోచించండి. వీళ్ల దగ్గర గన్నీ బ్యాగ్స్ లేకపోవడంతో రైతులు వాటిని బయట కొంటె ఒక్కొక్క దానికి రూ.30 లు పడుతుంది. మీరు రూ.13 లకు ఇస్తారు, ఇక్కడ రూ.17 లను రైతు నష్టపోతున్నాడు, దీనికి బాధ్యత ఎవరు వహించాలి? ఫెసిలిటీస్ క్రియేట్ చేస్తామని గవర్నమెంటు వాళ్లు చెబుతున్నారు. డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఈ నాలుగు మాసాల్లో మీరు చేసిన కార్యక్రమాలు ఏమిటి? గోడౌన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయవలసిన బాధ్యత మార్కెట్ యార్డ్ కమిటీల మీద లేదా? ఎఫ్‌సిఐ వాళ్లే ఈ ఫెసిలిటీని క్రియేట్ చేసుకోవాలని మీరు అంటున్నారు, మీరు గోడౌన్స్ ఏర్పాటు చేస్తే కొనుగోలు చేస్తామని ఎఫ్‌సిఐ వాళ్లు చెబుతున్నారు. వీళ్లిద్దరి మధ్య సమన్వయం కుదిర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగానికి వుందా? లేదా? దయచేసి ఒకసారి ఆలోచించండి. ఈగోడౌన్లకు కిరాయి ఎవరు కట్టాలి? స్వర్ణ మసూరి, ఎంటియు-1001 98-99 వరకు కూడా గ్రేడ్-1 గా గుర్తింపబడ్డాయి. అటువంటి ధాన్యం ఈ సంవత్సరం వచ్చే సరికి కామన్ వెరైటీగా ఎందుకు మారిపోయింది? గ్రేడ్-1 గా గుర్తింప బడిన ధాన్యం డిసెంబర్ నుంచి జనవరి వరకు చాలా శాతం మిల్లర్స్‌కు చేరిపోయింది. ఈవిధంగా జరగడం వల్ల తెలంగాణా ప్రాంతంలో లాభపడ్డ వారు ఎవరంటే రైస్ మిల్లర్స్ . మిల్లర్స్ చాలా వరకు లాభపడ్డారు, రైతాంగం మాత్రం లాభపడలేదని నిర్ద్వందంగా చెబుతున్నాను.

అధ్యక్షా, మీరు కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన వారే, మీకు కూడా తెలియంది కాదు. తెలంగాణా ప్రాంతంలో కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అవుతోంది, దాని తర్వాతి స్థానం నల్గొండకు వస్తుంది. కరీంనగర్ జిల్లాలో సేకరించిన ధాన్యం 3222 మెట్రిక్ టన్నులు . ఏమాత్రం సాగునీటి సౌకర్యం లేని మహబూబ్ నగర్ జిల్లాలో సేకరించిన ధాన్యం 9158 మెట్రిక్ టన్నులు. ఇక్కడ తారతమ్యం చూడండి. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. కరీంనగర్ జిల్లా పట్ల ఎందుకు ఈ వివక్షత? అధికారులతో రెవ్యూ చేయండి. కరీంనగర్ జిల్లాలో ఖరీఫ్ సీజనులో అయిదు లక్షల ఎకరాల్లో వరి ని సాగు చేయడం జరుగుతుంది. సేకరించిన ధాన్యం మాత్రం 3222 మెట్రిక్ టన్నులు .

సా. 5.40

అదే నల్గొండకు 10919 మెట్రిక్ టన్నులు, మహబూబ్ నగర్ కు 9150 మెట్రిక్ టన్నులు, ఖమ్మంలో 5818 మెట్రిక్ టన్నులు, వరంగల్ 6423 మెట్రిక్ టన్నులు అంటే చివరకు ఆదిలాబాదు జిల్లా కంటే కూడా తక్కువ వచ్చింది. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఉంది. ఇది కేవలం అధికారుల నిర్లిప్తత వల్ల, అధికార యంత్రాగాన్ని మీరు నెత్తిన ఎక్కించుకోవడం వల్ల ఈ కరీంనగర్ జిల్లాకు ఈ పరిస్థితి ఎదురు అవుతున్నది అని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. రైస్ మిల్లర్స్‌తో కుమ్మక్కయ్యి అధికారులు చేస్తున్నారు. వారే ముఖ్యమంత్రి అనుకుంటారు. అక్కడ పిఎమ్ ఇక్కడ సిఎమ్ అక్కడ డిఎమ్ అంట ---

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఐ హేవ్ గివెన్ లాటాఫ్ టైమ్. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- ఐ విల్ కన్‌క్లూడ్. ఖరీఫ్ గడిచిపోయింది. మీరు రబీ గురించి తీసుకోబోయే చర్యలు ఏమిటి? రబీ లోపల కరీంనగర్ జిల్లా తెలంగాణా అని కాదు మొత్తం యావత్ ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలతో పోటీ పడుతున్నాము. ఈస్ట్ గోదావరి లో , వెస్ట్ గోదావరిలో ఖరీఫ్ లో మీరు భారత ఆహార సంస్థ ద్వారా సేకరణ చేయవలసిన అవసరం లేకుండా పోయింది. కారణం అక్కడ మార్కెట్లో ధాన్యానికి గిట్టుబాటు ధర లభించిన పరిస్థితి వచ్చింది. తెలంగాణాలో మాకు ఆ పరిస్థితి రాకపోవడంతో మేము తెలంగాణా జిల్లా నష్ట పోవడం జరిగింది. మీరు భవిష్యత్తులో రబీలో అయినా కేవలం కేవలం జనార్థన రెడ్డి గారు మహబూబ్‌నగర్ జిల్లా మంత్రిగా తలచకుండా, గౌరవ ముఖ్యమంత్రిగారు భవిష్యత్తులో ఈ వివక్షతలు రబీలో జరగకుండా మాకు గోడౌన్స్ ఫెసిలిటీస్ కానీ గన్నీ బ్యాగ్స్ సరఫరా చేయడంలో కానీ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. గతంలో ఏ విధంగా ప్రతి మార్కెట్ యార్డులో ఎఫ్‌సిఐ కేంద్రాలు కొనుగోలు చేయడం జరిగిందో అదే విధంగా ప్రతి మార్కెటు యార్డులో ఎఫ్‌సిఐ కేంద్రాలు కొనుగోలు చేసే విధంగా చేయండి. ఎవరైనా కానీ ధాన్యాన్ని సేకరణ చేసి రైతును ఆదుకోండి. ఈనాడు రైతు సంక్షేమం ఉంటేనే రాష్ట్ర సంక్షేమం ఉంటుంది. రైతు సంక్షేమం లేకపోతే రాష్ట్ర సంక్షేమం లేదు. మీరు విజన్ 2020 స్వర్ణాంధ్ర ప్రదేశ్ , ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ లో ఏమి సాధిస్తారో మాకు తెలియడం లేదు కానీ కనీసం రైతుకు పట్టెడు అన్నం దొరికేలా చేయండి. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించినట్లయితే అది సాధ్యం అవుతుంది. ఖరీఫ్‌లోనైనా ఈ నిర్లక్ష్యం చేయవద్దు అని ప్రార్థన. అధికారుల పైన చర్య లు తీసుకోండి. రబీలో ఉత్పన్నం అయిన పరిస్థితి ఉత్పన్నం కాకుండా చూడండి. దీనికి సరయిన చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేదనీ, కనీస మద్దతు ధర రావాలంటూ చాలా మంది సభ్యులు మాట్లాడారు. చాలా సూచనలు చేశారు. ఎఫ్‌సిఐ కామన్ వెరైటీని ఫైన్ వెరైటీగా కొంటే మాకు లాభిస్తుంది – లేకపోతే గోడౌన్స్ లేవు కనుక ఎక్కువగా కడితేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందీ అనో – లేకపోతే ఉత్తరాది రాష్ట్రాల ధాన్యాన్ని దక్షిణాది రాష్ట్రాల్లో నిలువ చేస్తున్నారు. అట్లా చేయకుండా ఉంటే మనకు గిట్టుబాటు ధర వస్తుందీ అనో – లేకపోతే గోతాములు అన్నీ మన రాష్ట్రం నుంచీ వేరే రాష్ట్రానికి పంపించాము అందుకని ఇక్కడ ఇబ్బంది జరిగిందీ లేకపోతే గిట్టుబాటు ధర వస్తుందీ అనో – లేకపోతే ఈనాడు రాష్ట్ర ప్రభుతం ఎక్కువగా కొంటే మద్దతు ధర వస్తుందీ అనో – లేకపోతే కేంద్ర ప్రభుత్వం రావాలి ఎఫ్‌సిఐ మొత్తం కొంటే గిట్టుబాటు ధర వస్తుందీ అనో ఇలాంటి సూచనలు చాలా చేశారు. నేను మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఎఫ్‌సిఐ దగ్గరకు వెళ్లి రైతు నా ధాన్యాన్ని మద్దతు ధరకు కొనమని అడిగే పరిస్థితి ఎందుకు? ఈ దీనావస్థ నుంచి మనం తప్పించగలిగితే రైతుకు గిట్టుబాటు ధర వస్తుంది. అవన్నీ తప్పించాలీ అంటే ఏమి చేయాలీ అన్నది మానివేసి ఇవ్వాళ చాలా తాత్కాలికమైన చర్యల గురించి ఆలోచన చేస్తున్నాము.

ప్రపంచ వాణిజ్య సంస్థ అన్నది ఒక యదార్థమైన పరిస్థితి. ఈ యదార్థమైన పరిస్థితులలో భారతదేశం యొక్క రైతుకు ఏ విధంగా మనం ఉపయోగం చేయలేనందువల్ల, ఈ పద్ధతి గురించి ఆలోచించనందువల్ల ఇది జరిగింది. ఈ డ బ్ల్యుటిఒ యదార్థం అని భావిస్తున్నాము. భారత దేశంలో ప్రపంచంలో ఏ దేశానికి లేనటువంటి భూసంపద మనకు ఉంది. ప్రపంచంలో ఏ

దేశానికి లేని అనుకూల వాతావరణ పరిస్థితులు మన దేశానికి ఉన్నాయి. అమెరికా, యూరప్ రష్యా లాంటి దేశాలు సంవత్సరానికి 6 నెలలు మంచుతో కప్పబడి ఉంటుంది. వ్యవసాయానికి అనర్హత గా ఉంటుంది. అటువంటి పరిస్థితులకు భిన్నంగా భారత దేశంలో 100 కి 365 రోజులు వ్యవసాయం చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులను మనకు అనుకూలంగా మార్చుకుని ప్రపంచంలో ఒక అగ్రగామి దేశంగా ఆ విధంగా మనుగడ సాగించాలి. ప్రపంచంలో మొత్తం మనం ఆహార ధాన్యాలు ఎగుమతి చేసి సరఫరా చేయగలిగే పరిస్థితికి మనం రావడానికి మనకు ప్రతి కూల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో వాటిని ఆలోచించవలసిన అవసరం ఉంది. డబ్ల్యుటిఓ లో అగ్రిమెంట్ ఆన్ అగ్రికల్చర్ అన్న విధానం మీద రాబోయే రోజులలో చర్చలు జరుపుకోబోతున్నాము. అంతర్జాతీయ మార్కెట్‌లోకి ఎగుమతి చేయాలంటే ఏ విధమైన ఇబ్బందులు ఉన్నాయో గమనించాలి. భారత దేశం యొక్క బియ్యం మెట్రిక్ టన్ 235 డాలర్లు వస్తే కానీ మనం ఎగుమతి చేయలేని పరిస్థితి ఉంది. కానీ అంతర్జాతీయ మార్కెట్‌లో 185 డాలర్లు మాత్రమే మార్కెట్ ఉంది. ఇది ఎందుకు జరుగుతోంది. ఆ 185 డాలర్లు ఏ విధంగా ఇవ్వగలుగుతున్నారు? వారికి సబ్సిడీలు ఏ విధంగా అందుతున్నాయి? మన దేశంలో భిన్నమైన పరిస్థితి ఏ విధంగా ఉంది? అధ్యయనం చేయాలి. వాణిజ్య సంస్థల ప్రధాన లక్ష్యం ప్రపంచ దేశాల మధ్య సమతుల్యం ఉండాలి. నేను డిస్క్రిమినేషన్ ఉండకూడదు అనే క్లాజు చెబుతూ ఆ క్లాజుకి అనుగుణంగా ఈ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పన్నం అయ్యే సమస్యలను తీసుకువెళ్లి అగ్రిమెంట్ ఆన్ అగ్రికల్చర్‌లో మనం చర్చించి అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారత దేశం నాయకత్వం వహించి మన దేశం యొక్క పరిస్థితులను మార్చుకుని ప్రపంచ దేశాలలో మనం అగ్రగామిగా ఉండగలిగే విధంగా రాబోయే రోజులలో చేసుకున్నట్లయితే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందీ అని మనవి చేస్తున్నాను.

అలాగే రవాణాపై ఉన్నటువంటి ఆంక్షలలో ఏ విధంగా ఇబ్బందులు వస్తున్నాయో, లెవీ విధానంలో మనం తీసుకున్నటువంటి నిర్ణయాలలో ఏ విధమైన ఇబ్బందులు కలుగజేస్తున్నాయో గతంలో మనం చూశాము. ఇంతకు ముందు లెవీ విధానంలో మిల్లర్స్ ఏ రకమైన బియ్యం లెవీ ఇచ్చినప్పటికీ కూడా మంచి క్వాలిటీ ఎక్కువగా ఉన్న బియ్యం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకోవడానికి మనం లైసెన్సులు ఇచ్చాము. కానీ గత సంవత్సరం ఏ రకమైన బియ్యానికి లెవీ వెరైటీకి మనం ఎగుమతికి అనుమతి ఇచ్చామో దాని వల్ల కొంత ఇబ్బంది జరిగింది. మనం ఎగుమతి చేసే నాణ్యమైన బియ్యాన్ని తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో ఈ విధంగా చేస్తే మిల్లర్స్‌కు లాభం రావడం లేదు. కాబట్టి లెవీ ఎక్కువ సేకరించ లేదు అన్న విషయం దృ ష్టిలో పెట్టుకుని, ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క పనులు దాని ద్వారా వచ్చే లాభ నష్టాలు రైతాంగానికి తెలియజేయాలి. ప్రపంచంలో మనకు ఎదురవుతున్న సమస్యలను అభివృద్ధి చెందుతున్న దేశాల యొక్క సమస్యలను మనం తీసుకుని ఆ దేశాలకు మన భారత దేశం నాయకత్వం వహించి రాబోయే చర్చలలో అగ్రిమెంట్ ఆన్ అగ్రికల్చర్ లొ ఏ నిబంధనలు మనకు ఇబ్బంది కలిగిస్తాయో ఆ నిబంధనలలో మార్పుల కోసం డబ్ల్యుటిఓలో పోరాడినట్లయితే మన దేశానికి న్యాయం చేసినట్లు అవుతుంది. రైతులకు న్యాయం జరుగుతుంది. ఆ రోజు రైతులు ప్రభుత్వం దగ్గరకు వచ్చి మా ధాన్యం కొనండి, ఎఫ్‌సిఐ ని కొనమనండి అనే దుస్థితిని తొలగించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఏదైతే ఈ రోజు ఎఫ్‌సిఐ ప్రొక్యూర్‌మెంట్ కాని, ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో కానీ చాలా మంది సభ్యులు వారి యొక్క సూచనలు చెప్పారు. అదే మాదిరిగా దీనికి కారణం కూడా మనం ఒకసారి ఆలోచన చేస్తే ఏ విధంగా మన దగ్గర ప్రొడక్షన్ పెరిగిందీ, ఏ విధంగా ఇబ్బందులు వచ్చాయో అన్నీ కూడా ఆలోచించుకోవాలి. 1995-96 లో రాష్ట్రంలో మొత్తం రైస్ ప్రొడక్షన్ వచ్చి 90 లక్షల మెట్రిక్ టన్నులు. ఆ సంవత్సరం మనం ఎఫ్‌సిఐకి ఇచ్చింది 36.75 లక్షల మెట్రిక్ టన్నులు. 1996-97 లో 106.86 లక్షల మెట్రిక్ టన్నులు రైస్ ప్రొడక్షన్ వచ్చింది. 45.03 లక్షల మెట్రిక్ టన్నులు ఎఫ్‌సిఐకి ఇచ్చాము. 1997-98 లో 85.10 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చింది. 38.64 లక్షల మెట్రిక్ టన్నులు ఎఫ్‌సిఐకి ఇచ్చాము. 1998-98 లో హయ్యెస్ట్ ప్రొడక్షన్ వచ్చింది. 118.78 లక్షల మెట్రిక్ టన్నులు వస్తే 50.06 లక్షల మెట్రిక్ టన్నులు

ఎఫ్‌సిఐకి ఇచ్చాము. 1999-2000 లో 103.21 లక్షల మెట్రిక్ టన్నులు వస్తే 55 లక్షల మెట్రిక్ టన్నులు ఎఫ్‌సిఐకి ఇచ్చాము. ఒరిజినల్‌గా 38 లక్షలు అనుకున్నా కూడా అప్పటికే సర్‌ప్లస్ ఉందని ఇంకా తీసుకోవాలని ఇంకా రివైజ్డ్ క్రింద తీసుకున్నది 55 లక్షల మెట్రిక్ టన్నులు 1999-2000 లో మనం ఆ రోజు ఎఫ్‌సిఐని తీసుకోమన్నాము.
సా. 5.50

అయితే యిన్ని సంవత్సరాలుగా ఆంధ్ర దేశం యింత చేసింది. దక్షిణ భారత దేశంలో షార్టేజ్ వున్నప్పుడు మనం యఫ్‌సిఐకి యివ్వడం, అందులో నుండి మనకు కావలసిన పిడియస్ వారు యివ్వడం, మిగతాది వేరే రాష్ట్రాలకు యివ్వడం జరిగేది. ఆంధ్ర రాష్ట్రం వేరే రాష్ట్రాలను ఆదుకోవడంకోసం ప్రొక్యూర్‌మెంట్ చేయడం మొదటి నుండి జరుగుతూ వుంది. రైతుల నుండి రైస్ మిల్లర్స్ కొని యఫ్‌సిఐకి యివ్వడం జరిగేది. అదే విధంగా వేరే రాష్ట్రాలకు అమ్మడానికి, ఎక్స్‌పోర్ట్ చేయడానికి పర్మిషన్ యిస్తూ వచ్చాము మనం . దీనికి కారణం మన రాష్ట్రంలో పిడియస్ పెట్టుకోవడం, వేరే రాష్ట్రాల్లో డిమాండ్ వుండడం . ఆ విధంగా రైతులనుండి తెచ్చి యఫ్‌సిఐకి యిచ్చి, తరువాత పిడియస్ మనం తీసుకొని, వేరే రాష్ట్రాలకు కూడా అమ్మేవారం . వేరే రాష్ట్రాల్లో డిమాండ్ వుంది కాబట్టి మనం అలా చేస్తూ వచ్చాము. ఇప్పుడు డిఫరెంట్ సిట్యుయేషన్ వుంది. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో బంపర్ ప్రొడక్షన్ వచ్చింది. 120 లక్షల మెట్రిక్ టన్స్ రైస్ ప్రొడక్షన్ వచ్చింది. గత సంవత్సరం 103 లక్షల టన్నుల ప్రొడక్షన్ వచ్చింది. ఖరీఫ్ సీజన్‌లో 81 లక్షల మెట్రిక్ టన్స్, రబీ సీజన్‌లో 39 లక్షల మెట్రిక్ టన్స్ మొత్తం కలిపి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ ఈ సంవత్సరం వచ్చింది. మెట్ల సత్యనారాయణ గారు, ఇంకా కొందరు గౌరవసభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలలో గోదావరిలో నీరు లేకుండానే రైతాంగం పంటలు వేశారు. తరువాత క్రైసిస్ వస్తే మినిస్టర్స్ కానివ్వండి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కానివ్వండిఆదరాబాదరాగా పని చేసి, వాటర్ రెగ్యులేట్ చేసి పంటలు కాపాడడం జరిగింది. మామూలుకంటే 60 శాతం వాటర్ ఉపయోగించుకోవడం వల్ల బంపర్ ప్రొడక్షన్ వచ్చిందని తెలియజేసుకుంటున్నాను.

డబ్ల్యుటివో గురించి మాట్లాడారు. వేరియస్ యిస్యూస్ గురించి కూడా గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. డబ్ల్యుటివో మూలంగా మన దేశం నుండి ఎక్స్‌పోర్ట్ కాబడే రైస్ నిలిచిపోయింది. మన రాష్ట్రం నుండి, మన దేశం నుండి వేరే దేశాలకు రైస్ వెళ్లడం లేదు. అందుకని మనం ఇటీవల కేంద్రం మీద ఒత్తిడి తెచ్చాము. ప్రతి సంవత్సరం మీరు మమ్మల్ని అడిగారు. వేరే రాష్ట్రాలకు యివ్వాలి కాబట్టి రైతులకు తక్కువ ధర వచ్చినా ప్రొక్యూర్ చేసి యిచ్చాము. ఈసారి వేరే రాష్ట్రాలలో ప్రొడక్షన్ పెరిగింది, ప్రొక్యూర్‌మెంట్ వచ్చిందని మా దగ్గర తీసుకోకపోతే మా రైతులు నష్టపోతారు. అందువల్ల యంయస్‌పి (మినిమం సపోర్ట్ ప్రైస్) యివ్వాలని అడిగాము. ఆ విధంగా ఫైట్ చేయడం వల్ల మామూలుగా 55 లక్షల టన్స్ ప్రొక్యూర్ చేయడానికి ఒప్పుకొని అది కూడా ప్రొక్యూర్ చేయని పరిస్థితిలో వారు అందుకు ఒప్పుకున్నారు. నార్మ్స్ చూసినట్లయితే కొన్ని యిబ్బందులు వున్నాయి. ఏదయితే అడ్మిక్చర్ 10 శాతం వుందో దాన్ని 13 శాతం చేయాలని మనం పోరాడి 13 శాతం తీసుకున్నాము. యంటియు 1001 గ్రేడ్ -ఎ క్రింద కాకుండా చేస్తే, పోరాడి గ్రేడ్- ఎ క్రింద పెట్టాము. ఈ రోజు పంజాబులో ప్యాడీ కొంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా కొనాలి. అంతకుముందు చూసినట్లయితే యఫ్‌సిఐ మన రాష్ట్రంలో రైస్ కొంటోంది. పంజాబ్‌లో ప్రొక్యూర్‌మెంట్ వేరు. గవర్నమెంట్ ప్యాడీ కొని రైస్‌గా కన్వర్ట్ చేసి యఫ్‌సిఐకి యిచ్చే ప్రొసీజర్ వుంది. గోడౌన్ సమస్యలు, మరికొన్ని సమస్యలు మనకు వున్నాయి. మినిమం సపోర్ట్ ప్రైస్ రావాలంటే ప్యాడీ కూడా కొని తీరాలని ఒత్తిడి తెచ్చాము. వారు మొత్తం కొనలేమని, మినిమం 70 శాతం మీరు కొంటే 30 శాతం మేము కొంటామని అంటే అందుకు ఒప్పుకున్నాము. ఇందులో ఎక్కువ నష్టం వస్తుందని తెలిసినా 70 శాతం మనం కొనాలనుకున్నాము. 30 శాతం యఫ్‌సిఐ ప్రొక్యూర్ చేయడానికి ఒప్పుకుంది. 55 లక్షల టన్స్ పోను ఇంకా 10 లక్షల టన్నులు తీసుకోవాలన్నాము . వారు పది లక్షల టన్నులకు ఒప్పుకున్నారు. 120 లక్షల మెట్రిక్ టన్స్ వుంది కాబట్టి 65 లక్షల టన్నులు చాలదు, 70 లక్షల టన్నులు తీసుకోండంటే 65 లక్షల టన్నులు తీసుకోవడానికి వారు ఒప్పుకున్నారు. ఇంకా ఐదు లక్షల టన్నులు తీసుకోండని డిమాండ్ చేస్తున్నాము.

సంచుల విషయం చెప్పారు. మనకు తెలియకుండా యిక్కడి నుండి బ్యాగ్స్ పంజాబుకు పంపించారంటే మనం పోరాడి బ్యాగ్స్ తెప్పించాము. సౌత్ ఇండియాలోని కేరళ, కర్నాటక, తమిళనాడులకు పంజాబ్ రైస్ వస్తోందంటే ఆ రైస్ యిక్కడ తినేవారు లేరని, అది కరెక్టు కాదని, ఆ రైస్‌ను స్టాప్ చేయండని అన్నాము. ఆంధ్ర రైస్ తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు పంపడానికి చర్యలు తీసుకున్నామని తెలియజేసుకుంటున్నాను. స్వర్ణ మసూరీ గ్రేడ్- ఎ క్రింద తీసుకోండన్నాము. చాలా పోరాటం తరువాత వారు ఒప్పుకుంది ఏమంటే గ్రేడ్-ఎ పేరు పెట్టకుండా , గ్రేడ్ - ఎ రేటు రు. 540 ఇవ్వడానికి ఒప్పుకున్నారు. దానికి కూడా రు. 540 ఇవ్వడం జరిగింది. మొత్తంమీద ఆలోచిస్తే రైస్ వరకు పోరాటం గట్టిగా చేసి ఈ నిర్ణయాలు తీసుకున్నాము. పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం రైస్ మనం ఎక్కువగా ప్రొక్యూర్ చేశాము. పోయిన సంవత్సరం 33 లక్షల 83 వేల మెట్రిక్ టన్స్ ప్రొక్యూర్ చేస్తే ఈ సంవత్సరం 44 లక్షల 74 వేల మెట్రిక్ టన్స్ మనం ప్రొక్యూర్ చేయగలిగాము. అంటే సుమారు 10 లక్షల మెట్రిక్ టన్స్ పైచిలుకు పోయిన సంవత్సరం కంటే అదనంగా ఈ సంవత్సరం చేయగలిగామని తెలియజేసుకుంటున్నాను. ప్యాడీ విషయంలో ఒక లక్ష టన్స్ యిప్పుడు ప్రొక్యూర్ చేశాము. యఫ్‌సిఐ 42,700 టన్స్ ప్రొక్యూర్ చేస్తే మార్క్‌ఫెడ్ కాని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కాని 58 వేల టన్స్ ఇప్పటికి ప్రొక్యూర్ చేయడం జరిగింది. 348 ప్యాడీ పర్ఛేజింగ్ సెంటర్స్ పెట్టి ప్రొక్యూర్ చేశామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఇటీవల ఈస్ట్ గోదావరి కానివ్వండి, వెస్ట్ గోదావరి కానీయండి, యింకా చాలా జిల్లాలలో చూసినప్పుడు ఇప్పటివరకు రైస్ ప్రొడక్షన్ బాగా వున్న జిల్లాలు ఐదారు వున్నాయి. వెస్ట్ గోదావరిలో ఖరీఫ్ సీజన్‌లో 5 లక్షల 71 వేల మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్ చేశారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్స్ అదనంగా యిచ్చాము. ఇంకా 64,141 టన్స్ ప్రొక్యూర్ చేయవలసి వున్నది.2 లక్షల 64 వేల మెట్రిక్ టన్స్ వెస్ట్ గోదావరి జిల్లాలో ఈరోజు ప్రొక్యూర్ చేయవలసిన అవసరం వుంది. ఈస్ట్ గోదావరి జిల్లాలో 7 లక్షల 24 వేల టన్స్ ప్రొక్యూర్ చేశారు. ఇంకా లక్షా 75 వేల టన్స్ ప్రొక్యూర్ చేయవలసిన అవసరం వుంది. కృష్ణా జిల్లాలో 4 లక్షల 96 వేల టన్స్ ప్రొక్యూర్ చేశారు. ఇంకా 2 లక్షల 15 వేల టన్స్ ప్రొక్యూర్ చేయవలసిన అవసరం వుంది. నల్గొండ జిల్లాలో 5 లక్షల 70 వేల టన్స్ ప్రొక్యూర్ చేయగా యింకా 3 లక్షల 35 వేల టన్స్ ప్రొక్యూర్ చేయవలసిన అవసరం వున్నది. కరీంనగర్ జిల్లాలో 4 లక్షల 30 వేల టన్స్ ప్రొక్యూర్ చేయగా, యింకా 2 లక్షల 93 వేల టన్స్ ప్రొక్యూర్ చేయవలసిన అవసరం వుంది. ఎలిజిబిలిటీ బట్టి ఆర్డర్స్ కూడా యిచ్చాము. గుంటూరులో 2 లక్షల 6 వేల టన్స్ ప్రొక్యూర్ చేయగా యింకా ఒక లక్షా 8 వేల టన్స్ ప్రొక్యూర్ చేయవలసి వున్నది. ప్రకాశం జిల్లాలో 54 వేల టన్స్ ప్రొక్యూర్ చేయగా యింకా 60 వేల టన్స్ ప్రొక్యూర్ చేయవలసి వున్నది. వరంగల్ జిల్లాలో 2 లక్షల 57 వేల టన్స్ ప్రొక్యూర్ చేయగా యింకా 63 వేల 586 టన్నులు ప్రొక్యూర్ చేయవలసి వున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షా 31 వేల టన్నులు ప్రొక్యూర్ చేయగా యింకా 22,373 టన్స్ ప్రొక్యూర్ చేయవలసి వున్నది. శ్రీకాకుళం జిల్లాలో లక్షా 47 టన్నులు ప్రొక్యూర్ చేయగా యింకా 39 వేల 392 టన్స్ ప్రొక్యూర్ చేయవలసి వున్నది. మెదక్ జిల్లాలో లక్షా 20 వేల టన్నులు ప్రొక్యూర్ చేయగా యింకా 25 వేల 253 టన్నులు ప్రొక్యూర్ చేయవలసి వున్నది. రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో 80,500 టన్నులు ప్రొక్యూర్ చేయగా, ఇంకా 26,900 టన్స్ ప్రొక్యూర్ చేయవలసి వున్నది. నెల్లూరు జిల్లాలో 1 లక్షా 47 వేల టన్నులు ప్రొక్యూర్ చేయగా యింకా 1 లక్షా 17 వేల టన్నులు ప్రొక్యూర్ చేయవలసి వున్నది. నేను యిప్పుడు చెప్పిన ఫిగర్స్ వల్ల నేను మొదట చెప్పిన 44 లక్షల టన్నులకుసంబంధించి ఫిగర్స్ వచ్చాయి. 10 లక్షల టన్స్ యిచ్చిందీ, ఖరీఫ్‌లో ప్రొక్యూర్ చేయవలసింది రెండూ కలిపితే సుమారు 20 లక్షల టన్స్ యిప్పుడు ప్రొక్యూర్ చేయవలసిన అవవసరం వున్నది. ఆఫిగర్స్ కూడా నేను యివ్వడం జరిగింది. 20 లక్షల టన్స్ ప్రొక్యూర్ చేయడం కోసం కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తున్నాము. నేను ప్రధానమంత్రితో మాట్లాడాను. ఈరోజు ఉదయం ఫుడ్ మినిష్టర్ ప్రశాంత్ కుమార్ తో వారి సెక్రటరీతో మాట్లాడాను. యఫ్‌సిఐ సియండితో కూడా మాట్లాడాను. ఈరోజు కేంద్రం ఏమి చెప్పిందంటే అనుకోని పరిస్థితుల్లో ఎక్కువగా ప్రొక్యూర్ చేయవలసి వచ్చింది. ఫైనాన్షియల్ యిబ్బందులు వచ్చాయి. అప్రాప్రియేషన్ బిల్ కూడా పెట్టలేదు. అప్రాప్రియేషన్ బిల్ పెడితే తప్ప డబ్బు రిలీజ్ కాదు అని చెప్పడం జరిగింది. ఆ వుద్దేశంతో ప్రాబ్లమ్స్ క్రియేట్ చేశారు . మేము ఏమి చెప్పామంటే మీరు పూర్తిగా స్టాప్ చేస్తే యిబ్బందులు వస్తాయి. ఎవరయితే రైస్ మిల్లర్స్ వున్నారో వారు ప్రొక్యూర్ చేయడానికి సిద్ధంగా వున్నారు. అవసరమైతే కంటిన్యుయిటీ కోసం వారి నుండి లోన్ తీసుకోండి. వారు ప్రొక్యూర్ చేసి మీకు యిస్తారు, డబ్బు యివ్వండి అని అన్నాము. పెద్ద పెద్ద మిల్లర్స్ ప్రొక్యూర్ చేశారు. మిగతావారు చేయలేకపోయారు.

సా. 6.00

ఆ విధంగా మనం చూస్తే, ఈ రోజున రైస్ మిల్లర్లకు 347 కోట్ల రూ.లు ఇవ్వాలి. ఈరోజు కూడ నేను ఈ విషయమై మాట్లాడాను. అప్రాప్రియేషన్ అయింది కాబట్టి వీలైనంత తొందరగా ఎల్లుండి లోపల రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ డబ్బు కనుక ఇక్కడకు రాగల్గితే కొంతవరకు రిలీఫ్ వస్తుంది.

అదే మాదిరిగా అధ్యక్షా, ఇప్పటికే 44 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేశాం . ఈ నెలలోనే ఈ నాలుగైదు రోజుల్లో ఇంకొక లక్ష టన్నులు చేయాలని టార్గెట్ ఫిక్స్ చేశాం . ఒక్క ఏప్రెల్ నెలలోనే 9 లక్షల టన్నులు చేయమంటున్నాం . దానికి కూడ ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకున్నాం . మన రాష్ట్రంలో గోడౌన్స్ స్పేస్ సమస్య ఉంది. ఈ రోజున అన్ని గోడౌన్స్‌ల్లోనూ రైస్ ఫుల్‌గా ఉంది. గోడౌన్స్ విషయమై కూడ ఎప్పటికప్పుడు మేము మానిటరింగ్ చేస్తున్నాం . మన పి.డి.ఎస్.కు గాని, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు గాని ఉప్పుడు బియ్యం పంపిస్తున్నాం . వాటన్నింటిని క్లోజ్‌గా మానిటరింగ్ చేస్తున్నాం . ఈ విధంగా ఒక ప్రక్క మానిటరింగ్ చేసుకొంటూ, రాబోయే నెలలో 9 లక్షల టన్నుల ప్రొక్యూర్ చేయాలని మరో ప్రక్క కార్యక్రమం ఏర్పాటు చేసుకొంటున్నాం . నేను అయితే సోమవారం రోజున ఎఫ్.సి.ఐ. సెక్రటరీని రమన్నాను. వాళ్లు, మనం కూర్చోని ఈ మూడు నెలలో ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఏ విధంగా ప్రొక్యూర్ చేయాలో ఆలోచిస్తున్నాం . మొత్తం 26 లక్షల టన్నుల్లో ఏప్రెల్ నెలలో 9 లక్షలు, మరో ఏడెనిమిది లక్షల టన్నులు మే నెలలో, మిగిలిన నాలుగైదు లక్షల టన్నుల్ని జూన్‌లో చేయాలని కూడ ఒక కార్యక్రమం పెట్టుకున్నాం . ఒకవేళ ఇంకా అదనంగా అయిదు, పది లక్షల టన్నులు కొనించవలసిన అవసరం వస్తే, దానిని కొనవలసిందిగా, కేంద్రం మీద ఒత్తిడి తీసుకొనివస్తాం . అదే మాదిరిగా ఎం .టి.యు.1001 ఏదయితే ఉందో దానిని ఇంతకు మునుపు గ్రేడ్ -1 గా పెట్టి మార్చి నెల వరకు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. దాని గురించి కూడ నేను ప్రధానమంత్రితో మాట్లాడాను. ఆయన కూడ ఒప్పుకొన్నారు. ఖరీఫ్ సీజనులో ఏవయితే నార్మ్స్ ఫిక్స్ చేశారో వాటిని రబీ సీజన్‌లో కూడ కంటిన్యూ చేయాలని కోరితే, దానికి వాళ్లు ఒప్పుకున్నారు. ఎం.టి.యు.1001కు, స్వర్ణమసూరికి 540 రూ.లు వచ్చే విధంగా మాట్లాడాం . దానికి కూడ ఆర్డర్స్ ఇస్తామంటున్నారు. అయితే మంత్రిగారు బంధువులెవరో చనిపోతే హిమాచల్‌ప్రదేశ్ వెళ్లారని చెప్పారు. నేను హిమాచల్‌ప్రదేశ్‌కు కూడ ఫోన్ చేస్తే, ఇంకా మంత్రిగారు రీచ్ కాలేదని చెప్పారు. దాంతో నేను సెక్రటరీతో మాట్లాడితే, రెండవ తారీఖు లోపల చేస్తామన్నారు. రెండవ తేదీ వరకు కాదు, ఈ రోజే క్లియర్ చేయాలని లేకపోతే ఇబ్బందులు వస్తాయని చెప్పాను. ఆ విధంగా స్వర్ణమసూరికి, ఎం .టి.యు.1001 రకాలకు 540 రూ.లు ఇస్తామన్నారు. స్వర్ణమసూరిని అయితే ఖరీఫ్‌లో ఏ-గ్రేడ్ క్రింద పెట్టకపోయినా రూ.540 లు ఇచ్చారు. దానిని రబీలో ఇవ్వకపోతే మనం మాట్లాడవచ్చు.....

శ్రీ టి.జీవన్‌రెడ్డి : ఇంకా ఎప్పుడు మాట్లాడుతారు? పంట చేతిలో నుండి జారిపోయింది. గౌ.ముఖ్యమంత్రిగారు ఆపిస్తాను అంటే ఎట్లా ఆపిస్తారు? దయచేసి వినండి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : జీవన్‌రెడ్డిగారు, మీరు క్లారిఫికేషన్‌లో అడగండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అదే చెపుతున్నాను వినండి. అదే మాదిరిగా అధ్యక్షా, అడ్‌మిక్చర్ యొక్క శాతాన్ని 10 నుండి 13 శాతానికి ఇవ్వమని చెప్పాం . దానికి కూడ ఆర్డర్స్ ఇస్తామన్నారు అని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే మాదిరిగా, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్ల బాయిల్డ్ రైస్ లేదు. కాబట్టి, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు పంపించమని చెప్పాం . ఆ విధంగా కొంతవరకు గోడౌన్స్ ప్రాబ్లమ్ తీరుతుంది. అంతేకాకుండా, రబీ సీజన్‌లో బాయిల్డ్ రైస్ వచ్చే అవకాశం ఉంది. ఎక్కడయితే బాయిల్డ్ రైస్ కంజంప్షన్ ఎక్కువుగా ఉందో, ఆ మార్కెట్‌కు పంపిస్తే, కొంతవరకు గోడౌన్స్ స్పేస్ ప్రాబ్లమ్ తగ్గుతుంది. దాని గురించి కూడ నేను లెటర్ పంపిస్తున్నాను. ఆ విధంగా వర్కవుట్ వచేస్తున్నాం .

శ్రీ టి.జీవన్‌రెడ్డి : ఇంకా ఎప్పుడు మాట్లాడుతారు? పంట చేతిలో నుండి జారిపోయింది. గౌ.ముఖ్యమంత్రిగారు ఆపిస్తాను అంటే ఎట్లా ఆపిస్తారు? దయచేసి వినండి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : జీవన్‌రెడ్డిగారు, మీరు క్లారిఫికేషన్‌లో  అడగండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అదే చెపుతున్నాను వినండి. అదే మాదిరిగా అధ్యక్షా, అడ్‌మిక్చర్ యొక్క శాతాన్ని 10 నుండి 13 శాతానికి ఇవ్వమని చెప్పాం . దానికి కూడ ఆర్డర్స్ ఇస్తామన్నారు అని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే మాదిరిగా, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్ల బాయిల్డ్ రైస్ లేదు.  కాబట్టి, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు పంపించమని చెప్పాం .  ఆ విధంగా కొంతవరకు గోడౌన్స్ ప్రాబ్లమ్ తీరుతుంది. అంతేకాకుండా, రబీ సీజన్‌లో బాయిల్డ్ రైస్ వచ్చే అవకాశం ఉంది. ఎక్కడయితే బాయిల్డ్ రైస్ కంజంప్షన్ ఎక్కువుగా ఉందో, ఆ మార్కెట్‌కు పంపిస్తే, కొంతవరకు గోడౌన్స్ స్పేస్ ప్రాబ్లమ్ తగ్గుతుంది.  దాని గురించి కూడ నేను లెటర్ పంపిస్తున్నాను.  ఆ విధంగా వర్కవుట్ వచేస్తున్నాం .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : జీవన్‌రెడ్డిగారు, మీరు క్లారిఫికేషన్‌లో  అడగండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అదే చెపుతున్నాను వినండి. అదే మాదిరిగా అధ్యక్షా, అడ్‌మిక్చర్ యొక్క శాతాన్ని 10 నుండి 13 శాతానికి ఇవ్వమని చెప్పాం . దానికి కూడ ఆర్డర్స్ ఇస్తామన్నారు అని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే మాదిరిగా, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్ల బాయిల్డ్ రైస్ లేదు.  కాబట్టి, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు పంపించమని చెప్పాం .  ఆ విధంగా కొంతవరకు గోడౌన్స్ ప్రాబ్లమ్ తీరుతుంది. అంతేకాకుండా, రబీ సీజన్‌లో బాయిల్డ్ రైస్ వచ్చే అవకాశం ఉంది. ఎక్కడయితే బాయిల్డ్ రైస్ కంజంప్షన్ ఎక్కువుగా ఉందో, ఆ మార్కెట్‌కు పంపిస్తే, కొంతవరకు గోడౌన్స్ స్పేస్ ప్రాబ్లమ్ తగ్గుతుంది.  దాని గురించి కూడ నేను లెటర్ పంపిస్తున్నాను.  ఆ విధంగా వర్కవుట్ వచేస్తున్నాం .

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అదే చెపుతున్నాను వినండి. అదే మాదిరిగా అధ్యక్షా, అడ్‌మిక్చర్ యొక్క శాతాన్ని 10 నుండి 13 శాతానికి ఇవ్వమని చెప్పాం . దానికి కూడ ఆర్డర్స్ ఇస్తామన్నారు అని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే మాదిరిగా, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్ల బాయిల్డ్ రైస్ లేదు.  కాబట్టి, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు పంపించమని చెప్పాం .  ఆ విధంగా కొంతవరకు గోడౌన్స్ ప్రాబ్లమ్ తీరుతుంది. అంతేకాకుండా, రబీ సీజన్‌లో బాయిల్డ్ రైస్ వచ్చే అవకాశం ఉంది. ఎక్కడయితే బాయిల్డ్ రైస్ కంజంప్షన్ ఎక్కువుగా ఉందో, ఆ మార్కెట్‌కు పంపిస్తే, కొంతవరకు గోడౌన్స్ స్పేస్ ప్రాబ్లమ్ తగ్గుతుంది.  దాని గురించి కూడ నేను లెటర్ పంపిస్తున్నాను.  ఆ విధంగా వర్కవుట్ వచేస్తున్నాం .

అదే మాదిరిగా,  వెస్ట్‌గోదావరి, ఈస్ట్ గోదావరి, నెల్లూరు, కరీంనగర్, నల్గొండ, కృష్ణా  ఈ ఆరు జిల్లాల్లో ఎక్కువుగా రైస్ కొనవలసిన అవసరం ఉంది. ఖరీఫ్ పంటను చాల వరకు మనం డిస్పోజ్ చేశాం . కాని రబీలో కనుక మీరు చూస్తే, ఈ అయిదు జిల్లాల్లో , వెస్ట్ గోదావరి జిల్లాలో 2 లక్షల 64 వేలు, ఈస్ట్ గోదావరి జిల్లాల్లో 1 లక్షా, 75 వేలు,  కృష్ణా జిల్లాలో 2 లక్షల 15 వేలు, నల్గొండ జిల్లాలో 3 లక్షల 35 వేలు, కరీంనగర్ జిల్లాలో 2 లక్షల 93 వేలు, నెల్లూరు జిల్లాలో 1,17,555 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనాలి. అందుకని కలెక్టర్లందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాం.  నేను కూడ కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాను.  మినిస్టర్‌గారిని కూడ కాన్‌సన్‌ట్రేట్ చేయాలని చెప్పాను. ఎందుకంటే ఇటువంటి సమయంలో ఒక కన్‌ఫ్యూజన్ ఉన్నప్పుడు, ఒక క్రైసిస్ మూమెంట్ ఉన్నప్పుడు  కొంత మంది వ్యాపారస్తులు ఎక్స్‌ప్లాయింట్ చేసే అవకాశం ఉంటుంది. అవసరమయితే రైతాంగం రెండు, మూడు రోజులు వేయిట్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఇబ్బందులు  లేవని నేను చెప్పడం లేదు. ఇబ్బందులున్నాయి. ఎప్పుడయితే ఇబ్బందులున్నాయో రైతాంగాన్ని కూడ మనం ఎడ్యుకేట్ చేయాలి.  వారికి న్యాయం జరిపించి, ఒకటి, రెండు రోజులు లేటు అయినా ధర వచ్చే వరకు వాళ్లను ఉండమని చెప్పితే తప్పకుండా న్యాయం జరుగుతుంది . అందుకనే  ఎల్లుండి సాయంత్రానికి రైస్ మిల్లర్స్‌కు ఇవ్వవలసిన డబ్బును ఇస్తామంటే కూడ  ఎల్లుండి మార్నింగ్‌కల్లా ఇవ్వమని చెప్పాను.  ఎందుకంటే మళ్లీ శని, ఆదివారాలు వస్తున్నాయి.  అదే విధంగా రెండవ తేదీ శ్రీరామనవమి వస్తున్నది. వరుసగా హాలిడేస్ వస్తున్నాయి. ఆ రోజు కూడ నష్టం వస్తుందనే ఉద్దేశ్యంతో  ఈవెనింగ్ కాదు మార్నింగే ఇవ్వమని చెప్పడం జరిగింది. ఆ విధంగా మన చేయవలసిన అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం . నేను మీ ద్వారా రైతాంగానికి కూడ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఆరు జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన

ఆదేశాలిచ్చాను. ఎక్కడయితే ఎం.ఎస్.పి. రాలేదో అక్కడంతా మీరు ఆలోచించి, అవసరమయితే ఎఫ్‌సిఐ ద్వారా కాని సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా కాని, మార్క్ఫెడ్ ద్వారా కాని పర్చేజింగ్ సెంటర్స్ పెట్టి కొనుగోలు చేయమని చెప్పాం . ఆ విధంగా ప్రైజ్ రావడం కోసం అన్ని చర్యలు తీసుకొంటున్నాం . ఆ విధంగా వాళ్లకు చెప్పడమే కాకుండా, డే టు డే మేము మానిటరింగ్ చేస్తున్నాం .

మన రాష్ట్రంలో గోడౌన్స్ స్పేస్ చాల తక్కువుగా ఉంది. వీటిలో 15 లక్షల టన్నుల అదనపు సరుకు నిలువ చేసే విధంగా అదనంగా స్పేస్ క్రియేట్ చేయడం కోసం ఎఫ్‌సిఐ తో కూడ మాట్లాడటం జరిగింది. దానికి టెండర్సు పిలిచాం . అయితే 15 లక్షల టన్నులకు పిలిస్తే, 8 లక్షల టన్నుల వరకు స్టోర్ చేసేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. అవన్నీ మాట్లాడుతున్నాం . ఇన్‌సెంటివ్ పెట్టాం . ఆ విధంగా వీలైనంత తొందరగా వస్తే, ఈ సీజన్‌లో కాకపోయినా, నెక్స్ట్ సీజన్‌కు అయినా మనకు ఉపయోగపడాతాయి. మీ ద్వారా నేను గౌ.సభ్యులకు కూడ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయాన్ని చాల సీరియస్‌గా తీసుకున్నది. 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మనం ఏదయితే కొన్నిచ్చాలో, మిగతా అయిదు, పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా కొనాలని చెప్పి ఒక లెటర్ కూడ వ్రాశాం . కేంద్రంతో సంప్రదిస్తున్నాం . నేను మీ ద్వారా కోరేదేమిటంటే, మీ, మీ నియోజకవర్గాల్లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ కేంద్రాల్ని పెట్టించి, ఎం .ఎస్.పి. రాకపోతే గట్టిగా చర్యలు తీసుకొని, అక్కడ ఉన్న రైతాంగాన్ని సంసిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఎం .ఎస్.పి. రావడం కోసం ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నాలు చేస్తుంది. ఇది తాత్కాలికంగా తీసుకోవలసిన చర్యలు . ఇకపోతే దూరదృష్టితో ఆలోచించవలసింది డబ్ల్యూ.టి.ఓ. ఇప్లికేషన్స్ గురించి. వీటి గురించి నేను ప్రధానమంత్రికి కూడ లెటర్ వ్రాశాను. దీనిపైన ఛీఫ్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌ను పెట్టమన్నాం . అందరూ చర్చించవలసిన అవసరం ఉంది. డబ్ల్యూ.టి.ఓ. మీద సంతకాలు పెట్టింది ఎవరు అనే సమస్యతో నిమిత్తం లేకుండా డబ్ల్యూ.టి.ఓ. ఇప్లికేషన్స్‌ను ఏ విధంగా సమర్థవంతంగా ఎదుర్కోవాలి, రైతుల్ని ఏ విధంగా కాపాడుకొంటాం అనే విషయాలపై చర్చ జరపాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా పార్లమెంట్‌లో కూడ చెప్పడం జరిగింది. ఇంకా మీటింగ్ పెట్టలేదు. వీలైనంత తొందరలో పెట్టమని ఆయన్ని డిమాండ్ చేస్తున్నాం .ఆ విధంగా ఒక ప్రక్క డబ్ల్యూ.టి.ఓ. ఇప్లికేషన్స్ గురించి చర్చించడం, మరొక ప్రక్క ఎఫ్‌సిఐ ద్వారా ప్రొక్యూర్ చేయడం . రెండవది ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం వారు కొత్తగా కొన్ని ఆంక్షలు పెట్టారు. ఎన్నో సంవత్సరాల నుండి మనం వేరే రాష్ట్రాలకు, కేంద్రానికి కావాలంటే మనం బియ్యం సరఫరా చేశాం . అయితే రాబోయే రోజుల్లో మేము ప్రొక్యూర్ చేయం, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రొక్యూర్ చేసుకోండని, ఎఫ్‌సిఐ తన బాధ్యతల నుండి తప్పించుకొనే విధంగా మాట్లాడుతున్నారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ప్రొక్యూర్ చేయలేదు. దానికి తగిన యంత్రాంగం కూడ లేదు, మేము కనుక ప్రొక్యూర్ చేయడం స్టార్ట్ చేస్తే ఇబ్బందులు వస్తాయి అని చెప్పడం జరిగింది. కొన్నిసార్లు కొన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, ఎఫ్‌సిఐ వాళ్లే కొంత సబ్సిడీ ఇస్తున్నారు. మన పి.డి.ఎస్.కు కావలసిన 22,30 లక్షల టన్నుల బియ్యాన్ని మనం తీసుకున్నాం . ఈ రోజున పి.డి.ఎస్ . ద్వారా బిలో పావర్టీ లైన్ వారికి 8 నుండి 9 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నాం . మిగిలింది ఎ.పి.ఎల్. ప్రైజ్‌కు అక్కడ నుండి మనం బియ్యాన్ని తీసుకొంటున్నాం . మనం రైస్ మిల్లర్స్ నుండి ప్రొక్యూర్ చేసి కేంద్రంలోని ఎఫ్‌సిఐకి ఇస్తున్నాం . ఎఫ్‌సిఐ ద్వారా మళ్లీ పి.డి.ఎస్.కు తీసుకొంటున్నాం . ఈ సిస్టమ్ కంటిన్యూ కావాలి. దీనిపైన కూడ చర్చించవలసిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో కూడ ఒకేసారి ప్రొక్యూర్ చేయమంటే రైతాంగం ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. కాబట్టి వీటన్నింటి గురించి రాజకీయాలకు అతీతంగా ఆలోచించి, రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకోగల్గుతామో అన్ని విధాల ఆదుకోవడానికి అందరూ సహకరించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.
సా. 6.10

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం) :– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా విషయాలను చాలా విపులంగా చెప్పారు. ప్రభుత్వం ఏ రకంగా రైతులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిందనే విషయాన్ని మీ ద్వారా సభకు ప్రజానీకానికి తెలియజేసినప్పటికీ కూడా ఈ రోజున పెరిగినటువంటి భూమి విస్తీర్ణం గానీ, దానికి తగినంతగా పెరిగినటువంటి పంటగానీ ఈ

రోజు ఎక్కువగా ఈ రాష్ట్రంలో ఉత్పత్తి చేయడం జరుగుతోంది. ఒక్క ఆంధ్ర రాష్ట్రమే అన్నపూర్ణ అది మన ఒక్క రాష్ట్రానికే కాకుండా భారత దేశానికి అన్నపూర్ణగా భావించబడి అన్నదానాన్ని ప్రసాదిస్తున్నది. అలాంటి ఈ రాష్ట్రానికి , ఈ నాటి రైతులకు ఈ విధమైన ఇబ్బందులు కలుగడానికి డబ్ల్యుటిఓ ఒక కారణమని ప్రజలందరికీ తెలిసినప్పటికీ, కూడా వాటిని దృష్టిలో పెట్టుకోకుండా, ఈ నాడు పూర్తిగా కోస్తాజిల్లాల్లో, కృష్ణా జిల్లాలో ఫస్ట్ క్రాప్ అయితే 13 లక్షల ఎకరాలలో కృష్ణా నది క్రింద వేసే అవకాశం వుంది. అదే విధంగా సెకండ్ క్రాప్ అయితే సుమారు 4 లక్షల ఎకరాలు పంట పండించే అవకాశం వుంది. ఈనాడు ఈ ప్రొక్యూర్‌మెంట్ ఎఫ్‌సిఐ ద్వారా యిచ్చిన లెక్కల ప్రకారం కృష్ణాజిల్లాలో కొనవలసిన ధాన్యాన్ని కొనలేదన్న భావన ప్రజలలో వుంది. అందుకే ఈ వేళ 10 లక్షల మెట్రిక్ టన్స్ పెరిగింది. దీనిలో ఈనాడు సుమారు ఒక లక్షా 50 వేల మెట్రిక్ టన్స్ కృష్ణాజిల్లా నుంచి కొనుగోలు చేయకపోతే రైతుల పరిస్థితి దయనీయంగా వుంటుంది . కృష్ణా జిల్లా, ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఈ పంట కొనుగోలు చాలా తక్కువ. కాబట్టి ఈ ధాన్యం కొనుగోలు చేయాలి. కొనుగోలు తక్కువగా వుంది. ఎందుకంటే క్రాప్ కటింగ్ మొదలు పెట్టారు. నిన్న మొన్న మేము ఊళ్లకు వెడితే ఎవరూ కూడా ధాన్యం విషయంలో 75 కె.జి.లు రూ. 340,రూ. 350 అంటున్నారు. కొనవలసిన ధర రూ. 382 సెకండ్ గ్రేడ్ నుంచి, ఫస్ట్ గ్రేడ్ నుంచి రూ. 405 కు కొనవలసిన పరిస్థితి వుంది, 1001 సోనా మసూరి కొనలేని పరిస్థితి వుంది. కాబట్టి దానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంకా చర్యలు తీసుకుని ఆ విధంగా ఎఫ్‌సిఐ ద్వారా అన్నారు. దీనిని ప్రారంభించలేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవలసిన పరిస్థితి వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ విధంగా కృష్ణా జిల్లా రైతులను ఆదుకోవలసిందిగా మరొకసారి మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ప్రసంగం వింటే , అసలు రాష్ట్రంలోనే సంక్షోభం లేదని, రైతాంగం అంతా చాలా సుభిక్షంగా వుంటున్నారనీ, వారి పంటలకూ ఖచ్చితమయిన రేట్లు లభిస్తున్నాయన్నట్లు అనిపిస్తోంది. అధ్యక్షా, నేను గుర్తు చేస్తున్నాను. పోయిన సెషన్‌లో దాదాపు ఆరు మాసాల క్రితం జరిగిన సెషన్‌లో నాగం జనార్ధన రెడ్డి చాలా గట్టిగా చెప్పారు. బల్ల గుద్ది చెప్పారు. ప్రభుత్వం తరఫున ఎట్టి పరిస్థితుల లోనూ ఏ విధమైన యిబ్బంది ఉండదు అని. నూటికి నూరు పాళ్లు రైతుల దగ్గర ధాన్యం కొనిపిస్తామని, మినిమం సపోర్ట్ ప్రైస్‌కు కొనకపోతే మిల్లర్స్‌ను అరెస్టు చేస్తామన్నారు. మీరు ఎంతమంది మిల్లర్స్‌ను అరెస్టు చేశారు? అంటే ఇంత వరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. మిల్లర్స్‌ను అరెస్టు చేయమని మా ఉద్దేశ్యం కాదు. రైతులకు గిట్టు బాటు ధర ఇప్పించారా, లేదా? అంటే గడచిన ఎక్స్‌పీరియన్స్‌ను బట్టి చూస్తే యింతకన్నా భయంకరమైన ఎక్స్‌పీరియన్స్ మరొకటి లేదు. అక్కడ పంజాబ్ మోడల్ కూడా ఇంప్లిమెంట్ చేస్తామని అన్నారు. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరులలో ఒక్కొక్క నెలా కనీసం 10 లక్షల టన్నుల ధాన్యం కొంటామన్నారు. కానీ అందులో కూడా రెండు భాగాలు చేసి , రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి రెండు భాగాలు ప్రొక్యూర్ మెంట్ సంస్థలు , ఒక భాగాన్ని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్ సంస్థలతో అంటే మొత్తం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి మూడు మాసాలకు కలిపి 30 లక్షల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొంటామన్న ఈ పెద్ద మనుషులు, ఈ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అంతా వీరి లెక్కల ప్రకారం 30 లక్షల టన్నులు కొనాలంటే మొత్తం 99 వేల టన్నులు మాత్రమే కొన్నారు. ఈ పరిస్థితి ఎలా వుందంటే , ఇది ఇంతకు ముందే మాకు తెలిసి కనీ వినీ ఎరుగని పరిస్థితి యిది . ఎవరైనా మిల్లర్స్ దగ్గరకు రైతు ధాన్యం తీసుకు వెళితే ఆ మిల్లర్స్ ధాన్యానికి సంబంధించిన ధర చెల్లించక పోతే మరో 15 రోజులకు, నెల రోజులకు దీనికి సంబంధించిన డబ్బు చెల్లిస్తామని అన్నది యింతకు ముందు చూశాము. కానీ ఈ వాళ మార్చి 5 వ తారీకున నుంచి ఈ రాష్ట్రంలో పరిస్థితి మిల్లర్స్ దగ్గరకు రైతు ధాన్యం తీసుకు వెళితే వారికి ధాన్యంతోబాటు డబ్బు చెల్లించక పోగా, అలా అతను ధాన్యాన్ని వారికి యివ్వడానికి రూ. 100 తో ఒక స్టాంప్ పేపర్ మీద ఎఫ్‌సిఐ ని ఎడ్రస్ చేస్తూ రాయించవలసివుంది. అందులో అయ్యా , మీరు ఎప్పుడు డబ్బు యిస్తే అప్పుడు డబ్బు తీసుకొంటాము. మిమ్ములను డబ్బు యివ్వమని అడగము. ఒక వేళ లేటు అయినా ఆ డబ్బుకు సంబంధించిన వడ్డీ కూడా అడగము అని రాయవలసి వుంది. ఇదెక్కడి అన్యాయమండీ? రైతు ఎటువంటి దిక్కుమాలిన పరిస్థితులలో ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో వున్నాడో దయచేసి ఆలోచించండి. ఈ మిల్లర్స్ ఎఫ్‌సిఐ కి ధాన్యం సరఫరా చేయాలంటే ఎఫ్‌సిఐకి మిల్లరు ఏ విధంగా బాండ్

పేపర్ మీద రాసి యివ్వడం జరిగిందో అలాగే వీరు కూడా రాసి యివ్వాలి. మిల్లర్స్ ఏ అసోసియేషన్‌కి సంబంధించి వుంటారో వారు కూడా యిలా రాయ వలసిన అవసరం వుంది . ఇంత దయనీయమైన పరిస్థితిలో రైతులు వుంటే ఈవేళ కూడా కనీసం క్వింటాల్ ఒక్కింటికీ రూ. 70 లేక 80 రూపాయలు తక్కువ వస్తూ వుంటే దాని గురించి రియలైజేషన్ వస్తూ వుంటే పట్టించుకున్న పాపాన పోలేదు. 10 , 15 రోజుల క్రితం ఇదే అసెంబ్లీలో మా ముదినేపల్లి శాసన సభ్యులు పిన్నమనేని వెంకటేశ్వర రావు చాలా గట్టిగా ఈ విషయమై అడిగారు. అయ్యా, నెలాఖరుకల్లా 1001 వెరయిటీ ధాన్యానికి సంబంధించిన రూ. 540 రేటు యిచ్చారు. ఆనాడు దానికున్న లిమిటేషన్ ఈ నెలాఖరుకు అయిపోతుంది. నెలాఖరు అయిపోతోంది . అసలు రబీ ధాన్యం వచ్చేది అంతా ఈ నెలాఖరుకే , ధాన్యం వచ్చే సరికి పోయిన ఖరీఫ్ పంటలో ఏవిధమైన పరిస్థితి వుందో మళ్లీ అదే పరిస్థితి వస్తుంది . దానిని తప్పించండని చాలా గట్టిగా చెప్పారు. మంత్రి గారు చాలా గట్టిగా ఎట్టి పరిస్థితులలో ఈ నెలాఖరుకు తెప్పిస్తామని అన్నారు. ఇప్పుడు ముఖ్య మంత్రి గారు అంటున్నది, శాంతకుమార్‌కి ఫోన్ చేశాము, ఆయన గారి బంధువు చనిపోయాడు, అందువల్ల అతను హిమాచల్ ప్రదేశ్ వెళ్లడం జరిగింది. అతను నాలుగు రోజులలో వస్తారట, ఇంతలోపు సెక్రటరీ గారితో మాట్లాడారట, ఏమిటిదంతా? రైతులు బాధలు చూస్తే ఈ ప్రభుత్వానికి స్పందన కలుగదా అని అడుగు తున్నాను. 15 రోజులుగా మేము యింత గట్టిగా ఇదే అసెంబ్లీలో అడుగుతూ వుంటే , మీరు ఎందుకు పట్టించుకోలేదు? రబీకి సంబంధించిన ధాన్యం అరైవల్స్ రాబోయే రెండు , మూడు రోజులు పడుతుంది. ఎందుకు యింత క్యాజువల్ ? ఎందుకింత కాలస్? ఇంత అన్యాయమైంది , లెక్కలేనితనం ఏ ప్రభుత్వంలోనూ, ఎప్పుడూ మేము చూడలేదు. దయచేసి రైతుల పట్ల స్పందించండి. రైతుల యిబ్బందులను గూర్చి ఆలోచించండి. మార్క్‌ఫెడ్ గానీ, మరొక రాష్ట్రానికి సంబంధించిన కొనుగోలు ఏజన్సీకి సంబంధించి కొనుగోలు చేయండి రూ. 120 కోట్లు రిజర్వు బ్యాంకు డబ్బు యిస్తామంటే అడ్వాన్స్ మీరు ఎంత తీసుకున్నారు, ఎప్పుడు తీసుకున్నారు, ఎంత ఖర్చు పెట్టారని అడుగుతున్నాను. ఎంత తీసుకున్నదీ మాకు తెలియదు. కానీ ప్రొక్యూర్ మెంట్ అంతా మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేవలం 56 వేల టన్నులు దయచేసి క్యాటగారికల్‌గా రైతులకు ప్రయోజనం జరిగేలా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. పెదరత్తయ్య :- అధ్యక్షా, ఎక్కువగా ప్రొక్యూర్‌చేయవలసింది 5 జిల్లాలే అని ముఖ్య మంత్రి గారు చెప్పారు. మా గుంటూరు జిల్లా లో కూడా 1.8 లక్షల టన్నులు వుంది. అది కూడా కొనుగోలు చేయవలసి వుంది. ఆ 5 జిల్లాలతో బాటు చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర రావు (బుగ్గారం) :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు 1001 సోనా మసూరి గురించి యిప్పిస్తామన్న మాట చెప్పారు. గతంలో ప్రభుత్వం ప్రకటించే వరకు రైతుల దగ్గర వున్న ధాన్యం అంతా రైసు మిల్లర్స్ దగ్గరకు పంపిన తరువాత రైతులకు లాభం రాలేదు. భవిష్యత్తులో అయినా తొందరగా చేస్తే రైతులకు లాభం వస్తుంది. మా వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వుంది. ఐడి క్రాప్స్‌కి వెళ్లమని బలవంతంగా ఐడి క్రాప్స్ పెట్టించారు. ఇందులో మక్కలు పండాయి. రైతుల దగ్గరకు వచ్చాయి. వా రికి గిట్టుబాటు ధర రాలేదన్నారు. రూ. 440 యిప్పించడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవంలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము. చాలా ముఖ్యమయిన విషయం . కరీంనగర్ లో ఎక్కువగా మెయిజ్ పండు తున్నది . అందుకు గాను తగు చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

సా 6 . 20

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, రైతులకు సరైన ధాన్యంధర రావడం కొరకు మనం ఇంటర్‌స్టేట్ రెస్ట్రిక్షన్ కారణంగా భావించి దానిని ఈ మధ్య తీసివేశామని అన్నారు . సివిల్ సప్లయిస్ యాక్ట్ గానీ , ఎస్సెన్షియల్ కమొడిటీస్ యాక్ట్ గానీ దీనికి వర్తించకుండా ఫ్రీగా ట్రాన్స్‌పోర్టు జరుగుతుంది . దీనివలన రైతులకు లాభం కలుగుతుందనే అభిప్రాయం ఉంది . ఈ చట్టాన్ని ఎత్తివేసే ఆలోచన చేస్తారా ? అలాగే మినిమం సపోర్ట్ ప్రైస్ దొరకాలంటే మిగతా

రాష్ట్రాల కంటే మన దగ్గర ప్రొడక్షన్ తక్కువగా ఉండడానికి మంచి సీడ్ పెట్టాలని పోయినసారి చెప్పారు. దానిపై ఏమిచర్యలు తీసుకున్నారు. ఎఫ్‌సి ఐ దారా మనం కూడా పంజాబ్ తరహాలో ధాన్యం కొనుగోలు చేయాలనే ప్రతిపాదనను పెట్టారు.. దానివలన రైతులకు నష్టం కలుగుతుందనే అభిప్రాయం ఉంది. అది వాస్తవం కాదా ? పంజాబులో ఉన్న సదుపాయాలు, మార్కెట్‌కు తేవడం కొరకు బ్యాగ్‌లు, ట్రాన్స్‌పోర్టు ఉచితంగా చేస్తున్నారు. మార్కెట్లోకి వచ్చిన ధాన్యంలో చెత్త ఉంటే క్లీనింగ్ మిషన్లు పెట్టారు.. కొన్ని ఏజెన్సీలు 4 డిపార్ట్‌మెంట్లు ఎఫ్‌సి ఐ, సివిల్ సప్లయిస్, మార్క్‌ఫెడ్ వంటి సంస్థ వంటివి మొత్తం నాలుగు శాఖలు కలిసి ఒకరోజు ఒక్కొక్క స్థలం చూసుకుని కొనడానికి కమీషన్ ఏజెంట్లను మధ్యలో పెట్టారు. ఆ రకమైన సదుపాయం కేవలం తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో ఉంది. ఆంధ్రలో లేని విషయం వాస్తవమేనా ? మార్కెటింగ్ ఫెసిలిటి క్రియేట్ చేయడానికి ఈ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేస్తున్నది ? ఇంతకు ముందు ఎఫ్‌సి ఐ బియ్యం కొనే పద్ధతి ఉండేది అలా కాకుండా ధాన్యం కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోతున్న విషయం వాస్తవమేనా ? ఈ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రముఖులను, ఎక్స్‌పర్ట్స్‌ను, ట్రేడర్స్‌ను, రైతులను పిలిచి నిర్ణయం తీసుకుంటారా ? అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మిల్లర్లు సరైన ధర ఇవ్వడంలేదని చెప్పారు. మిల్లర్ల ద్వారా సరైన ధర ఇప్పించడానికి చర్యలు తీసుకుంటామని జనార్ధన రెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. సరైన ధర ఇవ్వనివారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? వారి లైసెన్సులు క్యాన్సిల్ చేశారా ? మిల్లర్ల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

శ్రీ బి. దుర్గాప్రసాద రావు (గూడూరు) : అధ్యక్షా, నెల్లూరుజిల్లాలో 2 లక్షల 60 వేల టన్నుల ప్రొక్యూర్‌మెంటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఇప్పటివరకు 1 లక్ష 40 వేలు మాత్రమే ప్రొక్యూర్ చేయడం జరిగింది. ఖరీఫ్ లేటుగా ప్రారంభం అయినందున మిగతా జిల్లాల కంటే మా నెల్లూరు జిల్లాలో మార్చి చివరి వరకు కోతలు పూర్తి అవుతాయి. ఉన్న ధాన్యం సెంటర్లకు తీసుకుని వెళితే సరిగాలేదని తిప్పి పంపడం జరిగింది. చివరకు 20 వ తేదీని తరువాత ప్రొక్యూర్‌మెంట్ చేయమని చెప్పారు. ఆ తరువాత 31వ తేదీ నుండి క్లోజ్ చేస్తున్నామనీ, ఆ లోపలనే ధాన్యం తేవాలని ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఒక టార్గెట్ ఫిక్స్ చేసినట్లుగా మాట్లాడుతున్నారు. మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే, రెవిన్యూ, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్స్‌ను కోఆర్డినేట్ చేసినట్లయితే గ్రామాలలో కి వెళ్లి సరైన ధాన్యం ప్రొక్యూర్ చేసుకోడానికి వీలుంటుంది. ఆరకంగా చేస్తారా ? ఉన్న రైసు మిల్లర్స్ ఇప్పటివరకు ఏదయితే ప్రొక్యూర్ చేశారో వారు ఇంతవరకు పేమెంట్ చేయలేదు. ఈ 31 వరకు క్లోజ్ అవుతుంది ఆ తరువాత డబ్బులు వస్తాయో రావో తెలియని పరిస్థితి ఉంది. వారు రైతుల దగ్గర నుండి ఇమీడియట్‌గా తెచ్చి ప్రొక్యూర్ చేశారు. వారికి ఏమన్నా రక్షణ కల్పిస్తారా ? అని అడుగుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, ఈ మార్చి 31 నాటికి 1001 , స్వర్ణమసూరి లాంటి వాటిని కొనే టైం ఐపోయింది. సెకండ్ క్రాప్‌కు సంబంధించి మా వరంగల్ జిల్లాలో ఐఆర్ 64, ఎర్రమల్లెలు, చైతన్య , హంస వంటి వంగడాలకు కనీస మద్దతుధర ఇస్తారా ? వీటిని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారాగాని, మార్క్‌ఫెడ్ ద్వారా గాని కొని రైతులకు న్యాయం చేస్తారా ? డిసెంబరు నెలలో ప్రభుత్వం చెప్పింది సివిల్ సప్లియిస్ సంస్థ ఎఫ్‌సి ఐ కలిసి రైతుల దగ్గర 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని 99 వేల మెట్రిక్‌టన్నులు మాత్రమే కొన్నారు. మరొక 20 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యం ఎగుమతి చేయడానికి కేంద్రప్రభుత్వం అనుమతిస్తుందని ఎన్నోసార్లు మంత్రులు చెప్పారు. ఎగుమతి కార్యక్రమం ఉందా లేదా ? రైతులకు గిట్టుబాటు ధర రావడానికి అవకాశం ఉందా లేదా ?

మిర్చి, మొక్కజొన్న లకు గిట్టుబాటు ధర లేదు . మిర్చి కొనేవారు లేరు . క్వింటాలు రు 2 వేలకు కొనడానికి ఇబ్బంది ఉంది . ప్రభుత్వం మిర్చికి కనీసం రు 3 వేలు మద్దతుధర ఇచ్చి కొనడానికి ఆలోచిస్తుందా ? తప్పనిసరిగా ప్రభుత్వం ముందుకువచ్చి మిర్చి క్వింటాలు రు 3 వేలకు కొనాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రెండు మూడు విషయాలు క్లియర్‌గా చెప్పాల్సిందిగా తమరిద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను . పోయిన సీజన్‌లో 80 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగితే 10 లక్షలు ఖరీదు చేస్తామని రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు అన్నాయి . ఆ ఫెయిల్యూర్‌కు కారణం ఏమిటి ? దీనిని ఏవిధంగా అధిగమిస్తారు ? మరొక విషయం ఒకవైపునుండి డబ్ల్యు టి వోను నిషేధించారు . కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎగుమతి చేయడం కోసం ఎటువంటి సబ్సిడి ఇవ్వకుండా బియ్యం ఎక్స్‌పోర్ట్ అయే పరిస్థితి లేదు . దీనికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారనేది చెప్పాల్సి ఉంది . ఇంకొక విషయం ఎఫ్‌సి ఐ ఖరీదు చేయమని చెప్పినదానిని వార్తాపత్రికలలో చూచి రైతులు బెంబేలెత్తిపోతున్నారు . ఖరీదుచేయడానికి ప్రయత్నం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు . కృష్ణాజిల్లాలో కళ్లాల దగ్గరనే ఎఫ్‌సి ఐ వారు కొనుగోలుచేసి స్టాక్ చేసుకుంటున్నారు . దానిని ఆనుకుని వున్న మా నల్గొండ జిల్లాలో ఆ విధంగా కొనుగోలు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు ? ఆ పద్ధతి నల్గొండ జిల్లాకు కూడా వర్తింపజేస్తే ఉపయోగంగా ఉంటుంది . ఎట్లా చెప్పినా రైతులు ఆందోళనలో ఉన్నారు . అన్యాయం జరుగుతోంది . ముఖ్యమంత్రిగారికి తెలుసు . సభలో చెప్పలేకపోయినా, అంతర్గతంగా ఆలోచిస్తే ఆ విషయం తెలుస్తుంది . వచ్చే సీజన్‌లో ఖచ్చితంగా యాక్ట్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? ఈ విషయాలు క్లియర్‌గా చెప్పాలని కోరుతున్నాను .

డా . జి ఉమ (తెనాలి) : అధ్యక్షా, ముఖ్యంగా మా తెనాలి ప్రాంతంలోని 5 మండలాల్లో అనుకోకుండా కురిసిన భారీవర్షాల వలన రంగుమారిన ధాన్యం రైతులు అమ్ముకోని పరిస్థితి ఉంది . ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రంగుమారిన ధాన్యం కొనుగోలు చేసేవిధంగా కృషిచేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ , దీంటో ధాన్యం కొనుగోలు చేసినదానికి మిల్లర్లు ఇంతవరకు రైతులకు డబ్బు ఇవ్వని పరిస్థితి ఉంది . అటువంటి వారిమీద వెంటనే తగినచర్య తీసుకుని వారిని ఆదుకోవాలని కోరుతున్నాను .

శ్రీ జి గడ్డెన్న (ముధోల్) : అధ్యక్షా, మన రాష్ట్రంలోగాని, దేశంలోగాని 60, 70 శాతం వరకు రైతులు వున్నారు . తమరు కూడా రైతే . గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా రైతే .
సా.6.30

ఇక్కడ వున్న వారిలో నూటికి 80, 90 మంది రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారం వున్నాము. నేను ఎవరినీ ఉద్దేశించి అనడం లేదు. ఎఫ్.సి.ఐ. కాని, మార్క్‌ఫెడ్ కాని, ధాన్యం కొనుగోలు గురించి నేను గౌరవ సివిల్ సప్లయ్ మినిస్టర్, జనార్ధన రెడ్డి గారిని రిక్వస్ట్ చేసిన తరువాత, నా ముందుగానే ఆయన కలెక్టర్ గారికీ, ఇతర అధికారులకు ఫోన్ చేసి తప్పకుండా కొనుగోలు చేయాలని చెప్పారు. వారి ప్రయత్నం ఎంత చేయాలో అంతా చేసారు. నేను వారిని కూడా తప్పు పట్టడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా నిజామాబాదు, వగైరా ప్రాంతాలలో రైతుల కష్టాలను తొలగించాలని తిరిగారు. చాలా సంతోషం.

కాని ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏ పంటా కూడా సరిగా పండలేదు. మా ప్రాంతంలో ముఖ్యంగా కాటన్ కాని, లేక ఏ ఇతర పంటైనా కాని సరిగా పండ లేదు. పండిన ధాన్యానికి కూడా సరియైన ధర లేదు. ఇంకా మీకు తెలుసో లేదో, నేను చీఫ్ కన్‌జర్వేటర్ గారికి కూడా చెప్పాను. వ్యవసాయం చేసే వారు వ్యవసాయం చేయాలా వద్దా అనే పరిస్థితికి వచ్చేసారు.

ఎందుకంటే పంటలు వేస్తే, అడవి పందుల సంఖ్య ఎంత పెరిగిపోయిందంటే, ఏ పంటనూ అవి దక్కనివ్వడం లేదు. రైతులు చాలా బాధలలో వున్నారు.

నేను ప్రాక్టికల్‌గా నా దగ్గర జరిగిన విషయాన్ని మీకు చెబుతున్నాను. ఎఫ్.సి.ఐ. వారు ధాన్యం కొనుగోలు చేయడానికి వచ్చినపుడు నేను మాట్లాడాను. వారు 300, 400 బస్తాలు తెస్తున్నారు. ఆ బస్తాలు అయిపోయిన తరువాత ఒక్కొక్క రైతు 10, 20 సార్లు తిరిగినా మళ్లీ బస్తాలు రావు, వారు మళ్లీ కొనుగోలు చెయ్యరు. ఈ సందర్భంగా గౌరవ సివిల్ సప్లయ్స్ మినిస్టర్ గారిని కోరేదేమిటంటే, మీరు మచ్చుకు రెండు జిల్లాలకు వెళ్లి, అక్కడ రైతులు మార్కెట్‌లో సరుకులు అమ్మిన వారిని విచారించండి. ప్రాక్టికల్‌గా వారి కష్టసుఖాలను గురించి తెలుసుకొంటే బాగుంటుంది, వారు ఎట్లా వున్నారు అనే దాని మీద మనకు ఒక ఐడియా వస్తుంది. అందువల్ల, అన్ని పంటలకూ ధరలు బాగా వచ్చేటట్లుగా చేయాలని కోరుతున్నాను.

ఇప్పుడు మొక్కలు వస్తున్నాయి. మొక్కలు దుయ్యాలంటే, కరెంటు దొరకడం లేదు. కరెంటు మెషిన్లకు కరెంటు దొరకడం లేదు. రు.2000, రు.3000, ఇవ్వాలంటే, రైతుకు డబ్బు లేదు. అందువల్ల మొక్కలు ఒలచడానికి కరెంట్ వారితో మాట్లాడి, మొక్కలు ఒలచడానికి సరిపోయే రేట్లు పెట్టాలని కోరుతున్నాను. రైతుల వల్లనే మనం ఇక్కడకు వచ్చాము కాబట్టి, వారిని బాగా చూసుకుంటే మంచిగా వుంటుందని చెబుతున్నాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో, రకరకాల పేర్లతో వివిధ రకాల వెరైటీస్ వస్తున్నాయి. కామన్ వెరైటీస్ వున్నాయి. ఎం.టి.యు.1001, ఎల్.ఆర్.2067, 2077, ఎం.టి.యు.7029, హంస, ఇటువంటి వేరియస్ నేమ్స్‌తో వేరియస్ వెరైటీస్ వున్నాయి. రైస్ మిల్లర్లు కొనేటపుడు కొన్ని కొన్ని బ్రాండ్లను ఎలిమినేట్ చేసి కొంటున్నారు. ఆ కామన్ వెరైటీలను కాని, బ్రాండ్లను కాని నోటిఫికేషన్ ద్వారా ఏవేవి కొనాలో తెలియజేయవలసిన అవసరం వుంది.

ముఖ్యమంత్రిగారు కాని, ఈ రాష్ట్ర ప్రభుత్వం కాని, తీసుకున్న కార్యాచరణ ప్రణాళికవల్లనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ఈ రాష్ట్రంలో ఈ మాత్రమైనా కొనడానికి ముందుకు వచ్చింది. అందుకు వారికి ముందుగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా 'గాట్' యొక్క డబ్లు.టి.ఒ.లో సంతకం పెట్టిన తరువాత 'గాట్' ప్రభావం గురించి కూడా చర్చించి వుంటే బాగుండేది. ఎందుకంటే, ఈవాళ, ఈ దేశంలో ఎక్స్‌పోర్ట్ కొనుగోలు తగ్గిపోయింది, రైస్‌కు సంబంధించి మార్కెట్ తగ్గిపోతోంది. ఎక్స్‌పోర్ట్ మార్కెట్‌లో మనం కంపీట్ చేయవలసిన అవసరం వుంది. ఈవాళ పాకిస్థాన్‌లో ఎఫ్.ఒ.బి. క్రింద ఒక మెట్రిక్ టన్ను 220 డాలర్లు వుంటే, మన రేటు 260 డాలర్లు వుంది. అంటే టన్నుకు దాదాపు రు.2000/- తేడా వస్తోంది. రు.2000/- తేడా వస్తోంటే, ఏ దేశం కూడా మన దగ్గర కొనదు. 'గాట్'లో కొన్ని విధాలుగా చెప్పడం జరిగింది. Various trade restrictions confronting imports, subsidies and other programmes including those that raise prices and farmers' income. Export subsidies and other methods used to make export artificial competition.

అందువల్ల, ఇది రాష్ట్ర ప్రభుత్వం చేతులలో లేదు. కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడం కోసం, వారి చేతులలో వున్నది కాబట్టి, వారు దీనిని ఇంప్లిమెంట్ చేయవలసి వుంది. నేను ఇందాకే చెప్పాను, ముఖ్యమంత్రిగారు లేరు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీస్‌ను ఎక్కువగా వేసి, దానిని ఎక్స్‌పోర్ట్స్ కోసం వాడుకోవలసిన అవసరం వుంది. సబ్సిడీస్ డైరక్ట్‌గా ఫార్మర్‌కు వెళ్లే విధంగా చూడవలసిన అవసరం వుంది. లేదా, కామన్ పూర్ ఫండ్‌ను ఏర్పాటు చేసి, కనీసం 3000, 4000 కోట్లను ఏర్పాటు చేసి, మిగులు ధాన్యాన్ని బయటకు ఎక్స్‌పోర్ట్ చేయడానికి సపోర్ట్ చేయవలసిన అవసరం వుంది.

తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, ముఖ్యమంత్రుల సమావేశం లోపలనే ఒక నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే, చెయ్యి దాటిపోతుంది. ఈవాళ క్వింటాల్ రు.410/- అంటే ఎవరూ కొనడం లేదు. రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా, 75

కె.జి.ల బస్తా రు.300, రు.325/- - అంతకు మించి ఎవరూ కొనడం లేదు. గతంలో ఒక పొరపాటు జరిగింది. ఆలస్యం అయ్యేసరికి, రైతులు నిలబెట్టుకోలేక అమ్మేస్తున్నారు. పంట కళ్లాం నుంచి మిల్లుకు వెళ్లిపోవాలి. అక్కడ ఆలస్యమైతే, అయిన కాడికి కొనే పరిస్థితి వుంది. వారిని ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం వుంది, యంత్రాంగాన్ని అప్రమత్తం చేయవలసిన అవసరం వుంది. దాని మీద ముఖ్యమంత్రిగారు తక్షణమే ఆదేశాలు జారీ చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి రిప్లయ్‌లో స్వర్ణ మసూరి గురించి క్లారిటీ రాలేదు. అది 'ఏ' గ్రేడ్‌గా గుర్తించబడకున్నా, గ్రేడ్ 'ఏ' కు వచ్చే మద్దతు ధరను ఇప్పించడం జరుగుతుందని చెప్పారు, అది ఎట్లా సాధ్యమవుతుందో తెలియడం లేదు. 1001, 31 మార్చికి ఎక్స్‌పైర్ అయిపోతుంది. దానిని పొడిగించడంతోపాటుగా స్వర్ణమసూరిని గ్రేడ్'ఏ' ఫైన్ వెరైటీగా గుర్తించబడడానికి తగు చర్యలు తీసుకోవాలి.

రెండో విషయం, ముఖ్యమంత్రి గారి యొక్క ఉద్దేశాలు, ప్రకటనలు బాగా కనపడుతున్నాయి, కాని అమలులో మాత్రం మనకేమీ కనిపించడం లేదు. కరీంనగర్ జిల్లా నుంచి 2 లక్షల గన్నీ బాగ్స్ పంజాబ్ రాష్ట్రానికి తరలించబడ్డాయి. ముఖ్యమంత్రిగారి జవాబులో అవి తిరిగి వచ్చాయని అంటున్నారు. అవి ఎప్పుడు తిరిగి వచ్చాయో తెలియదు. ఖరీఫ్ పంట సేకరణ విషయానికి వస్తే, తెలంగాణా జిల్లాలలోకెల్లా వరి ధాన్యాన్ని అత్యధికంగా ఉత్పత్తి చేసే జిల్లా అయితే, సేకరణ చేసింది 3222 మెట్రిక్ టన్నులు. అంటే మహబూబ్ నగర్ జిల్లాలో సేకరించిన దాని కంటే 1/3 వంతు. ఏ మాత్రమూ సాగు నీటి సౌకర్యం లేకుండా వుండే జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా అయితే, కరీంనగర్‌లో, 5 లక్షల ఎకరాలలో పంట వేయబడింది. రబీలో అయినా ఈ సంవత్సరం 10 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్‌లోకి వస్తుంది.

గతంలో దీనిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఆ విధంగా కాకుండా, అధికారులు బాధ్యత తో పనిచేసే విధంగా వుండాలంటే, గతంలో నిర్లక్ష్యం చేసిన అధికారులపై మీరు చర్య తీసుకోండి. ఎందుకు ఉపేక్షిస్తున్నారని అడుగుతున్నాను. మేము సెప్టెంబరు 27వ తేదీన డి.డి.ఆర్.సి.లో ఒక తీర్మానం చేస్తే, ముఖ్యమంత్రిగారు డిసెంబరు 6న కరీంనగర్ జిల్లాకు వచ్చేటంత వరకు జిల్లా కలెక్టర్ కాని, జిల్లా జాయింట్ కలెక్టర్ కాని ఎక్కడా ఒక్క మార్కెట్‌ను కూడా సందర్శించిన పాపాన పోలేదు. మీరు వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారు? రైస్ మిల్లర్లతో కుమ్మక్కవడమే దానికి కారణం. దయచేసి దీని మీద విచారణ చేయించండి.

దానితోపాటుగా పెద్దలు రత్నాకరరావు గారు చెప్పినట్లుగా మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ సేకరించాలి. కరీంనగర్ జిల్లాలో మొక్కజొన్న చాలా పంట వచ్చింది. ఈ రబీలో అయినా కాని రైతులకు ఇబ్బంది లేకుండా నష్టపోయిన వారు ఖరీఫ్‌లో నష్టపోయారు. ఇప్పుడు 550 ధర 440 కి వచ్చింది. రబీలో అయినా కాని ఆ విధంగా కాకుండా ప్రభుత్వం స్పందించాలని, మాటలకే పరిమితం కాకూడదని కోరుతున్నాను.

సా.6.40

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇప్పుడు కాగిత వెంకట్రావుగారు మాట్లాడుతూ, కృష్ణా జిల్లాలో అదనంగా 1,50,000 టన్నులు ప్రొక్యూర్ చేయాలి. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నేను స్పష్టంగా చెప్పాను. స్టేట్‌మెంట్ చూసినట్లయితే, ఇంతవరకూ 44 లక్షల మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్ చేశారు. ఇంకా 20 లక్షల మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్ చేయాలి. అందులోనూ కొంత బ్యాలెన్స్ రెండూ కలిపితే కృష్ణా జిల్లాలో 2,15,000 టన్నులు చేయాలి. ఇంతకుముందు 10 లక్షలో 1 లక్ష అక్కడే ఇచ్చాము. 1,15,827 టన్నులు ముందు కొనాలి. రెండూ కలిపి 2,15,000 మెట్రిక్ టన్నులు కొనవలసిన అవసరం ఉంది.సభ్యులందరికి విజ్ఞప్తి చెసెదేమంటే, ఈ సమస్య జఠిలంగా ఉంది. కాబట్టి మనందరం కలిసి ఏ విధంగా అందరికి ఇప్పించాలో ఆలోచించాలి. లేనిపోని విధంగా, రైతాంగానికి కాంపెన్‌సేషన్ క్రియేట్ చేసి ఎవరయితే మిల్లర్లు, వ్యాపారస్థులు ఉన్నారో , వారికి

అవకాశం ఇవ్వవద్దుఅని నేను అందరిని కోరుతున్నాను. ఈనాడు ఇక్కడ అసెంబ్లీలో కొనలేరనే అభిప్రాయాన్ని చెబితే, మళ్లీ లేనిపోని సమస్యలు ఉత్పన్నమయి మిల్లర్స్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితి వస్తుంది. చాలా స్పష్టంగా చెప్పాను. 20 లక్షల టన్నులు కేంద్రప్రభుత్వం ఆర్డర్ ఇచ్చింది. తప్పకుండా కొనితీరాలి. కొనిస్తాము.

అందుకు జిల్లాలవారీగా ఈ డిటేల్స్ చెప్పాము. అంతా కూడా మీడియా ద్వారా వెళుతుంది. ఎందుకంటే లైవ్ టెలికాస్ట్ ఉంది. రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు ఒకటి, రెండు రోజులయినా తొందరపడి అమ్మవద్దుఅని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ప్యానిక్ రియాక్షన్ కొనలేరని క్రియేట్ చేస్తే, నిస్సహాయ స్థితిలో రైతులంతా అమ్మే పరిస్థితి వస్తుంది. అలా రాకూడదని మనఃస్ఫూర్తిగా కోరుతున్నాను. ఈ రోజు జీవన్‌రెడ్డిగారు పదే పదే చెబుతున్నారు. కరీంనగర్‌లో అన్యాయం జరుగుతోందని అన్నారు. అక్కడ అన్యాయం జరగలేదు. మహబూబ్‌నగర్ చూసినట్లయితే 4,30,000 టన్నులు ఎఫ్‌సిఐ కొన్నారు. అదే విధంగా, వారి దగ్గర ఫిగర్స్ లేకపోతే చెప్పమనండి. వారు ప్యాడి విషయం చెబుతున్నారు. నేను రైస్ గురించి చెబుతున్నాను. రైస్ ఏదయితే ఉందో, దానివల్ల ఎంత ప్రొక్యూర్ చేస్తామో అందరికి తెలిసినదే. విషయం మర్చిపోతే చెప్పలేము. నల్గొండ జిల్లా, కరీంనగర్ జిల్లాకన్నా ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది.

ఈనాడు తెలంగాణాలో నల్గొండ రైస్‌ని హైఎస్ట్ ఉత్పత్తి చేసే జిల్లా. 5,70,000 టన్నులు ఇప్పటికే ప్రొక్యూర్ చేశారు. ఇంకా 3,35,000 టన్నులు ప్రొక్యూర్ చేయాలి. దీని తరువాత కరీంనగర్ 4,30,000 టన్నులు చేశారు. ఇంకా షుమారు 3 లక్షల టన్నులు చేయాలి. ఈ విధంగా అన్ని జిల్లాల్లో అందరికీ ఇవ్వాలని, ఏ విధంగా ముందుకు పోవాలన్నది ఆలోచిస్తున్నాము. దీనిని అర్థం చేసుకోవాలి. ఇంతకుముందు కొంతమంది మాట్లాడుతూ, 100 శాతం కొంటామని జనార్ధనరెడ్డిగారు హామీ ఇచ్చారని అన్నారు. 100 శాతం కొనడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంతవరకూ కూడా 65 లక్షలటన్నులు చరిత్రలో ఎవరూ కొనలేదు. ఈసారి కొనడం అంటే ఇదే మొట్టమొదటసారి. ఆ విధంగా కేంద్ర మంత్రి ద్వారా వత్తిడి చేస్తున్నాము. అవసరమయితే, ఇంకా 5 లక్షలు కొనాలని కేంద్రం మీద వత్తిడి తెచ్చి కొనించడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఈనాడు అసెంబ్లీలో మనం చూస్తున్నాము. వ్యవసాయం పడిపోయిందని మాట్లాడుతున్నారు. ఈ సంవత్సరం రికార్డ్ స్థాయిలో ప్రొడక్షన్ వచ్చింది. షుమారు కొన్ని మండలాలలో కరువు ఉన్నా, ఆ కరువు మండలాలు కలిపితే 125 లక్షల మెట్రిక్ టన్నులు రావడం ఇదే మొదటిసారని తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో కరెంటు ఇవ్వడం, నీరు ఇవ్వడం మొదలగు కార్యక్రమాల వల్ల 98-99లోప్రత్యేకంగా వర్షాలు పడిన సంవత్సరంకన్నా, ఈ సంవత్సరమే హైఎస్ట్ ప్రొడక్షన్ ఈ ఆంధ్రరాష్ట్రంలో వచ్చింది. ఈనాడు మనవారు మాట్లాడుతున్నారు. మహారాష్ట్రలో చూసినట్లయితే మొత్తం 11,422 మెట్రిక్ టన్నులు ఎఫ్‌సిఐ కొన్నారు. కర్ణాటకలో 2,03,720 మెట్రిక్ టన్నులు కొన్నారు. ఈనాడు భారతదేశంలో పంజాబ్ తరువాత ఆంధ్రప్రదేశ్ ఉంది. ఆ విధంగా కేంద్రం మీద వత్తిడి తీసుకువచ్చి కొంటున్నాము.

కొంత మంది మాట్లాడుతూ ప్యాడీ 30 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని అన్నారు. నెలకు 10 లక్షలు అన్నారు. కానీ ఏ రోజూ ఆ మాట చెప్పలేదు. ఈరోజు రాష్ట్రంలో యంయస్‌పి రావడం కోసం రైతులు మోస పోకుండా ఉండడం కోసం అవసరమయితే ఒకవేళ గోడౌన్ సమస్యలు ఉంటే, రైస్‌ని ప్రొక్యూర్ చేద్దాము, స్టాక్ పెడదాము తరువాత కస్టమర్స్‌కి రిలీజు చేద్దామనే ఉద్దేశ్యంతో 10 లక్షల టన్నులు ఒప్పించాము. ఆ విధంగా 10 లక్షల టన్నుల రైస్‌ని ప్రొక్యూర్ చేశాము. కాబట్టి ప్యాడి ఎక్కడెక్కడ యంయస్‌పి రాలేదో అక్కడ అంతా కొనమన్నాము. అందుకే ఇప్పుడుకూడా చెప్పాము. యంయస్‌పి ఎక్కడెక్కడ లేదో అక్కడ ప్యాడి కొంటాము. ఆంధ్రప్రదేశ్‌లో రైతాంగానికి నేను హామీ ఇస్తున్నాను. ఎంతయినా కూడా ప్యాడి కొంటామని తెలియచేస్తున్నాను. వారిని వర్కౌట్ చేయమనండి. యంయస్‌పి ఎక్కడయితె రాదో, అక్కడ ప్యాడి కొని తీరుతాము. దాని కోసం పెట్టుకున్నాము. ఇంతకుముందు చెప్పాము. ఎందుకుఈ విధంగా చేశారని అడిగారు. ఈ రోజు ఆలోచిస్తే, కేంద్ర

ఎఫ్‌సిఐవారు పెట్టుకొన్న బడ్జెట్ అయి ఈ సంవత్సరం డబ్బులు లేకుండా ఇవ్వలేకపోయారు. మార్చ్‌లో అప్రాప్రియేషన్ బిల్లు వచ్చింది.

కేంద్రంలో ఉండే ప్రొసీజర్ వారికి తెలుసు. ఆ విధంగా రబీ వచ్చింది. 18 నుండి రబీ ప్రారంభమయ్యింది. సాంపుల్స్ తీసుకొని మార్చ్ 22వ తేదీన ఢిల్లీకి పంపించాము. 24 నుండి పర్యూ చేశాము. నేను ప్రధానమంత్రిగారికి లేఖ వ్రాసాను. ఈనాడు వెంకటేశ్వరరావుగారు చెప్పారు. తెలుగుదేశం యంయల్‌ఏలు చాలా మంది చెప్పారు. అనేక సార్లు కృష్ణా, గుంటూరు, తూర్పు–పశ్చిమ గోదావరి జిల్లాలలో వెళ్లినప్పు డు ఈసారి పంటలు బాగా వచ్చాయి. మీరు నీరు ఇచ్చారు, పంటలు వచ్చాయి, మళ్లీ తరువాత ఎక్కువయితే ఇబ్బందులు వస్తాయని అంటే అప్పటి నుండే నేను ప్రయత్నం చేసాను. ప్రధానమంత్రితోమాట్లాడాను. అప్పుడే వారు ముఖ్యమంత్రులతో ఒక సమావేశం పెట్టి రు.10 లక్షలు తీసుకోమని ఖరీఫ్‌లో ఏమి నార్మ్స్ పెట్టారో ఆ నార్మ్స్ తీసుకోమని స్పష్టమయిన ఆదేశాలు ఇచ్చారు. ఆ విధంగా, ఈ ప్రయత్నం ఈ రోజు చేసింది కాదు. అప్పటి నుండి చేస్తున్నాము. ఈ రోజు కొత్తగా ఈ ప్రభుత్వం ఊరికే ఉందని చెప్పడం మంచి పద్ధతి కాదు. ఈనాడు ఈ ప్రభుత్వం ఎక్కడ రైతులకి ఇబ్బంది ఉందో అక్కడికి పోతుంది.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నీరు లేకుండా ఇబ్బందులుంటే ఎన్ని కోట్లయినా కూడా ఫరవాలేదు. అవసరమయితే డ్రైన్‌లో ఉన్న నీటిని లిఫ్ట్ చేయమని, అవసరమయితే 100 కాకపోతే, 500 పంపుసెట్లు పెట్టమని ఎక్కడ దొరికితే అక్కడకి తీసుకువచ్చి నీటిని లిఫ్ట్ చేసి పంటలను కాపాడిన ఘనత ఈ రోజు ఈ ప్రభుత్వానికి దక్కింది. ఎక్కడా రాజీ పడలేదు. రైతులు ఇబ్బందులు పడినప్పుడు ముందుగా ఉన్నాము. ఆ విధంగా కాపాడుతున్నాము. ఈనాడు ఇక్కడ కూర్చుని చెప్పరాదు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోకి వెళితే రైతులే చెబుతారు. ఏ విధంగా పంటలు కాపాడామో, రాంమోహనరావుగారు ఇక్కడే ఉన్నారు. వారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమని కోరుతున్నాను. ఈనాడు ఇక్కడ చెప్పడం కాదు. వారినే చెప్పమనండి. పెద్దరత్తయ్యగారు మాట్లాడారు.

నేను ఇంతకుముందే చెప్పాను. ఆ జిల్లాలో ఎందుకు రారని అన్నారు. తప్పకుండా కొనిస్తున్నాము. ఈనాడు గుంటూరు జిల్లాలో కొన్ని ఇబ్బందులు వస్తే, తడిసిన ధాన్యాన్ని అంతా కొన్నాము. కంటిన్యూగా డైరెక్టర్, సివిల్ సప్లయిస్‌ని అక్కడే ఉండమనిచెప్పి ఒక నెల వరకు ఉంచి మొత్తం కొనిచ్చాము. ఇప్పుడే డా.ఉమగారు ఒక విషయం చెప్పారు. అది కూడా ఫాలోఅప్ చేస్తాను. నాకు వచ్చిన సమాచారం ప్రకారం మొత్తం కొనడం జరిగింది. డబ్బులు పె చేశారు. ఇంకా ఇవ్వలేదన్నారు. రెండు రోజుల్లో ఇప్పిస్తామని చెబుతున్నాను. మైజ్ చూసినట్లయితే, రత్నాకర్‌రావుగారు మాట్లాడారు. స్వర్ణమసూరి గురించి మాట్లాడారు. ఇంకా ఎంతో మంది మాట్లాడారు. స్వర్ణమసూరి ఏ విధంగా ఇస్తారని అడిగారు. పోయిన ఖరీఫ్‌లో స్వర్ణమసూరి గ్రేడ్ ఏ చేయలేదు. స్వర్ణమసూరికి 540 ఇస్తున్నారు. అదే విధంగా ఇవ్వమన్నాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః ఎక్కడా ఇవ్వలేదు. సభను తప్పుదోవ పట్టించవద్దని వారితో చెప్పండి. ఇక్కడ కూడా సత్యదూరమైన విశయాలు చెబితే ఎలా? గ్రేడ్ గుర్తించడానికి ప్రయత్నం చేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మైజ్ కూడా చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారా మైజ్, మొక్కజొన్నలు, మిరపకాయల కోసం ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని తెలుపుతున్నాను. ఇంకా కొంత మంది ఇంటర్‌స్టేట్ రెస్ట్రిక్షన్స్ అన్నారు.
రా. 6.50

ఇంటర్ స్టేట్ రిస్ట్రిక్షన్స్ రాష్ట్రములో ఉన్నాయని సభ్యులు అన్నారు. వాటిని తీసేశాము. ఫ్రీ మూవ్‌మెంట్ అలౌ చేశాము.ఈ సంవత్సరం120 లక్షల టన్నులు ఇచ్చాము. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. ఎక్కడైనా అమ్మాలన్నా, బయట రాష్ట్రాలకు పంపాలన్నా ఫ్రీ గా పంపవచ్చు.

సివిల్ సప్లయిస్ శాఖలో ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ ఉంది. దాని వల్ల హోర్డింగ్, కొన్ని సమస్యలు ఉన్నాయి. సివిల్ సప్లయిస్ శాఖలో ఉన్న విజిలెన్స్ సెల్ వల్ల లాభం లేదని అన్నారు. దాని గురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. ఈ విజిలెన్స్ వింగ్‌ని విజిలెన్స్ శాఖలో పెట్టి, అవసరమైతే సివిల్ సప్లయిస్ శాఖలో ఉన్న విజిలెన్స్ వింగ్‌ని తీసివేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాము. ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్టులో వ్యవసాయోత్పత్తులు ఏవైతే ఉన్నాయో, అవసరం లేనివి, సర్‌ప్లస్‌వి ఉంటే వాటిని తీసివేసి, ఎప్పుడైనా షార్టేజీ ఉంటే వాటి గురించి అప్పుడు ఆలోచించుకోవచ్చు. దీని విషయంలో కూడా పాజిటీవ్‌గా ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను. ప్రొడక్టివిటీని పెంచారనీ, ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ వల్ల నష్టాలు వచ్చాయని అన్నారు. వరి ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ వల్ల నష్టములు రాలేదు. ఎక్కడైతే మినిమం సపోర్ట్ ప్రైస్ రాదో అప్పుడు కొనమన్నాము. ఇప్పుడు కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఎఫ్.సి.ఐ. , సివిల్ సప్లయిస్ కార్పోరేషన్, మార్క్‌ఫెడ్ ఈ మూడింటిని ఎప్పుడైతే ఎమ్.ఎస్.పి రాలేదో అప్పుడు సెంటర్స్‌ని ఓపెన్ చేయాలని అంటున్నాము. వరి ధాన్యం కొనమని స్పష్టముగా ఆదేశాలు ఇచ్చాము. దీని వల్ల ప్రభుత్వానికి కొంత నష్టం ఉంటుంది. అయినా దాన్ని భరిస్తాము. దుర్గాప్రసాద రావు గారు మాట్లాడుతూ, మార్చి 31వరకు టార్గెట్ పెట్టారని అన్నారు. అటువంటిది లేదు. ఏప్రియల్, మే నెలల్లో కంటిన్యువస్‌గా ప్రొక్యూర్ చేస్తారని తెలియజేస్తున్నాను.

రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ, ఐ.ఆర్. 64 ని గ్రేడ్–ఏ క్రింద తీసుకొంటారా అని అడిగారు. ఇది గ్రేడ్–ఎ లో ఉంది. హంస కూడా గ్రేడ్–ఎ లోనే ఉంది కాబట్టి రూ. 540లు వస్తాయి. చైతన్య కామన్ వెరైటీలో ఉంది. ఎర్రమల్లెలు కి సంబంధించిన సమాచారం ప్రస్తుతం నా దగ్గర లేదు. దీని విషయమై కూడా ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. 20 లక్షల టన్నులు ఎక్స్‌పోర్టు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. టెండర్లు ఇచ్చారు. ఇంకా వాటిని ఫైనలైజ్ చేయలేదు. అది కూడా ఎక్స్‌పోర్టు చేయాలని వత్తిడి తెస్తున్నామని తెలియజేస్తున్నాను. మొక్కజొన్న, మిరపకాయలు నాఫెడ్ ద్వారా కొనిపిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశాను. రూ.2500లు మిరపకాయలకు ఇవ్వాలని నాఫెడ్‌కి లేఖ వ్రాశాము. మంత్రి గారితో కూడా మాట్లాడాము. పాజిటీవ్‌గా ఆలోచిస్తామని చెప్పారు.

నర్సింహయ్య గారు కృష్ణాలో డిస్‌కార్డు చేశామని అన్నారు. కృష్ణాలో కాదు గుంటూరులో జరిగింది. అది డిస్‌పోజ్ చేశామని తెలియజేస్తున్నాను. గడ్డెన్న గారు ఎఫ్.సి.ఐ. గురించి జనరల్‌గా మాట్లాడారు. బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ మార్కెటులో కాంపటీషన్‌గా ఇవి లేక ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ఇది వాస్తవం. మన దేశంలో చూస్తే రైస్‌కి వచ్చి పర్ టన్ 190 నుండి 200 డాలర్సు ఉంది. పాకిస్తాన్‌లో 148 నుండి 150 ఉంది. వియత్నాంలో 150 నుండి 170 ఉంది. థాయిల్యాండ్‌లో 170 నుండి 180 డాలర్లు ఉంది. ఇండియన్ రైస్‌కి ఇంటర్నేషనల్ మార్కెటులో కొంత వరకు ఇబ్బంది ఉంది. ఇది కాంపటీటీవ్‌గా కావాలంటే మనము సబ్సిడీ ఇవ్వాలన్సిన అవసరంఉంది. అందుకని 20 లక్షల టన్నులు ఎక్స్ పోర్టుకి పిలిచినప్పుడు సబ్సిడీ ఇచ్చే విధంగా ఆలోచిస్తున్నారు. ఆ విధంగా ఇవ్వాలన్నాము. దాని గురించి ప్రయత్నం చేస్తున్నారని తెలియజేస్తున్నాను. బుచ్చయ్య చౌదరి గారు మరో రిలవెంట్ పాయింట్ రైజ్ చేశారు. డబ్ల్యు.టి.ఓ. యింపోర్టు డ్యూటీ వేసే అవకాశం ఉంది, వివిధ వ్యవసాయోత్పత్తులను చూస్తే వ్యవసాయోత్పత్తి కోసం దానికి తగినంతగా రేటు పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అది మ్యాగ్జిమం పోవాలని అన్నాము. ఆ విధంగా ఇచ్చిన డబ్బు రైతులకు సబ్సిడీ ఇచ్చి, ఎక్స్‌పోర్టులకు సబ్సిడీ ఇచ్చి బిల్డప్ చేయాలని అనుకొంటున్నాము. ఈ విధంగా కేంద్రం ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీనిని ఎప్పటికప్పుడు దృష్టిలోకి తీసుకొంటున్నాము.

కొంత మంది సభ్యులు మాట్లాడుతూ ఆర్.బి.ఐ. రూ. 120 కోట్లు ఇచ్చింది వాటిని ఏమిచేశారని అన్నారు. వీటిని వివిధ పథకాలకు మళ్లించామని కూడా అన్నారు. ఇది వాస్తవం కాదు. కేంద్ర ప్రభుత్వం ఆర్.బి.ఐ. ద్వారా ఇప్పించింది క్యాష్ క్రెడిట్ తప్ప ఉచితముగా ఇవ్వలేదు. ఇందులో రూ.30 కోట్లు సివిల్ సప్లయిస్ కార్పోరేషన్‌కి ఉపయోగించుకొన్నాము. మార్క్‌ఫెడ్ కి రూ. 10 కోట్లు ఉపయోగించుకొన్నాము. మళ్లీ ఈ డబ్బు తిరిగి వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ఎంతవరకు ప్రయత్నం చేయాలో చేస్తున్నాము. దయచేసి సభ్యులు రైతాంగానికి ఒక ప్యానిక్ రియాక్షన్ క్రియేట్ చేయవద్దు. అందరం కలసి ఎమ్.ఎస్. పి. ఇప్పిద్దాము. దాని గురించి ప్రయత్నం చేద్దాము. 20 లక్షల టన్నులు ఇప్పుడు కొనాలి. ఇదే కాకుండా అవసరమైతే ఇంకా ఎక్కువ కొనడానికి కేంద్ర ప్రభుత్వముపై వత్తిడి తెద్దామని తెలియజేస్తున్నాను.తాత్కాలికంగా ఈ సమస్యను పరిష్కారం చేసుకొని డబ్ల్యు.టి.ఓ. పరిణామాల కోసం రైతాంగాన్ని సమాయత్తం చేయాలి. వారిలో అవేర్‌నెస్ తీసుకురావాలి. వ్యవసాయాన్ని తక్కువ ఖర్చుతో ఎక్కువగా ఉత్పత్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గడచిన ఆరు మాసాల్లో, ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర రైతాంగానికి ఏ విధమైన ఇబ్బందులు పడలేదనే తీర్మానానికి వచ్చారా? వారికి కావాల్సిన మినిమం సపోర్ట్ ప్రైస్ వచ్చిందని మీరు విశ్వసిస్తున్నారా ? రాష్ట్ర ప్రజలు మనలను చూస్తున్నారు. మనమేమి మాట్లాడుతున్నామో వారు వింటున్నారు. ప్రజలపట్ల, రైతుల పట్ల, వారి స్పందన ఏ విధంగా ఉందో ప్రజలు తెలుసుకోవాలి. ప్రజాస్వామ్యములో ఇది చాలా అవసరం. మన ముఖ్యమంత్రి గారు గత నాలుగైదు సంవత్సరాల నుండి కేంద్రములో చక్రం తిప్పుతున్నారు. కేంద్రములో ప్రధాన మంత్రి ఎవరున్నా మన ముఖ్యమంత్రి గారు చక్రం తిప్పుతున్నారు. ఈ చక్రం తిప్పే కార్యక్రమం వల్ల రాష్ట్ర రైతాంగానికి మేలు జరిగే విధం ఉంటే మేము సంతోషపడే వారం. గుజరాల్ గారు ప్రధానిగా ఉన్నప్పుడు పంజాబ్‌లో ఎన్నికలలో పోటీ చేయాలని 1998వ సంవత్సరంలో రైస్‌కి, వీట్ కి అప్పుడు ఎమ్.ఎస్.పి. లో తేడా కేవలం 10 రూపాయలుంటే, బోనస్ అని రూ.80లు పెంచారు. ఆ తరువాత దాన్ని మినిమం సపోర్టు ప్రైస్ కి యాడ్ చేశారు. ఈ రోజు రైస్‌కి, వీట్‌కి తేడా రూ.90 లు ఉంది. మన రాష్ట్రములో పండించే ధాన్యానికి అధికంగా వస్తే ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయల తేడా వస్తుంది. గడచిన 15,20 రోజులుగా టెహల్కా డాట్ కామ్ రెవోల్యూషన్ తరువాత ముఖ్యమంత్రి గారి క్లౌట్ విపరీతంగా పెరిగింది. ఆయన గారు కాదంటే అక్కడ ప్రభుత్వం ఉండే పరిస్థితి లేదు. కాబట్టి ఇప్పుడైనా వీట్‌కి రైస్‌కి మినిమం సపోర్టు ప్రైస్ ఒకటే చేయడానికి ప్రయత్నం చేస్తారా ? గతంలో ఇదే విషయమై మేమడిగితే ఉత్తరం వ్రాశామని అన్నారు. ఉత్తరాలు వ్రాస్తే సరిపోదు. మీకున్న సంపూర్ణమైన పరపతిని వాడి, మీ శాయశక్తులను వాడి, మీరు ఏదోవిధంగా వీట్‌కి ఉన్న మినిమం సపోర్ట్ ప్రైస్ ని రైస్‌కి వర్తింపజేస్తారా ? దీని వల్ల రాష్ట్ర రైతాంగానికి అన్ని విధాల మేలు జరుగుతుంది. వెయ్యి కోట్ల రూపాయలు రైతులకు అదాయంగా వస్తుంది. దీని వల్ల గ్రామాల్లో నెలకొని ఉన్న ఆర్థిక సంక్షోభం పూర్తిగా పోవడానికి అవకాశం ఉంటుంది. మీరేమైనా ఈ విషయంలో ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- అధ్యక్షా, గుండెలపై చెయ్యి వేసుకొని ఒక ప్రశ్న అడుగుతాను.

(అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వారడిగింది, నీరు వచ్చిందా ? లేదా ? అది చెప్పారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- అధ్యక్షా, గుండెలపై చెయ్యి వేసుకొని ముఖ్యమంత్రి గార్ని ఒకేఒక ప్రశ్న అడుగుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– మళ్లీ మీరు అదే అడుగుతానంటే ఎట్లా ? ప్రశ్న అది కాదండి.

సా.7.00

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః– రామ్మోహనరావు గారూ వినండి. ఇటీవల గోదావరి నీళ్లు రాకపోతే చాలా బాధలలో ఉంటే, మొత్తం పంటలు కాపాడేమా లేదా? వాస్తవమా కాదా? మీ ఆత్మసాక్షిగా చెప్పమంటున్నాను. వేరే ఏదో అడిగితే కాదు.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు ః– అధ్యక్షా, ఇటీవల టెయిలెండ్ ఏరియాకి విజిట్‌కి వారొచ్చినపుడు , మర్నాడు జిల్లా ఎడిషన్సు పత్రికలు తెప్పించుకు చూడమనండి, ఆయన హెలికాప్టరు దిగినపుడు అంతవరకూ లేని నీరు అప్పుడు ప్రత్యక్షమయింది. ఆయన వెళ్లిపోయిన మర్నాడు లేదు. నేననేది, అధికారులు ఈయనను తప్పు దోవ పట్టిస్తున్నారా? అలాగే స్వర్ణమసూరి విషయంలో భగవంతుడి మొహం చూసి చెప్పండి. 90 శాతం బియ్యం మిల్లర్సు కొనేసిన తర్వాత మద్దతు ధర అంటే ఎలా? రైతులు బస్తాకి రూ.50 నుంచి 60 వరకూ నష్టపోయారు. మా జిల్లాలో మంత్రులు, బాలయోగి గారు డిడిఆర్‌సీ మీటింగులో డిస్‌కస్ చేయడం జరిగింది. రైతులు చాలా పెద్ద ఎత్తున నష్టపోవడం జరిగింది. కేంద్రం తో మాట్లాడతామని డీడీఆర్సీలో మా ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు కూడా చెప్పారు. దయచేసి ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో రైతులకు అన్యాయం జరిగిందా లేదా చెప్పండి. పంట పొలాల మీద ఉండగా రేటు ఫిక్సు చేయాలి ఫైన్ వెరైటీయా కాదా అన్నది. అంతా అమ్ముకున్నాక చేస్తే ఏం ప్రయోజనం?

డా. మెట్ల సత్యనారాయణరావు ః– అధ్యక్షా, రామమోహనరావు గారిని అడిగింది, టెయిల్‌ఎండ్ ఏరియాలు చూసి వచ్చి, పరిస్థితి గమనించి, వాటర్ ఇబ్బంది ఏదీ లేకుండా చూశామా లేదా అన్నది వాస్తవమా కాదా అని అడిగేరు తప్ప, మిగిలిన విషయాల గురించి అడగలేదు. టెయిల్‌ఎండ్ ఏరియాకు వెళ్లారు. వాటర్ పరిస్థితి చూశారు. డిపార్టుమెంటుని ఆదేశించారు. శాసనసభ్యులను, మంత్రులను వెళ్లి టెయిల్‌ఎండ్ ఏరియాలో ప్రతి ఏరియాకు నీరు అందిందా లేదా చూడమన్నారు. దానికి పేపర్సు చూడనక్కర లేదు. నీరు అందిందా లేదా చూడమన్నారు. టెయిల్‌ఎండ్ ఏరియాకు వెళ్లి రైతులను అడిగితే వాళ్లే చెబుతారు నష్టం వచ్చిందా లేదా అన్నది. వాస్తవాలు తెలుస్తాయి. ఇది నీటికి సంబంధించిన విషయమని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. వెంకట అప్పారావు (జగ్గంపేట) ః– అధ్యక్షా.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు ః– అధ్యక్షా.

( అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహనరావు ః– (శ్రీ జె. వెంకట అప్పారావు నుద్దేశించి) కరెంటు గురించి ఈ నెప్రూలా ఆత్మహత్య చేసుకుంటామన్నారు. పేపర్లలో వచ్చింది. ముఖ్యమంత్రి గారిని విమర్శించడం లేదు. స్వర్ణ మసూరి ఫైన్ వెరైటీయా కాదా అన్న విషయంలో వాగ్దానం చేశారా లేదా?

శ్రీ కె. సుబ్బారాయుడు ః– అధ్యక్షా, తమ ద్వారా తెలియజేసేది..

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please resume your seats. This is not the way.

(Interruptions from Sri Jakkampudi Rammohan Rao)

Is it the way? This is not the way Mr.Rammohan Rao.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నేను ఏ విషయం చెప్పానంటే, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు వెళ్లినపుడు కొంత ఇబ్బంది ఉంటే, డైరెక్టుగా మానిటర్ చేసి, ఇద్దరు కలెక్టర్లకూ చెప్పి, లిఫ్ట్ ద్వారా వాటర్ లిఫ్ట్ చేయమని, అప్పుడు కూడా వాటర్ లేకపోతే తాతపూడి లిఫ్ట్ ఇరిగేషను స్కీము నుండి, డ్యూస్ పెండింగ్ ఉంటే, అవసరమైతే డైరెక్టులైను పెట్టి, మీరు ఎంత పవర్ ఇవ్వగలిగితే అంత ఇవ్వమని చెప్పాను. ఎక్స్ట్రా పవర్ బోరువెల్సుకి ఇప్పించి పంటను కాపాడేము. కిన్నెరసానినుండి పవర్‌స్టేషనుకు వాటర్ రిలీజు చేశాము. సీలేరు నుంచి నేరుగా పవర్ జనరేషను కు వాటర్ వస్తూవుంటే, ఎక్కువ వాటర్ రాదు కెనాల్ లేదు అంటే, నేను డెసిషన్ తీసుకుని అవసరమైతే పవర్ జనరేషను లేకపోయినా ఫరవాలేదు,డైరెక్టుగా రివర్ నుంచి 500 నుంచి 700 క్యూసెక్కు వాటర్ అదనంగా ఇప్పించి, సుమారు రూ.3 కోట్లు ఎలక్ట్రిసిటీ జనరేషను చేస్తే వచ్చే డబ్బు వదులుకుని ఇమీడియెట్‌గా నీరు ఇచ్చి పంటను పూర్తిగా కాపాడేము. ఆ విధంగా అనేక చర్యలు తీసుకుని మొత్తం పంటను కాపాడేము. ఈ విషయంలో చాలా స్పష్టంగా చెప్పాము. ఒకసారి కాదు రెండు సార్లు కాదు. దీని మీద ఒక కోటి రూపాయలు కేవలం పంపింగ్ కోసం పెట్టాము. వెయ్యి పంపు రెండు జిల్లాలలో పెట్టాము. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులూ చాలా బాగా పని చేశారు. రాత్రింబగళ్లు తిరిగి వీలైనంత వరకూ ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా, రొటేషను పెట్టి,డిసిప్లిన్ తీసుకువచ్చి, తక్కువ నీళ్లతో అన్ని పంటలూ కాపాడుకున్న ఘనత ఆ రెండు జిల్లాల ప్రజానీకానికి దక్కింది. వీళ్లే కాదు వాటర్ యూజర్సు అసోసియేషను వారు కూడా చాలా బాగా పనిచేశారు. ఒక యూనిటీగా పని చేసి మొత్తం కాపాడుకున్నారు. ఆ విషయం చెప్పాను తప్ప ఇంకొకటి కాదని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా ఈ విషయం ఇప్పుడే కాదు. ప్రతి సోమవారం క్యాబినెట్ సబ్‌కమిటీ పెట్టాము. అందరినీ రమ్మన్నాము. వాళ్ల సజెషన్సు కూడా తీసుకుని, ఏ విధంగా ఇంప్రూవ్ చేయాలని ఆలోచించాము. ఈరోజు కొంతమంది ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. నేను ఎప్పుడూ రైతాంగానికి సమస్యలు లేవని నా స్పీచిలో గాని, తెలుగుదేశం పార్టీ గాని చెప్పలేదు. రైతులకు సమస్యలు ఉన్నాయి. దేశం మొత్తం మీద ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రంలోనే కాదు. ఒక పక్క డబ్ల్యుటీఓ వచ్చింది. సర్‌ప్లస్ ప్రొడక్షను వచ్చింది. మార్కెట్ సమస్య వచ్చింది. ఇది గ్రామగ్రామాలలో చెబుతున్నాను. రైతాంగానికి విజ్ఞప్తి చేశాను. మళ్లీ దానిని వక్రీకరించి మాట్లాడుతూ, రైతులకు సమస్యలు లేవా అని అంటున్నారు. నేను ఎంతవరకూ ఈ సమస్యలు పరిష్కారం చేయగలుగుతామో అనే దానిని గురించి ప్రయత్నం చేస్తున్నానే తప్ప రైతులకు సమస్యలు లేవని నేను ఎప్పుడూ చెప్పలేదు.

ఇంకొక మాట అన్నారు. రైతుల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోంది. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఇటీవల చూస్తే నేను చెప్పేదానికి ఒప్పుకోకపోతే తెలుగుదేశం పార్లమెంటు సభ్యులు పార్లమెంటులోనూ, బయటా ధర్నాలు చేసి పోరాడేరు. మనం అనుకున్నది తెచ్చే వరకూ రాజీ లేకుండా ప్రయత్నం చేశాము. కాంగ్రెసు ప్రభుత్వానికి, తెలుగుదేశం ప్రభుత్వానికి డిఫరెన్సు ఉంది. రాష్ట్రంలో మీరు ఎప్పుడు గెలిచినా రాష్ట్రం యొక్క మంచి పనుల గురించి ఎన్నడూ ఆలోచించలేదు. రైతాంగం పట్ల ఎప్పుడూ చేయలేదు.

తెలుగుదేశం పార్టీకి ఎవరి దయాదాక్షిణ్యాలూ అవసరం లేదు. రాష్ట్ర ప్రజల కోసం ఉన్నాం. వారికోసం పని చేస్తున్నాము. రాష్ట్రంలో ఉండే రైతాంగాన్ని ఆదుకోవడం కోసం దేశంలో ఏ శక్తినైనా సరే ఎదుర్కోడానికి తెలుగుదేశం సిద్ధంగా ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను. మీరు అంటున్నారు, అవకాశ వాదం కాదు. టెహల్కా స్కాం వచ్చింది, వారు వీక్‌గా ఉన్నారు, ఏదో చేయండి అని. ఆ విధంగా బ్లాక్‌మెయిల్ పాలిటిక్స్ తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ చేయలేదు, చేయదు.

రా.7-10

నీతిగా ఉన్నాము, ఒక పద్ధతి ప్రకారం పోతున్నాము.

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:అధ్యక్షా, తెహల్కా గురించి వారు కూడా అన్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము ఆ విషయాలు కూడా చాలా స్పష్టంగా చెప్పాము. చాలావరకు నీతి నిజాయితీగా పోవాలని దానిపైన నిస్పక్షపాతంగా ఎంక్వైరీ జరగాలని ఆ విధంగా ఎంక్వైరీ జరిగిన తరువాత దోషులపైన యాక్షన్ తీసుకోవాలని ఆరోజు చెప్పాము. ఈ రోజు కూడా చెబుతున్నామని మీకు తెలియచేసుకుంటున్నాను.

(అంతరాయం)

ఈ తెలుగు దేశం పార్టీకి లోకసభలో 29 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు, రాజ్యసభలో 12 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. 41 మంది పార్లమెంటు సభ్యులు వుంటే క్యాబినెట్‌లో చేరకుండా రాష్ట్ర సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఆ విధంగా ఎన్‌డిఎ ప్రభుత్వానికి సపోర్టు చేశాము. రాజకీయంగా మంత్రి పదవులు కావాలని, అధికారం కావాలని తెలుగుదేశం పార్టీ ఏరోజు కూడా ఆలోచించలేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా ముందుకు పోతున్నాను. ఈరోజు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్రంలో ఉండే ప్రజానీకం కోసం, ప్రజా సమస్యలు తీర్చటం కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా సరే, ఏ త్యాగానికైనా సరే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఏదో ఒక అవకాశాన్ని తీసుకొని కేంద్రంలో ఉన్న ప్రభుత్వంతో మాకు ఎలయెన్స్ ఉన్నది, అక్కడ ప్రధానమంత్రి మా సహకారంతో ఉన్నాడు కాబట్టి వారిని బ్లాక్ మెయిల్ చేయాలనే విధంగా ఎప్పుడు తెలుగు దేశం పార్టీ ప్రయత్నం చేయలేదు. గోధుమల విషయ ం మాట్లాడారు బియ్యం విషయం మాట్లాడారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ గురించి ఏరోజు పట్టించుకోలేదు. ఈ సమస్యలు ఎప్పుడు పరిష్కారం చేయలేదు. ఈ వ్యత్యాసం ఇప్పుడు కాదు ఎప్పటి నుంచో ఉన్నదని మీకు తెలియచేసుకుంటున్నాను. అవసరం అయితే తెలుగుదేశం ప్రభుత్వం తరపున ఈ విషయాలు కూడా టేక్అప్ చేస్తాము. వదిలిపెట్టే సమస్య లేదని ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కడ అన్యాయం జరిగినా సరే ఆ సమస్యలపైన పోరాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము తప్ప రాజీపడమని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఇలాంటి సమస్యలు పెట్టుకొని అనవసరంగా అన్నింటికి రాజకీయాలు తేవద్దు అండీ రాజకీయాలు కావాలని తీసుకొనివచ్చినట్లయితే అసలు సమస్యలు కనుమరుగయ్యే పరిస్థితి వున్నది. ఈ హౌస్‌లో మనందరం ఉన్నాము. రాజకీయాలకు అతీతంగా పనిచేద్దాము, రాష్ట్రాన్ని అభివృ ద్ధి చేద్దాము. కేంద్రం తప్పు చేసినా, ఎవరు తప్పుచేసినా సహించకుండా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కలసి పోరాడదాము చెప్పి మరొకసారి తెలియచేసుకొంటున్నాను. మీద్వారా రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చెప్పినవి అన్నీ వచ్చేవరకు

పోరడుతాము  కానిస్టెంట్‌గా మానిటర్ చేస్తాము మళ్లీ  మద్దతు ధర వచ్చే వరకు  అన్నీ విధాల సహకారం ఇస్తామని తెలియచేసుకుంటున్నాను.  ఆ విధంగా రైతాంగం ముందుకుపోవలసిందిగా  కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి:  అధ్యక్షా, అరచేతిలో వైకుంఠం చూపించినట్లు  చూపించినారు .   ముఖ్యమంత్రిగారి ఆవేశపూరిత ప్రసంగం విన్నాము.  ఆయన గారి భజన బృందం తట్టిన టేబుళ్ల శబ్దాలు కూడా విన్నాము. దురదృష్టం వల్ల ఆవేశంతో సమస్యలు తీరవు.  మేము అడిగింది అల్లా  స్వర్ణమసూరికి గ్రేడ్  డిసైడ్ చేశారా, చేయలేదు. స్వర్ణమసూరికి సంబంధించి మార్చి 31 తారీఖు లోపల  కేంద్రం నుంచి  ఆర్డర్సు తెప్పిస్తున్నారా?  తెప్పించారా? తెప్పించలేదే?  ఆవేశ పూరిత ప్రసంగాలు కాదు కావలసింది పనులు కావాలి . గడిచిన 6 మాసాలుగా  రైతాంగం అంతా దీనమైన పరిస్థితిలో దిక్కుతోచని పరిస్థితిలో వుంటే  అసలు మీకు ఏమి అవసరం లేదు.' మీ తెనాలి శాసన సభ్యురాలు మీముందే చెప్పారు.  అది మీకు కనపడదు.  అది కూడా ఆమెగారు అన్నారు.   మాముఖ్యమంత్రిగారు  రంగు మారిని బియ్యాన్ని  5,6 మాసల క్రితం కొనిపించారు.  దానికి ఆమె మీకు ధన్యవాదాలు చెప్పారు.   కాని దానికి 6 మాసాల తరువాత  ఇంకా డబ్బు ఇప్పించలేదు అన్నారు.   డబ్బు ఇప్పించమని అడుగుతున్నారు.   మీ ప్రభుత్వానికి ఏమి పట్టవు,  అసలు రైతులు అంటే స్పందన వుందా  అని అడుగుతున్నాను.   కేంద్ర ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయమని అడగడం లేదు. కేంద్ర ప్రభుత్వంపై పంజాబ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఒత్తిడి  మీ ప్రభుత్వం ఎందుకు తీసుకొని రాలేకపోయిందని అడుగుతున్నాను.  పంజాబులో గోధుమలకు ఇచ్చిన మద్దతు ధర  పంజాబు తరువాత ఈ రాష్ట్రం  వరి పండించిన రాష్ట్రంకదా?   దీనికి సంబంధించిన మద్దతు ధర   పెంచే దానికి    మీ ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోయిందని   నేను అడుగుతున్నాను.   దానికి మీ ఆవేశపూరితమైన ప్రసంగాలతో మాకు కడుపులు నిండవు. గోధుమలకు ఇప్పించిన మద్దతు ధర మాకు ఇప్పించమని రైతాంగం అడుగుతున్నారు  .  ఆ కార్యక్రమాలు ఏమన్నా చేస్తారా? రైతాంగం పండించిన మిగిలిన ఉత్పత్తులకు సంబంధించి  మొక్కజొన్న, మిర్చి ధరలు అన్యాయంగా పడిపోతావుంటే  ఆ ధరలు నిలకడగా ఉండేటట్లు ఈ ప్రభుత్వానికి ఉన్న  పలుకుబడిని  ఉపయోగించమంటే   బ్లాక్‌మెయిల్ చేయమని  ఎవరు అన్నారండీ? వారికి 41 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నా  మాకు పదవి వద్దన్నారట. వారు ఎవరైనా పెరిగిపోతారేమోనని వీరికి భయం. ఎర్ర న్నాయుడు ఎక్కడ బలపడతాడేమో,  వేణుగోపాలాచారి  ఎక్కడ బలపడతాడేమో అని  వీరి భయం.  అదండీ అసలు కారణం.  వాళ్లకి పదవులు ఉన్నా లేక పోయినా మాకు తేడా లేదు.  రాష్ట్రానికి సంబంధించి  వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా వస్తుంది. గోధుమలతోబాటు వరికి కూడా మద్దతు ధర సమానంగా ఎందుకు ఇప్పించలేదండీ?  మీ ఆవేశపూరితమైన ప్రసంగాలు కాదు మాకు కావలసింది.  తమరి ఆవేశాలు వద్దండీ,  రైతుల కడుపుబాధ గురించి  మేము చెబుతున్నాము.  ప్రతిపక్షపార్టీగా రైతుల బాధల గురించి  మేము చెబుతున్నాము.    ఒక మంత్రి ఏమో రైతులను పట్టుకొని దరిద్రులు అంటారు, ఇంకొక మంత్రిగారేమో  రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూంటే  వారికి మతి భ్రమించిదంటారు.   అసలు రైతాంగానికి సంబంధించి వ్యవసాయం పూర్తిగా శుద్ధ దండగా అంటారు.  ఇది పద్ధతా అండీ?    ఇదా న్యాయం?  ఇదా  రైతులనుకాపాడే విధానం? ఇటువంటి బాధ్యతారాహిత్యమైన ప్రభుత్వ విధానాలకు  మేము తీవ్రమైన నిరసన వ్యక్తపరుస్తున్నాము. మళ్లీ, మళ్లీ  ఇటువంటి పరిస్థితులు చేయకుండా దయచేసి ఇప్పటికైనా  రైతాంగంయొక్క సమస్యల పట్ల స్పందించండి . మా తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ  నేను కూర్చుంటున్నాను.

సా.7.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:  అధ్యక్షా, ............

(అంతరాయం)

శ్రీ  జక్కంపూడి  రామ్మోహనరావు:  మీరు కంటిన్యూ చేస్తారా?  సబ్జెక్ట్ కంటిన్యూ చేస్తారా?

శ్రీ టి. జీవనరెడ్డి: ప్రొటెస్ట్ తెలిపిన తరువాత సబ్జెక్ట్ క్లోజ్ చేయకుండా ఏమిటండీ?

SRI N. RAGHUVEERA REDDY: Sir, I am on a Point of Order.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను మరలా సమాధానం చెబుతానేమోనని వారికి బాధగా ఉన్నది. సరే, నేను చెప్పను.

శ్రీ టి. జీవనరెడ్డి: మీకు సమాధానం చెప్పే ధైర్యం ఉన్నదా? స్వర్ణ మసూరి విషయం ముందు చెప్పండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: కంటిన్యూ చేయమని చెప్పండి. రాత్రి 12 గంటలైనా కంటిన్యూ చేయమని చెప్పండి. We have no objection.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I am on a Point of Order.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇది సభా సాంప్రదాయం కాదు. ఒక పద్ధతి ప్రకారం సభ నడుస్తోంది. ఇక్కడ మా ఇష్ట ప్రకారం చేయాలనటం సరికాదు. చర్చ సందర్భంగా లీడర్ ఆఫ్ ది హౌస్ కెపాసిటీలో సమధానం చెప్పాను. అడిగిన వాటన్నింటికి సమాధానం చెప్పాను. Leader of the Opposition ప్రొటెస్ట్‌చేసి కూర్చున్నారు. దానిపై నేను లేచి సమాధానం చెప్పబోతుంటే వారు అడ్డుపడిన మీదట నేను గమ్మున కూర్చున్నాను. సబ్జెక్ట్ క్లోజ్ అయినందున నేను లేచి బయలుదేరుతుంటే మరలా వారు ఈవిధంగా మాట్లాడటం సభకు హుందా కాదు, మీకు హుందా కాదు. ఇది వారి ప్రవర్తనను తెలియచేస్తుంది తప్ప మరొకటి కాదు. ఈ రోజు కాదు, రాత్రి అంతా ఉండి సమాధానం చెప్పమన్నా సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నాము. ఈ ఇస్యూ ఇక్కడతో క్లోజ్ అయినదని, వేరే మీటింగ్ ఉంటే దానికి నేను బయలుదేరుతుంటే దానిపైన కూడా వారు ఈవిధంగా మాట్లాడే పరిస్థితికి వస్తున్నారంటే ఇది మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

Mr. DEPUTY SPEAKER: I request the Minister for Co-operation to move the Andhra Pradesh Co-operative Societies Bill 2001.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, ...................

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ప్రొటెస్ట్.

Mr. DEPUTY SPEAKER: Please resume your seat, I have no time.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఈ పద్ధతి సరైనది కాదు. మీరు చేసేది ''తల్లి విషం పెట్టినట్లు'' ఉన్నది.

Mr. DEPUTY SPEAKER: You correct your words first. How are you behaving?

శ్రీ నోముల నరసింహయ్య: ఛైర్ హుందాతనాన్ని మేము కాపాడుతున్నాము. I want to protest.

Mr. DEPUTY SPEAKER: There is a way to protest. ఇస్యూ అయిపోయింది.

( ఈ సందర్భంగా శ్రీ నోముల నరసింహయ్య వెల్‌లోకి వచ్చారు)

శ్రీ నోముల నరసింహయ్య: మీరు చేస్తున్న తీరు ఏమిటి? ప్రొటెస్ట్ చేయటం ప్రజాస్వామ్య హక్కు. ఇది పద్ధతి కాదు. I am on my legs. ఛైర్‌ను అవమానపరచకండి.

Mr. DEPUTY SPEAKER: At every point of time, if a Member comes to the podium on a small issue, will the dignity of the House enhance?

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, ఒక సమస్య పూర్తి అయ్యే ముందు............

Mr. DEPUTY SPEAKER: He has never asked me for protest.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: రాష్ట్రంలో కమ్యూనిస్ట్ పార్టీ ఒక ప్రధానమైన పార్టీ. సమస్య ప్రధానమైనది. ఒక ప్రధానమైన పార్టీకి ఒక ప్రధానమైన సమస్యగురించి ప్రొటెస్ట్ చేయటానికి హక్కు ఉన్నది. ఇస్యూ క్లోజ్ అయ్యేప్పుడు ప్రొటెస్ట్ చేయటానికి కూడా అవకాశం ఇవ్వకపోవటమనేది ఎక్కడి న్యాయం? ఆయన అడుగుతున్నది ప్రొటెస్ట్‌వ చేయడం కోసం. ప్రొటెస్ట్ చేయటానికి అవకాశం ఇవ్వండి.

( ఈ సందర్భంగా శ్రీ నోముల నరసింహయ్య తన సీటువద్దకు వెళ్లి నిలబడ్డారు )

Mr. DEPUTY SPEAKER: Rajasekhara Reddygaru, he never asked me an apportunity for protest. The whole problem is about Sri N. Narsimhaiah. రెండుసార్లు, మూడుసార్లు చెప్పాను. Once again, I am reiterating that there is a way to protest. To attract the attention of the Chair, you can raise your hand being in your seat only. Even now, you are not prepared to co-operate with the Chair.

శ్రీ నోముల నరసింహయ్య: వందసార్లు చెయ్యి ఎత్తాను. ఇదేమి పద్ధతండీ?

శ్రీ ఎస్. రాజయ్య: అధ్యక్షా, ...........

(అంతరాయం)

Mr. DEPUTY SPEAKER: Even now, both of you are shouting. .....................

SRI NOMULA NARASIMHAIAH: I am extremely sorry for it. I have put up 20 years of service in the Court of Law. ఈ సాంప్రదాయానికి నేను చాలా చింతిస్తున్నాను. ఈవిధంగా చేయటం తమరికి, ఛైర్‌కు న్యాయం కాదు. Narasimhaiah is representing a national party. We are in power in three States in the country. We are not a regional party. ఎక్కడో ఒక చోట రీజనల్ పార్టీగా మేము లేము. ఇది తమరికి నా హంబుల్ సబ్‌మిషన్.

విషయానికి వస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి సలహా ఇచ్చారు, ఉచిత సలహా. వారు ఎకనామిక్స్‌లో బాగా ఆరితేరినవారు. వారిచ్చిన సలహా ఎట్లా సాధ్యమో నాకు తెలియటంలేదు. రైతాంగం తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి తెచ్చుకోవాలని అన్నారు, మంచిది. ఎరువుల ధరలు, పురుగుమందుల ధరలు, విద్యుత్ ధరలు పెరిగిపోయాయి. నీటి సౌకర్యం లేదు. అటువంటప్పుడు రైతాంగం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి ఏవిధంగా సాధించగలరు? నారావారిపల్లి, కుప్పంల గురించి కూడా వారు ఆలోచించాలి కదా? ఇది ఆలోచించకుండా, ఏమాత్రం చెప్పకుండా మాట్లాడటం చూస్తుంటే ఇంతకంటే అన్యాయం మరొకటి ఉందా అన్పిస్తోంది. ఇవన్నీ కాలిక్యులేట్ చేయండి. అవుట్‌పుట్ బాగా వ చ్చిన తరువాత ఇదె ట్లా సాధ్యం? ముఖ్యమంత్రిగారు రైతులకు సంబంధించి చెప్పిన అంశాలపై మేము పూర్తి అసంతృప్తితో ఉన్నాము. రైతాంగానికి సంబంధించి పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. ప్రభుత్వం రాయితీలు ఇవ్వటంలేదు. రాష్ట్ర ప్రభుత్వం మరియు వారి కనుసన్నల్లో మెలిగే కేంద్రప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నారు. దీనిపై సి.పి.ఐ. (ఎం) పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

SRI N. RAGHUVEERA REDDY: I am not going into the subject. తమరినుండి ఒక రూలింగ్ అడుగుతున్నాను. ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందికలిగించే నిర్ణయం ఏదైనా తీసుకున్నప్పుడు, ప్రజా సమస్యలపై సరైన విధంగా స్పందించనప్పుడు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరింపబడేట్లు చూడటం ప్రతిపక్షంగా మా బాధ్యత. ఏదైనా ఒక ఇష్యూ డిస్కషన్‌కు వచ్చినప్పుడు, చర్చలో ప్రజలకు మంచి జరిగేవిధంగా మమ్మల్ని వారు కన్విన్స్ చేసినట్లయితే మంచిదే. లేనట్లయితే ప్రొటెస్ట్ చేసే హక్కు ప్రజాస్వామ్యంలో ఉన్న సాంప్రదాయం. ప్రతిపక్షం ప్రొటెస్ట్ చేసిన ప్రతి సందర్భంలో మరలా వారు లేచి మాట్లాడటం సరైనది కాదు. నా ఎర్నెస్ట్ అప్పీల్ ఏమంటే వాకౌట్ చేసిన ప్రతి సందర్భంలో, మేము లేనప్పుడు వారు రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఈ విషయంలో మిమ్మల్ని ఒక రూలింగ్ అడగుతున్నాము. దయచేసి స్పీకర్‌గారు ఛైర్‌నుండి ఒక రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

రా. 7.30

రూలింగ్ ఇప్పుడైనా ఇవ్వండి, లేకపోతే రేపైనా ఇవ్వండి . ఇష్యూ క్లోజ్ అయిన తర్వాత వెళ్లిపోతున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారిని అగౌరపరచాలనే ఉద్దేశ్యం ఎవ్వరికీ లేదు. ఇష్యూ తీవ్రమైనది కాబట్టి ప్రొటెస్ట్ చేసే హక్కు మాకు వుంది. ఎవరి బాధ్యత వారు నిర్వహిస్తారు. దయచేసి భవిష్యత్తులో ఈవిధంగా ప్రొటెస్ట్ చేసిన తర్వాత మళ్లీ వారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వకండి, ఈవిధంగా ఇవ్వడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి .దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, వారు చెప్పిన దానిపైన మాకెలాంటి అభ్యంతరం లేదు. ప్రొటెస్ట్ చేసే హక్కు నార్మల్‌గా డెమోక్రసీలో అపోజిషన్ పార్టీకి గాని, మెయిన్ అపోజిషన్ పార్టీకి గాని వుంటుంది. అపోజిషన్ వాళ్లకు ఒక రోల్ వుంది. వారు సబ్జెక్ట్ మీద ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేయడమో, కూర్చోవడమో జరుగుతోంది. ఆ విషయంలో మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, మీరు బాగా అబ్జర్వ్ చేయండి, వాళ్లు ప్రొటెస్ట్ చేయాలనుకున్నప్పుడెల్లా ప్రభుత్వం మీద ఎలిగేషన్స్ పెడుతున్నారు, ఈ ప్రభుత్వం ఈవిధంగా చేస్తోందనో, లేకపోతే మరీ ఘోరంగా వెళ్లి రకరకాలుగా ఎలిగేషన్స్ పెడుతున్నారు. అప్పుడు మాకు అవకాశం ఇవ్వకపోతే, వాళ్లు అన్నదానికి క్లారిఫికేషన్ లేకపోతే రాష్ట్ర ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి వుంది. ఒకవైపు లైవ్ టెలికాస్ట్ పెట్టారు. ఇక్కడ జరిగే ప్రతి విషయమూ రోజూ రాష్ట్ర ప్రజలకు తెలుస్తోంది. వాళ్లు చెప్పేదంతా చెప్పేసి కూర్చున్న తర్వాత మీరు మాట్లాడకండని మాకు చెబితే అదెలా సాధ్యమవుతుంది? డిబేట్ అయిన తర్వాత కామ్‌గా ప్రొటెస్ట్ చేస్తే, ఓ. కె. ఆ సబ్జెక్ట్ మీద మేము మాట్లాడం, మేము మీతో ఏకీభవించడం లేదు కాబట్టి ప్రొటెస్ట్ చేస్తున్నాం అంటే బాగానే వుంటుంది. ఆవిధంగా కాకుండా ఎంటైర్ థింగ్స్ మీద ఎలిగేషన్స్ పెట్టడం ఏమాత్రం సమంజసం కాదని తెలియజేస్తున్నాను.

డా .వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, ఈరోజు మేము చేసిన ప్రొటెస్ట్ ఏమిటో చూడండి. మేము ఇంతగా చెప్పినా, ఇన్ని రకాలుగా ఇబ్బందులున్నాయని చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, స్పందించడం లేదు కాబట్టే ప్రొటెస్ట్ చేస్తున్నామని చెప్పామే తప్ప మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడంగాని, ఇంకొకటి చేయడం గాని జరుగలేదు. ఒకసారి రికార్డులు చూడండి.

అధ్యక్షా, అదేవిధంగా సెకండ్ 304 ను సాయంత్రం తీసుకుంటామని స్పీకర్‌గారు మార్నింగ్ చెప్పారు. సెకండ్ 304ను తీసుకోక ముందే మంత్రిగారు బిల్‌ను పెడుతున్నారు. సెకండ్ 304 సంగతేంటి? అది రాకపోతే రేపు మాకు రావలసిన 304 సంగతేంటి? మాకు అన్యాయం జరుగుతోంది అధ్యక్షా . రేపు మాత్రం మా టర్న్ ప్రకారం, రొటేషన్ ప్రకారం తప్పకుండా ఇంకొక 304 రావాలి. ఈరోజు సాయంత్రం సెకండ్ 304 ను తీసుకుంటామని ఛైర్ నుంచి రూలింగ్ ఇచ్చారు. దాని మేరకు తప్పకుండా తీసుకోవలసిన అవసరం వుంది. ఒకవేళ ఇప్పుడు తీసుకోలేకపోతే మాకు సంబంధించిన 304 రేపు మాత్రం తప్పకుండా వచ్చే ఏర్పాటు చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రాజశేఖర్‌రెడ్డిగారూ, సెకండ్ 304 తీసుకుంటామని ఛైర్ రూలింగ్ ఇవ్వలేదు. కేవలం మొదటి 304 వరకే ఇచ్చారు, అంతమేరకు తీసుకున్నాం, అక్కడికి అయిపోయింది. Now, the Minister for Cooperation will move the motion for taking into consideration

## ప్రభుత్వ బిల్లులు

## (1) 2001, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల రెండవ సవరణ బిల్లు (ఎల్.ఎ.బిల్లు 23/2001)

SRI CHIKKALA RAMACHANDRA RAO: I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill 2001 be taken into consideration"

MR. DEPUTY SPEAKER: Motion moved. Now the Minister should explain the salient features of the Bill.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః అధ్యక్షా, 1964 యాక్ట్‌కు అమెండ్‌మెంట్స్ తీసుకరావడం కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశ్యమేమంటే 1964 యాక్ట్ చేసిన తర్వాత రిజిస్టర్డ్ సంఘాలు బాగా పెరిగాయి తప్ప సరిగా యాక్ట్ ఇంప్లిమెంట్ కాలేదు. సహకార రంగం అనేక రంగాలలో విస్తరించి వుంది. త్రీ టయర్ సిస్టంలో, మార్కెట్‌లో, డెయిరీ, హౌసింగ్, షుగర్ మిల్స్, వీవర్స్ అసోసియేషన్స్ తదితర వాటిల్లో ఈ సహకార రంగం విస్తరించింది. గవర్నమెంటు మీద ఎక్కువ డిపెండ్ అయి వుండడం వల్ల, లిబరల్‌గా గ్రాంట్స్, లోన్లు , షేర్ క్యాపిటల్ ఇవ్వడం వల్ల డిపెండెన్సీ బాగా పెరిగి, గవర్నమెంటు సపోర్టు మీద ఆధారపడి వుండడం వల్ల 1964 యాక్ట్ సరిగా అనుకున్న విధంగా పని చేయలేదు. 1995లో మ్యాక్స్ యాక్ట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా Mutually Aided Cooperative Societies Act ను రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే దాని ప్రొవిజన్స్ బాగా అర్థం కాకపోవడం వల్ల, గుడ్ లీడర్‌షిప్ లేకపోవడం వల్ల ఆ యాక్ట్ ముందుకు పోలేదు. కాని ఆ యాక్ట్ మాత్రం ప్రపంచంలో ప్రప్రథమంగా ఈ ప్రభుత్వమే తీసుకొచ్చింది.

1964 యాక్ట్‌కు అమెండ్‌మెంట్స్ తీసుకరావాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దీనికి సంబంధించి ఒక కేబినెట్ సబ్ కమిటీని వేశారు. అందులో ఆరుగురు మంత్రులం వున్నాం . ఆ సబ్‌కమిటి 13 సార్లు సిట్టింగ్ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా కోఆపరేటివ్ సెక్టారులో అనుభవం వున్న వారిని, సహకార రంగంలో నిష్ణాతులైన వారిని, నిపుణులను, ఈ రంగంలో అనుభవం వున్న వారందరినీ పిలిచి హైదరాబాదులోని జూబ్లీ హాల్‌లో ఒక సెమినార్ కండక్ట్ చేయడం జరిగింది. అబ్దుల్ కరీంఖాన్ కమిటి సిఫారసులను కూడా పరిగణలోకి తీసుకున్నాం . అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్ట్ 12, 13 తారీఖుల్లో సహకార సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 15500 మంది ఇందులో పాల్గొన్నారు. సహకార రంగాల ప్రెసిడెంట్స్, డిసిసిబి ప్రెసిడెంట్స్, మాజీలు, అనుభవం వున్న అధికారులు ఎంతోమంది ఈసదస్సుల్లో పాల్గొన్నారు. వారు ఇచ్చిన సలహాల మేరకు ఈ అమెండ్‌మెంటును తీసుకురావడం జరుగుతోంది. సభ్యులు పార్టిసిపేట్ చేయాలని, మేనేజింగ్ కమిటీలు బాధ్యతగా వ్యవహరించాలని, జవాబుదారీగా వుండాలని, ప్రొసీజర్స్‌ను సింప్లిఫై చేయాలని, రిజిస్ట్రార్ పవర్స్ తగ్గించాలనే తదితర మార్పులను, సవరణలను ఈ యాక్ట్‌లో ముఖ్యంగా తీసుకొస్తున్నాం . మెంబర్స్ పార్టిసిపేషన్ వుండాలని, మినిమమ్ బిజినెస్ చేయాలని, మినిమమ్ ఫెసిలిటీస్ ఇవ్వాలని, మినిమమ్ సర్వీసు ఇవ్వాలని యాక్ట్‌లో పొందుపరచడం జరిగింది. అంతే కాదు, రెండు సంవత్సరాలకు రెండు సార్లు తప్పకుండా జనరల్ బాడీ మీటింగ్స్ పెట్టాలని, సభ్యులంతా తప్పకుండా హాజరు కావాలని చెప్పడం ఇందులో ముఖ్యమైన సవరణ . అదేవిధంగా అంతర్గత వనరులను పెంచుకోవాలని పెట్టాం . షేర్ కేపిటల్ పెంచాలని, థ్రిఫ్ట్ డిపాజిట్స్ ద్వారా డిపాజిట్స్ పెంచుకోవాలని, బారోయింగ్ కెపాసిటీ పెంచుకోవడం వల్ల ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్ వల్ల మనకు ప్రయోజనం కలిగే అవకాశం వుంటుంది కాబట్టి ఆవిధంగా చేయాలని యాక్ట్‌లో అమెండ్ చేయడం జరుగుతోంది.

ఈనాడు సహకార రంగ సంస్థలు ప్రజాస్వామ్య వ్యవస్థలుగా వుండాలని చెబుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలుగా వున్నపుడు అందులో మహాజన సభ ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. ఈ మహాజన సభను ఎప్పుడూ కూడా మొక్కుబడిగా పెట్టాం తప్ప ఎక్కడా కూడా సరిగా కండక్ట్ చేసుకోలేక పోతున్నాం . మహాజన సభలో అన్ని నిర్ణయాలు తీసుకోవాలని, గతంలో 12 ఐటెమ్స్ వరకు నిర్ణయాలు తీసుకునే అధికారం మహాజన సభకు ఇచ్చాం, అవి కాకుండా మరో 11 కలిపి మొత్తం 23 ఐటెమ్స్ వరకు మహాజన సభలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ప్రస్తుతం ఇచ్చాం . ఆస్తులు అమ్ముకోవడానికి, ఎమాల్గమేషన్ చేసుకోవాలన్నా, ఆర్థిక వనరులు పెంచుకోవాలన్నా తదితర విషయాలకు సంబంధించి గతంలో రిజిస్ట్రార్‌కు పవర్స్ వుండేవి. ఆవిధంగా రిజిస్ట్రార్‌కు కాకుండా మహాజన సభకే ఇప్పుడు పవర్స్ ఇవ్వడం జరుగుతుంది. గతంలో మహాజన సభలో ప్రజెంట్ అయిన మెంబర్స్‌లో 2/3 వంతు మంది ఓటింగుతోటే తీర్మానం ఆమోదం పొందేది, ఇప్పుడు ఆవిధంగా కాకుండా టోటల్ మెంబర్స్‌లో 2/3 వంతు మంది సభ్యులు ప్రజెంట్ అయి ఓటింగులో పార్టిసిపేట్ అయితేనే తీర్మానం ఆమోదం పొందుతుందని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

రా. 7.40

ఆ రకంగా కూడా చేశాము. అంతే కాకుండా యిన్‌వెస్ట్‌మెంట్ ఆఫ్ ఫండ్స్ , ఫండ్స్ ఎక్కడ పెట్టాలనేది కూడా చెప్పాము. గతంలో అనేక బ్యాంకులలో పెట్టినప్పుడు డబ్బు దుర్వినియోగం జరిగినట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. సర్‌ప్లస్ ఫండ్స్ ఎక్కడ పెట్టాలనే దానికి , కమర్షియల్ బ్యాంక్స్‌లో గాని, షెడ్యూల్డ్ బ్యాంక్స్‌లో గాని, పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్‌లో గాని పెట్టాలని యాక్ట్‌లో ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. అంతే కాకుండా స్టాఫింగ్ ప్యాటర్న్ గురించి కూడా పొందుపరచడం జరిగింది. మనం జీతాలు యిష్టం వచ్చినట్లు యిస్తూ పోతున్నాము. దీనికి సంబంధించి నిర్దిష్టమైన యాక్ట్ తీసుకురావాలని, స్టాట్యుటరీ యాక్ట్‌లో వర్కింగ్ క్యాపిటల్‌లో 2 శాతం లేదా గ్రాస్ ప్రాఫిట్‌లో 30 శాతం , వీటిలో ఏది తక్కువయితే అది తీసుకొని, నిధులు వుంటేనే , జనరల్ బాడీ రికమండ్ చేస్తేనే, స్టాట్యుటరీ బాడీకి పే చేయడానికి వీలవుతుంది తప్ప , వారికి యిష్టం వచ్చినట్లు జీతాలు పెంచడానికి అవకాశం లేకుండా చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా సంఘాలలో ప్రజాస్వామ్యాన్ని పెంచడం కోసం , సభ్యులను చేర్చుకునే విషయంలో జనరల్ బాడీకి పవర్స్ యివ్వడం జరిగింది. వారేసభ్యులను చేర్చుకోవాలి. అంతే కాకుండా

డిజ్‌క్వాలిఫికేషన్ ఆఫ్ ది మెంబర్స్‌కు సంబంధించి జనరల్ బాడీ చర్చిస్తుంది. ఎక్స్‌పల్షన్ ఆఫ్ ది మెంబర్స్‌కు సంబంధించి , సంఘం సభ్యుడు ఎవరయినా సంఘవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జనరల్ బాడీ ద్వారా ఎక్స్‌పెల్ చేసే అవకాశం ఇందులో వుంది. ఈనాడు జనరల్ బాడీలో సూపర్‌వైజరీ కౌన్సిల్‌ను పెట్టడం జరిగింది. సూపర్‌వైజరీ కౌన్సిల్ అంటే, సభ్యులుగా వున్న వారి నుండి పెద్దమనుషులను, జెంటిల్‌మెన్‌ను తీసుకొని, సహకార రంగంలో అనుభవం వున్న వారితో జంటిల్‌మెన్ కమిటీ లాగా సూపర్‌వైజరీ కౌన్సిల్ వేసి సహకార సంఘంలోని తగాదాలను పరిష్కారం చేయడానికి, ఆస్థులను అమ్మడానికి, అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడానికి వీలు కల్పించడం జరిగింది. సూపర్‌వైజరీ కౌన్సిల్ వీటన్నింటికి సంబంధించి చాలా ముఖ్య పాత్ర వహిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది ఇంతవరకు ఎక్కడా లేదు. మొట్టమొదటిగా తీసుకువచ్చాము. అన్ని తగాదాలు సూపర్‌వైజరీ కౌన్సిల్ ద్వారా పరిష్కారం అవుతాయి. ఇందువల్ల చాలావరకు సమస్యలు తీరతాయని తమద్వారా తెలియజేస్తున్నాను.

మెంబర్స్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇందులో చేర్చాము. జనరల్‌గా సహకార సంఘాలలోని మెంబర్స్‌కు తెలియదు. 64 యాక్ట్‌లో అనేక విషయాలు వున్నాయి. మేనేజ్‌మెంట్‌కు, సభ్యులకు యాక్ట్ గురించి తెలియదు. వారి పాత్ర గురించి తెలియదు. మేనేజ్‌మెంట్ కమిటీకి ఏమీ తెలీకుండా వుంది. అందువల్ల కూడా మిస్‌అప్రాప్రియేషన్స్ జరుగుతున్నాయి. మెంబర్స్‌ను ఎడ్యుకేట్ చేయడం కోసం ట్రైనింగ్ యివ్వాలని, మేనేజ్‌మెంట్ కమిటీకి కూడా ట్రైనింగ్ యివ్వాలని , ఎడ్యుకేట్ చేయాలని ఈనాడు యాక్ట్‌లో పెట్టడం జరిగింది. ఆ రకంగా ట్రైనింగ్ యివ్వాలనుకుంటున్నాము. ఆ మేరకు ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గ్రాస్ ప్రాఫిట్ నుండి వన్ పర్సెంట్ తీసుకొని , ఆ డబ్బుతో ఎడ్యుకేషన్, ట్రైనింగ్ యివ్వడానికి అవకాశం వుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఎకౌంటబిలిటీ పెంచాలనేది కూడా మా ఆలోచన. ఈనాడు సెక్షన్ 51 ఎంక్వయిరీ రిపోర్ట్ కాని, సెక్షన్ 52 యిన్‌స్పెక్షన్ రిపోర్ట్ కాని, సెక్షన్ 50 ఆడిట్ రిపోర్ట్ గాని, ఫైండింగ్స్ గాని ఈ మీటింగ్‌లో పెట్టి చేయాలి. వారు 30 రోజుల్లో మీటింగ్ పెట్టకపోతే వారిని డిజ్‌క్వాలిఫై చేస్తున్నారు. రిపోర్టుకు సంబంధించి యిన్‌స్పెక్షన్ చేస్తున్నాము. ఎంక్వయిరీ రిపోర్ట్స్ చూస్తున్నాము. సరియగు రిపోర్టులు రావడంలేదని అనేక ఆరోపణలు వస్తున్నాయి. సెక్షన్ 51 ఎంక్వయిరీ రిపోర్ట్ గాని, సెక్షన్ 52 యిన్‌స్పెక్షన్ రిపోర్ట్ గాని, సెక్షన్ 50 ఆడిట్ రిపోర్ట్ గాని పాలకవర్గంలో పెట్టి, 30 రోజుల్లో చేయకపోతే ఆయొక్క పాలకవర్గాన్ని రద్దు చేసే కార్యక్రమం వుందని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా క్రిమినల్ చర్యలు తీసుకోమని మేనేజ్‌మెంట్ కమిటీ చెప్పినా, ఎవరయినా నిధుల దుర్వినియోగానికి పాల్పడినా, క్రిమినల్ చర్య తీసుకోవలసిన మెంబర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోకపోయినా, అందుకు సంబంధించి పాలకవర్గాన్ని రద్దు చేసే కార్యక్రమం వుందని కూడా తెలియజేస్తున్నాను. ఈ రకంగా అనేక మార్పులుచేర్పులు తీసుకురావడం జరిగింది. కొత్త సెక్షన్ కూడా పెట్టడం జరిగింది. గతంలో ఆడిట్ చేయాలంటే గవర్నమెంట్ ఎయిడ్ వున్న వాటికి మాత్రమే ఛీఫ్ ఆడిటర్ ఆడిట్ చేసేవారు. మిగతా ఆడిట్ వారే చూసుకోవాలి. అంటే ఆ సంఘాలే ఆడిట్ చేసుకోవలసిన అవసరం వుంది. ఎన్నికలు కూడా వారే పెట్టుకోవాలి. గవర్నమెంట్ ఎయిడ్ వున్న వాటికి మాత్రమే ఎన్నికలు రిజిస్ట్రార్ ద్వారా జరపడం చేసేవారు.

బుక్స్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి సియివో, ప్రెసిడెంట్ వీరిద్దరు విడివిడిగాను, జాయింట్‌గాను రెస్పాన్సిబిలిటీ వహించవలసి వుంటుంది. కస్టోడియన్ ఆఫ్ ది బుక్స్ సియివో, లేదా ప్రెసిడెంట్ . వారే అన్నీ చూసుకోవలసి వుంటుంది. అంతే కాకుండా రిజిస్ట్రార్ పవర్స్ తగ్గించాము. గతంలో రిజిస్ట్రార్‌కు చాలా పవర్స్ వుండేవి. అంతే కాకుండా గవర్నమెంట్ ఎయిడ్, గ్రాంట్స్ వున్న వాటికి మాత్రమే రిజిస్ట్రార్ పర్మిషన్ కావాలి తప్ప మిగతా వాటికి రిజిస్ట్రార్ పర్మిషన్ అవసరం లేకుండా వుండే విధంగా యాక్ట్‌కు ఎమెండ్‌మెంట్ తేవడం జరిగింది. అమాల్గమేషన్‌లోగాని, డివిజన్‌లోగాని, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఎసెట్స్‌కు సంబంధించి గాని, లయబిలిటీస్‌కు సంబంధించి గాని , ఆస్థులను అమ్మడంలోగాని రిజిస్ట్రార్ పవర్స్ పూర్తిగా తగ్గించామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఈనాడు డిజ్‌క్వాలిఫికేషన్ ఆఫ్ ది మెంబర్స్ కానివ్వండి, డిజ్‌క్వాలిఫికేషన్ ఆఫ్ ది

మేనేజ్‌మెంట్ కమిటీ కానివ్వండి, వీటన్నింటికి సంబంధించి రిజిస్ట్రార్ పవర్స్ తగ్గించాము. అదేరకంగా అవిశ్వాస తీర్మానాలు ప్రెసిడెంట్ మీద, వైస్ ప్రెసిడెంట్ మీద పెట్టినప్పుడు , వీటన్నింటికి సంబంధించి రిజిస్ట్రార్ పవర్స్ పూర్తిగా తీసివేయడం జరిగింది. అంతే కాకుండా సింప్లిఫికేషన్ ఆఫ్ ది ప్రొసీజర్ చేయడం జరిగింది. ఇప్పటి ప్రొసీజర్ లాంగ్‌గా కనబడుతుంది. గతంలో రిజిస్ట్రేషన్ రెండు రకాలు. ఒకటి ప్రొవిజనల్, మరొకటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్. ఈనాడు వన్ టైప్ ఆఫ్ రిజిస్ట్రేషన్ మాత్రమే వుంది. దీనివల్ల టైమ్ డిలే కాకుండా రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశం వుంది. గతంలో ఏ క్లాస్ అని, బి క్లాస్ అని, నామినేటెడ్ అని, అసోసియేటెడ్ అని రకరకాల మెంబర్‌షిప్స్ వున్నాయి. అలా కాకుండా ఒకే టైప్ మెంబర్‌షిప్ పెట్టాలని చట్టంలో ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా ఏదయినా సొసైటీ లిక్విడేషన్‌కు వచ్చినప్పుడు లిక్విడేటర్‌ను ఎపాయింట్ చేయడంలో నాలుగైదు సంవత్సరాల కాలయాపన అవుతోంది. సంఘం సరిగా పనిచేయకపోయినా, మిస్‌అప్రాప్రియేషన్ జరిగినా దాన్ని డిరిజిస్ట్రేషన్ చేయడానికి ఇందులో ప్రొవిజన్ పెట్టాము. రిజిస్ట్రేషన్ అంటే తిరిగి రిజిస్ట్రేషన్ చేయడం . పూర్వంలాగా లిక్విడేటర్‌ను అపాయింట్ చేయవలసిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ అయిన తరువాత నాలుగేళ్లలో డిరిజిస్ట్రేషన్ చేయవచ్చు. దానికి అఫిషియల్ ఎసైనీని అపాయింట్ చేస్తాము. క్రింద డిఆర్ లెవెల్‌లో , రిజిస్ట్రార్‌కు, గవర్నమెంట్‌కు రెండు రకాల రివిజన్ వచ్చేది. ఇప్పుడు కూడా అఫిషియల్ ఎసైనీని అపాయింట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. తొమ్మిది జిల్లాలకు కలిపి ఒక స్పెషల్ కోర్ట్ వుండేది గతంలో. జిల్లా లెవెల్‌లో సివిల్ కోర్టులో వేయవచ్చు. అందువల్ల స్పెషల్ కోర్టును రద్దు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మొత్తం 42 ఎమెండ్‌మెంట్స్ తెచ్చాము. సహకార రంగాన్ని పటిష్టం చేయడానికి, గవర్నమెంట్ యింటర్‌ఫెరెన్స్ తగ్గించడానికి , రిజిస్ట్రార్ పవర్స్ తగ్గించడానికి, క్యాబినెట్ మీటింగ్స్ 13 సార్లు పెట్టుకోవడం జరిగింది. ఆగస్టు 12, 13 తేదీలలో సెమినార్ జరిగినప్పుడు వారి సూచనలు తీసుకొని, కరీంఖాన్ రిపోర్ట్ తీసుకొని ఈ రకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి , కరప్షన్‌ను అవాయిడ్ చేయడానికి సెక్షన్ పెట్టాము. మంచి సర్వీసెస్ యివ్వడం కోసం సహకార రంగంలో 42 ఎమెండ్‌మెంట్స్ తెచ్చామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును ఆమోదించాలని తమ ద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

రా. 7.50

శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, 95 యాక్ట్ ప్రకారం సహకార సంఘాల చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఏవయినా చట్టాలు చేసినప్పుడు వాటిని యింప్లిమెంట్ చేయవలసిన అవసరం కూడా వుంది. కానీ అది యింప్లిమెంట్ కావడం లేదు అధ్యక్షా. ఈ చట్టం క్రింద అవకతవకలు జరిగినప్పుడు, ఆడిటింగ్, నిర్ణయాలు తీసుకునే అవకాశం ఈ సంఘానికే వుంటుంది. ప్రభుత్వానికి దీనిపైన ఎటువంటి అజమాయిషీ వుండదు. అప్పులు క్లియర్ చేసిన సొసైటీస్ మాత్రమే యిందులోకి వస్తాయి. కానీ అప్పులు తీర్చలేకపోవడం వల్ల ఈ సొసైటీ క్రిందికి రావడంలేదు. ఇటువంటి చట్టాలను యింప్లిమెంట్ చేయలేనప్పుడు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని, సొసైటీల ద్వారా అప్పులు తీర్పించి, యాక్ట్‌ను యింప్లిమెంట్ చేయాలి. అదే విధంగా 1.4.97 లో స్వర్గీయ యన్. టి. రామారావు గారు సింగిల్ విండో సిస్టం ప్రవేశపెట్టారు. పైలెట్ ప్రాజెక్ట్ సక్సెస్ అవుతే, రెవ్యూ చేసి ఈ సిస్టాన్ని కంటిన్యూ చేయాలనేది ఆనాటి వుద్దేశం . ఇప్పటికి 13 సంవత్సరాలు అయినప్పటికీ ప్రభుత్వం రెవ్యూ మీటింగ్స్ పెట్టలేదు. ఈ సిస్టం యింప్లిమెంట్ చేయలేదు. ఈ సవరణలను గమనిస్తే , ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే తప్పకుండా యివన్నీ యింప్లిమెంట్ చేస్తుంది అధ్యక్షా. ఇప్పటివరకు రూపొందించిన చట్టాలన్నీ యింప్లిమెంట్ కావాలి. చట్టాలను రూపొందించడమే కాకుండా వాటిని యింప్లిమెంట్ చేసినప్పుడే మనం తగు న్యాయం చేసిన వారం అవుతాము . మన దగ్గర 22 కోఆపరేటివ్ బ్యాంక్స్ వున్నాయి. అందులో 19 నష్టాల్లో వున్నాయి. అందులో 11 బ్యాంక్స్ సెక్షన్ 11 ప్రకారం నాబార్డ్ క్రింద వున్నాయి. ఈ 11 బ్యాంక్స్‌కు రిఫైనాన్సింగ్ సిస్టం లేదు. ఎందుకంటే నాబార్డ్ నుండి తీసుకువచ్చిన నిధులకు సంబంధించి

అప్పులను మనం తీర్చలేకపోవడం వల్ల వారు మనకు రిఫైనాన్స్ చేయడం లేదు. నాబార్డ్ ఆప్‌కాబ్‌కు 6 శాతం వడ్డీకి నిధులు యిస్తే, వారు డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్‌కు 8 శాతం వడ్డీకి యిస్తే, వారు పిఏసిలకు 13 శాతం వడ్డీకి నిధులను సమకూర్చడం జరుగుతోంది. రైతుల దగ్గరకు వచ్చేసరికి వారికి 18 శాతం వడ్డీకి అప్పులు యివ్వడం జరుగుతోంది. ఈ త్రీ టైర్ సిస్టం వల్ల రైతులకు మోయలేని భారం పడుతోంది. టు టైర్ సిస్టంగా దాన్ని మార్చితే రైతులకు న్యాయం చేకూరుతుందని నేను తెలియజేస్తున్నాను.

పెయిడ్ సెక్రటరీస్ వ్యవస్థ చాలా అన్యాయంగా వుంది. వీరికి సంబంధించి యితరుల కంట్రోల్ గాని, నియమనిబంధనలు గానీ ఏవీ లేవు. వచ్చిన కలెక్షన్ వీరి జీతభత్యాలకు సరిపోతోంది. ఇందువల్ల నిధుల దుర్వినియోగం జరుగుతోంది. చైర్మన్ కాలపరిమితిని నియమాలకు విరుద్ధంగా మూడు సంవత్సరాలనుండి ఐదు సంవత్సరాలు చేశారు. ఆగస్ట్ 95లో ఎలక్షన్స్ జరిగాయి. దాన్ని ఆరు నెలలకు ఒకసారి చొప్పున పొడిగిస్తూ వచ్చారు. రాజ్యసభలో ఆరు సంవత్సరాల కాలపరిమితి వున్న విధంగా ఈ చైర్మెన్ విషయంలో కూడా ఆరు సంవత్సరాలయినా పొడిగిస్తూ వున్నారు. ఇవన్నీ స్వార్థ ప్రయోజనాల కోసం జరుగుతున్నాయి. ఇవన్నీ పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడే విధంగా లేవు. ఎందుకు చెబుతున్నానంటే చైర్మెన్ పేద ప్రజలకు అప్పులు యివ్వకుండా తమ కుటుంబసభ్యులకు, బంధువులకు దాదాపు ఎనిమిది పది మందికి అప్పులు యిప్పించి, వారి నుండి రిపేమెంట్ మాత్రం చేయించుకోవడం లేదు. అదే విధంగా రైతులకు హ్యాండ్ లోన్స్ యిచ్చి , తరువాత బ్యాంకుల నుండి అప్పులు యిప్పించి వారు రిపే చేయించుకుంటున్నారు తప్ప బ్యాంకులకు రిపే చేయడం లేదు. దీనివల్ల బ్యాంకులకు నష్టాలు వస్తున్నాయి. ఈ విధంగా నిధులను మిస్‌యూజ్ చేస్తున్నవారి పైన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కానీ రిపే చేయడం లేదని పేద ప్రజల ఆస్థులను ఎటాచ్‌మెంట్‌కు గురి చేస్తున్నారు. ఈనాడు రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. వారు మోయలేని భారంతో కరెంట్, ఎగ్రికల్చర్ యిన్‌పుట్స్ పెట్టి వ్యవసాయం చేసిన తరువాత , కోఆపరేటివ్ లోన్స్ కట్టడం లేదని ఆస్థులను ఎటాచ్ చేస్తున్నారు. ఇది చాలా దయనీయమైన పరిస్థితి. రైతులు ఆత్మహత్యలకు కూడా గురియగుచున్నారు. లోన్స్ కట్టలేక, నష్టాల్లో కూరుకుపోయి, కరువుతో కటకటలాడుతున్నారు. వీరి లోన్స్‌కు సంబంధించి వన్ టైమ్ సెటిల్‌మెంట్ ప్రభుత్వం చేస్తే బాగుంటుందని, ఆవిధంగా చేయాలని కోరుతున్నాను.

చాలా ఫ్రాడ్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ అవుతూ వున్నాయి. అందువల్ల అసలైన రైతులకు న్యాయం చేకూరడం లేదు. ఈ ఫ్రాడ్ సొసైటీస్ పైన ప్రభుత్వం ఎటువంటి యాక్షన్ తీసుకుంటుందని తమ ద్వారా అడుగుతున్నాను. ఈ సంఘాల పని తీరుకు సంబంధించి సౌలభ్యం చేకూర్చడానికి ప్రభుత్వం ఎమెండ్‌మెంట్స్ తీసుకువస్తూ వుంది. ఈ బిల్లు రైతులకు ఉపయోగకరంగా వుంటే తప్పకుండా బలపరచేవారము. ఇది రైతులకు లాభం చేకూర్చని విధంగా వున్నది కాబట్టి దీన్ని వ్యతిరేకిస్తున్నాము. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా, ఈ కోఆపరేటివ్ సిస్టంలో మార్పు తీసుకువచ్చి , కోఆపరేటివ్ సొసైటీస్ సక్రమంగా నడవడానికి చర్యలు తీసుకోవడం కోసం ఒక కమిటీని వేసి , ఆ కమిటీ ద్వారా చేసినటువంటి సూచనల మేరకు యాక్ట్‌లో మార్పు తీసుకురావడం అనేది చాలా సంతోషకరమైన విషయం . కానీ గ్రామీణ ప్రాంతాలలో వున్న కోఆపరేటివ్ సొసైటీస్ , నడవలేని పరిస్థితిలో, తమను తాము రక్షించుకోలేని పరిస్థితిలో వున్నాయి. దీనిలో తీసుకురావలసిన మార్పులకు సంబంధించి కమిటీ సూచించడం జరిగింది. ఏవిధంగా నిర్వహణ భారాన్ని తగ్గించాలి? కోఆపరేటివ్ సొసైటీలను ఏవిధంగా నడిపించి రైతులకు సులభతరంగా అప్పులు లభించేవిధంగా చేయాలి? రైతులకు పంటలు పండించే విషయంలో ఏవిధమైన సలహాలు యివ్వాలనే విషయంలో ఆలోచన చేయాలి అధ్యక్షా. కోఆపరేటివ్ ఎగ్రికల్చరల్ సొసైటీస్ ఒక్కొక్క మండలంలో ఐదారు వరకు వుంటున్నాయి. చిన్న చిన్న కోఆపరేటివ్ సొసైటీస్ వుండడం వల్ల అక్కడ పెయిడ్ సెక్రటరీస్, అటెండర్స్, క్లర్క్స్, సూపర్‌వైజర్స్ మొదలైన వారికి జీతభత్యాలు యివ్వవలసి వున్నందున నిర్వహణ వ్యయం పెరుగుతోంది. రైతుల నుండి వసూలు చేసే వడ్డీల కంటే , సొసైటీలకు

వచ్చే లాభాలకంటే నిర్వహణా వ్యయం పెరిగిపోయి, వాటిని నడపలేని పరిస్థితిలో బ్యాంకులు మూతపడుతున్నాయి. వారు రైతులకు రుణాలు అందించే పరిస్థితిలో లేరు. మండలానికి ఒక కోఆపరేటివ్ సొసైటీ వుండే విధంగా చేసి , వాటిని సమర్థవంతంగా నిర్వహించే పద్ధతిలో పటిష్టం చేయాలి. రైతులకు సక్రమంగా రుణాలను సకాలంలో అందించే విధంగా చట్టంలో మార్పులు చేర్పులు తీసుకురావాలి. కరీంనగర్ జిల్లాలో ములకనూరు కోఆపరేటివ్ సొసైటీ వుంది. ఆశియా ఖండంలోనే అది బ్రహ్మాండమైన సొసైటీ. మినిస్టర్ పెద్దిరెడ్డి గారి కాన్‌స్టిట్యుయెన్సీలో అది వుంది. ఆ సొసైటీ ఎంతో చక్కగా నడుస్తోంది. రైతుల సహకారంలో బ్రహ్మాండంగా ఆ సొసైటీ నడుస్తోంది. మిగతా కోఆపరేటివ్ సొసైటీస్ సెక్షన్ 11- ఎ క్రింద లోన్స్ యివ్వలేని పరిస్థితిలో వున్నాయి. కోఆపరేటివ్ మినిస్టర్ గారు వీటిని నడిపిస్తారా? కమిటీ వారు కొన్ని సూచనలు చేశారు. వీటిని సమర్థవంతంగా నడిపించే రీతిలో నిర్వహణ బాధ్యతను వహించి చేసేటటు చేస్తారా? రైతులు పండించే ధాన్యాన్ని కొనే పరిస్థితి లేదు. కోఆపరేటివ్ సొసైటీస్ ఆ ధాన్యాన్ని కొనాలి. మేలురకం విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, మేలిరకం పనిముట్లు రైతులకు యివ్వాలి. వ్యాపారం కూడా చేసే పరిస్థితిలో కోఆపరేటివ్ సొసైటీస్ నడిపించడానికి చట్టంలో మార్పులు తీసుకురావలసిందిగా కోరుతున్నాను. కోఆపరేటివ్ సొసైటీలను ఆరకంగా ముందుకు తీసుకుపోవాలి. కోఆపరేటివ్ యియర్‌గా మార్చ్ నెల పెడుతున్నారు. మార్చ్‌లోనే లోన్స్ కట్టాలని ఈ యాక్ట్‌లో కూడా పెట్టారు. రైతులకు ఏ పంట కూడా మార్చ్‌లో రాదు. ఈ విషయం తమరు గమనించాలి. ఏప్రిల్, మే నెలల్లో రైతాంగం చేతికి డబ్బు వస్తుంది. కోఆపరేటివ్ సొసైటీ యియర్‌గా మే నెల పెట్టాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో డ్వాక్రా మహిళలు, స్వశక్తి సంఘాలు, గ్రూప్స్ ద్వారా కోఆపరేటివ్ సొసైటీ ఉద్యమానికి కొత్త అవకాశాలు వచ్చాయి. దిన్ని మరింత పటిష్టపర్చవలసిన అవసరం వుంది. వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుందని తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధించి మంత్రిగారు ఏమంటున్నారంటే "The Government have constituted a Committee for cooperative laws reforms, headed by Sri A.K.Khan. ప్రభుత్వానికి తెలియకుండా , ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కావడం లేదు. గవర్నమెంట్‌కు సంబంధించి మనం నిర్దేశించిన ప్రకారం అవి రిజిస్ట్రేషన్ కాబడుతున్నాయి. ఈ రకమైన లాస్‌లు వస్తున్నాయని, అవి రాకుండా అనేక రికమండేషన్స్ చేశారు. కొన్ని వైండప్ చేయాలని అంటున్నారు. ఈ కమిటీ ఏమి రిపోర్టు సబ్మిట్ చేసింది? కనీసం ఆ రిపోర్టు కాపీని సభముందుంచి డిస్కస్ చేస్తే కొంత ఉపయోగం కలిగేది కదా. మంత్రిగారు మమ్మల్ని కన్విన్స్ చేయడం సులభతరం అయ్యేది కదా. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి ఇప్పటి దాకా సహకార సంఘాల రిజిస్ట్రేషను మరికొన్ని మరొక రకంగా చేయాలని చెప్పారు. ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకుంటుందా? కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధించి క్లాజ్ నం . 20 లో "Place a report on the loans sanctioned to the business done by the members of the Committee or their near relatives with the society, defaulters thereof and action to recover them before the General Body".

రా. 8.00

దాన్ని గురించి ఆలోచించకుండా ఈ రకమైన పద్ధతిలో చేస్తే ఈ సొసైటీలకు సంబంధించిన లేబరు కాంట్రాక్టు సొసైటీస్ కుంభకోణాలు దృష్టిలో పెట్టుకోవాలి . కోట్లాది రూపాయలను తినడం జరుగుతున్నది . పేపర్లో వచ్చింది . ఎవరికి తెలియకుండా పోతున్నాయా ఇవి . ఏదో తననంత అదే నష్టాల్లో కూరుకుపోతుందా అంటె పోతలేదు . దానిని పట్టించుకోకపోవడం వల్ల జరుగుతున్నది . ఇది ఏదో ఒక రూపకంగా దాని చావు అదే చస్తుందిలే – చస్తే ఏదో కొంత మట్టి వేద్దామనే తీరులో ఉన్నది తప్ప – కోపరేటివ్ సంఘాలను వృద్ధిలోకి తీసుకురావాలని, డెవలప్‌చేయాలనేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు . ఆ చిత్తశుద్ధి సన్నగిల్లడం వల్ల ఈరకమైన పరిస్థితి వచ్చింది . కరీం రిపోర్టు పెట్టండి? వివరాలు ఇవ్వండి? తరువాత బిల్లును తీసుకువస్తే బాగా వుంటుంది . కమిటి ఏమి చెప్పింది? కమిటి అభిప్రాయం ఏమిటి? ఇంత దుర్వినియోగం చేసిన ఈ సొసైటీలకు సంబంధించిన పెద్దలకు సంబంధించి చెప్పారు . దానిని ఆలోచించలేదు . కమిటి రిపోర్టు వివరింగా వచ్చిన తరువాత, సహకార రంగం ఏ విధంగా వృద్ధిలోకి తీసుకురావాలని

సూచనలకొరకు తెస్తే, సభ్యులు సూచనలు చెప్పడానికి ఇబ్బంది లేదు . బిల్లు తేస్తే పాసు చేయడానికి కూడా ఇబ్బంది లేదని మీద్వారా తెలియచేస్తున్నాను .

శ్రీ కె. కోటేశ్వరరావు (మధిర) : అధ్యక్షా, ఈనాడు గౌరవ సహకార సంఘాలశాఖామంత్రిగారు శ్రీ రామచంద్రరావుగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను . భారతదేశంలోనే, మనం అనాదిగా చూస్తున్న సహకార వ్యవస్థ మీద చాలా సంవత్సరాలుగా జాతీయ ఉద్యమానికి ముందుగానే చూసినట్లయితే చాలా చర్చలు చేసుకుంటూ వచ్చాము . ఆనాడు కూడా ఈ వ్యవస్థ పటిష్టంగా వుండాలని, భారతదేశంలో వుండె మన రైతాంగానికి అనుగుణంగా వుండె పరిస్థితుల్లో గ్రామీణ పేదలను ఆదుకునే పరిస్థితుల్లో ఆర్థికంగా ఈ సహకార వ్యవస్థ అనాది నుంచి ఉన్నదనే ఆలోచన మన అందరికి తెలుసు . ఆంధ్ర రాష్ట్రంలో ఈ సహకార వ్యవస్థ దేశంలో ముందుగా నిలువాలని, అన్ని రాష్ట్రాలకు మొట్టమొదటగా వుండాలని ఎప్పటికప్పుడు మారుతున్న సమాజాలకు అనుగుణంగా వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని, రైతాంగానికి అందుబాటులో వుండేవిధంగా మార్పులు తీసుకురావాలని, ప్రయత్నం చేయడం జరుగుతున్నది . ఇది, పెద్దలు చెప్పినట్లుగా మొట్టమొదట సింగిల్ విండో కోపరేటివ్ వ్యవస్థ అధ్యక్షా, భారతదేశంలోనే, ఆంధ్ర రాష్ట్రంలో శ్రీ ఎన్‌టి . రామారావుగారు ప్రవేశపెట్టిన విషయాన్ని సభాదృష్టికి తెస్తున్నాను . జాతీయ స్థాయిలో జరిగిన అన్ని చర్చలలో – ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా సహకార వ్యవస్థ ను చట్టపరిధిలో మార్పులు తెచ్చి ఆంధ్రరాష్ట్ర పరిధిలో మొట్టమొదట తీసుకువచ్చిన విషయాన్ని ఒక్కసారి గుర్తు చేయవలసిన అవసరం వుంది . అట్లాగే, అనాదిగా వస్తున్న, మార్పులను చూస్తే, సహకార వ్యవస్థలో క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఆర్థికంగా ఏ కార్యక్రమాలు చేసేటటువంటి సహకార సంఘాలు పటిష్టంగా వుండడానికి ఎప్పటికప్పుడు మార్పులు చేయవలసిన ఆవశ్యకత వుంది . ప్రభుత్వానికి కాదీ బాధ్యత – ప్రజలతో ఈ సహకార వ్యవస్థను నడపాలి . రాజకీయవేత్తలతో కాదు – ఈ సహకార వ్యవస్థ అనేటటువంటి విధానంతో, మనమందరం ఆలోచన చేయాలి . ఈ వ్యవస్థ మనది అనుకుని, పరిరక్షించుకోవలసిన బాధ్యత వుంది . రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికి బాధ్యత వుందని అనుకున్నప్పుడు తప్పకుండా ఈ సహకార రంగం ఈ దేశంలో , అన్ని రాష్ట్రాలలో అన్నిటికంటె ముందుగా వుంటుంది . మనకు అందుబాటులో వుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . అట్లాగే, ప్రభుత్వ జోక్యం తగ్గించుకురావలసిన అవసరం వుంది . ప్రతిదానికి రూల్సు అనే భావన – ఆమోదం అనేది అన్నిటికి ముందుగానే అన్నిటికి కూడా క్రమక్రమంగా మనం చూస్తే మన రాష్ట్రంలో తగ్గించుకుంటూ, ప్రజలు చేయవలసిన , నిర్వహించబడు వ్యవస్థగా , ప్రజాస్వామ్య వ్యవస్థగా సహకార రంగాన్ని తీర్చిదిద్దడానికి మార్పులు చేసుకుంటూ వచ్చాము . అది భవిష్యత్తులో ఏవిధంగా శ్రీకారం చుట్టబడుతుంది ఈ బిల్లు ద్వారా తేవడం జరిగింది . జనరల్‌బాడీని ఈనాడు మనం కాంపిటిటివ్‌గా తీసుకురావడానికి చాలా ప్రయత్నాలు చేయబడ్డాయి . ఎన్నికలలో కూడా అనేక సంస్కరణలు తీసుకురావాలని – ప్రతి జనరల్ బాడీలో సభ్యులకు కావలసిన సహాయాన్ని ఇవ్వడంతోబాటుగా ఫెసిలిటీస్ మరియు బాధ్యతలు కూడా తెలుసుకోవాలని ఈ చట్టంలో మార్పు తేవడం జరిగింది . సొసైటి మెంబర్సుకు ఎడ్యుకేషన్ కు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది . ఇది మొట్టమొదటసారిగా సొసైటీలో పెట్టాము . అట్లాగే, దాంట్లో పనిచేసే ఉద్యోగులకు కావలసిన బాధ్యతలు పెట్టడం జరిగింది . వారు ఎట్లా పనిచేయాలి అనే దానికి కూ డా ఎ డ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది . ఫైనాన్షియల్ మేనేజ్‌మెంటు ఆఫ్ ఇండివిడ్యుయల్ సొసైటీ మనం చూస్తే, వర్కింగు క్యాపిటల్‌కు రెండు పర్సెంటు రెస్ట్రిక్షన్ పెట్టాము . ప్రాఫిట్‌లో 30 పర్సెంటు – గ్రాసు ప్రాఫిట్‌లో రెస్ట్రిక్షన్ పెట్టి , చాలా పకడ్బంధిగా చేర్చడం జరిగింది . వాటిని తప్పకుండా అమలుచేయవలసిన అవసరం వుంది . ఇంకా, సహకార సంఘాలు అంటే అప్పులు – అప్పుల గురించి మాట్లాడడం, వాయిదా వేయడం గురించి మాట్లాడడం జరుగుతున్నది . ఈ మార్పుల వల్ల మంచి లాభం జరగుతుంది . వాటిని ఆలోచించాలి . అప్పుడు మాత్రమే ఈ సహకార రంగం బ్రతికి బట్టకట్టడానికి అవకాశాలు వున్నాయి . ఇది ఒక రాజకీయ ఇన్‌స్టిట్యూషన్ కాదు . ఎన్నికలను కూడా సహకార సంఘాలలో జరుపుకునే విధంగా అనేక మార్పులు

తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి . ఇది చాలా సంతోషదాయకమైన విషయం . ప్రజలమీద, సహకార సభ్యుల మీద బాధ్యత పెట్టడం జరిగింది . గతంలో, ఏమి జరిగింది మనందరికి తెలుసు . ఎన్నికలకు సంబంధించి ఎవరి చేతుల్లో రికార్డులు వుంటె వారి చేతుల్లో సహకార సంఘాలు ఎంతకాలం అయినా వుండేవి . వారే అధ్యక్షులుగా వుంటారు అనే విధానం గతంలో చాలా సంవత్సరాలుగా చూస్తూ వచ్చారు .

రా. 8.10

అది కాదు పద్ధతి అటువంటి దానికి భిన్నంగా ఈనాడు 12 నెలలు కనీసం ఆ సంఘంలో సభ్యుడిగా ఉంటారు. అలాగే థ్రిఫ్ట్ డిపాజిట్ చేసి ఉండాలి. షేర్ క్యాపిటల్ ఉండాలి అన్నటువంటి చాలా నిబంధనలు ఈ చట్టంలో తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకని మనం వీటిని అర్థం చేసుకుని చేయాలి. అలాగే మ్యాక్స్ ఏదైతే చెప్పుకున్నామో దానికి కావలసిన ప్రచారం కూడా ఇవ్వవలసిన ఆవశ్యకత బాధ్యత ప్రభుత్వం పైన, ప్రజాప్రతినిధుల పైన అందరి మీదా ఉందన్న విషయాన్ని కూడా మరొకసారి ఈ సమావేశంలో అందరి దృష్టికీ తీసుకు వస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మ్యాక్స్ యాక్ట్ ఎట్లాగూ ఉంది కదా, ఇది ఎందుకు అన్నారు. మ్యాక్స్ యాక్ట్ అన్నది గవర్నమెంట్ ఎయిడ్ ఉంది కాబట్టి 64 యాక్ట్‌ని ఎమెండ్‌మెంట్ చేయవలసిన అవసరం వచ్చింది. గవర్నమెంట్ ఎయిడ్ లేకపోతే మ్యాక్స్ యాక్ట్ చాలా బాగుంటుంది. సింగిల్ విండో సిస్టం వచ్చింది కదా అని చెప్పారు. సింగిల్ విండో సిస్టం వచ్చాక కొంతవరకు సెట్ అయింది కానీ ఇంకా పూర్తిగా కాలేదు. అందుకని 64 ఎమెండుమెంట్ తీసుకు రావడం జరిగింది. సింగిల్ విండో సిస్టం ప్రకారంగా కొంతవరకూ జరిగింది. దానిని ఇంకా సిస్టమ్యాటిక్‌గా నడిపించడానికి తరువాత దానిని 64 యాక్ట్‌లో ఎమెండ్‌మెంట్ తీసుకురావడం, మార్పులు తీసుకు రావడం జరిగింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పెయిడ్ సెక్రటరీస్‌ను జతపరచాలని అన్నప్పుడు కూడా ఆ సంఘంలో చేర్చాలని యాక్ట్‌లో పెట్టుకున్నాము. ఇది కూడా సంఘాలకే సంబంధం తప్ప గవర్నమెంటుకు కానీ వేరే వారికి కానీ సంబంధం లేదని అందుకోసం పెయిడ్ సెక్రటరీల విషయంలో గతంలో నిర్ణయం తీసుకుని సంఘాలకు వారిని జతపరచి అన్నీ కూడా వారిని పెంచడం కానీ, తగ్గించడం కానీ వారి యొక్క ఆదాయం మీద డిపెండ్ అవుతుందీ అని తెలియజేస్తున్నాను. రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ మంచి మార్పులు తెచ్చారు. బాగుంది అన్నారు. చాలా సంతోషం. అంతే కాకుండా నిర్వహణా వ్యయం బాగా పెరిగింది అన్నారు. ఎక్స్‌పెండిచర్ సీలింగ్ పెట్టాము. టూ పర్సెంట్ ఆఫ్ ది వర్కింగ్ క్యాపిటల్ కానీ, 30 పర్సెంట్ ఆఫ్ ది గ్రాస్ ప్రాఫిట్ కానీ ఏది తక్కువ అయితే అది తీసుకుంటారు. డబ్బు ఉంటేనే ఇతర ఖర్చులకు వెళ్లడం ఉంటుంది తప్ప మరొకటి కాదు. మిసిలేనియస్ ఎక్స్‌పెండిచర్ కానీ, లేకపోతే ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ కానీ ఉంటే టూ పర్సెంట్ ఆఫ్ ది వర్కింగ్ క్యాపిటల్ కానీ, 30 పర్సెంట్ ఆఫ్ ది గ్రాస్ ప్రాఫిట్ కానీ ఏది తక్కువ అయితే అది తీసుకుని చట్టంలో కూడా పెట్టడం జరిగింది. లోన్స్ విషయంలో సంవత్సరంలో జూన్, జులై అని రెండు రకాలుగా ఉండేది. ఆ విధంగా కాకుండా కోఆపరేటివ్ సిస్టంలో ఇప్పుడు ఒకటే ఇయర్ తీసుకు రావడం జరిగింది. మార్చి 31. ఏప్రిల్ 1 అని తీసుకురావడం జరిగింది. అయితే వారు చెప్పిన లోన్సుకూ, దీనికీ సంబంధం లేదు. లోన్స్ వేరు. ఎకడమిక్ ఇయర్ వేరు. నర్సింహయ్య గారు చెప్పారు. కరీంఖాన్ రిపోర్టు గురించి. రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్‌ని వేశారు. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ఒక్క దాని మీదే మనం బేసే చేసుకుని చేయలేదు. ఇంకా అనేకమైన సహకార సదస్సులు పెట్టాము. 15,500 పైన హాజరయ్యారు. సహకార రంగంలో నిష్ణాతులు, నిపుణులు, అనుభవం ఉన్నవారు వచ్చారు. ప్రస్తుతం ఉన్న ప్రెసిడెంట్సు, ఎమ్‌ఎల్‌ఏలు వచ్చారు. అందరి సలహాలు తీసుకుని ఈ నాడు ఈ యొక్క ఎమెండ్‌మెంట్ తీసుకు రావడం జరిగింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్యాక్స్‌లో సభ్యులు ఎవరూ లేరని, ఎన్నికలు జరపలేదని అంటున్నారు. ఎన్నికలు జరపకపోయినా సేమ్ కమిటీ కంటిన్యూ చేస్తున్నాము. ఎప్పుడూ కూడా సేమ్ కమిటీ కంటిన్యూ చేయలేదు. వారినే ప్యాక్స్‌లో కంటిన్యూ చేయడం జరిగింది. అలాగే కంట్రాక్ట్ లేబర్ విషయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరుగుతోంది అని చెప్పారు. అందుకని

చట్టంలో మార్పులు తీసుకు రావడం జరిగింది. వారి పార్టిసిపేషన్ ఉండాలి. అన్నివిషయాలలో వారే మేనేజ్ చేసుకుని అన్నీ కూడా వారే చేసుకునే విధంగా చట్టంలో మార్పులు తీసుకు రావడం జరిగింది. ఇవన్నీ ఎవాయిడ్ చేయడం కోసం చట్టంలో మార్పులు తీసుకు వచ్చారు, ఇది చాలా చక్కగా ఉందీ అని కొండబాల కోటేశ్వర రావు గారు చెప్పారు. అందరి సలహాలు తీసుకున్నాము. కో ఆపరేటివ్ రంగంలో నిపుణుల సలహాలు తీసుకున్నాము. ఆరుగురు క్యాబినెట్ మంత్రులు 13 సార్లు కూర్చోవడమే కాకుండా దఫదఫాలుగా మీటింగ్స్ పెట్టుకుని అనేకమంది సలహాలు తీసుకుని ఎక్కడా కూడా గ్యాప్ లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుని ఎమెండ్‌మెంట్ చేశాము. మంచి పరిపాలన సహకార రంగంలో ఉండాలని, బెటర్ సర్వీసెస్ ప్రజలకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అనేకమైన మార్పులు తీసుకు రావడం జరిగిందీ అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి) :- అధ్యక్షా, ఈ బిల్లు ఎక్కువ ప్రొసీజరల్ మ్యాటర్స్ మీద ఉంది. దీనిని మేము వ్యతిరేకించినా, వ్యతిరేకించకున్నా ప్రభుత్వానికి వచ్చిన లాభం లేదు. నష్టం లేదు. The very concept of the Cooperative movement is " each for all - all for each " అని ఉంది. ఇది అందరి కోసం ఒక్కరూ, ఒక్కరి కోసం అందరూ అని ఉంది. కానీ దుర్వినియోగం చాలా మటుకు జరుగుతున్నది. సొసైటీలలో పర్సన్ ఇన్‌ఛార్జీల ద్వారా, లేకపోతే స్పెషల్ ఆఫీసర్స్ ద్వారా జరుగుతున్నది. దానిని ఓవర్‌కమ్ కావడానికి ఒక నిర్దిష్టమైన స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ఈ సింగిల్ విండో సిస్టం తీసేయాలని ప్రైమరీ కో ఆపరేటివ్ సొసైటీలు దాదాపు 3000 పైచిలుకు హైకోర్టులో వేసాయి. రిట్ పిటిషన్ ఫైల్ చేసి స్టే తెచ్చుకున్నారు. 6 సంవత్సరాలు అయింది. ఇంతమటుకు ఎన్నికలు జరపలేదు. ఉదాహరణకు – మా కాన్‌స్టిట్యుయన్సీ హుస్నాబాద్‌లో సింగిల్ విండో సొసైటీ ఉంది. పత్తిపాక సొసైటీ ఉంది. కరీంనగర్ జిల్లాలో 5 సంవత్సరాల నుంచీ ప్రభుత్వం కానీ లేక సొసైటీ వారు కానీ హైకోర్టు స్పెషల్ బెంచ్ కాన్‌స్టిట్యూట్ చేస్తాము అన్నారు. ఇంతవరకూ డిస్పోజల్ కొరకు లిస్టింగ్ కావడం లేదు. అదే విధంగా ప్రభుత్వం వారు ఈ కోఆపరేటివ్ వ్యవస్థలో లోన్లు తీసుకున్న రైతులు వారు ఏమి పాపం చేసుకున్నారో తెలియదు. షెడ్యూల్డ్ బ్యాంక్సులో తీసుకున్న కోట్లాది రూపాయలు పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులు వన్ టైమ్ సెటిల్‌మెంట్‌లో బాకీ నుంచి సగానికి సగం కట్టకుండా పోతున్నారు. మాఫీ చేయించుకుంటున్నారు. ఇక్కడ వీరికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ లేదు. రైతులు పొలాలకు వెళుతూనే తలుపులు, దర్వాజాలు, వంటసామాను, రైతుల భార్యల మెడలలోని మంగళ సూత్రాలు తీసుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ అటాచ్‌మెంట్స్‌ను దయచేసి ఆపాలని కోరుతున్నాను.

ఇంతమటుకు జాయింట్ ఫార్మింగ్ సిస్టం లేదు. వ్యవసాయంలో ఈ జాయింట్ ఫార్మింగ్ సిస్టం అన్నది ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే విధంగా జాయింట్ ఫార్మింగ్ సిస్టంతో బాటు డైరీ సిస్టం కూడా ఇంప్రూవ్ చేస్తే బాగుంటుంది. అందుకని వీలయినంత వరకు ఈ ప్రొసీజరల్ మ్యాటర్సే కాకుండా ఎలక్షన్స్ కూడా త్వరగా చేయించి స్పెషల్ ఆఫీసర్స్ పిరియడ్ తక్కువ చేయాలని కోరుతున్నాను. మినిట్స్ బుక్ ఎవరి దగ్గర ఉంటే వారే ప్రెసిడెంటు. ఆ మినిట్స్ బుక్ కాకుండా అధ్యక్షుల జనరల్ బాడీ దానికి ఎక్జిక్యూటివ్ కమిటీ ఉంటుంది. దానిని బలోపేతం చేయాలనే కోరికను మంత్రి గారికి చెప్పదలచుకున్నాను. అదే విధంగా ఇప్పుడు ఉన్న పద్ధతిలో సింగిల్ విండో అన్న పేరు ఎందుకు పెట్టారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే సభ్యులు అందులోకి పోవడం లేదు. డోర్ క్లోజ్ అయింది. ఒక్క విండో ఉంది. ఆ విండోలో నుంచి అధికారులు పోయి అందరూ అందులో ఉన్నారు. ఆ అధికారులే రాజ్యం నడుపుతున్నారు. సింగిల్ విండో పేరు మార్చండి. వారికి అలవాటే. ఎన్.టి. రామారావు గారు పెట్టినవి చాలా పేర్లు మారుస్తున్నారు. సింగిల్ విండో తెరిచి ఆ విండో లోనుంచి పోతే దొంగదారిగా అవుతోంది. ఆ విండో దాటుకుని లోపల వారు బయటకు పోవడం లేదు. బయట ఉన్న వారిని లోపలకు పోనివ్వడం లేదు.

రా. 8 .20

ఇవాళ వన్‌టైమ్ సెటిల్‌మెంటు గురించి ఆలోచించండి? క్యాబినెట్ మీటింగు కాని, సబ్ కమిటి ఏర్పాటు చేసి దాని ద్వారా ఆలోచించండి? మంత్రిగారు దీనిని విత్‌డ్రా చేసుకోవాలి. డి రిజిస్ట్రేషన్ అన్నారు. ఇది మంచి పద్ధతి కాదు. డి రిజిస్ట్రేషన్ మెంబరు యొక్క ఆస్థులను, సొసైటి యొక్క ఆస్థులను , లయబిలిటిస్‌ను ఎవరికి పోతాయి. అసైని ని అప్పాయింటు చేస్తామంటున్నారు. మళ్లీ స్పెషల్ ఆఫీసర్‌కు పోతుంది. కోపరేటివ్ సిస్టమ్ యొక్క పర్పస్ డీఫీట్ అవుతుంది. అది కాకుండా డి రిజిస్ట్రేషన్ కాకుండా, సొసైటీని ప్రోత్సహించి, దానికి ప్రాణం పోసి, ఆ మూవ్‌మెంటును కాపాడాలి. రాజకీయాల జోక్యం తక్కువగా వుండాలి. ప్రభుత్వ జోక్యం తక్కువగా వుండాలి. మెంబర్సు యొక్క అజమాయిషి ఎక్కువగా పెట్టి సరిగా కాపాడండి బాగా వుంటుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ కోపరేటివ్ ఏక్టు 1964 కు ఎమెండుమెంటు అనుకుంటె, ఏదో క్లాజుకు ఎమెండుమెంటు చేయడం అంటె, ఆ రూలుకు వ్యతిరేకం, సెక్షనుకు వ్యతిరేకం చేయడం జరుగుతుంది. మంత్రిగారు ఈ సహకార చట్టాన్ని సమగ్రంగా మార్పులు చేస్తూ బిల్లు తెచ్చారు. చాలా సింపుల్ బిల్లు అని వారు చెప్పుతున్నారు. కమిటి వేశాము – వారి రెకమెండేషన్స్‌కు అనుకూలంగానే మార్పులు జరుగుతున్నాయని అన్నారు. చాలా సంతోషం. సభలో సభ్యులందరికి ఆమోదంగా వుంటె అంగీకరిస్తాము. కాని, తొందరపడి చేస్తే, భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్ర రైతాంగం అంతా కూడా ఈచట్టపరిధిలోకి వచ్చే అవకాశం వుంది. తొందరపడకుండా దీనిని సెలెక్టు కమిటికి పంపించండి? ఎట్లాగూ, సింగిల్ విండో అధ్యక్షులు ఎన్నిక అయి మూడు సంవత్సరాలు అయినవారు వున్నారు. వారికి 5 సంవత్సరాలు పొడిగించారు. 5 సంవత్సరాలలో 6 నెలలు గడిచాయి. ఎన్నికలు లేవు. మూడు మాసాలు కాల వ్యవధి పెట్టి సాధ్యమైనంత త్వరలో చట్టాన్ని పూర్తిగా పరిశీలించి, సమగ్రంగా ఒక అభిప్రాయానకి వచ్చి చట్టం పాసు చేస్తే బాగుంటుంది. గౌరవ మంత్రిగారు తొందరపడకుండా in the best interests of the farmers- రాజకీయాలకు అనువుగా ఎవ్వరూ ఆలోచనచేయడం లేదు. ఎవరు అయినా రైతుల సంక్షేమం కోసం – శ్రీ వెంకన్నగారు అన్నట్లుగా మొత్తం శాసనసభలో అందరు కూడా స్పందించడం జరిగింది. గౌరవమంత్రిగారు ఎట్టి పరిస్థితుల్లో కూడా రైతులయొక్క ఆస్థులను జప్తు చేయకుండా – తలుపులు తీయకుండా, మంగళసూత్రాలు తీసుకుపోకుండా రక్షణ కల్పిస్తామని అన్నారు. వారి ప్రకటన అసెంబ్లికి పరిమితమైంది. జిల్లాల్లో ఆస్థుల జప్తులు యధావిధిగా కొనసాగుతున్నాయి. పెద పెద్ద పారిశ్రామిక వేత్తలకు వారు తీసుకున్న కోట్లాది రూపాయలకు వారికి లాభం చేకూర్చేవిధంగా ఏకమొత్తంగా డబ్బు చెల్లిస్తే, ఇంటరెస్టును వేవ్ చేయడం జరుగుతున్నది. 1997 కంటె ముందు తీసుకున్నవారికి ఆర్‌బిఐ రిలీఫ్ ఇస్తున్నది. ఆ అవకాశాన్ని రైతులకు కూడా వర్తింపచేయాలి. సొసైటీలకు సంబంధించి 50 – 100 కోట్లు కంటె ఎక్కువ భారం లేదు. కేంద్రంలో అప్పుడు శ్రీ చరణ్‌సింగ్‌గారు ప్రైమినిష్టరుగా వున్నప్పుడు, నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ శ్రీ ఎన్‌టి. రామారావుగారు నిర్ణయం తీసుకున్నారు. శ్రీ విజయభాస్కర రెడ్డిగారు నిర్ణయం తీసుకున్నారు. రైతులకు ఉపయోగపడేవిధంగా వన్ టైమ్ సెటిల్‌మెంటు సాధ్యమైనంత తొందరగా అంటె ఈ 31 మార్చి లోగా నిర్ణయం తీసుకుని రైతులకు రిలీఫ్ కల్పించాలన మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దయచేసి దీనిని సెలెక్టు కమిటికి పంపించండి? మనం అంతా కూడా దీనిని పరిశీలించి తగిన సూచనలు చేయడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎం. మారెప్ప (ఆలూరు) : పాలకవర్గంలో, ఎలక్టెడ్ బాడీస్‌లో అధ్యక్షులుగాగాని, డైరెక్టర్సుగాగాని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు, మహిళలు, వారికి సంబంధించిన రిజర్వేషన్ కల్పించడం లేదు. ఎన్నో సవరణలు చేస్తున్నారు. 15 పర్సెంటు, 7 పర్సెంటు ఎస్‌సి, ఎస్‌టి, బిసి. మహిళలకు సంబంధించిన ఒక చట్టాన్ని తేవాలని మీద్వారా కోరుతున్నాను. సవరణతేవాలని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. రైతు వేసినటువంటి పంటలు మార్చి చివరకు గాని, రాకపోయినా బలవంతంగా వసూలు చేస్తున్నారు. మహిళలయొక్క తాళిబొట్టుతో సహా, వారి ఇంట్లోని వస్తువులను కూడా దౌర్జన్యంగా బలవంతంగా పోలీసులకంటె, కఠినంగా , పోలీసుల సహాయంతో వారి వస్తువులను జప్తుచేస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఒక్క ఆలూరు

నియోజకవర్గంలో , మాన్యకృత మండలంలో ఒక సహకార బ్యాంకును ఉత్తమ బ్యాంకుగా ప్రభుత్వం చేత గుర్తించబడితే, ఆ బ్యాంకును ఉత్తమ బ్యాంకుగా గుర్తింపు ఇవ్వకుండా, బెల్దో బ్యాంకును గుర్తించడం జరిగింది . ఇది చాలా అన్యాయం . పాలకవర్గంలో ఎస్సి, ఎస్టి, బిస్లి మహిళలకు ఎలక్టెడ్ బాడీస్‌లో రిజర్వేషన్‌ను ఇంప్లిమెంటు చేయాలని నేను సూచిస్తున్నాను .

శ్రీ టి . జీవన్ రెడ్డి : సెలెక్టు కమిటికి పంపించండి? ప్రజాస్వామ్యంలో అన్ని స్థాయిల్లో రూలు ఆఫ్ రిజర్వేషన్ పాటించడం జరుగుతున్నది . అలాగే సహకార రంగంలో కూడా బలహీనవర్ణాలకు, దళితులకు అమలుచేయాలి . కాని, ఇందులో రూలు ఆఫ్ రిజర్వేషన్ లేదు . దీని వల్ల సింగిల్ విండో అధ్యక్షులుగా 75 పర్సెంటు ఉన్నతవర్గాల వారున్నారు . దయచేసి, దీనిని పరిశీలించాలి . కావున సెలెక్టు కమిటికి పంపించినట్లయితే, శాసనసభ్యులందరు సూచనలు ఇవ్వడం జరుగుతుంది . ఆ విధంగా మనం రైతాంగానికి ఉపయోగపడేవిధంగా చేస్తే బాగుంటుంది . సాధ్యమైనంత తొందరలో అంటె మూడు మాసాలలో రిపోర్టు ఇచ్చే అవకాశం వుంది .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సెలెక్టు కమిటికి పంపించాలని కోరుతున్నారు . .....

శ్రీ చిక్కాల రామచంద్రరావు : గౌరవసభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు, జీవన్‌రెడ్డిగారు, మారెప్పగారు, కొన్ని సూచనలు చేశారు . సెలెక్టు కమిటికి పంపించాలని అన్నారు . మేము రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెల నుంచి చర్చించడం జరిగింది . ఆరోజు మంత్రులు శ్రీ దేవేందర్‌గౌడ్‌గారు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు శ్రీ భూమన్నగారు, నర్సింహారావుగారు నేను – మొత్తం ఆరుగురు ఉన్నారు . చర్చించడం జరిగింది . చాలా మంది వచ్చారు . అందరిని పిలిచాము . సహకార రంగం నుంచి ప్రెసిడెంట్లు వచ్చారు . సహకార రంగంలో వున్న నిపుణులు, నిష్ణాతులు అందరూ వచ్చారు . అందరి సలహాలు తీసుకోవడం జరిగింది . తరువాతనే ఈ ఏక్టును ఎమెండు చేయడం జరిగింది . పదేపదే చర్చించిన తరువాత ఎప్పుడు కూడా ఎవరికి అన్యాయం లేకుండా, ఈనాడు మేనేజింగు కమిటి, జనరల్ బాడికి పవర్స్ ఎక్కువగా ఇచ్చాము . మెంబర్సు పార్టిసిపేషన్ ఎక్కువగా పెంపచాము . అలా మార్పులు చేశాము . ఇవన్ని కూడా చక్కగా వున్నాయని ఆలోచించి, బ్రహ్మాండంగా వుందని దీనిని ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను .

శ్రీ డి .ఎస్ . రెడ్యానాయక్ : సహకార సంఘాల ప్రెసిడెంట్సుగాని, సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్సుగాని వాటిలో ఇంతవరకు రిజర్వేషన్ లేదు . ఎస్సి, ఎస్టి నుంచి సొసైటి ప్రెసిడెంట్లుగా, సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా రాలేదు . అవకాశం లేదా . పంచాయతీరాజ్, అన్నిటిలో రిజర్వేషన్ ఇస్తున్నాము . లోక్‌సభలో, అసెంబ్లిలో అంతటా రిజర్వేషన్ వుంది . కాని సహకార సంఘాలలో రిజర్వేషన్ తీసుకువచ్చి ఎస్సి, ఎస్టిలకు ఛైర్మన్లు అయ్యే అవకాశం కల్పిస్తారా?
రా.8.30

రెండవది, ఇది పూర్తిగా రైతులకు సంబంధించిన సమస్య . ఈవేళ కమర్షియల్ బ్యాంకులన్నీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ పెట్టి పాత అప్పులన్నింటిని కూడ పరిష్కారం చేసుకొంటున్నాయి. ఆ విధంగా చేసుకొనేందుకు రిజర్వు బ్యాంక్ కూడ పర్మిషన్ ఇచ్చింది. కాబట్టి కోఆపరేటివ్ బ్యాంకులు కూడ వన్ టైమ్ సెటిల్‌మెంట్ పెట్టి రైతుల నుండి పాత బకాయిలు తీసుకొని, అందుకు వారికి కొంత మేర ఇన్సెంటివ్ ఇస్తే, మీ కోఆపరేటివ్ బ్యాంకులకు కూడ ఆదాయం వస్తుంది, పాత బకాయిల సమస్య పరిష్కారం అవుతుంది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ తప్పనిసరిగా ఇంటర్‌డ్యూస్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈవేళ రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వారికి సహాయం చేయవలసిన అవసరం ఉంది. మరోవైపు బ్యాంక్ అధికారులు బినామీ పేర్ల మీద లక్షలు, కోట్ల రూ.లు దుర్వినియోగపరుస్తున్నారు. వారి గురించి మీరు పట్టించుకోవడం లేదు. దయచేసి మంత్రిగారు వన్

టైమ్ సెటిల్‌మెంట్‌ను తీసుకొని వచ్చి పాత బకాయిలన్నింటిని రాబట్టుకొనేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, రైతులకు లాభం చేకూర్చాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడుగారు, దేవేందర్‌గౌడ్‌గారు ఇతర మంత్రులు కూడ సభలోనే ఉన్నారు. ఆప్కాబ్‌కు సంబంధించినంతవరకు ఇప్పటి వరకు క్రింది స్థాయిలో మీరు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించారా? ఆ విషయం గురించి మీరు ఎప్పుడైనా పరిశీలించారా? ప్రత్యేకించి, కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధించినంతవరకు రిజర్వేషన్ విధానం లేకపోవడం ఆలోచించవలసిన విషయమే. ఆరుగురు మంత్రులతో కూడిన క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని చెప్పారు. ఆ రిపోర్టును మాకు చూపించనే లేదు కదా! ఆ రిపోర్టులో ఏముందో చెప్పలేదు. మంత్రిగారు చెపుతున్నారు. మేము అడుగుతున్నాం సమాచారం . దీనికి తొందరేమి లేదు. అందుకని బిల్లును సెలక్టు కమిటీకి పంపితే ఉపయోగం ఉంటుంది తప్ప, ఏదో తొందరగా బిల్లు పాస్ చేసుకొందామని చేయడం మంచిది కాదు.

డా. వై . ఎస్. రాజశేఖర్‌రెడ్డి : చాల మంది సభ్యులు అడిగారు. ఏదో విధంగా 24 అమెండ్‌మెంట్స్ తీసుకొని వస్తున్నారు. అన్ని అమెండ్‌మెంట్స్ తీసుకొని వచ్చినపుడు, ఒకసారి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపిస్తే ఏ విధమైన ఇబ్బంది ఉండదు. ఎటు తిరిగి ఎలక్షన్స్ జరగలేదు. సెలక్టు కమిటీకి పంపిస్తే, ఒక మూడు నెలలో కమిటీ, రిపోర్టు ఇస్తుంది. కాబట్టి దయచేసి సెలక్టు కమిటీకి పంపిస్తే అది మీకు మంచిది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, నేను దఫ, దఫాలుగా చెప్పాను. చాల కూలంకషంగా చెప్పాను. అందరి ఎం.ఎల్.ఏ.లు ఇందులో పార్టిసిపేట్ చేశారు. వారి యొక్క సలహాల్ని తీసుకున్నాం . ఒక సంవత్సరం పాటు దీని మీద చర్చించిన తరువాతే ఈ అమెండ్‌మెంట్స్ తీసుకొని వచ్చాం . చట్టానికి ఏ రకంగా అమెండ్‌మెంట్స్ తీసుకొని రావాలో ఆ విధంగా తీసుకొని రావడం జరిగింది. కాబట్టి ఈ బిల్లును గౌ.సభ్యులందరు ఏకగ్రీవంగా పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ది క్వశ్చన్ .....

డా. ఎం . తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, రిజర్వేషన్స్ గురించి చెప్పలేదు. ఈ అమెండ్‌మెంట్ బిల్లులో ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్ కల్పిస్తారా లేదా చెప్పలేదు. షెడ్యూల్డ్ కులాల వారికి చాల అన్యాయం జరిగింది. అదే విధంగా మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారా,లేదా? బి.సి.లకు రిజర్వేషన్ కల్పిస్తారా, లేదా అనే విషయాల గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, ప్రస్తుతం సెక్షన్ 159 క్రింద రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయమని స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. కొంత వరకు రిజర్వేషన్ అమలు జరుగుతున్నది. క్రింది స్థాయిలో జరుగుతున్నది. డైరక్టరేట్‌లో జరుగుతున్నది. బోర్డు ఆఫ్ డైరక్టర్స్‌లో కూడ ఎస్.సి., ఎస్.టి., మహిళా రిజర్వేషన్ విధానం అమలు జరుగుతున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ది క్వశ్చన్ .....

డా. ఎం . తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, రిజర్వేషన్స్ గురించి చెప్పలేదు. ఈ అమెండ్‌మెంట్ బిల్లులో ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్ కల్పిస్తారా లేదా చెప్పలేదు. షెడ్యూల్డ్ కులాల వారికి చాల అన్యాయం జరిగింది. అదే విధంగా మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారా,లేదా? బి.సి.లకు రిజర్వేషన్ కల్పిస్తారా, లేదా అనే విషయాల గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, ప్రస్తుతం సెక్షన్ 159 క్రింద రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయమని స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. కొంత వరకు రిజర్వేషన్ అమలు జరుగుతున్నది. క్రింది స్థాయిలో జరుగుతున్నది. డైరక్టరేట్‌లో జరుగుతున్నది. బోర్డు ఆఫ్ డైరక్టర్స్‌లో కూడ ఎస్.సి., ఎస్.టి., మహిళా రిజర్వేషన్ విధానం అమలు జరుగుతున్నది.

డా. ఎం . తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, రిజర్వేషన్స్ గురించి చెప్పలేదు. ఈ అమెండ్‌మెంట్ బిల్లులో ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్ కల్పిస్తారా లేదా చెప్పలేదు. షెడ్యూల్డ్ కులాల వారికి చాల అన్యాయం జరిగింది. అదే విధంగా మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారా,లేదా? బి.సి.లకు రిజర్వేషన్ కల్పిస్తారా, లేదా అనే విషయాల గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, ప్రస్తుతం సెక్షన్ 159 క్రింద రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయమని స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. కొంత వరకు రిజర్వేషన్ అమలు జరుగుతున్నది. క్రింది స్థాయిలో జరుగుతున్నది. డైరక్టరేట్‌లో జరుగుతున్నది. బోర్డు ఆఫ్ డైరక్టర్స్‌లో కూడ ఎస్.సి., ఎస్.టి., మహిళా రిజర్వేషన్ విధానం అమలు జరుగుతున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎం . మారెప్ప : ఎక్కడ ఇంప్లిమెంట్ జరుగుతున్నదో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, గవర్నమెంట్ నుండి క్లారిటీ రాలేదు. గౌ.సభ్యులు అడుగుతున్నది ఏమిటంటే, సింగిల్ విండో ప్రెసిడెంట్ల విషయంలో గాని, డిసిసిబి ప్రెసిడెంట్ల విషయంలో కాని, ఆప్కాబ్ డైరక్టర్ల ఎంపిక విషయంలో గాని ఎస్.సి, ఎస్.టి., బి.సి., మహిళా రిజర్వేషన్ లేదని చెపుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఉందని మంత్రిగారు చెప్పారండీ.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : లేదు సార్. హీ ఈజ్ మిస్‌లీడింగ్. మంత్రిగారికి తెలియకపోతే తెలుసుకోమనండి. ఎక్కడా రిజర్వేషన్ లేదు. రిజర్వేషన్ కల్పిస్తూ, అమెండ్‌మెంట్ తీసుకొనివస్తారా లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చెప్పారండీ. నేను విన్నాను. కొంతవరకు అవకాశం కల్పించామని చెప్పారు.

(కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : నేను మంత్రిగారికి దృష్టికి తీసుకొని వస్తున్నాను. సింగిల్ విండో ప్రెసిడెంట్స్, డిసిసిబి ప్రెసిడెంట్స్, ఆప్కాబ్ డైరక్టర్ల ఎంపికలో ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మహిళా రిజర్వేషన్స్ కల్పించాలి. ఇది కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. దయాదాక్షిణ్యంతో ఇచ్చేది కాదు.

డా. ఎం. తిప్పేస్వామి : రాజ్యాంగ ప్రకారం మాకు 15 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. దయచేసి దానిని ఇప్పించండి. సెలక్టు కమిటీకి పంపి, ఈ రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ అమెండ్‌మెంట్ తీసుకొనిరండి.

శ్రీ ఎం . మారెప్ప : ఇది దయాదాక్షిణ్యాలతో ఇచ్చేది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్

డా. ఎం . తిప్పేస్వామి : మీరు మా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మంత్రిగారు చెప్పారు కదండీ!

డా.ఎం .తిప్పేస్వామి: మీరు మంత్రిగారికి చెప్పండి.

MR.DEPUTY SPEAKER: The question is:

" That the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2001 be taken into consideration. "

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR.DEPUTY SPEAKER: The question is:

" That the Clauses 2-42, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clauses 2-42, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI CHIKKALA RAMACHANDER RAO: Mr. Deputy Speaker Sir, I beg to move:

" That the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2001 be passed. "

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2001 be passed. "

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2. 2001, ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థీకృత నేర నియంత్రణ బిల్లు (ఎల్.ఎ.బిల్లు 22/2001)

MR.DEPUTY SPEAKER: Now, the Minister for Home will move the motion ....

(Interruptions)

SRI ASADUDDIN OWAISI: What is this, Sir? This Bill can be taken up tomorrow.

(Interruptions)

SRI T.DEVENDER GOUD: Mr. Deputy Speaker Sir, I beg to move:

" That the Andhra Pradesh Control of Organized Crime Bill, 2001 (L.A.Bill No.22 of 2001) be taken into consideration. "

MR.DEPUTY SPEAKER: Motion moved. The Minister for Home may please explain the salient features of the Bill.

రా.8.40

డా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు సమయం 8.40 అయింది. ఉదయం 8.30 నుంచి కూర్చున్నాము. 12 గంటలు అయిపోయింది. అందులో యిది పెద్ద బిల్లు. రెకోనియన్ లా. ఇటువంటి దానిని అర్ధరాత్రి పాస్ చేసుకునే ఘన కీర్తి మీకే కావాలా? దయచేసి మేము మాట్లాడడానికి అవకాశం యిప్పించండి. మంచో చెడో అన్న విషయం చెబుతాము. పగలు చేయండి. అసలే నల్ల చట్టము అంటే దానిని రాత్రి పాస్ చేస్తామంటే ఇదెక్కడి న్యాయం ?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు గౌరవ ప్రతి పక్ష నాయకులు . సాయంత్రం వారే చెప్పారు. ఎంత సమయమైనా సరే, బిజినెస్ మొత్తం చేసుకోవాలి. 304 కావాలి, బిల్స్ కూడా చేద్దామన్నారు. ఆవిధంగా బిల్స్ అన్నీ పాస్ చేసుకుందామన్నారు.

( శ్రీ అసదుద్దీన్ ఒవైసీ నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మిస్టర్ ఓవైసీ, ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, మనం గత సెషన్‌లో రాత్రి 12.00 గంటల వరకు, 1.00 గంట వరకు కూడా హౌస్‌ను నడపడం జరిగింది. బిల్స్ వున్నాయని అంత టైము తీసుకోవడం జరిగింది. మనకు ఇక రెండు రోజులు మాత్రమే సమయం వుంది. గవర్నమెంట్ బిల్స్ వున్నాయి. గవర్నమెంట్ బిజినెస్ యిది.

( అంతరాయం )

ఈ ప్రొవిజన్స్ పైన చూసినట్లయితే , ఒకసారి మనం ఆలోచన చేసినట్లయితే పోయిన సారి అశోక గజపతి రాజు గారు ఈ హౌస్‌ను రాత్రి 12.00 గంటలు, 1.00 గంటవరకు నడిపించడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో ఈ నేర ప్రవృత్తి పైన వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని ఈ నాడు వున్నటువంటి కొన్ని చట్టాలు కొన్ని ప్రత్యేక మయిన నేరాలకు సరిపోవనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రతిపాదించడం జరిగింది. ఒకసారి చూసినట్లయితే గతంలో వున్నటువంటి నేరాలు వాటికి వున్నటువంటి ప్రత్యేక చట్టాలు, వాటికి అనుగుణంగా చాలా మటుకు మనం చూసినట్లయితే సరిపోతాయన్న ఉద్దేశ్యంతో ఆ బిల్లును ప్రతిపాదించాము. అయితే ఈ రోజు, ఈ మధ్య కాలంలో కమ్యూనికేషన్స్ గానీ, ఎకనమిక్ యాక్టివిటీ సమాజంలో అనేక రకాల మార్పులను ఒకసారి చూస్తే, వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్ కొన్ని ఏర్పాటవుతున్నాయి. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఈ ఆర్గనైజ్డ్

గ్యాంగ్స్ ప్రభావము చాలా దేశాలలో మొదలయింది. మన దేశంలో చాలా ముఖ్యపట్టణాలలో ఈ నాడు ఈ ఆర్గనైస్డ్ క్రిమినల్స్ మూలంగా చాలా ప్రాంతాలలో ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. మన దగ్గర పరిస్థితి చూసినట్లయితే ఇక్కడ కూడా మెల్లెమెల్లగా ఆర్గనైస్డ్ రావడం , వాటివల్ల చాలా యిబ్బందులు ఏర్పడే పరిస్థితి ఏర్పడుతున్నది. కనుక నార్మల్ లాస్‌తో హ్యాండిల్ చేయడం సాధ్యం కాదన్న ఉద్దేశ్యంతో ఈ నాడు ఈ ప్రభుత్వం ఈ ప్రతిపాదన చేయడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. బిల్లులో చూస్తే మనకు ముఖ్యంగా ఒక స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దీనిలో అపాయింట్ చేయడం, స్పెషల్ కోర్టులను పెట్టడం స్పీడ్‌గా ట్రయల్స్‌ను నార్మల్ కోర్సులో యిలాంటి ట్రయల్స్ చేయాలంటే ఈ స్పెషల్ కేసులకు చాలా టైము పడుతుంది కనుక ఈ స్పెషల్ కోర్టులో వీటిని ట్రయల్స్ పెట్టించడమో, అదేవిధంగా ఈ కమ్యూనికేషన్ సిస్టమ్‌ని మనం వాడుకొనడానికి ఆ కేసులో వినియోగించుకోవడానికి విట్‌నెస్‌లకు కొంత ప్రొటెక్షన్ యిచ్చి చాలా మంది ఇలాంటి ఆర్గనైస్డ్ క్రిమినల్స్‌కు విట్‌నెస్ యివ్వడానికి చాలా మంది ముందుకు రారు. వాళ్లకు ప్రొటెక్షను యివ్వడానికి యిందులో పెట్టడం జరిగింది. ప్రొవిజన్స్ చాలా స్ట్రింజెంట్‌గా పెట్టాము. ఆవిధంగా ఈ క్రిమినల్స్ సంపాదించిన డబ్బులన్నీ , ఎక్స్‌ట్రాక్షన్ చేసి డబ్బులు సంపాదించిన కేసులు వున్నట్లయితే, వాటిని ఫోర్‌ఫీట్ చేయడానికి ఈ ప్రొవిజన్ పెట్టడం జరిగింది . అదేవిధంగా చాల ప్రొటెక్షన్స్ యిందులో పెట్టాము. ఎక్కడా కూడా యాక్ట్ మిస్‌యూస్ చేయకుండా చాలా ప్రొటెక్షన్స్ పెట్టాము. డిఐజి ర్యాంకు అధికారి మాత్రమే వారి పర్మిషనుతో మాత్రమే ఈ కేసు నమోదు చేసుకోవాలని చెప్పారు. అదే విధంగా కమ్యూనికేషన్ గురించి కూడా గవర్నమెంట్ ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులతో , వారి పర్మిషను తప్పనిసరిగా , కంపల్సరీగా కావాలని, వారు యిచ్చిన పర్మిషను ప్రతిదీ రెవ్యూ చేసుకుని రెవ్యూ కమిటీ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఆ కమిటీ వుంటుంది. అదేవిధంగా వారు పర్మిషను ఎవరికి యిచ్చారో , అవన్నీ కూడా మళ్లీ శాసన సభ ముందు పెట్టాలనే నిబంధనను పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా అన్ని ప్రొటెక్టివ్ క్లాజులు పెట్టడం జరిగిందని మీ ద్వారా శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రోజు యిలాంటి బిల్లు మహారాష్ట్రలో పెట్టారు. మొన్న కర్ణాటకలో పెట్టారు. ఆవిధంగా ఎక్కడ ఈ మెట్రోపాలిటన్ సిటీలు పెరుగుతున్నాయో, ఎకనామిక్ యాక్టివిటీ పెరుగుతున్నదో , ఎక్కడయితే రియల్ ఎస్టేట్స్ చాలా పెద్ద ఎత్తున వస్తున్నాయో , ఈ ఆర్గనైస్డ్ క్రిమినల్స్ అంతా మెల్లెమెల్లగా ఇతర ప్రాంతాలకు పెద్దగా వాళ్ల యొక్క యాక్టివిటీలను పెంచుతున్నారు. అలాంటి చోట్ల ముందు జాగ్రత్తలు కొన్ని ప్రవేశ పెడుతున్నారు. ఆవిధంగా మన రాష్ట్రంలో కూడా ఈ విధానం అవసరాన్నిబట్టి ఈ బిల్లును ప్రతిపాదించడం జరిగిందని శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనిని ఆమోదించవలసిందిగా మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ :- అధ్యక్షా, ఈ బిల్లు ఏ ఉద్దేశ్యంతో పెట్టారో ప్రభుత్వం చెప్పకుండానే ఈ బిల్లులో వున్న ప్రొవిజన్స్ చెబుతున్నాయి. ఇది మానవ హక్కులను కాకుండా , సామాన్య జనులకు వుండే హక్కును హరించే పద్ధతి లో వుంది. ఇందులో ఏవయితే వున్నాయో వాటిని ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో చెప్పారు. ఇది ఇక్కడ వున్న లాస్ గానీ లెజిస్లేషన్‌గానీ యాక్ట్‌గానీ సరిపోదు. ఇక కొత్త క్రైమ్స్ వస్తున్నాయనేది మనకు తెలుసు. ఈ సైన్స్ అండ్ టెక్నాలజీ డైవర్సీపై అయింది. ఈ క్రైమ్ మెథడ్స్ సోఫిస్టికేటెడ్ పద్ధతిలో జరుగుతున్నాయి. దానిలో ఎంత ఎఫెక్టివ్‌గా డీల్ చేయాలన్న సంగతి ప్రక్కన పెట్టి లాస్ చేసినంత మాత్రాన సరిపోదు. ఈ రోజు యాంటీ డౌరీ యాక్ట్ వుంది. దాని గురించి దాదాపు అందరికీ తెలుసు. కానీ అది ఎక్కడా ఇంప్లిమెంట్ జరగడం లేదు. అలాగే చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ వుంది. అయినా ఇప్పటికీ చైల్డ్ మ్యారేజ్‌లు గ్రామాలలో జరుగుతూనే వున్నాయి. అలాగే అన్‌టచబిలిటీ యాక్ట్ . అది గ్రామాలలో అమలు కావడంలేదు. మనం చట్టాల చేసినప్పటికీ అవి అమలు కావడం లేదు. చట్టాలు చేసినా, మంత్రి గారికి చిత్తశుద్ధి వున్నా మళ్లీ ఇంప్లిమెంట్ ఏజెన్సింగ్, ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ అదీ పోలీసు శాఖకు అప్పచెపుతున్నారు. పేద రైతులు తలకాయ పగుల కొట్టు కోవడానికి పెద్ద రౌతు అయినా, చిన్న రౌతు అయినా ఒకటే. ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసరు ఎస్.ఐ, ఎస్.పి, డి.ఐ.జి అయినా తేడా ఏమీ లేదు. అదంతా ఒకటే డిపార్ట్‌మెంట్. నేను కొద్దిగా విశ్లేషించి యాక్ట్ ప్రొవిజన్‌ని చెబుతున్నా చాలా మటుకు అన్ రీజనబుల్‌గా వుంది ఆర్బిటరీగా, అన్ డెమొక్రటిక్‌గా, డ్రకోనియంగా సభ్య సమాజంలో ఎవరూ చేయని, బార్బేరియన్ సొసైటీ లాగా వుంది. మరి వీరు ఏపద్ధతి ప్రకారం చెప్పారు. ప్రిన్సిపల్ ఆఫ్ నేచురల్ జస్టిస్ కూడా అబ్జర్వ్ చేయడం లేదు. వీరు పెట్టిన ఈ 23 అఫెన్సెస్‌లో 5 అఫెన్సెస్ గురించి పెట్టారు.

దానికి యిప్పుడు వున్న ఇండియన్ పీనల్ కోడ్‌లో సిఆర్‌పిసి లో ప్రొసీజరులో కూడా ప్రొవిజన్స్ వున్నాయి. దానికి యిప్పుడు వున్న అఫెన్సెస్ వీరు చెప్పే ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్ అవి కొత్త ఏమీ కాదు. దానికి కొత్త పేరు పెట్టారు. అది సామాన్యంగా ఇది 'కొత్త బాటిల్‌లో పాత వైను, లేక పాత బాటిల్‌లో కొత్త వైను 'లాగా పెట్టారు తప్ప ఇది కొత్తదేమీ కాదు. ఇక్కడ యిప్పుడు వున్నది కిడ్నాపింగ్ ఎక్స్‌టార్షన్, ల్యాండ్ గ్రాబింగ్, నార్కొటిక్స్ అండ్ సైకో ట్రాఫిక్, సస్ స్టాన్సెస్ యాక్సెండ్, ఒపీయమ్, గాంజాయి ఎక్స్‌ట్రా ఇది ఒకటి ఇప్పుడు ఆర్గనైజ్డ్ గ్యాంగ్‌లో ఇప్పుడు వున్న దానిలో అండర్ సెక్షన్ 120 -ఎ, 120-బి ప్రొవిజన్స్ పెట్టవచ్చు.
రా.8.50

ఐపిసి 34 ఉంది. కామన్ ఇంటెన్షన్ సెక్షన్ 147, 149 ఉన్నాయి. కిడ్నాపింగ్‌కి సెక్షన్ 363, ఎక్స్‌ట్రక్షన్ సెక్షన్ 384, 389 ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్ ఓపెన్‌గా ఉంది. ఇవన్నీ కాదని కొత్తగా ఎందుకు పెట్టారో నాకు అర్థం కావడం లేదు. ఆర్గనైజ్డ్ క్రైమ్‌కి వారు ప్రిస్క్రైబ్ చేసింది డెత్ సెంటెన్స్ ఆర్ లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ ఫైనల్‌అని అన్నారు. తెలంగాణా ప్రాంతంలో ఒక సామెత ఉంది. ఒక ఊళ్లో ప్రజలంతా గుమి గూడి 7 గత్తెరలు వస్తాయని అన్నారు. గత్తెర అంటే కలరా. 7 గత్తెరలస్తే ఊళ్లో అంతా కొట్టుకపోతదిఅని అంటే, ఒక మొండోడు ఏమన్నాడంటే, మొదటి గత్తెరలోనే చస్తే, ఇక 6 గత్తెరలు నన్నేమి చేస్తాయని అన్నాడు. ఇక్కడ కూడా అలాగే ఉంది. చనిపోయేవాడికి అంటే ఈ డెత్ సెంటెన్స్‌లో ఉండేవాడికి పెనాల్టీ అంటే ఎలా కడతాడు? వాడు రు.5 లక్షలు పెనాల్టీ కట్టాలంటే, ఇది ఏ మాత్రం లౌకికవాదానికి నిలుస్తుందో ఆలోచించాలి.

ఇంకొకటి క్రైమ్ సెకండ్ క్లాజ్‌లో స్పెసిఫై చేయలేదు. దానికి any other crime under this organised crime లో 5 సంవత్సరాలు ఉంటుంది. రు.5 లక్షలు conspiracy attempt to advocate. అడ్వకేటింగ్ అంటే, నేను చేస్తాను. ఇక్కడున్న చాలా మంది చేస్తారు. అది ఇన్‌ది కోర్టా, అవుట్‌సైడికోర్టా? లేకుంటే వారి తరపు నుండి మాట్లాడినవారికా? ఈ రోజు హైదరాబాద్ నగరంలో ఒక మర్డర్ జరిగింది. ఎందుకంటే, మేమంతా లయబుల్ అంటారా? నల్గొండలో మర్డర్ జరిగింది. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మతకలహాలు జరిగాయి. వారంతా దురుద్దేశ్యంతో చేసిఉండవచ్చు. చేసింది తప్పు. మాకు శాంతిభద్రలు కావాలి. శాంతిభద్రలు లోపిస్తే, అభివృద్ధి కుంటుపడుతుంది. శాంతిభద్రలు ఉన్న చోట్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. మేము వారికి పూర్తిగా సహకరిస్తాము. శాంతిభద్రతల పేరిట నాగరిక సభ్య సమాజంలో ఉన్న సభ్యులకు, ప్రజలకు ఉండే హక్కులను హరించే పద్ధతిలో చట్టాలు చేయడం మంచిది కాదు. ఇది ఈ ఫార్మ్ లో రావడం మంచిది కాదు. Harboring or concealing or attempt to harbor or conceal, any member of an organised crime syndicate shall be punishable with imprisonment for a term which shall not be less than five years but which may extend to imprisonment for life. తమ ద్వారా చెప్పేదేమంటే, ఏ చట్టాలుచూసినా, దానికి మినిమం ప్రిస్క్రైబ్ చేయరు. మాగ్జిమం ప్రిస్క్రైబ్ చేస్తారు. The wisdom of the judge or the presiding officer, whoever is, is always considered to be superior than the common man. ఇక్కడ లా చట్టాలను ఇంటర్‌ప్రిట్ చేసే జడ్జ్‌కి డిస్‌క్రెషన్ ఇవ్వడం లేదు. మినిమం రు.5 లక్షలు , ఎంత చాకచక్యం, నైపుణ్యం చూపినా, జడ్జ్‌కి రు.5 లక్షలకన్నా తక్కువ ఇచ్చే అధికారం లేదు. పనిష్‌మెంట్ 5 సంవత్సరాల కన్నా తక్కువ ఇచ్చేది లేదు. ఏ చట్టంలో చూసినా, పద్ధతి ఏమంటే, మాగ్జిమం టర్మ్ ప్రిస్‌క్రైబ్ చేయాలి. ఫైన్ కూడా మాగ్జిమం ప్రిస్‌క్రైబ్ చేయాలి. సామాన్య జనాలకి ప్రభుత్వం చెప్పినా, చెప్పకున్నా కూడా మాట్లాడితే ఒక అవస్థ ఉంది, మాట్లాడకుంటే ఒక అవస్థ ఉంది.

ఈనాడు ప్రజలు, ప్రజానాయకులు గ్రామాలలో ఏ విధంగా బ్రతుకుతున్నారంటే, మా రక్షణకు ఈనాడు పోలీసువారు ఉన్నారు. ఒక్కొకరికయితే నలుగురు, ఆరుగురు వరకూ ఉన్నారు. వీరి రక్షణతో బ్రతుకుతున్నాము. ఇంకొకరి దయా,దాక్షిణ్యాల మీద బ్రతుకుతున్నాము. అందరికి తెలుసు. భగవంతుడు ఉన్నాడు. కాబట్టే అసెంబ్లీకి రాగలుగుతున్నాము, వెళ్లగలుగుతున్నాము. ఈ చట్టాలు ఇంత కఠినంగా, దుర్మార్గంగా ఉండి, ఎవరో వారిని తీసుకువచ్చి రు.5 లక్షలుకట్టాలి అంటే వారెక్కడి నుండి తెస్తారు? 5 సంవత్సరాలు ఎక్కడ ఉండాలి. వాడు జైలులోపోతే వాడి భార్యాపిల్లల సంగతి ఏమి కావాలి? అప్పిల్

ప్రొవిషన్ పెట్టారు. అప్పీల్ ప్రొవిషన్‌లో నాకు తెలిసినంతవరకూ ఏ అప్పీల్ చేసినా కూడా మొదలు ఫైన్ అమౌంట్ డిపాజిట్ చేస్తేనే అప్పీల్‌కి ఎలిజిబిలిటి వస్తుంది. ఇక్కడ మినిమం ప్రిస్క్రైబ్ చేసింది రు.5 లక్షలు. 5 జన్మలు ఎత్తినా రు.5 లక్షలు వాడు కట్టలేడు. ఈ 5 లక్షలు కట్టకపోతే లైఫ్‌టర్మ్ జైలులో ఉండాలి. నిన్నకాక మొన్న మంత్రిగారు జైల్ డెవలప్‌మెంట్ బిల్లును ఇంట్రడ్యూజ్ చేశారు. అక్కడ వారు పై ఛైర్మన్. ఇక్కడ ఈ విధంగా ఉంటే, ఇక వీకర్ సెక్షన్ హౌజెస్ అవసరం లేదు. జైల్ డెవలపర్‌మెంట్ చూసుకుంటే అక్కడికే పోతే జనాభా సమస్య పరిష్కారమవుతుంది. వారికి అభివృద్ధి ఎలాగూ చేయవలసినదే. వారు లైఫ్ టర్మ్ ఉండవలసినదే. అదే విధంగా, జ్యూరిస్‌డిక్షన్ గురించి ఒక క్లాజ్ ఆడ్ చేశారు. అందులో స్పెషల్ కోర్ట్స్ జ్యూరిస్‌డిక్షన్ ప్రభుత్వం డిసైడ్ చేసిందని అన్నారు. నార్మల్‌గా జ్యూరిస్‌డిక్షన్, ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లా సెషన్ జడ్జ్ చేయాలి. లేదా, హైకోర్ట్ నుండి ఇన్‌స్ట్రక్షన్స్ ఉంటాయి. వారు జ్యూరిస్‌డిక్షన్ డిసైడ్ చేయాలి. ఇక్కడ ప్రభుత్వం డిసైడ్ చేస్తుందని అన్నారు. అది మంచిది కాదు. థర్డ్ సబ్‌క్లాజ్‌లో ఏముందంటే the Special Court shall be presided by a judge appointed by the State Government with the concurrence of the Chief Justice of the High Court. సామాన్యంగా ఎలా ఉంటుందంటే, judiciary is considered to be an independent agency and it is almost an autonomous body except now and then we provide them some facilities by way of financing them. అంతేకానీ జుడీషియరిని ఇంత సివియర్ మ్యాట ర్స్‌ని డీల్ చేసే జడ్జ్‌లను ప్రభుత్వం అపాయింట్ చేసినా, ప్రజలకు, ప్రతిపక్షంవారికి ఈ బిల్లుని వ్యతిరేకం చేసినా వారికి న్యాయంగా జరుగుతుందనేది సత్యానికి దూరంగా ఉంటుంది. ఈ అపాయింటింగ్ అథారిటి హైకోర్ట్‌కి ఉంటే విత్‌ది కన్‌సల్టేషన్ ఆఫ్‌ది గవర్నమెంట్, మిగతా జడ్జస్ అపాయింట్‌మెంట్ కూడా అలాగే జరుగుతుంది. హైకోర్ట్ జడ్జస్ అపాయింట్‌మెంట్ హైకోర్ట్ చేస్తుంది. ప్రభుత్వం కాంకరెన్స్ ఇస్తుంది. ఇక్కడ ప్రభుత్వం అపాయింట్‌మెంట్ చేస్తూ, హైకోర్ట్ కాంకరెన్స్ అన్నది. హైకోర్ట్ కాంకరెన్స్ ఏముందంటే, ప్రభుత్వం తలచుకుంటే ఎలాగూ ఇస్తుంది. తేడా ఉండదు. టుబీ యాంటిసిపేడెట్‌అని తీసుకుంటారు. జడ్జ్‌స్‌ని హైకోర్ట్ అపాయింట్ చేసే ప్రొవిజన్ ఉంటే బాగుంటుంది.జ్యుడిషియరిని రెస్పెక్ట్ చేసినట్లు ఉంటుంది.
రా.9.00

కాని ఇక్కడ ఏమంటారంటే, సెక్షన్ 8 (1) పేరా 2 లో, provided that the government may also appoint for any case or group of cases, a Special Public Prosecutor. అంటే, ఒక పర్టిక్యులర్ కేస్‌లో ఒక 'ఎక్స్' ఇన్‌వాల్వ్ అయితే, ఆ ప్రాసిక్యూటర్ మంచిగా లేడని చెప్పి, ఆ ప్రాసిక్యూటర్‌ను తీసివేసి ఇంకొక ప్రాసిక్యూటర్‌ను అపాయింట్ చేసే అధికారం దీని వల్ల ప్రభుత్వానికి సంక్రమిస్తుంది. అంటే, a Public Prosecutor term must be decided and he must be for a particular court స్పెషల్ కోర్ట్‌కు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అపాయింట్ చేస్తే అభ్యంతరం వుండదు. కాని ఇది కేసువైజ్‌గా కాకుండా, కోర్ట్‌వైజ్‌గా అపాయింట్ చేసి, 'ఫర్ ఎ పర్టిక్యులర్ పీరియడ్' అపాయింట్ చేసి, ఆ పీరియడ్‌లో, ఆ కోర్టులో ఎన్ని కేసెస్ వచ్చినా, ఆ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీల్ చేయాలి. ఒక పర్టిక్యులర్ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ తగుతాడు, ఇంకొక పర్టిక్యులర్ కేసులో తగడు, అనే పద్ధతి కరెక్ట్ కాదు. కడప నుంచి వచ్చే కేసులకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్, చిత్తూరు నుంచి వచ్చే కేసులకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ అంటే, అందులోనే, ఇక్కడ సరియైన న్యాయం జరగదనే అనుమానం ఒకటి వస్తుంది.

ఇంకొకటి, , procedure and powers of special courts. వీరు ఈ అఫెన్సెస్‌ను రిజిస్టర్ చేయాలంటే, రిలవెంట్ ప్రొవిజన్ చదివితేనే అర్థమవుతుంది. సెక్షన్ 9(1) లో a Special Court may take cognizance of any offence without the accused being committed to it for trial, upon receiving the complaint of facts which constitute such offence or upon a police report of such facts. ఇది న్యాయానికి కొద్దిగా దూరంగా వున్నట్లు అనిపిస్తోంది. అసలు కోర్టు 'సుమోటో'గా తీసుకోవలసిన అవసరం ఎందుకు వుంది? కంప్లయింట్ లేకుండా, కంప్లయింట్ రిజిస్టర్ కాకుండా, ఫాక్ట్స్ ఫైండింగ్ కాకుండా, ప్రైమాఫసీ కేసు ప్రూవ్ కాకుండా ఇది కాగ్నిజెన్స్‌గా తీసుకుంటున్నారంటే, కొద్దిగా న్యాయబద్ధంగా అనిపించడం లేదు. దానిని కూడా దయచేసి విచారించాలని అనిపిస్తోంది.

మనం ఈ సభ్య సమాజంలో జువెనైల్ స్కూల్స్, బోస్టర్ స్కూల్స్ అని పెట్టాము. రిఫర్మేటరీ పనిష్మెంట్స్‌ను, ఎగ్జెంప్లరీ పనిష్మెంట్స్‌ను ఇస్తున్నాము. ఇది కేవలం ఎగ్జెంప్లరీ పనిష్మెంట్‌గా కనపిస్తోంది కాని, రిఫర్మేటరీ పనిష్మెంట్స్‌గా కనిపించడం లేదు. మనం హిస్టరీలోకి పోతే, వాల్మీకి మహర్షి కూడా అనేక నేరాలను చేసి, భారతాన్ని వ్రాయడం జరిగింది. భక్త కన్నప్ప కూడా జీవ హింస చేసిన సంఘటనలున్నాయి. 10 ఏళ్ల తరువాత కూడా ఇక్కడ వున్న వారందరూ ఏదో ఒక క్రైమ్‌లో, చిన్న కాని, పెద్ద కాని, ఇన్‌వాల్వ్ అయి వుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వెంకన్న గారూ, వాల్మీకి మహర్షి రామాయణం వ్రాసారు, భారతం వ్రాయలేదు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : నేను అనుమానంతోనే చెప్పాను. ఆయన ఏమి వ్రాసారని కాదు, ఆయన జీవహింస చేసారు, ఆ తరువాత ఋషిగా మార్పు చెందారని చెప్పదలచుకున్నాను. 10 ఏళ్ల తరువాత మన సొసైటీలో, మన రాష్ట్రంలో మంచి వ్యక్తి, ఈ చట్టం నుంచి తప్పించుకునే వ్యక్తి దొరకనే దొరకడని అనిపిస్తుంది. One year or two years, if any cases are pending అని పెడితే బాగుంటుందని అనిపిస్తుంది. నేను ఒక సూచనను చేస్తాను, వారు అన్యదా భావించకుంటే. ఈ స్పెషల్ కోర్ట్ కూడా రెగ్యులర్ కోర్ట్ జురిస్‌డిక్షన్ తీసుకుంటోంది. సెక్షన్ 10, the trial of any offence under this Act by a Special Court shall have precedence over the trial of any other case against the accused in any other Court shall be concluded in preference of the trial of such other case and accordingly the trial of such other cases shall remain in abeyance. స్పెషల్ కోర్టు వారు రెగ్యులర్ కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులు కూడా తీసుకుని, వాటిని స్పెషల్ కోర్టులో ట్రయల్ చేసే అవకాశం వుంది. అంటే టోటల్ సిఆర్.పి.సి.ని, టోటల్ ఐ.పి.సి.ని, ఈ స్పెషల్ కోర్టుకు ధారాదత్తం చేస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయ సమ్మతం?

స్పెషల్ కోర్ట్‌ను కాన్‌స్టిట్యూట్ చేయడమే తప్పని అనుకుంటుంటే, ఐ.పి.సి.లో కవర్ అయ్యే అఫెన్సెస్ అన్నీ కూడా వారి మీద టేకోవర్ అయి నడిపిస్తారంటే, ఇది భరించరానిది. ఇది పవర్స్ టు ట్రాన్స్‌ఫర్ ది కేసెస్. రెగ్యులర్ కోర్ట్ కేసులు కూడా వీరు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చునట. అలాగే వీరి కోర్టునుంచి అక్కడకు కేసులు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చునట. ఇది ఇంకా అన్‌టాలరబుల్‌గా వుంది. నాకు తోచినంత మటుకు ఈ బిల్లు ఉద్దేశాలను చూసినట్లయితే, ఏదైనా బ్యాన్డ్ పొలిటికల్ పార్టీస్‌కు పెట్టారా? ఒకవేళ పెట్టినట్లు వుంటే, అది ఎంతవరకు టెనబుల్?

ఈవాళ ఎన్‌కౌంటర్స్ పేరుతో రాష్ట్రంలో ఏమి జరుగుతోంది? సివిల్ లిబర్టీస్ పేరుతో ఏమి జరుగుతోంది? ఇక్కడ మేము ఎవరమూ హింసను ప్రోత్సహించడానికి లేము. నేను ముందరే చెప్పాను. శాంతిభద్రతలు వుండాలంటే మనం హింసకు దూరంగా వుండాలి. పోలీసు వారైనా, ప్రోహిబిటెడ్ పార్టీస్ వారైనా హింసకు దూరంగా వుండాల్సిందే. హింసకు హింసే జవాబు అయితే, ఈ అభివృద్ధి గురించి ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద కాకుండా ఇంకెవరి మీదనో వుంటుంది. హింసకు రిటాలియేషనే సమాధానమైతే, సోషియో ఎకనామిక్ బ్యాక్‌గ్రౌండ్ గురించి ఎవరు స్టడీ చేయవలసి వస్తుంది? సోషియో ఎకనామిక్ రెమెడీస్ ఎవరు ఇవ్వవలసి వస్తుంది? ఎవరి పేరిట తెలంగాణాను అభివృద్ధికి దూరం చేస్తున్నారు?

ఏమైనా అంటే, నక్సలైట్లు వున్నారు, ఆ ప్రాంతం అభివృద్ధి కాదని అంటారు. ఆ ప్రాంతం అభివృద్ధికి మనం చేసింది ఏమిటి? నక్సలైట్లు అంటే ఎక్కడి నుండో ఊడి పడ్డవారు కాదు. వారు ఇక్కడ నుంచే వచ్చారు, మన సోదరులు కావచ్చు, బంధువులు కావచ్చు, లేక ఏమీ కాకపోవచ్చు. కాని వారూ మనుషులే. సిద్ధాంతపరంగా నేను వారితో ఏకీభవించకపోయినా, ఒక పర్టిక్యులర్ పార్టీ పేరు తీసుకుని, ఆ ప్రాంతాన్ని అభివృద్ధికి దూరంగా వుంచడం ఎంతవరకు సమంజసం? ఆ ప్రాంతాలకు కావలసిన త్రాగునీరు, సాగునీరు గురించి ఆలోచించాలి. ఇంకా కావాలంటే, వారిని ఎదుర్కోడానికి పోలీసు డిపార్ట్‌మెంట్‌కు ఫెసిలిటీస్‌ను ఇవ్వండి.

ఈవాళ పరిస్థితిని మనం చూసుకుంటే, ఒక మండలానికి ఒక పోలీసు స్టేషన్ వుంటే, అందులో కొన్ని చోట్ల 50 మంది, కొన్ని చోట్ల 40 మంది కానిస్టేబుల్స్ వుంటారు. కొందరు కోర్టు డ్యూటీల మీద పోతుంటారు, కొందరు లీవ్ మీద వుంటారు, ఇంకొందరు వి.ఐ.పి. డ్యూటీల మీద వుంటారు. కొత్త కొత్త చట్టాలను తెచ్చి, వారిని ఇంకా ప్రవోక్ చేసి ఎంకరేజ్ చేసుకునే పద్ధతిలో కనిపిస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు. ఒకవేళ ఎక్కడైనా పొరపాటు జరిగితే, సంఘంలో తప్పుదారిలో పోయేటట్లు వుంటే, దానిని దిద్దుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆ ప్రభుత్వం అప్పుడప్పుడు మంచి పనులను చేయవలసిన అవసరం వుంటుంది. అప్పుడప్పుడు మంచి పనులు చేయనప్పుడు, చెడ్డ పనులను చేయడాన్ని ఎంకరేజ్ చేయవలసిన అవసరం లేదు.

దీనికి సోషియో ఎకనామిక్ రీజన్స్ ఏమి వున్నాయి, బ్యాక్‌గ్రౌండ్ ఏముంది అనేది విచారణ చేసినట్లయితే బాగుంటుంది కాని ఎవరి పేరు మీదనో పెట్టి, లా అబైడింగ్ సిటిజన్స్‌ను కూడా దీంట్లో ఇన్‌వాల్వ్ చేసే ప్రయత్నం చేయడం మంచిది కాదని మీకు తెలియజేస్తున్నాను.
రా.9.10

ఇకపోతే కోర్ట్‌లు. ఇందులో కాంపిటెంట్ అథారిటి అంటే ప్రిన్సిపల్ సెక్రటరి రాంక్‌అన్నా, సెక్రటరి రాంక్‌అయినా ఉన్నారు. కోర్ట్‌కి జ్యూరిస్‌డిక్షన్ లేదు. ఈ కాంపిటెంట్ అథారిటి డిసైడ్ చేసిన వారు దానిని డిసైడ్ చేయవలసిన పరిస్థితి ఉంది. ఈ కాంపిటెంట్ అథారిటి సజెస్ట్ చేయవలసిన పరిస్థితి వస్తుంది. అయితే వీరు, ఈ కాంపిటెంట్ అథారిటి upon the filling of a motion, may in his discretion make available to such person or his counsel for inspection such portions of the intercepted communications, applications and orders as the Competent Authority determines to be in the interest of justice. ఇందులో ఇంత రహస్యం ఏముందో నాకు తెలియడం లేదు. ప్రొసీడింగ్స్ ఇన్‌కెమెరా అంటారు, రహస్యం అంటారు. విక్టిమ్స్ పెర్లున్న స్టేట్‌మెంట్ బయటకు ఇవ్వములని అంటారు. ఇది మిలటరి మార్షల్ కోర్టా లేక సివిల్ కోర్టా? పారదర్శకత అవసరం , అకౌంటబిలిటి అవసరం . ఓపెన్ కోర్ట్‌లో ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉంది. విట్‌నెస్‌లో పేర్లు చెప్పవలసి ఉంటుంది. విట్‌నెస్‌లో పేర్లు రికార్డ్ చేసినవి సర్టిఫై కాపీస్ ఇవ్వవలసి వస్తుంది.

ఇవన్నీ కాకుండా, అన్నింటిని పెట్టి దీనిని ఈ విధంగా చేయడం బాగా లేదు. వీరు ఇంటర్‌సెప్షన్ చేసే టెలికమ్యూనికేషన్స్, వీడియోటేప్స్, క్యాసెట్స్ అన్నీ చేస్తున్నారు. ఇవన్నీ ఇండియన్ ఎవిడెన్స్ ఆక్ట్‌కి వ్యతిరేకంగా ఉన్నాయి. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్ట్. దానిని ఓవర్‌రైడ్ చేస్తేగానీ దానిని అల్ట్రావైరస్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. అయినా దానికి వ్యతిరెకంగా పోయి చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది న్యాయబద్ధంగా, చట్టబద్ధరాగ లేదు. దీనికి ఒక రెవ్యూ కమిటి పెట్టారు. మేమనుకుంటున్నాము. హోమ్ డిపార్ట్‌మెంట్‌లో అందరికన్నా పెద్ద హోమ్‌శాఖామాత్యులు. హోమ్‌శాఖామాత్యులు ఉంటే మాకు విశ్వాసం ఉంటుంది. ఇందులో చీఫ్ సెక్రటరి, సెక్రటరి హోమ్‌శాఖ వారు ఉన్నారు. లీగల్ అఫైర్స్ సెక్రటరి ఉన్నారు. ఇక రెవ్యూ కమిటి ఏముంది? వీరంతా చెబితే వారు వినాలి. దీనికి కనీసం ఛైర్మన్‌గా హోమ్ మినిస్టర్ ఉండి, ఇంకొక ఇద్దరు మినిస్టర్స్ ఇందులో ఉంటే ప్రజలకు న్యాయం చేకూరే అవకాశాలు ఉన్నాయి. రెవ్యూ చేసుకునే అవకాశం ఉంది. ఈ పక్క నుండి డెప్యూటీ స్పీకర్ పేరును ఒవైసీగారు సజెస్ట్ చేస్తున్నారు. ఇందులో అన్నింటికన్నా డ్యామేజింగ్ పోర్షన్ ఈ ఇంటర్‌సెప్షన్. Interception of oral communication prohibited ఇవన్నీ యూజ్ చేసినా, అన్‌ఇంటెన్షన్‌గా చేసినా ఒక మనిషి నిజ జీవితంలో రహస్యాలు లేకుండా పోతోంది. భార్యాభర్తలు మాట్లాడుకోరాదు. తండ్రీ కొడుకులు మాట్లాడరాదు. మాకూ, ప్రజలకు మొత్తం ట్రాన్సపరెన్సీ కావాలి. వారు చేసే ప్రొసీడింగ్స్ మాత్రం సిక్రెట్ కోర్ట్‌లో చేయాలి. ఇది ఎక్కడి అన్యాయం? వారు చేసే ఎంక్వయిరి వారు చేసి, ఎంక్వయిరీ చేసి, ప్రొసీడింగ్స్ కండక్ట్ చేసే సిస్టమ్ everything is in secret and in camera and the private individuals whether they are connected or not ఇప్పుడు పోలీస్ అధికారి ఇంటర్‌సెప్ట్ చేస్తే, మొత్తం రహస్యాలు తెలిసినవారు అప్పుడు అవసరం లేదంటే తీసివేస్తారు. అన్నింటికన్నా ముఖ్యం ఇందులో ఈ గ్యాంగ్ అఫెన్సెస్‌లో , ఆర్గనైజ్డ్ గ్యాంగ్ అఫెన్సెస్‌లో

చేస్తున్నాము. అందరికి తప్పకుండా లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ పెట్టారు. కంపల్‌సరి టైమ్ పెట్టారు. ఈవెన్ డెత్ పనిష్మెంట్ ఉన్నవారికి కూడా టైమ్, ఫైన్ పెట్టారు. ఇందులో ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసిన అధికారికి 3 సంవత్సరాలు పెట్టారు. ఇందులో అధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి తన ప్రయోజనాలకు, రాజకీయ ప్రయోజనాలకు తన ముందున్న బాస్‌లను(అధికారులను) సంతోష పెట్టడానికి , వారి అధికారాన్ని కాపాడడానికి దుర్వినియోగం చేసేటట్లుఉంటే, వారికి సమానంగా పనిష్మెంట్ ఉండాలి. ఇంత స్ట్రింజెంట్ లా పెట్టినప్పుడు వారికి మూడు సంవత్సరాలు పెట్టి, కొంచెం నామినల్ పెనాల్టీ పెట్టారు. అది బాగుండదు. దానిని ఖండించవలసిన అవసరం ఉంది.

ఇందులో పోలీస్ అధికారులు సాటిస్‌ఫై అయితే, దానిని చేయాలన్నా ఆలోచన ఉంది. సాటిస్‌ఫై కాకపోయే ముచ్చట ఎలా ఉంటుంది. పోలీస్ అధికారులు అంటే, కానిస్టేబుల్ నుండి డిజిపి ఒకే సిస్టమ్ క్రింద జరిగింది. అధికారులు మాత్రం ఎండార్స్‌మెంట్ చేయవలసి ఉంటుంది. డిపార్ట్‌మెంట్‌ని కాపాడాలన్నా ఏ అధికారి ఎంత చిన్నవారయినా, పెద్దవారయినా చేసిన పొరపాట్లు కాపాడుకోవలసిన అవసరం ఉంటుంది. ఆ సిస్టంని క్వశ్చన్ చేయడం లేదు. ఇది తప్పు చేసిన అధికారి గుడ్‌ఫేత్ మీద ఉంటే ప్రొటెక్షన్ ఇచ్చారు. వారు చంపినా గుడ్‌ఫేత్, అది మర్డర్ కాదు. ఇంకెవరయినా చంపితే అది 302 సెక్షన్ అవుతుంది. దీనిని కొద్దిగా విచారించవలసిన అవసరం ఉంది. కిడ్నాపింగ్ మరియు అబ్‌డక్షన్‌కి పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది కొత్త కాదు. ఒక భార్యా,భర్త సంసారం చేయకుండా చిన్న చిన్న కారణాల వల్ల బయటకి వెళ్లి భార్య రాకపోవచ్చు. కానీ ఆ భార్యని భర్త తీసుకువస్తే ఇక్కడి చట్ట ప్రకారంగా అది అఫెన్స్ కావచ్చు, కిడ్‌నాపింగ్ కావచ్చు. భార్యని భర్త కిడ్‌నాప్ చేస్తే అది ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్‌లో పెడితే ఎలా? స్కోప్ ఉంది. ఆ దంపతులకు పాపో, బాబో పుడితే వారిద్దరూ మర్చిపోయి సంసారం చేస్తారు. ఏ ఇబ్బంది ఉండదు. కానీ భార్యని భర్త కిడ్నాప్ చేస్తే, ఈ ఆర్గనైజ్డ్ గ్యాంగ్‌లోకి తీసుకువస్తామంటే ఎలా?

సివిల్ డిస్‌ప్యూట్స్ ఉన్న ల్యాండ్ ఉందనుకోండి. దానిని తీసుకోవాలనే ప్రయత్నం చేస్తే, ల్యాండ్ గ్రాబ్ చేస్తున్నారని ఆర్గనైజ్డ్ గ్యాంగ్‌లో పెట్టి లైఫ్ సెంటెన్స్ చేసి రు.5.00 లక్షలు డిపాజిట్ చేయాలంటే ఎక్కడి న్యాయం? ఇటువంటి వాటిని చూడవలసిన అవసరం ఉంది. అది పొజెషన్ ఆఫ్ ప్రాపర్టీస్ కానివ్వండి ఏదయినా, ఇందులో ఈ చట్టం ప్రకారంగా, ప్రభుత్వానికి కోర్ట్‌కి ఆస్తులు జప్తు చేసే అధికారం వచ్చింది. చట్టానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేసే ఇంట్లో అంటే రావణాసురుడి ఇంట్లో విభీషణుడు పుట్టాడు అయితే ఆయన మంచివాడు కాదని అంటారా? పనిష్మెంట్ అనేది రావణాసురుడికి, కానీ ఈ విభీషణుడికి పనిష్మెంట్ ఇస్తే ఎలా అవుతుంది. మన ఇండియన్ సొసైటీలో జాయింట్ ఫ్యామిలి సిస్టంఅనేది కొత్తకాదు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములుంటే ప్రాపర్టీ ఉంటేగనక అది పెద్ద కుమారుడిపేరు మీదనో, తండ్రి పేరు మీదనో అవన్నీ ప్రాపర్టీస్ ఉంటాయి. తండ్రి దుర్మార్గుడు, అఫెన్స్‌లో ఇన్‌వాల్వ్ అయి ఉంటే లేదా, పెద్ద కుమారుడు(అన్న) ఇన్‌వాల్వ్ అయిఉంటే, ప్రాపర్టీ అంతా కూడా మొత్తం అటాచ్ చేసి, మొత్తం ప్రాపర్టీస్ ప్రభుత్వం తీసేసుకుని, మిగిలిన వారు మంచం, కంచం, వాకిలి, ఊరు విడిచిపోతే ఎలా? అక్కడ ఒక్కడు దుర్మార్గుడయితే ఫ్యామిలి అంతా దుర్మార్గులవుతారా? వారు ఎలా బ్రతకాలి? ఏమి మంచి పనులు చేయాలి? వాడు బిచ్చగాడయినా కావాలి, లేదా గుండాఅయినా కావాలి. ఈ నాడు మనమంతా సభ్యసమాజంలో ఉన్నాము. ప్రభుత్వం మీద భాద్యత ఉంది. తప్పు చేసినవాడిని శిక్షించమనండి. వాడికి ఆస్థి ఉంటే, తీసుకోమనండి. భార్యాపిల్లల రైటాఫ్ ప్రాపర్టీ తీసివేస్తే ఎలా? రైటాఫ్ లైఫ్ తీసివేస్తే ఎలా? నిజంగా తప్పు చేసి ఉంటే పనిష్మెంట్ ఇవ్వమనండి.
రా.9.20

ఈ ప్రాపర్టీని తీసుకొంటే మైనర్ పిల్లలు, భార్య ఉంటే మరి వారంతా ఏమి కావాలి. వంశపారపర్యంగా వచ్చే ఆస్థులు ఉంటాయి. మీరు స్ట్రయిట్ అవే తీసేశారు. ఈ బిల్ హార్ష్‌గా ఉన్నట్టు కనిపిస్తోంది. బిల్‌పై ఫరథర్‌గా వెళితే 21వ సెక్షన్‌లో బెయిల్ ప్రొవిజన్స్ లేవు. సెక్షన్ (4) క్రిమినల్ ప్రొసీజర్ క్రింద బెయిల్ ప్రొవిజన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని తీసివేశారు. బెయిల్ దొరక్కపోతే న్యాయమా ? An accused person is different from a culprit. Everybody is presumed to be a

gentleman unless and otherwise proved. బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ ఇప్పుడు సిటిజన్‌పై పడింది. ప్రభుత్వంపై ఏమీ లేదని తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంటిల్‌మెన్ అని ప్రూవ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అండర్ ట్రయల్స్‌తో జైళ్లు నిండిపోవాలా ? ఏ తప్పు చేయకపోయినప్పటికీ అనుమానాల వల్ల, విధిలేని పరిస్థితుల్లో కొన్ని అనుమానాలు వస్తాయని అనుకోండి, ఆ అండర్ ట్రయల్ కి సెక్షన్ 438 బెయిల్ ఇవ్వడకుండా సి.ఆర్.పి.సి అప్లయి చేయకుండా వారిని లోపల పెడతారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో 60 రోజుల్లోపు ఛార్జీ షీటు ఫైల్ చేయాలి. అడ్వకేటు ఛార్జీ షీటు ఫైల్ చేయకపోతే బెయిలు దొరకదని పోలీసు స్టేషన్స్‌లో పైరవీలు చేసి , ఇచ్చిన ఫీజులో కొంత భాగం పోలీసులకిచ్చి, ఛార్జీషీటు ఫైల్ చేయించుకొనే పరిస్థితులు ఉంటాయి. ఈ బెయిల్ ప్రొవిజన్స్‌ని మీరు తీసి వారిని ఇల్లీగల్‌గా, అన్‌లా ఫుల్‌గా డిటెన్షన్ చేసి, బెయిల్ సంక్రమించకుండా చేయడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. ఇంతకంటే ఘోరమైన,బార్బేరియన్ లా ఎక్కడా ఉండదు. సభ్య సమాజం హర్షించేదిగా ఈ బిల్ లేదు. దీన్ని కేవలం దురుద్దేశ్యముతో పెట్టారు. నాకు తెలిసినంత వరకు హోం శాఖ మంత్రి గారు చాలా మర్యాదస్థులు. అధికారులు వారికి ఇవన్నీ ఎక్స్‌ప్లేన్ చేసి ఉండవచ్చు. ఈ సెక్షన్స్ అన్ని మరోమారు ఆలోచించాలని కోరుతున్నాను. క్రిమినల్ ప్రొవిజన్స్‌లో the benefit of doubt should be given to the accused person not to prosecute him. Even one percent of an iota of doubt will be enough for it. బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ వారిపై ఉంది. బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఒక పద్ధతి ప్రకారంగా తీసుకొంటున్నారు. బెనిఫిట్ ఆఫ్ డౌట్ అక్యూజ్డ్‌కి ఇవ్వాలి ప్రాసిక్యూషన్ తీసుకొంటే ఇది అన్యాయమని చెపుతున్నాను. ఎవరికైనా పనిష్మెంట్ ఇవ్వాలంటే on the proof of evidence and trial and on the substance of the evidence, punishment can be awarded. కానీ ఇక్కడేమౌతుందంటే ప్రిజంప్షన్స్ అండ్ అజంప్షన్స్ తోటి కూడా కన్విక్షన్ ఇవ్వవచ్చు. ఇట్లా ఇచ్చినట్లయితే ఇక చట్టమెందుకు ? కోర్టు ఎందుకు ? న్యాయమెందుకు ? ఈ సెషన్స్ ఎందుకు ? ఈ లెజిస్లేషన్స్ ఎందుకు. అనుమానాలపై చట్టం చేస్తే ఎట్లా ? దయచేసి వీటిని పరిశీలించండి. ఇన్‌వెస్టిగేటింగ్ ఆఫీసర్లు ఎవరైతే ఉన్నారో వారు పొరపాటు చేస్తే the benefit of ఫెయిత్ ఇవ్వకూడదు. తప్పుచేసిన వారుంటే అతన్ని, ప్రజలను ఇన్‌వాల్వు చేస్తే removal from service పెట్టి చేయాలి. చిన్న పని చేసి రూ. 10 లు లంచం తీసుకొంటే సస్పెండ్ చేస్తున్నాము. తరువాత యింక్వయిరీ చేసి రిమూవల్ చేస్తున్నాము. ఒకవేళ If he really curtails the freedom of an innocent person, he should be sacked from the service. ఆ డిటరెంట్ పనిష్మెంట్ లేకపోతే అందరికీ డిటరెంట్ పనిష్మెంట్ ఇచ్చి ...... నేటికీ ఊళ్లలోని పరిస్థితి ఎట్లా ఉందంటే పోలీసు కానిస్టేబుల్ ఒక మర్యాదస్తుని ఇంటికి వెళితే అక్కడ అతను అవమానముతో చనిపోయే సంఘటనలను చూస్తున్నాము. ఈ విజబుల్ పోలీసు డిపార్ట్‌మెంట్ అనుకొనే కానిస్టేబుల్ వెళితే , పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న పోలీసధికారులు వారి దగ్గరకి వెళితే పర్మిషన్ తీసుకొనేది ఎప్పుడు, వారు వారి పనులు చేసుకొచ్చిన తరువాత, తలకాయలు తీసివచ్చిన తరువాత వీరు రాటిఫై చేస్తారు. ఇన్ని పవర్స్ ఒకసారి బ్లాంక్ చెక్స్‌లాగాఇవ్వడం సభ్య సమాజానికి మంచిది కాదు. లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయి. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఇప్పుడున్న యంత్రాంగం, చట్టాలు సరిపోతాయి. ఇప్పుడున్న మ్యాన్ అండ్ మెషనరీ సరిపోతాయి. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కమిట్‌మెంట్ లేదు. దయచేసి కమిట్‌మెంట్‌తో పనిచేయాలని కోరుతున్నాను. న్యాచురల్ జస్టిస్ అబ్జర్వు చేయండి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ వారు ఓవర్‌రైడ్ చేసే ప్రిన్సిపుల్స్‌లోకి వెళ్లకండి. ప్రిన్సిపుల్స్ ఆఫ్ సి.ఆర్.పి.సి. ని చూడండి. సివిల్ కోర్టు కానీ, క్రిమినల్ కోర్టు జూరిస్‌డిక్షన్ కూడా తీసుకోకుండా చూడాల్సిన అవసరం ఉంది. There is a dictum in the law 'guilty may escape, but the innocent should not be punished'. Here, innocent persons are likely to be punished. ఈ విధంగా ఆలోచించి బిల్స్‌ని విత్‌డ్రా చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :-అధ్యక్షా, ఏ బిల్ అయినా ఇంట్రొడ్యూస్ చేసేప్పుడు చాలా మంచి రీజన్స్‌తో, సదుద్దేశ్యముతో తెచ్చినట్లు కనిపిస్తాయి. వాస్తవంగా యింప్లిమెంటేషన్‌లోకి ఛ్చేప్పుడు ఎవరి చేతుల్లోకి వెళుతుందో వారి యొక్క బిహేవియర్‌ని బట్టి ఈ బిల్ యొక్క మంచి, చెడు అక్కడ కనిపిస్తుంది. మనం చేసే బిల్ చెడ్డవారి చేతుల్లోకి వెళ్లినా కానీ అవి మంచి వారికి పనిష్మెంట్ జరగకండా చూడాలి ఇప్పుడున్న బిల్స్ సరిపోవు. ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కంట్రోల్ చేయాలంటే ఉన్నటువంటి చట్టాలు

సరిపోవడం లేదన్న దృష్టితో ఈ బిల్ తీసుకువచ్చారు. మన పర్సెంటేజ్ ఆఫ్ సక్సెస్ కేసులు చూస్తే చాలా కేసులు కోర్టులో వీగిపోతున్నాయి. ఈ ఆర్గనైజ్డ్ కేసులే కాకుండా మిగతావి కూడా . దానికి కారణం మనం బేసిక్‌గా ఆలోచన చేయాలి. అమేరికా లాంటి దేశాల్లో చూస్తే సింపుల్ లాస్ ఉంటాయి. సివియర్ పనిష్మెంట్స్ ఉంటాయి. That should be our motto. ఇక్కడేమో చట్టాలు స్ట్రింజెంట్‌గా ఉంటాయి. పనిష్మెంట్‌కి వచ్చే సరికి తప్పించుకొనే వారు ఎక్కువగా ఉంటారు. ఆ రకంగా మనం చేయడం వలన కేసు కోర్టుకి వెళ్లి ఛార్జీ షీట్ ఫైయిల్ కాక ముందు ఏవైతే జైల్లో ఉంటారో అదే పెద్ద పనిష్మెంటుగా ఉంటుంది. ఆ రకమైన దానిని మొత్తం వెస్టెడ్ ఇంట్రస్ట్ కోసం ఉపయోగించుకోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.
రా. 9.30

ఈరోజు ఈ బిల్లు చూస్తే గుర్తుకొచ్చేది, కొన్ని సార్లు ఇంతకు ముందు ఎమర్జెన్సీ టైములో ఇందిరాగాంధీ అనేక చట్టాలు తీసుకువచ్చారు. అవసరమైనపుడు రాజకీయ నాయకులను ఎట్లా లోపల వేశారో మనకు తెలుసు. ఆ బాధితులలో నేను ఒకడిని. కాబట్టి అటువంటి పరిస్థితి రాకూడదు కనుక పొలిటికల్ అపోనెంట్సును లేదా ధన అపేక్షకు ఉపయోగించే చట్టాలను మనం ఎవాయిడ్ చేయాలి. అదే రకంగా దీనిలో కొన్ని విషయాలు తెచ్చారు. వాటిలో కొన్ని వినడానికి రెండు మూడు చెబుతాను. 5వ పేజీలో Punishment for possessing unaccountable wealth on behalf of member of organised crime syndicate అన్నారు. అంటే ఎవరిమీదనైతే గత 10 సంవత్సరాలలో కేసులేవైనా నమోదు చేయబడితే, ఆ కేసులో పనిష్మెంటు రాకపోవచ్చు, తర్వాత ఇది తప్పుడు కేసు అని కోర్టు చెప్పినప్పటికీ, కేవలం నమోదు అయితే చాలు, ఆ వ్యక్తి ఆర్గనైజ్డ్ గ్యాంగులో మెంబరువని చెప్పి, నీకు ఆస్తి ఎక్కడ నుంచి వచ్చిందని అడగవచ్చు. పోలీసులు అడిగితే అతడు సరైన సమాధానం చెప్పలేనపుడు అతని యొక్క ప్రాపర్టీని సీజ్ చేయవచ్చునని అర్థం వస్తోంది ఇందులో. ఒకవేళ తప్పయితే కరక్టు చేసి, ఎక్స్‌ప్లెయిన్ చేయాలని కోరుతున్నాను.

అదే రకంగా 11వ పేజీలో చూస్తే 'ఇంటర్‌సెప్షన్'. రహస్యంగా వేరే వారి మాటలు వినడం, టెలిఫోను దారా గాని, ఇతరత్రా పరికరాల ద్వారా గాని వినడం అనేది. ఈ రహస్యం అనే దాని కింద కండిషన్సు మాత్రం చెప్పారు. ఏ రకంగా పర్మిషన్సు తీసుకోవాలో అనేది. అయితే దీనిలో ఏం చెప్పారంటే, 'ఇ 'లో చూస్తే యాక్షన్ టేకెన్ రిపోర్టు బాగానే ఉన్నాయి. కాని ముందుగా పర్మిషనుకి అప్లయి చేసుకుని ఇవి చేయవచ్చు. పర్మిషను రిజెక్టు చేస్తే అప్పుడు యాక్షను తీసుకుంటామని చెప్పారు. వయెలేషన్ ఆఫ్ సెక్షన్ అని 16వ పేజీలో చెప్పారు. కాని చాలా సందర్భాలలో క్రింది వారి మీద తీసుకున్న చర్యను మంత్రి గారు ఎన్నిసార్లు పాస్ చేశారు? అనేకసార్లు కింద తీసుకున్న చర్యలు ఓకే చేయకుండా, వాళ్లను బెనెఫిట్ ఆఫ్ డౌట్ అని, వాళ్ల మీద కంట్రోల్ పోతుందని, వాళ్ల మొరేల్ పోతుందని అనేక సందర్భాలలో సరిపెట్టుకున్నవే గాని, పనిష్మెంటు తీసుకున్న సందర్భాలు లేవు. కాబట్టి మనకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరించేదిగా ఉంది ఇది. అయితే లేటెస్టు టెక్నాలజీ ఉందని, ఈ రకంగా పోతే దొరుకుతారని తప్పుడుగా ఉపయోగించుకోడానికి అనేక సందర్భాలలో మనం రాజకీయ లబ్ధి పొందడానికి ఉపయోగపడుతుంది. ఎవరు అధికారంలో ఉన్నారన్నది కాదు. ఒకసారి చట్టం చేస్తే పొలిటికల్ పీపుల్ గాని, దీనిని పాటించి ఇంప్లిమెంటు చేసే పోలీసు ఆఫీసర్సు గాని ఎవరైనా సరే తప్పుడు మార్గాలలో పోయే వారికి, మిగతా వారికి, డబ్బు గుంజడానికి, రాజకీయ లబ్ధికి, దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

అధ్యక్షా, దీనిలో 20వ పేజీలో రహస్యంగా సేకరించే దానిని డిస్ట్రాయ్ చేసే విషయంలో రెవ్యూ కమిటీకి పోవాలని ఉంది. పోయినపుడు యాక్సెప్ట్ చేయకపోతే డిస్ట్రాయ్ చేయాలని అన్నారు. డిస్ట్రాయ్ చేయకుండా ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్‌లో అవతలివాళ్లకు అప్పజెబితే ఏం చేస్తారు? డిస్ట్రాయ్ చేసినట్లుగా, ట్యాప్ చేశాము, డిస్ట్రాయ్ చేశాము అని చెప్పి సమాధానం చెబుతారా? ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్ ఒకదాని మీద ఇంకొకటి, ఒకరి మీద ఒకరు ఉపయోగించే అవకాశం ఉంది కాబట్టి దాని వల్ల వ్యక్తిగత స్వాతంత్ర్యం దెబ్బ తింటుంది. ఆ రకంగా రెవ్యూ కమిటీ గాని పర్మిషను ఇచ్చినపుడు దీనిని ఇంటర్‌సెప్ట్ చేసేప్పుడు పర్టిక్యులర్ టైములో ఎలవ్

చేయడం, ఎన్నికలప్పుడు అవతలి వాళ్ల ప్లాను ఏమిటో, వాళ్ల మూవ్‌మెంట్సు ఏమిటో తెలుసుకుని, ఏదో ఒక ఇల్లీగల్ కేసు సృష్టించవచ్చు కనుక ఆ ప్రమాదం లేకపోలేదు. కనుక దీని విషయంలో రూల్సు ఫ్రేం చేసేటప్పుడు అటువంటి ఆలోచన చేస్తారా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, పోలీసుల మీద చర్య తీసుకుంటామంటున్నారు. పోలీసుల మీద చర్య తీసుకోవాలంటే గవర్నమెంటు యూనిలేట్రల్‌గా వారే చర్య తీసుకుంటారా? ఇంటర్‌సెప్ట్ చేసి, సరైన ఆధారాలు లేకుండా చేసినట్లయితే వారి మీద చర్య తీసుకుంటామని దీనిలో ఉంది. వాలంటరీగా వారే చర్య తీసుకుంటారా లేక ఇవతలి వారు కంప్లయింటు చేయాలా? ఇంటర్‌సెప్ట్ చేసినట్లు వారికి తర్వాతనైనా చెబుతారా అనేది మంత్రి గారు చెప్పాలి.

అధ్యక్షా, దీనిలో ఎవరు ఎవరికి సహకరించారో ప్రభుత్వానికి డిపార్టుమెంటు చెప్పాలి. వాళ్లు కూడా పనిషబుల్ అని ఉంది. 20 వ పేజీలో ఉంది. ఒకవేళ వాళ్లు ఎవరిమీదనైతే వారంట్సు ఇష్యూ చేశారో, ఎవరి కోసం వెదుకుతున్నారో వాళ్లు లీగల్ ప్రొటెక్షను కోసం అడ్వకేట్సును కలవడానికి లేదా వాళ్లకు సంబంధించిన వాళ్లను కాంటాక్టు చేసి తనకు లీగల్ హెల్ప్ కావాలని అడిగినపుడు వాళ్లు కూడా ఈ కోవ కిందకు వస్తారా?

ఈ యొక్క విచక్షణాధికారాలు కన్‌వర్టు చేసే విధంగా ఫ్లూయిడ్ స్టేజిలో ఉన్నాయి. దీనికి ఒక చిన్న ఉదాహరణ. ఒక ఆఫీసరుకు ఇష్టం ఉంటే ఎలా బిహేవ్ చేస్తారో లేకపోతే ఎట్లా బిహేవ్ చేసి, కేసు పెడతారో అన్నది. ఒకరి ఇంటి మీద ఎటాక్ అయితే కేసు పెడితే దీని మీద అవతలి వాళ్ల తప్పు లేదని, కాబట్టి 307 అక్కర లేదని, సింపుల్ కేసు పోలీసు స్టేషనులో వదిలిపెట్టి వెళ్లవచ్చుననీ అన్నారు.

రా.9-40

ఒకసారి హెచ్.సి.ఎల్.ఎంప్లాయిస్ స్ట్రైక్ చేస్తున్నారు. అక్కడ ఉన్నటువంటి మేనేజర్‌ను ఒకసారి తోసివేస్తే క్రిందపడ్డారు. 18 మంది మీద ఐ.పి.సి.307 క్రింద కేస్ బుక్ చేశారు. దెబ్బలు లేవు ,థ్రెటనింగ్ లేదు. చంపేటటువంటి ఉద్దేశ్యం లేదు. అక్కడ ఉండేటటువంటి పోలీస్ వాళ్లకి , మేనేజ్‌మెంటు వాళ్లకి రాజకీయంగా పలుకుబడి ఉంది కాబట్టి కేసు బుక్ చేశారు. బెయిల్ కొరకుపోతే బెయిల్ రిజక్టు అయినది. హైకోర్టుకు పోతే హైకోర్టులో చార్జిషీట్ వేసే దాకా వీళ్లను వదిలిపెట్టేది లేదు అన్నారు. 18 మంది జైలులో ఉన్నారు. కాబట్టి విచక్షణ ఎక్కడ ఉన్నది. వారి మీద ఐపిసి 307 కేసు బుక్ చేయాలంటే ఇంటర్‌సెప్షన్ ఉండాలి. లేకపోతే సివియర్ ఇంజూరిస్ ఉండాలని అంటారు. మేము కన్‌విన్సు అయినాము అతడ్ని చంపుతాడని అంటే నిజంగా చంపడానికి వచ్చాడని చెప్పి వీళ్లు నమ్మితే కేసు పెట్టవచ్చు . ఈ చట్టం ప్రయోగించే వారి చేతులకు ఆయుధం ఇవ్వడం తప్ప ఈ బిల్లు పాస్ చేయించుకోనే దేవేందర్‌గౌడ్‌గారికి ఏమి లేదని చెప్పి నేను మనవిచేస్తు న్నాను. మీరు ఇవ్వాళ ఉండవచ్చు, కాని ఇంప్లిమెంటు చేసేది మాత్రం వీరు కాదు. దీని గురించి ఆలోచన చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను. ఈ రోజు ఫోర్సుబుల్‌గా ల్యాండ్ కబ్జా చేస్తున్నారు అంటున్నారు. ఈ రోజు 1/70 చట్టం ప్రకారం వాళ్లు ల్యాండ్ దున్నుకోవాల్సిన అవసరం ఉన్నది. వాళ్లు ఈ చట్టం క్రిందకు వస్తారా? ఇటువంటి వాటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఇంటర్‌సెప్షన్ గురించి ప్రతి సంవత్సరం రిపోర్టు ఇవ్వాలని అన్నారు. ఎక్కడెక్కడ కేసులు ఫైనలైజ్ చేశారో దాని విషయంలో ప్రతి సంవత్సరం రిపోర్టు ఇవ్వాలని అన్నారు. దానిలో ఇంకోక క్లాజ్ పెట్టుకున్నారు. పేజి 32 మీరు చూసినట్లయితే దానికి ఎగ్జంప్షన్ తీసుకొని వచ్చారు. ఎగ్జంప్షన్ ఎందుకు అండీ. పేజి 32, 27(2) క్రింద చూసినట్లయితే if the State Government is of the opinion that the inclusion of any matter in the annual report would be prejudicial to the security of the State...అదే కారణం పెట్టి వాళ్లు మనకు చెప్పకుండ చేసెటటువంటి అవకాశం కల్పిస్తుంది. ఈ క్లాజ్ లేకుండా మనయొక్క అసెంబ్లీకి చెప్పవలసిన అవసరం వున్నది. ఇవన్నీ చూసినట్లయితే, అన్‌లిమిటెడ్ పవర్సు పోలీస్ వాళ్లకి ఇచ్చినట్లు

అవుతుంది. మిగతా కేసులన్నిటికి కూడా చెకింగ్ లేకుండా పోతుంది. బయట క్లెయిమ్ చేసెటటువంటి వాళ్లకి సుపీరియర్సుకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లాంటి కొత్త, కొత్త పరికరాలు ఉన్నాయని చెప్పారు. మనయొక్క వ్యవస్థను పటిష్టం చేసి పద్ధతి ప్రకారం వాళ్లను ఆర్గనైజ్ చేసి కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ఒట్టిగా చట్టం పాస్ చేసినంత మాత్రాన సరిపోదని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈ యొక్క కేసు విషయంలో ఇంటర్‌సెప్షన్ చేసినప్పుడు వాంటెడ్లీ చేసినట్టు ప్రూవ్ అయినట్లయితే వాళ్ల మీద పనిష్మెంటు తీసుకొంటామని అన్నారు. ఈ కేసెస్ బుక్ చేసిన తరువాత పనిష్మెంట్ లేకుండా వాళ్లు బయటకు వెళ్లిపోయినట్లయితే వీళ్ల మీద కేసులు పెట్టడానికి దీంట్లోప్రభుత్వం వారు మీరు ప్రవిజన్ కల్పిస్తారా? ఆటోమ్యాటిక్‌గా వాళ్ల మీద రివర్సు లో కేసు పెట్టే పద్ధతిలో ప్రభుత్వం వారు ఆలోచన చేస్తారా? ఈ రకమైన చట్టం ఇతర దేశాలలో ఉన్నాయి కాబట్టిప్రభుత్వం వారు ఆలోచన చేస్తారా అని మనవిచేస్తున్నాను. ఈ రకమైన పవర్సు పోలీసు వాళ్లకి ఇవ్వడంవలన రేపు సామాన్య మానవుల మీద వీళ్ల ఒత్తిడి పెరిగి దనార్జనపేక్షతోటి రాజకీయమైన ఒత్తిడితో కేసులు పెట్టేటటువంటి ప్రమాదం వున్నది. కాబట్టి ఈ చట్టం మిగతా రాష్ట్రాలలో ఉన్నదని మంత్రిగారు చెప్పారు. మిగతా రాష్ట్రాలలో ఉన్నటువంటి చట్టాన్ని మనం స్టడీ చేసిన తరువాతనే మనం ముందుకు పోయినట్లయితే బాగుంటుందని చెప్పి అందుకొరకు ఈ బిల్లును సెలక్టు కమిటికి పంపాలని చెప్పి మా పార్టీ తరుపున రిక్వెస్టు చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

రా. 9.50

SRI ASADUDDIN OWAISI: Mr.Deputy Speaker Sir, I would like to congratulate the Hon'ble Home Minister, the Hon'ble Chief Minister and the Council of Ministers for following the footsteps of Sri Bal Thakaray. In the year 1993 similar Bill was passed in Maharastra. At that time the Chief Minister there was Mr.Joshi of Shiva Sena. We can very well understand the motive behind passing of that Bill in Maharastra. The intention of the party in power at that time and their love for minorities, their love for upholding law and order in the State is very well known not only in our country but also throughout the world. But unfortunately this Government wants to become like Siva Sena. The Chief Minister wants to become like Bal Thackery. If he wants to become like him we cannot stop him.

Mr.Deputy Speaker Sir, one year ago in B.J.P. led Government at the Centre, the Union Home Minister said in the Lok Sabha that the Central Government was proposing to bring in Prevention of Terrorism Act, i.e., PoTA. The Bill was also drafted. It was circulated also in the Parliamentary Committee on Home Ministry. But the B.J.P. led Government at the Centre does not have the requisite strength in the Rajya Sabha for the passing of the Bill. Even if it was passed in the Lok Sabha, it would have failed in the Rajya Sabha. Now the Union Home Ministry led by Sri L.K.Advani had devised this plan. Since they cannot get this Bill passed in both the Houses of Parliament, they are using Sri N.Chandrababu Naidu and the Hon'ble Home Minister to bring in such sort of legislation here.

Sir, on the first page of the Bill under title, extent and commencent, it is said that this Bill may be called the Andhra Pradesh Control of Organised Crime Act, 2001. Sir, the real intention is something else. This Act needs to be called and it should be read as the Andhra Pradesh Control of Political Opponents and Minorities Act, 2001. That is a right definition and right title for it. This is the real intention of the Government to finish all its political opponents and to continue subjugation of the minorities.

Sir, I would like to draw the attention of the Hon'ble Home Minister to the performance Budget of Home Department. I would like to read out some lines from it with your kind permission. Page 3 of it says under Law and Order: "The law and order situation in the State has been well maintained. Extremist violence was contained. Extremists violence particularly of outlawed P.W.G. continues to be a problem. Political agitations were handled well. The situation on the communal front has been more than satisfactory. Though industrial workers, agricultural labour, students and employees launched agitations they passed off peacefully with the effective intervention of the police."

Sir, it says under Political/Factional violence at page 4: "The police are responding promptly bringing the accused to book in all cases of violence and initiating steps to contain such crime not bearing in mind the political affiliations of the accused."

Sir, it also says under para "26.Crime" on page 5: "The total volume of cognizable crime reported in the year 2000 was about 1.10 lakhs which was on par with the total volume of 1.09 lakhs on 1999. Police have taken effective preventive action as a result of which violent property crime such as dacoities and robberies were kept under control."

Sir, it also says under para 27 on the same page: "Due to effective policing and continued preventive action, bodily crime such as murders, riotings, kidnapping and hurt cases registered a decrease as compared to the previous year 1999. The factious crime in Rayalaseema districts has shown a decreasing trend. An overall of bodily crime has registgered decrease of 4.24% as compared to that of 1999."

Sir, I would like to point out that in the statement of objects and reasons of the present Bill it is said, "By virtue of its vast resources and exploitation of certain legal lacunae, organised crime is posing an alarming and serious threat to the society." Then it also says, "It is fuelled by illegal wealth and black money generated by contract killings, extortion, smuggling in contraband, illegal trade in narcotics, kidnappings for ransom, money laundering etc., " Please give figures of contract killings, extortion, smuggling in contraband, illegal trade in narcotics etc., Let the Hon'ble Minister give the figures because I have tried to spend some time on performance Budget. No such figures are given. In fact Hon'ble Home Minister is claiming that there has been decrease in all such crimes. For things like narcotics there is a sufficient Central enactment. For money laundering FERA is there. Now we have FEMA. I would like to know when all these Acts are there what is the need for you go to for a new Act. For black money income tax laws are there. Money gathered in gambling is also taxable. Income tax has to be paid. You talk about organised crime and conspiracy. Organised crime and conspirary is covered by existing Sections 34, 120B, 147 and 148 of IPC. Why do you have to go for a different definition of organised crime and conspiacy? What has been stated in the statement of objects and reasons is nothing but an eye wash. You take any crime for example pick pocketing. If a pick-pocketer goes out from the house and commits a pick-pocketing he has a design and he is organised. Any crime is organised crime. If a crime is committed you cannot say that it is not organised. It is a known fact.

Sir, another point I would like to bring to the notice of the House is that in the commission of offence there are four stages i.e., Mens rea, preparation, attempt and success of attempt. There are various Sections under I.P.C. to punish. Sections 307 and 511 are there. Mere preparation is also punishable for certain offences under Section 199 of IPC. Possession of arms under Section of 25 of Arms Act is punishable. Likewise, there are many enactments existing in our country where preparation and possession etc., are made punishable. For example there is Drugs Act and there is Copyright Act.

Sir, if one looks into the theory of crime, almost all the offences under the four stages as stated earlier are organised crimes except few such as rash and negligent driving, causing hurt or death under Sections 337, 338 and 304 of I.P.C., Under Sections 120B and 107 to 114 of I.P.C. conspiracy is very well defined and abetment is made punisnment. We have treasure of laws which are in existence and contain all organised and unorganised crimes. In fact subject to certain exceptional circumstances all

the crimes are mostly organised and there is no need to have a further enactment under the lable of so-called Prevention of Organised Crime Act.

ర. 10.00

Sir, my contention is that if this Bill is passed today in this august House, the highest sufferers will be muslim minority and political opponents of this Government. We knew very well what happened when in a very crude way a conspiracy was hatched to defame the son of the C.L.P.Leader recently. It came out in open. You know what response you got from the people. It exposed you toally. Mr.Deputy Speaker Sir, as far as Muslim minorities are concerned, this particular Bill is virtually like black TADA. I want to remind the Hon'ble Home Minister through you that in 1996, when Rajya Sabha elections were about to be conducted and when Syfulla was contesting on your party ticket along with other two candidates before Rajya Sabha elections, the Hon'ble Chief Minister had a meeting with me. He told me that they were going to take out 69 TADA cases and they were going to withdraw those cases. It has come in the newspapers. The words of the Hon'ble Chief Minister are that TADA is a black law and it has been brutally used by the Congress Party to destroy minorities. Why in 1996 did you withdraw those 69 cases? Is this Act not same with TADA? In fact it is worse than TADA. That Act was everywhere. I came to know that even Amnesty International is against this proposed Act and they are very soon coming against it. I want to tell the Hon'ble Home Minister that Asad will not be touched by the police Department. Why because I am an MLA. But what about a common Asad on the streets? A muslim having a beard and weaing Kurtha and Pyjama is immediately branded as an ISI agent and fortunately or unforltunately if that fellow happens to be very fair, he is immediately branded as Kashmiri. There are so many instances of this type, I can tell you. So many cases are pointed out to the Police Department. In old City during night, frisking operation is held and people are stopped because they are wearing shalvar and having long beard. They ask, "Where do you live? What is the proof of your identity? What is your house number? Have you come from Pakistan? Have you come from Kashmir? This and that." There are certain officers in the Police Department who work on a fixed idiology and who have a fixed mind-set. That is somehow to ensure that muslims' rights are curbed and suppressed if this Bill is passed. I can say this with full responsibility. Tomorrow you are going to ask for this Act to be there for ever. We do not know what political fluctuations will take place. Who will guarantee for people's rights? Don't you see what is happening around our country? We are being murdered. We are being brutally assassinated. We are being mistreated even worse than dogs on the street. This is the state of minorities in India. By bringing this Bill you are giving excessive powers to the Police Department. You are making them more powerful. You are going to bring Polife raj. This is the real intention behind this Bill.

Sir, there are reasons for passing of this Bill in Maharastra. Mafia is there. ISI is there. Smuggling is there. Drugs are there. Gangs are there. Gang wars are there. Arms are there. There could be a debate on this. It is a debatable point. But what about Andhra Pradesh? In our State what is the performance Budget for? Is the Home Minister misleading the House or what it contains is correct? Let him answer this. In the Bill you say that this is brought because all these crimes are on rise and because of mass urbanisation. What sort of excuse is this? Do you mean to say that because of mass urbanisation you need to bring this Bill and you will have to curb the fundamental rights of the citizens?

Mr.Deputy Speaker Sir, this Bill says "organised crime" means any continuing unlawful activity by an individual, singly or jointly either as a member of an organised crime syndicate or on behalf of such syndicate, by use of violence or threat of violence or intimidation or coercion, or other unlawful means, with the objective of gaining pecuniary benefits, or gaining undue economic or other advantage. What sort of definition is this? All these definitions are already there. I.P.C. is there. All these things are very well clearly defined in our Indian Penal Code. Insurgency section, criminal intimidation, assault, battery etc., are all taken care of in the I.P.C. But still you want to come up with another Act.

Sir, clause 4 deals with punishment for possessing unaccountable wealth on behalf of member of organised crime syndicate. What are income tax laws for? There are penal provisions and they sufficiently take care of them. What are the Special Courts for economic offences doing? These are already there. But you want to have punishment for possessing unaccountable wealth on behalf of organised crime.

Sir, there is a very big electronic display board, "Mee Kosam" on Necklace Road. Let us go there now and see it. Yesterday only I had gone there. I have seen it with my own eyes. According to that crime is coming down. Speaker Sir, everywhere the basic concept is to remedy the sitaution. Environment must be created where people do not fall a prey to deceitful and falsle means.

Sir, the biggest threat to law and order is some of the officials in Police Department itself. You want to bring in the present Act. It is very unfortunate. I would like to point out that seven days have passed since a police officer had walked inside the task force office and taken away a seized car. An additional D.I.G. rank officer has telephoned Commissioner of Police Sri Ramulu to release the pseudo naxalite who was extracting money. Even after eight days you cannot take action against that I.P.S. officer. You want to bring in this law. What machanism is there to control your own blacksheep in the Police Department? They can go scotfree? If an MLA goes and makes a Dharna in the Police Station, he is booked under Section 307. He is booked under the charge of assaulting the public servant. What about a Police Officer who walks into a police station and takes away a seized car? It is shame on the part of this Government that even after eight days the Government did not bother even to register a case against the concerned or to arrest the IPS officer. Now you want to teach morals to the people. You want to instill fear of law in the minds of factionists and violent people. You want to instill fear in the murderers. You want to instill fear in the minds of people who are committing robbery. Who is committing robbery, Sir? Who is helping the robberers? It is the Police Department and the Government only.

Mr.Deputy Speaker Sir, Clause 9(2) deals with procedure and powers of Special Courts. where an offence triable by a Special Court is punishable with imprisonment for a term not exceeding three years or with fine or with both, the Special Court may, notwithstanding anything contained in sub-section(1) of Sections 260 or 262 of the Code, try the offence in a summary way. Sir, this is not a person who is going to be booked under this Act. He is not going to commit an offence of road traffic. Summary trial is going to take place in a summary manner without full trial. The prosecution will not even examine the witnesses. They will only file an affidavit. Moreover, if anybody is arrested and put behind bars, in my opinion that is an interference in his right to freedom. This is worse than that. I am in jail and you are going for summary trial. You don't want to conduct fair trial. You want to conduct a trial in a summary way. I want to bring to the notice of the Hon'ble Home Minister what is the axiom of criminal law ? The axiom of criminal law is that hundred criminals may go scotfree, but one innocent must not be punished. That is the axiom of criminal law which every student of law is taught and remembers it. Can this happen in a summary trial? I want to know from the Hon'ble Home Minister.

Sir, clause 14 deals with authorisation of interception of wire, electronic or oral communication. This is against the fundamental rights or privacy of the citizens and it is a violation of right of freedom which is guaranteed under the Constitution of India.

**(Interruptions)**

جناب اسدالدین اویسی- بارہ بجے پاس کریں گے صاحب- ہم بولے آپ کو کل لے لو، انہوں ضد کر رہے ہیں خواہ مخواہ -
تھوڑا بولنے دیجئے - آج بولیں گے صاحب- آج ذرا دل کھول کر بولنے دو صاحب دل جلے ہیں ہم لوگ دودھ کے جلے ہیں
چھانچ کو پھوک پھوک کے پیتے ہم - ذرا بولنے دو آپ-

اسپیکر صاحب- بولیے بولیے-

اسدالدین اویسی- ؎ جو چپ رہے گی زبان خنجر لہو پکارے گا آستیں کا
ذرا بولنے دیجئے آپ- آپ سے ادبا گذارش ہے -

Sir, the proposed power given to the Police to tap phone, intercept and obstruct communication is highly violative of basic human dignity besides violating the fundamental rights. Mr.Deputy Speaker Sir, if such powers are given to the executive through a legislation, the very democratic system will be spoiled. Such powers were exercised only by Nazis in Germany in the past and other dictatorial regimes. Do you want to become like Hitler? Do you want to have concentration camps? Do you want to have gas chambers? This sort of legislation was enacted by Hitler during Nazi regime. You can very well form your own opinion. There are legal luminaries here like my good friend Sri Ashok Gajapathi Raju, who is an expert on Kaul and Shakdher Parliamentary Practices, prevalent in the whole world. This is going on. If such laws are enacted the democratic system in which freedom is one of the pillars will be spoiled. Even though a political party enjoys majority in the legislature, it cannot abridge my fundamental rights.

Mr.Deputy Speaker Sir, in a famous American case, West Vergenia Vs.State Board of Education, Justice Jackson said that a fundamental right cannot be submitted to the votes. They depend not on the outcome of election. Fundamental rights protect the interests of the individuals from whims sand vagaries of brute majority. Just because you have majority you cannot pass such laws which will curb my freedom and which will be an interference in my fundamental rights. This is happening here by having Clause 14.

Sir, this Bill prescribes that for the first time permission for sixty days has to be taken for interception. Then it is a never ending process. It continues to get extended.

ా. 10.10

There is no finality and it is like a bottomless pit. For the first sixty days the police require permission and after that it goes on, goes on. There is no end to it. This is the law, which the Government is going to create.

In regard to the Clause 13 all the sub sections are against the Indian Evidence Act. Our Evidence Act, 1872 had withstood the vicissitude of time and the present piece of legislation is completely against it. This is a flimsy piece of legislation.

Clause 15 talks about the Review Committee which consists of following ex-officio members viz., Chief Secretary to Government, Secretary to Government, Home Department, Secretary to Government, Law (Legal Affairs) Department. These people are henchmen of the Government. What sort of review will take place if these sorts of henchmen are there? How independent are they from the Government? How do we expect that they will exercise their reviewing powers in a very independent way without the interference or without the pressure from this Government? The Chairman and the Members are henchmen of the Government.

Clause 17 (3) says that when it is proved that the accused has kidnapped or abducted any person, the special court shall presume that it was for ransom. This is very presumptuous and will have far reaching effect. If any person is missing then the police will come to an opinion that it was for ransom. Immediately, the provisions of this Act will be invoked.

In page 15, Clause 18 says that certain confessions made to police officer to be taken into consideration. It is a known fact that when it comes to obtaining of confessions by police officers, they have no validity. Kindly show me one instance where confession was not taken by using third degree treatment.

I want to go on record that in the year 1998 when the pamphlet case came up, one of my party colleagues Mr.Alampally Pochaiah was charged in this case. He was made A2 (Accused-2). Do you know as to how his confession was obtained. The police constable urinated on his face and wanted him to accept this crime. I am saying this with full responsibility. No doubt, it is a shame on the part of this Government. This is what is happening. We will file a case against those police officers but we are waiting for the right opportune time. This is how the police people take confessions. They use the rubber, blades and rubber chappals. Water will be applied with full pressure on the skin of the person. In the police language it is known as ' mussal '. Continuously for 4-5 hours the people are beaten. It is a known fact, all the political parties including the T.D.P., functionaries have also seen the backside of the third degree treatment. More over, the confessions given to police officers are being made admissible as evidence of guilt. I would request the Home Minister that now it is not the time. If he has any spare and free time, please let him read the first report of the Indian Law Commission. What did it say? If he reads it, he can form his own opinion on it.

If the police want to record a confession of an accused there is Section 164 of Cr.P.C., which can be recorded by a Magistrate. There is atleast one judicial magistrate at taluq level and number of magistrates at district headquarters and metropolitan areas who are easily accessible to the investigating agencies. In the presence of such judicial magistrate the police can record the confession. It will be more reliable when it is produced as evidence of guilt in the court. It will have more weight, more emphasis will be given by the concerned magistrate or judge in forming his opinion about the guilt of an accused. The Clause 18 is completely like the Section 15 of TADA Act.

Sir, I would like to remind to this august House that in the year 1993 after the Babri Masjid was demolished, some of Muslim youth in a fit of raze and anger they prayed outside the Abids Police Station. They were booked under the provisions of TADA Act. What was their crime? They prayed outside the police station. Even today, more than three thousand minority youths that were booked under the provisions of TADA were in jails of our country. Their lives have been completely destroyed, their family lives have been destroyed, their children have become orphans and their wives are living like widows. In spite of all this, this Government wants to insist for bringing this type of legislation, which is more or less like TADA Act. I am sure, if any person is booked under this Act, the confessions will be taken by using third degree treatment.

Clause 19 deals with the production of witnesses. The accused will not know who the witnesses are. I want to remind the Home Minister that if tomorrow he is not in power and if one of T.D.P.,

functionaries booked under this Act, he will not know who are the witnesses against him. It is a fundamental right of the accused to know the names of the witnesses. This is provided under Section 204 of Cr.P.C. The accused should know the witnesses as to whether he is a stock witness of police officers or an informer or is a person easily available in the hands of police so that he can defend his case more effectively. How can the accused defend his case when his fundamental right is curbed? The accused is innocent until he is proved guilty beyond reasonable doubt. If this Act is passed in this august House, no doubt the police officials will misuse it. Can the Home Minister give an assurance to this august House that if this Bill is passed there will be no abuse of the Act by police officials? Once the police invoke the provisions of this Act, the life of innocent people will be destroyed. They can keep any innocent person in jail for more than ninety days. He may not know who will be the witnesses and this Act also talks about incamera proceedings. Why do you need it? According to the provisions of Cr.P.C., the incamera proceedings will take places only in family matters and sexual offences. Even when Nazis were prosecuted in Nuremberg for their crimes, there was an open trial. The Nuremberg trial was an open trial. But now this Government wants to go for incamera proceedings

Clause 20 talks about the forfeiture, attachment of properties etc. Basically, the Government wants to mortgage the life, liberty and properties of its political opponents and the minorities. This is the real intention behind the clause 20.

The Bill also talks about the constitution of special courts. We have separation of powers. The Legislature should not encroach upon the powers of Judiciary. By constituting special courts, we are sending out a message from this august House that we do not have confidence. No doubt that the Home Minister will stand up and disagree with me. Who will sit down in this special court? The same metropolitan judge will preside over it, the same judicial magistrate will be there and the same sessions judge will be there. Why does this Government require special court? In my opinion, it is unnecessary. It is interference in the discretion of the courts. Under the norms of separation of powers, the legislature should not encroach upon the powers of courts by using excessive delegation of powers.

This Bill also talks that there will be restrictions on the grant of bails. The first schedule and Section 74 of Cr.P.C., states that bail to a person accused of an offence in which police officer has no power to release on bail as per the specified sections and other special local laws. But the jurisdiction to grant bail by court under Section 439 Cr.P.C., by Sessions Court and High Court is not taken away. Under Section 437 Cr.P.C., there is an embargo on the power of magistrate not to grant bail to a person who is accused of an offence punishable with life or death penalty, against which proviso is added to consider bail for women, sick, infirm person and such other cases etc. I can agree that in cases of Late Madam Indira Gandhi and Rajiv Gandhi the assailants who were involved in that crime were not granted bail. I totally agree with it. What is the judgement given by the High Court in Jubilee Hills bomb blast case? The bail was not given to the accused. In this sort of instances the Government is throwing the Cr.P.C., sections to wind. The Government is not respecting Cr.P.C., sections, which is a Central enactment. In our country, the Judiciary is one of the wings of State besides Legislature and executive. The Exercise of excessive delegation of power to dominate the fundamental section of Judiciary is highly undesirable, if not unconstitutional. We have derived the theory of Separation of Powers from the Philosophy of Montesque, which is strictly followed in America also. The restriction of bail by the courts through legislation is nothing but encroachment in the functioning of Judiciary. This is what the " Sirkar " has said, who has written all the books on evidence. These are his words.

This Act talks about death penalty. All the civilized countries have abolished the death penalty. The human rights organizations like Amnesty International etc., are after those countries which still have not abolished death penalty. In view of such universal change, the death penalty is highly deplorable. Even the Hon'ble Supreme Court in a number of decisions held that is death penalty has to be imposed, it should be imposed in rarest of the rare cases.

Mr.George Bernard Shah once remarked that if you are to punish a man retributively, you must injure him, if you have to reform him then you must improve him. A man cannot improve by injuries.

That is what George Bernard Shah has said. Every man is born good. The criminality is simply an evil, which is curable. As far as the international countries are concerned, what is the prevalent theory now? Earlier, the people believed in death penalties, the people followed the deterrent theory as said by Mr.Patent. But right now the reformation theory of punishment has assumed prominence. It has genesis in Italian School headed by Long Braso and the French writer Lakasansa.

The main object of punishment should be to reform the criminal. The model used with reformatory change can be brought about in the character of man by giving him love, sympathy ...

(Interruptions)

This Bill, may God forbid, if it is passed in this august House will curb the fundamental right of privacy, liberty, right to have a fair trial, right to know the names of witnesses of the accused. If this Bill is passed, I am sure, the political opponents of this Government and the minorities will be mainly targeted. I once again request the Home Minister and this Government to please withdraw this Bill. There is no need for such Legislature. The State of Andhra Pradesh is different from Maharashtra. The other day Home Minister said that in Karnataka they have passed this Act in half-an-hour. I do not want to question their intelligence or their intellectual capacity. I do not want to question it. If this Act is passed the consequences will be draconian. The innocent people will be vulnerable, the political activists will be targeted, and civil rights activists will be targeted. Even if the political parties organize a small dharna, the police will invoke this Act. Had this Act been passed during September, 2000, I am sure the agitators who participated in power hike scenario would have definitely been booked under the provisions of this Act. I am telling this because this Act presumes any thing as a criminal activity, any thing can be construed as organized crime, and any thing can be construed as conspiracy to commit an offence.

I request the Home Minister and also the ruling party Members, please think once again about the consequences of this Act. You are destroying the future of our State, you are destroying your own future. You and me will be not be touched because we are powerful and influential people but we have to remember that laws are passed only for the welfare of the people. We have to see the good side and bad side of the Bill. What will be the fate of the common people? If this Act is passed the welfare of the people will not be served. And if the Government sincerely believes that they want to control all these organized crime then the ruling party should not issue any whip. I am asking for a division for passing this Bill. Let the Members vote according to their conscience, let there be a conscious vote in this august House. Let the ruling party and opposition Members think as to what is good and what is bad for the people of Andhra Pradesh. I challenge that if there is a conscious vote then the Government will know what the results would be. We have to make laws for the welfare of the people. We have to make laws to ensure that the properties, lives and limbs of the citizens are guaranteed. I thank you for giving me this opportunity.
రా. 10 . 20

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) ః అధ్యక్షా, ఈ బిల్లును ఏ ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టారని చూస్తే, తెలుగుదేశం గవర్నమెంటు ఇప్పటికే 7 సంవత్సరా లు ప్రయాణం చేస్తున్నది ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం వుంది . ఈకాలం అంతా కూడా ఎదురులేకుండా వుండాలి అంటె ఈ చట్టం అవసరం అయింది అనేటటువంటి దృక్పథం కనిపిస్తున్నది . అధ్యక్షా, మినిష్టరుగారు ఇంత సాహసానికి పాలు పడ్డాడు అంటె, మినిష్టరుగారి ఉద్దేశ్యం కాదు అనుకుంటాను . ఇంత ఖచ్చితంగా ప్రజలకు వ్యతిరేకంగా ప్రజల మీద ఉక్కు పాదం మోపుతున్నటువంటి పోలీసు బిల్లు తయారు చేసింది అని నేను అనుకుంటున్నాను . మినిష్టరుగారు దీనిని సరిగా పరిశీలన చేస్తే దీనిని ఒప్పుకోడని – ప్రవేశపెట్టడని నాకు అనిపిస్తున్నది . ఈరోజు చాలా చట్టాలు ఇప్పటికే వున్నాయి . ఉన్న చట్టాలే ప్రజలకు భారంగా తయారు అయి ప్రజల హక్కులను కాలరాస్తున్నాయి . ప్రజల ప్రాణాలకు హానికరంగా తయారు అయి వున్నాయి .

రా. 10.30

ఇప్పటికే నోరు మెదలకుండా చేస్తున్నాయి. పౌరహక్కులు శూన్యం అయ్యాయి. ఇటువంటి పరిణామాలు ఇప్పుడున్న చట్టాలుఅవసరం అవుతుంటె, ఈ చట్టం ఎందుకు అవసరం అయిందో అర్థం కావడం లేదు. రహస్యం ఏమిటంటె, గుండాలను, మాఫియాలను వీరిని నివారించడానికి నేరప్రవృత్తిని నివారించడానికి అని వ్రాయబడింది. గూండాల కోసం, దొంగతనాలు చేసినవారికోసం ఈ చట్టం అవసరమా అధ్యక్షా. ఇప్పటికే వున్న చట్టాలు వీటిని అరికట్టలేకపోతున్నాయా? ఆ వున్న చట్టాలను అమలు చేసే తీరులోనే కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి. వాటిని సక్రమంగా ప్రజలకు అనుకూలంగా ప్రజల రక్షణకు ఉపయోగించడమే కాకుండా వారికి వ్యతిరేకమైన పద్ధతిలో అమలు చేస్తుంటె – మనం ఇప్పటిదాకా అనుకున్నాము. ఏమిటి ఇంత అన్యాయం? ఇం త ఘోరంఅని. దీంట్లో కనిపించేది ఒక్కటే. భూమి కబ్జాలకు సంబంధించి కూడా వుంది. మేము ఫారెస్టు కాంట్రాక్టర్సు, అధికారులు అడవిని పౌరులకు కల్పిస్తే, భూమి లేని పేద ప్రజలకు ఇప్పించాలని, పేద ప్రజలు ఆ భూమిని దున్నుకుంటగున్నారు. వారందరికి బట్ట కల్పించాలని, ఆ నీటి వనరులను పంటలకు , వ్యవసాయానికి, బావులకు వాడుకుని, వారి బ్రతుకులు మెరుగు పర్చడానికి ఉపయోగించాలని, హక్కులు కల్పించాలని అడుగుతుంటె, ఈ భూమికి సంబంధించి నేరం కిందకు వస్తుంది కదా అధ్యక్షా. ఇట్లా చేసినందువల్ల ఆ ప్రజలందరు నేరస్థులుగా అవుతున్నారు. ఈ చట్ట ప్రకారంగా వారందరిని శిక్షించాల్సి వుంటుంది. వివిధ సమస్యలమీద ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు. వారి కోరికలను తీర్చలేని పరిస్థితుల్లో ప్రభుత్వం వుంటె, కోరికలను తీర్చడానికి డిమాండు చేస్తూ రోడ్లు ఎక్కుతున్నారు. అటువంటివారు నేరస్థులు అవుతారు. నాయకత్వం నడిపిన వారు నేరస్థులు అవుతారు. ఇది గుండాలను, మాఫియాలను, దొంగతనాలను చేసేవారిని నిరోధించడానికి – నేర ప్రవృత్తిని నివారించడానికి చేసింది కాదు. ఖచ్చితంగా నక్సలైట్ పార్టీని సిపిఐ (ఎంఎల్ ) పార్టీలను అణచివేయడానికి చేసినటువంటి కుట్రయని నేను మీద్వారా ప్రభుత్వానికి చెప్పుతున్నాను. ఈరోజు రాజకీయమైన ఉద్యమాలు ఉన్నాయి. మొన్న ఇప్పుడున్న చట్టాలను ఆసరా చేసుకుని 28 ఆగస్టులో జరిగిన ఘటన ఒకటి వుంది. ప్రజలందరు వారిపై మోపిని భారాన్ని తగ్గించాలని 90 రోజులు ఆందోళన చేసినప్పుడు చెవిటి వాని ముందు శంఖం వూదినట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తే గట్టిగా అరచి ముందుకు వస్తే కాల్పులు జరిపి చంపారు. కేసులు పెట్టారు. చాలా ఆ చట్టం? ఆ చట్టం కేసులు పెట్టడానికి ఉపయోగపడ్డాయి. ఇప్పటికే మన పోలీసులు ఇళ్ల నుంచి తీసుకువచ్చి కాల్చి చంపుతున్నారు. ఇప్పుడు జరిగిన ఎన్‌కౌంటర్సులో 1 – 2 ఏమైన యాజ్ ఇట్ ఈజ్ ఎన్‌కౌంటర్సు వుండవచ్చు కాని, మెజారిటి ఎన్‌కౌంటర్సు బూటకపు ఎన్‌కౌంటర్సు అనే మా క్లియర్‌గా అందరికి తెలిసిన విషయమే. ఈ చట్టం ద్వారా స్వేచ్ఛను కౄరంగా అణచాలని చుస్తున్నారు. ఈ చట్టం ఎవరి మీద ప్రయోగించాలని అనుకుంటున్నారు. వెంకయ్యగారు, ఇంద్రసేనారెడ్డిగారు , అసదుద్దీన్ ఒవైసి గారు మాట్లాడుతూ చెప్పారు. దాంట్లో వున్న సారాంశం అంతా – అటువంటి ఈ చట్టాన్ని మానవ దృక్పథంతో మానవాళిని కాపాడడానికి మరొక్కసారి ఆలోచించి, ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటె, దీంట్లో ప్రజల ప్రయోజనం కాకుండా ప్రజలకు వ్యతిరేకులు అయినవారు ఎవరు అయినా వుంటె, వారికి ఉపయోగపడుతుంది అధ్యక్షా. కాని ఇది ప్రజలకు ఉపయోగపడదు. ప్రజలందరు మనలను నమ్ముకుని, ఒట్లు వేశారు. వేయించుకున్న వారిని నమ్మవద్దా అధ్యక్షా.. విమర్శల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాలి. మంచి అయితే తీసుకోవలసిన అవసరం వుంది. విమర్శించే వారిని లేకుండా చేయాలి అనేటటువంటి స్వభావం సరైంది కాదు. ఈ బిల్లు ఒక దుర్మార్గమైన స్వభావాన్ని తయారు చేసింది. దీని నుంచి బయటపడాలంటె ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవడం మంచిదని మీద్వారా మినిస్టరుగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మా మిత్రుడు ఒవైసిగారు అనేక విషయాలు క్యాటగారికల్‌గా స్పెసిఫిక్‌గా రికార్డెడ్‌గా చెప్పినటువంటి అంశాలను గౌరవ హోం మంత్రిగారు కన్‌విన్సు అయి న ఫేసు ఫీలింగ్సు కనిపిస్తున్నాయి.

అయినసరె, కొన్ని విషయాలు తమద్వారా తెలియచేస్తున్నాను . భారత దేశంలో ఒక మంచి రోజుయని, బాపూజీగారు అర్ధరాత్రి స్వాతంత్ర్యాన్ని తెచ్చారు . అనుభవిస్తున్నాము . మళ్లీ ఆంధ్ర దేశానికి మరొకసారి అర్ధరాత్రి ఈ బిల్లును పాసు చేసి చీకటి రోజులను దాపురించబడుతున్నాయనేది అక్షరాలా ఇది నిజము . ఎందుకంటె, ఇంతకు ముందు అనేక విషయాలు చెప్పాము . బొంబాయిలో వచ్చిన అనేక గొడవలు, ఎవరు కూడా కర్బుచేయలేని పరిస్థితి వుంటె, దానికోసం ఆరోజు ఆ చట్టాలను తెచ్చారు . ఇక్కడ వున్న పెద్దలు ఈ రకమైన ప్రాజవ్యతిరేకమైన విధానమే అనుసరిస్తున్నారు . మా పార్టీ ప్రజాసేవకు అంకితమైందని చెప్పే పార్టీ – ప్రజాస్వామ్య హక్కుల కోసం పునరుద్దరించబడిన పార్టీయని, అటువంటి దానికోసమే జన్మించినటువంటి పార్టీయని చెప్పారు . అపహాస్యం చేసి, వారు వీరు అయ్యారు, వీరు వారు అయ్యారు . ఇదెక్కడి న్యాయం దాపురించింది . మీరు అర్ధం చేసుకోవాల్సిన అవసరం వుంది . ఎవరో చెప్పుతున్నారు . ఒక వైపు నుంచి వర్గసంఘర్షణలను కర్బు చేస్తున్నామని, హత్యలు తగ్గించామని, డెకాయిట్స్ తిగ్గించామని చెప్పుతున్నారు . అవి గతంలో వున్న, సంవత్సరాల తరబడి వున్న స్టాటిస్టిక్సును మరిపించడానికి ప్రత్యేకంగా లెక్కలు చెప్పారు . క్రైమ్‌ను కర్బు చేయడానికి చట్టం చేస్తున్నామంటున్నారు . ఇది కాంట్రాడిక్టరిగా వుంది . ఈ ప్రభుత్వం ఆలోచించాలి . మీరు అనుకుంటున్నారు . మేము చేసే విధానాల వల్ల, మా కాంట్రాక్టు పద్ధతి అవలంభించడం వల్ల అంతర్జాతీయంగా అనేకరకాలుగా, ప్రపంచబ్యాంకు స్థాయి అంత ఎత్తుకు ఎదిగి ఇతర దేశాల ద్వారా ఎదుగుతున్నాము కాబట్టి, గ్రామీణ, పట్టణా స్థాయికి అంతరం పెరుగుతున్నది . అరాచకత్వం పెరిగే ప్రమాదం వుందని ముందుగానే ప్రభుత్వం ఊహించి వుంటుంది. ఆ ఊహ నిజం అవుతుందని అనుకుని ముందుగానే దొంగ ముక్కు కొరకుతామని ఈ చీకటి చట్టాన్ని తెచ్చి , ప్రజలను, ప్రజా ఉద్యమాల యెడల నమ్మకం వున్న వారికి, మైనారిటీలకు, ఆందోళనకారులకు గురిపెట్టడం జరుగుతుంది . ఎస్‌సి, ఎస్‌టి లకు గురి పెట్టడం ఈ చట్టం ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాని . ప్రత్యేకించి, పెద్దలు హోం మినిష్టరుగారు వింటారు అనుకుంటున్నాను . 2000 లో తెచ్చిన ఆర్డినెన్సుకు స్పందించి చేశారు . ఆర్గనైజ్డ్ క్రైమ్ నిజమే . ఇప్పుడున్న ఎగ్జిస్టింగు లాలో సెక్షన్ 120 ఎ . 120 బి . భారత శిక్షాస్మృతి చట్టం – ఐపిసి , మోర్ ఎసఫ్ టు కర్బు దిస్ అఫెన్సు . అది సరిపోదా? కిడ్నాపింగుకు సంబంధించి 363, 369 సెక్షన్స్, భారత శిక్షాస్మృతిచట్టం ద్వారా తీవ్రంగా దండించగలుగుతాము .

రా. 10.40

ఎక్సుటార్షన్ దీనికి సంబంధించి అధిక ధనార్జకు సంబంధించి 384, 389, ఐపిసి సఫిషియెంటుగా కర్బు చేస్తున్నాయి . లాండు గ్రాబర్సు కోర్టులు ఎస్టాబ్లిష్ చేశాము మనం . వాటికి ఏమయిందో ఏమో, వాటి ఫలితాలు చెప్పలేకపోతున్నారు . డ్రగ్సుకు సంబంధించి special Act is there. రహస్యమైన విచారణ అంటె, ఏమిటి? ఊహగా వుంటుంది . ఇప్పుడు థర్డు డిగ్రీ మెథడ్స్ లేకుండానే టెలిఫోన్ టాప్ చేసి ఎలక్ట్రానిక్ ఇక్విప్‌మెంట్సును వాడి చేస్తున్నారు . మేము వారి మీద నేరారోపణ చేసి బేల్ దొరకకుండా వుండడానికి ప్రయత్నం చేస్తామని ఆ విధంగా చెపుతున్నారు . ఇట్ ఈజ్ ఆల్‌రెడి దేర్ . మీరు చెప్పుతున్నట్లుగానే, ఇండియన్ టెలిగ్రాఫిక్ ఏక్టు, 1985 సెక్షన్ 50 చాలా క్లియర్‌గా వుంది . The power for Government to take possession of licence and telegraph and to order interruption of messages. It is very clear. మంచిదే . దీని ప్రకారంగా వారు ఇంటర్‌ప్రిట్ చేస్తున్నారు . ఎవరు ఎవరు ఏ రకంగా కావాలో ఆ రకంగా చేసుకుంటున్నారు . ఈ చట్టం అవసరం ఎందుకో గౌరవ మంత్రిగారు చెప్పాల్సిన అవసరం వుంది . చట్టం అవసరం లేదు . ఎగ్జిస్టింగు చట్టాల ద్వారా ఈ నేరాలను కర్బు చేశామని మిత్రులు చెపుతున్నారు . నిన్నమొన్నఏరకంగా వ్యాఖ్యానించారు?ఫ్యాక్షనిజం చర్చ వచ్చినప్పుడు గౌరవ మంత్రిగారు ఎంతో స్పందించి కర్బు చేస్తున్నారని చెప్పారు . మొన్నటికి, నిన్నటికి ఇంత తేడా వచ్చిందా? ఇందు కోసం ఈ విషయాలు ఆలోచించకుండా చేయడం ఇంతకంటె దయనీయ స్థితి వుండదు . రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాచే పరిస్థితి మరొకటి వుండదు . ఈ బిల్లుకు

సంబంధించి It is needless to mention that it can be misused against the ruling party. వారికి రాజకీయ ప్రత్యర్థుల మీద ఏరకంగా ఆలోచన వుందో ఈ బిల్లు ఇంట్రడక్షన్ నుంచి ఇప్పటిదాకా ఈ బిల్లులో వున్న అంశాలు తేల్చి చెపుతున్నాయి. సెక్షన్ 6 లో ఇన్ కెమెరా ప్రొసీడింగ్సు పెట్టారు. అంటె, స్పెషల్ కోర్ట్సు వీటన్నిటిని పెట్టి పొను చేసి జుడిషియరిని సెపరేట్ ఏక్టు కింద పోలీసులకు అనేకరకాలుగా గవర్నమెంటు బలాన్ని చేకూర్చి, ఇన్ కెమెరా ప్రొసీడింగ్సు అని పెడుతున్నారు. మనం ఆలోచించాలి. క్రిమినల్ ప్రొసీజరు ఏక్టుకు సంబంధించి రాజ్యాంగానికి సంబంధించి పౌరులకు ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నది. ఇది అందరికి తెలుసు. కాని, ఇది ఎందుకు చేస్తున్నారో తెలియదు. ఇంకొక విషయం అధ్యక్షా, ఈ ఇన్ కెమెరా ప్రొసీడింగ్సుకు సంబంధించి that too in special courts. Criminal Procedure Code is there, Indian Constitution is there. Fundamental Rights are there. Section 327 of Cr.P.C. is very clear. ఇవన్నీ ఇన్‌కెమెరా ద్వారా జరిగినటువంటి విచారణలే. అయినాసరె, ఇంకా ఇన్‌కెమెరా ప్రొసీడింగ్సు కావాలని అంటున్నారు. ఇప్పుడు అది లేదు మాకు కొత్తగా ఈ బిల్లు ద్వారా చేస్తున్నాము అంటున్నారు. ఇది టోటల్‌గా డిస్‌క్రిషన్ ఆఫ్‌ది కోర్టు – నేరం రుజువు కాదు అన్నప్పుడు ఎందుకు చేస్తున్నాము – ఇది ఆలోచించాలి.

(అంతరాయం)

సోదరులు ఇప్పుడే ఎంతో ఆందోళన చెందుతున్నారు. వారు ఆత్మసాక్షిగా సీక్రెట్‌గా ఓటింగు పెట్టమంటె, ఈ బిల్లు ఖచ్చితంగా వ్యతిరేకిస్తారు. ఇప్పుడు వున్న పరిస్థితుల్లో ఈ బిల్లుకు సంబంధించి అనేక రకాలుగా జరుగుతున్న అంశాలు పరిశీలన చేస్తే, justice is not only to be done, but undoubtedly seem to be done. అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో పారదర్శకత ను ప్రక్కన పెట్టి, ఇన్‌కెమెరా ప్రొసీడింగ్సు ద్వారా విచారణ బయటకు వెళ్లకుండానే మీరు ఈ ట్రయల్స్ పూర్తిచేస్తామంటె, మనం, మన పారదర్శకతకు అర్థం వుంటుందాయని ఆలోచించాలి. ఇప్పుడున్న పద్ధతిలో జవాబుదారీతనం గురించి చెప్పుతున్నది ఈ ప్రభుత్వం – ఎక్కడ వుంది అధ్యక్షా. ఇప్పటికి అయినాసరె, జవాబుదారీతనం వుంటె, ఇప్పుడున్న పరిస్థితుల్లో నేరం అరికట్టవచ్చు. మీరు అనేకరకాలుగా కొత్త కొత్త ఎలక్ట్రానిక్ మీడియాతో నేరాన్ని నిర్ధేషించి నేరారోపణ చేస్తామని పెద్దలు మినిష్టరుగారు చెప్పుతున్నారు. ఆ రకంగా టాప్ చేస్తున్నారు. ఏరకంగా నేరస్థాయిని ఫిక్సు చేస్తున్నారో అది మాత్రం చెప్పరంట గాని జవాబుదారితనం వున్న ప్రభుత్వం కదా ఇది చెప్పలేము అంటున్నారు. పోలీసులకు సూపర్ పవర్స్ ఇచ్చి, వారిని సుపీరియర్స్‌గా చేయడానికి చూస్తున్నారు. వారే మొత్తం మనకు జడ్జిచేసే అధికారులుగా నిర్దేశించి నేరస్థులుగా వుంచడం కోసం అధికారులుగా చేసి వుంచుతున్నారు. ఇది పోసుడిపార్టుమెంటుకు చేస్తలేరా? గవర్నెన్సు అంటె ఇదేనా? గవర్నెన్సు అని చెప్పుతున్న తీరు ఇదేనా? ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఆలోచించవలసిన అవరం వుంది. ఈ బిల్లులో సెక్షన్ 18 చాలా క్లియర్‌గా వుంది. ఏమిటంటె, confession made by a person before a police officer not below the rank of the Superintendent of Police ఇప్పటివరకు ఎబౌ ది ర్యాంక్ ఆఫ్ ఎస్.సి. ఆ రకంగా చేసిన స్టేటుమెంటు ద్వారా ఏమవుతుంది. ఇది చాలా జనరేటింగుగా వుంటుంది. వెరాసిటితో వుంటుందని చెపుతున్నారు మినిష్టరుగారు. నాలుగున్నర గంటలు చర్చ జరిగింది. ఆఖరుకు అధికార పక్షం సభ్యులు సభవాయిదా తీర్మానాన్ని ఇవ్వవలసి వచ్చింది. లీడర్ ఆఫది అపొజిషన్ కొడుకు, పాపం ఇన్‌వెస్టిగేషన్ ప్రొగ్రెస్‌లోనే వుండగా జుడిషియల్ రిమాండు చేశారా అంటె ఎస్‌పిగారు ఎన్నో విషయాలు బయటకు చెప్పారు అధ్యక్షా. ఈరకమైన ఎస్‌పి క్యాడర్సు వుంటె, ఇప్పుడు చెప్పారు మిత్రుడు .వెహి కిల్స్ తీసుకుపోతున్నారు. సూడో నక్సలైట్లను సపోర్టు చేస్తున్నారు. ఇలాంటివారు వుండగా, స్వచ్ఛమైన ఇన్‌వెస్టిగేషన్ చేస్తాము అంటె, మిమ్మల్ని ప్రజలు విశ్వసిస్తారా? ఈ చట్టాన్ని ఒక మంచి ఉద్దేశ్యంతో తెస్తున్నారని నమ్ముతారా? ఇప్పుడు అయినాసరె, మీకు వున్న పోలీసు బలగాలు ఆ రకంగా వున్నాయా? స్వచ్ఛంధమైన పద్ధతులు వున్నాయా లేవు. ఇప్పుడున్న పరిస్థితిని ఆలోచించండి? పోలీసులు అధికారం వున్నంతవరకు మాత్రమే మీ వైపు వుంటారు. అధికారం పోయిన తరువాత ఇది ఖచ్చితంగా భస్మాసుర హస్తంగా మారుతుందని ఆలోచించాలి. కన్‌ఫెషన్ స్టేటుమెంట్సుకు సంబంధించి కూడా వివరణ వుంది.

ఇది As per this Bill, confession made by an accused person before a police officer not below the rank of the Superintendent of Police can be considered by the Special Court. This is in total violation of the Section 24 of the Indian Evidence Act and principles of Criminal Law. ఈ భారత శిక్షాస్మృతి చట్టం అనేది నిన్న మొన్న మనకోసం తయారు చేసుకున్నది కాదు . పోలీసులకు సంబంధించిన వెరాసిటి , పోలీసులకు సంబంధించిన నిజాయితి , పోలీసులలో వున్న విధానం మీద ఆనాడు బ్రిటిష్‌వారికి కూడా నమ్మకం లేదు . ఇప్పుడు మాత్రం నమ్మకం వుంది . వారి మీద మాకు నమ్మకం వుంది . నమ్మకం వారి కోసం కాదు, ఈ నమ్మకం మాత్రం మీ విధనాల వల్ల , దారిలో అత్యధికమైన అరాచకం పెరిగిపోతే, అణచి వేయడానికి, ఇప్పుడు అయితే మీరు వారికి ఎస్యూరెన్సు ఇచ్చారు . పెద్దలను కాపాడడానికి, మల్టిమిల్లియనర్స్‌కొరకు తీసుకువస్తున్నారు . వారికోసమని కనిపిస్తుంది అప్పుడు మాత్రం మిమ్మల్ని వారు నమ్ముతారాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నా . ఇప్పుడు వున్న పర్థితులో ఇది రికార్డింగ్ ఆఫ్ కన్‌ఫెషన్ ఆఫ్ స్టేట్‌మెంటు వుంది . సిఆర్‌పిసి 161 స్టేట్‌మెంటు ప్రకారంగా రికార్డు చేస్తున్నారు . గాని, వెలుగులోకి రాని నేరాలను రుజువు చేస్తున్నారా? ఇంకా కావాలంటె, 1664 సిఆర్‌పిసి కింద ఎం . ఎం . కోర్టులో ఎవిడెన్సు రికార్డు చేస్తున్నారు . స్టేటుమెంటు రికార్డు చేస్తున్నారు . ఇంతకంటె అదనంగా తీసుకొస్తాము, పోలీసు స్టేట్‌మెంటు చాలా విలువ కలిగిన స్టేటు ను బేసు చేసుకొని కేసులు పెడతాము అంటె, ఏరకంగా నమ్మాలి అధ్యక్షా .ఇంకా ఒక విషయం ఆలోచించండి? This is in clear violation of Section 517 of Telegraphic Act and the guidelines given by the Supreme Court of India in AIR, 1997 page 568. ఫైనాన్సు మినిష్టరుగారు లేరు . వారు వివరంగా చెపుతారు . మీరు, టెలిగ్రాఫిక్‌కు సంబంధించి టాప్ చేసేటప్పుడు ఏరకంగా నేచురల్ ప్రిన్సిపుల్స్ వయెలెట్ కావాలో కూడా చెప్పారు . వీటికి వ్యతిరేకంగా, రాజ్యాంగానికి భిన్నంగా అన్ని హక్కులకు వ్యతిరేకంగా మా పని మేము చేసుకుంటూ పోతామని చెపితే, రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాలరాచేటటువంటి దుర్మార్గమైన పరిస్థితి వస్తుంది . ఆలోచించవలసిన అవసరం వుంది . ఈ క్రిమినల్ చట్టంలో వున్న హక్కులకు సంబంధించి, .......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః కంక్లూ డ్ చేయండి?

రా. 10.50

శ్రీ నోముల నర్సింహయ్య ః మాట్లాడకుండా చట్టం పాసు చేయాలంటె, చేయమనండి? సిఆర్‌పిసి హక్కులకు సంబంధించి సహజమైన న్యాయసూత్రాలు కొన్ని ఉన్నాయి . నేరారోపణ సంపూర్ణంగా తెలియచేయాలి . నిర్దోషిత్వాన్ని రుజువు చేయడానికి సహేతుకమైన అవకాశం ఇవ్వాలి . మీరు ఇన్‌కెమెరాలో పెట్టి, టాపింగ్ చేసినవాటిని వచ్చే 10 సంవత్సరాలలో క్రోడీకరించి చేస్తామనింటె, ఇదెక్కడి న్యాయం? ఇంకా కొన్ని విషయాలున్నాయి . కోర్టుల్లో న్యాయానికి సర్వ్యూ చేసేది న్యాయమూర్తి ఒక్కరే కాదు, ఆయన విజ్ఞత అసలు కాదు . విచారణ – న్యాయసమ్మతమైన విచారణ . మీరు చేసే విచారణ న్యాయసమ్మతమైంది కాదు . ఇది నేచురల్ జస్టిస్‌కు విరుద్ధంగా చేసి విచారణ జరుపుతున్నారు . ఇది ఎట్లా కరెక్టు చేస్తారో చెప్పాల్సిన అవసరం వుంది . మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . పోలీసులుగాని, పోలీసు మనస్తత్వం వున్న పాలకులుగాని, చిత్రహింసల యెడల నమ్మకం వుంటుంది . దాంతోనే చెపుతారు అని అనుకుంటారు . శాస్త్రీయమైన పద్ధతి వారికి రాదు . ఒవైసిగారు అనేక విషయాలు చెప్పారు . నేను చెప్పేది ఏమిటంటె, అధ్యక్షా, బ్రిటిషు కాలంలో లాకప్‌లో పెట్టి ట్రయల్ చేయడం వల్ల ఏది అయితే కన్‌ఫెషనల్ స్టేటుమెంటు వస్తుంది . దీనిని కోర్టులో ఎవిడెన్సును బట్టి చెప్పరు . బ్రిటిషు వారు చెప్పారు కాని, ఈ ప్రభుత్వానికి సోయి మాత్రం వచ్చినట్లు లేదు . ఉర్దూలో ఒక సామెత వుంది . గాంవ్ జల్‌గయా, హనుమాన్ బాహర్ ఆగయా – అన్నట్లు ఈ విషయంలో మాత్రం చట్టం తీసుకురావడం వల్ల ఎవరిని అన్యాయం చేస్తామంటున్నారు . భూకబ్జా గురించి ఈ ఏక్టులో క్లియర్‌గా చెప్పారు . భూమి కబ్జాకు సంబంధించి కూడా చెప్పారు . చరిత్రను వక్రీకరించకూడదు . 4 వేల మంది ప్రాణాలు బలిదానం చేసి నిజాము నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి, భూములను సాధించారు . భూమి కౌలును సాధించారు . మీరు

చరిత్రహీనులు కాకుండా వుండాలి . భూమి కబ్జా ఉద్యమాలను చేసిన వారందరు కూ డా నేరస్థులు అవుతారా? ఉద్యమకారు చేసే భూమి కబ్జాకూడా దీనికిందకు వస్తుంది కదా మీడెఫినిషన్ ప్రకారం . క్లారిటి వుంది . ఇంకొక విషయం ఆలోచించవలసి వుంది . పోలీసులు ఉదారంగా వ్యవహరించడం వల్ల ఇవాళ నేరాలు పెరుగుతున్నాయి అని పెద్దలందరూ ఆలోచిస్తున్నట్లు వుంది . పోలీసు లు అసలు ఉదారంగా వ్యవహరించడం లేదు . రౌడీషీటర్లకు ఎంతమందికి టికెట్లు ఇచ్చారు– వారు చట్టసభలకు వచ్చారు . వారి ప్రవర్తన మారుతుందా? వారు నేరాన్ని ఏక్సెప్టు చేయరు . ప్రభుత్వం వాస్తవాలు చెప్పడం లేదు . ఈ బిల్లు తేవడానికి అర్హత వుందా? ఇప్పటికి అయినాసరె,విచారణకు సంబంధించి నేరస్థుల గురించి పరిశోధనా రంగంలో సూత్రాల గురించి ప్రజలు ఆమోదించాలని ఈ బిల్లును తెస్తున్నారా? మిమ్మల్ని ప్రజలు క్షమించరు . వీటన్నిటికి కారణం ఏమిటి? చట్టంలో చాలావరకు వున్న లొసగులుతో మీరు కొంతమందిని ఏదోరకంగా ప్రోత్సహించడం తప్ప మరొకటి కాదని తెలియచేస్తున్నా ను .

రా.11.10

అధ్యక్షా, ఈ చట్టం ఎంత దుర్మార్గమైన చట్టం అంటే, సెక్షన్ 376 ఆఫ్ ఐపిసి ప్రకారం బర్డన్ ఆఫ్ ప్రూఫ్ మాత్రం నిందితుడి మీద ఉంటుంది. ఎందుకంటే ఒక మహిళ తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకోలేదు కాబట్టి , the burden lies on the accused. మరి ఏమిటండీ ఈ ప్రభుత్వం ఏమైన మహిళా పాత్ర లాంటి నిస్సహాయ పాత్ర ఏమైన పోషిస్తున్నదా? బర్డన్ ఆఫ్ ప్రూఫ్ నిందితుడి మీద పెట్టడం ఏమిటండీ? ఇదేనా మీరు ఇచ్చే సచ్ఛమైన పాలన అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈ బిల్లు వ్రాసిన పెద్దలకు చేఎత్తి మొక్కాలి. హోమ్ మినిస్టర్‌గారు కనీసం ఒకసారి అయినా ఆలోచించాలి ఈ విషయంలో . సుప్రీంకోర్టు క్లియర్‌కట్‌గా చెప్పింది. ఏమిటంటే, డెత్ సెంటెన్స్ విషయంలో సెక్షన్ 303 ఆఫ్ ఐపిసి ఈజ్ నాట్ ప్రాపర్ అని చెప్పింది కాని దీంట్లొ డెత్ సెంటెన్స్ గురించి చెప్పారు. ఈ బిల్లు వ్రాసిన పెద్దలకు ఆ విషయం తెలియదా? సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అది. ఈ రకంగా ఒకదానికొకటి కాంట్రవర్షియల్‌గా పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చెప్పి అర్ధరాత్రి పూట ఈ బిల్లును పాస్ చేయించుకోవాలనే దురుద్దే శ్యంతో , ప్రతిపక్షాలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో కొంత అలసట చెంది ఉంటాయి కాబట్టి ఈ బిల్లును విమర్శించలేవు, మేము ఏదో సందులోనుండి వెళ్లిపోదాం అనుకొంటున్నది. అలా అనుకొని వాస్తవాల్ని వక్రకరించలేరు. అరచేతిని అడ్డుపెట్టుకొని సూర్యకాంతిని ఆపలేరు. వాస్తవాల గురించి ఒకసారి మీరు ఆలోచించండి. మీరు ఈ బిల్లును ప్రవేశపెట్టడం వల్ల జరిగే దుష్ఫలితాలన్నింటిని ఒకసారి మననం చేసుకోవలసిందిగా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. స్పెషల్ కోర్ట్సు అని చెప్పారు. స్పెషల్ కోర్ట్సు అంటే బైపాసింగ్ ఆఫ్ ది జ్యూడీషరీ కాదా? దీని వల్ల మీకు జరిగే లాభం ఏమీ లేదు. మీరు చేస్తున్న ఈ ప్రయత్నం జ్యూడీషరీని ఒక వైపు నుండి ఎన్‌క్రోచ్ చేయడం తప్ప మరొకటి కానే కాదు అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అధ్యక్షా, బేయిల్ గురించి చెప్పారు. It is a natural principle. కృష్ణాయ్యర్‌గారు ఒక మాట చెప్పారు. The basic principle should be bail, but not jail. ఈ చట్టం ద్వారా మీరు నిందితుడికి బేయిల్ దొరకవద్దని తీసుకొని వచ్చారు. వారు ఏ రకమైన ఇబ్బంది లేని ట్రయల్ ఫేస్ చేయకుండా ఉండే దానికి , లోపల వేయడం కోసం , బిహైండ్ బార్స్ పెట్టేందుకు గాను ఇంత కిరాతకమైన బిల్లును తీసుకొని వచ్చి మీరు ఆంధ్రా హిట్లర్ గా తయారుకాకండి. హిట్లర్ చెప్పాడు– నేను కొన్ని నిమిషాల్లో మొత్తం ప్రపంచాన్ని జయించబోతున్నాను అని వారి జాతికి ఒక మెసేజ్ ఇచ్చారు. పాపం, కొన్ని నిమిషాల్లోనే సూసైడ్ చేసుకొన్న చరిత్ర ఉంది. ఒకసారి వెనక్కి తిరిగి చూడండి. మీరు హిట్లర్ కావద్దు. ఈ రకమైన నల్ల చట్టాలు తీసుకొని వచ్చి మొత్తం ప్రజల్ని, ప్రతిపక్షాల్ని మీకు అవసరం వచ్చిన వారిని అణచివేయకండి. అధ్యక్షా, ఇంకొక విషయం టాడ . దీనికి సంబంధించి ఆఖరికి రెవ్యూ చేయవలసింది జ్యూడీషరే. అది మాత్రం ఇందులో లేదు. ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నరసింహయ్యగారు కూర్చోండి. అప్పలసూర్యనారాయణ.....

శ్రీ నోముల నరసింహయ్య : వద్దంటే మాట్లాడకుండా కూర్చొంటా... ఇదేమిటండీ?

MR. DEPUTY SPEAKER: I am constantly asking you to conclude your speech.

శ్రీ నోముల నరసింహయ్య : మా సోదరులు కొన్ని విషయాలు చెప్పరు. వాటిని ప్రతిపక్షంలో ఉన్న మేము చెప్పాలి కదా! ప్రజలకు తెలియాలి కదా ఈ ప్రతిపక్షాలు వట్టిగా ఉన్నాయి అనుకోకుండా . ఆ బాధ మాకు రావద్దు .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అప్పలసూర్యనారాయణ మాట్లాడండి...

శ్రీ నోముల నరసింహయ్య: ఏమిటి అధ్యక్షా నేను మాట్లాడుతున్నాను కదా ! Is it democracy? What is this?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నరసింహయ్యగారు ఏమిటండీ మీరు మాట్లాడేది? ఒక్క బిల్లు మీద ఇంత టైమా? మీకు అరగంట ఇచ్చాను. ఇచ్చిన తరువాతనే నేను నంబర్ ఆఫ్ టైమ్స్ ఇంకొక మెంబరు పేరు పిలుస్తున్నాను. మీరు అన్‌డెమక్రాటిక్‌గా బిహేవ్ చేస్తున్నారు. If you don't co-operate with the Chair, what can I do? There are certain procedures which you have to follow. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ నోముల నరసింహయ్య : ఒక్క నిమిషంలోకన్‌క్లూడ్ చేస్తాను. సార్ ఇనేను ఇప్పుడే చెప్పాను గౌరవ మంత్రిగారు అంటే నాకు ఎక్కువ గౌరవం ఉంది. సార్ ఇప్పటికైనా సరే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు క్లియర్‌కట్‌గా ఉన్నవి. వాటిని మీరు వయలేట్ చేస్తున్నారు. ఆ వయలేషన్ ఎట్లా కరెక్టో మీరు ఆలోచించండి. అట్లాగే డెత్ సెంటెన్స్ గురించి సుప్రీంకోర్టు చెప్పింది. ఇట్ ఈజ్ నాట్ ప్రాపర్ అని చెపితే, మీరు ఏ రకంగా అనుకొంటున్నారండీ – Are you above the law? Are you above the constitution? ఏ విధంగా అయినా సరే మీరు ఈ పద్ధతిలో చేస్తాం అనుకొంటే, మీ దగ్గర పోలీసులకు సంబంధించి వట వృక్షాలు ఏవయితే పెరుగుతున్నాయో, అవి విష వృక్షాలుగా మారే ప్రమాదం ఉంది. అందుకనే ఆలోచించండి. ఈ బిల్లులో ఉన్న అనర్థాలను ఖచ్చితంగా ప్రజల మీద మీరు రుద్దబోతున్నారు. అలజడిని అణచబోతున్నారు. హోమ్ మినిస్టర్‌గారికి పూర్తిగా వివరాలు తెలియచేయలేదు. వారికి ఎన్‌లైటిన్ చేయలేదు. కాబట్టి దయచేసి ఈ బిల్లును మీరు విత్‌డ్రా చేసుకోండి ప్రస్తుతానికి. అప్పుడు మాత్రమే రామారావుగారి ఏ ఆశయాల కోసం అయితే ఈ పార్టీ అధికారంలోకి వచ్చిందో వాటిని నిలపండి. లేకపోతే రామారావుగారి ఆత్మ ఘోషిస్తుంది. ప్రజాస్వామ్యసంస్థలు ఘోషిస్తాయి. దానిని ఆలోచించాలని తమరి ద్వారా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ .జి. అప్పల సూర్యనారాయణ : ఆంధ్రప్రదేశ్ కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ ,2001 బిల్లును ఇంటర్‌డ్యూస్ చేసిన రోజునే అపోజిషన్ పార్టీ వాళ్ల చాల అభ్యంతరాలు తెలిపిన తరువాత, ఈ బిల్లు వల్ల ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలుసుకోవడానికి నేను కోన రామచంద్రారెడ్డి కమీషన్ యొక్క రిపోర్టును పూర్తి స్థాయిలో చదవడం జరిగిందని ఈ సందర్భంగా నేను తెలియచేసుకొంటున్నాను. అదే సందర్భంలో లా కు బేసిస్ అయిన జ్యూరిస్‌ప్రుడెన్స్‌ను కూడ పూర్తి స్థాయిలో చదవడం జరిగింది. చదివిన తరువాత ఈ బిల్లు యొక్క ప్రాస్ అండ్ కాన్స్ , అదే విధంగా ఎగ్జిస్టింగ్ సర్‌కమ్‌స్టాన్‌సెస్ చూసి ఈ యొక్క బిల్లును సపోర్ట్ చేయాలా వద్దా అని నాకు నేను ప్రశ్నించుకున్నాను. మీకు తెలుసు వాటర్ అండ్ ట్రీ బిల్లును ప్రవేశపెట్టినపుడు అది రైతులకు సౌకర్యంగా ఉండదనే ఉద్దేశ్యంతో నేను అధికారం పార్టీ సభ్యుడిని అయినప్పటికీ సెలక్టు కమిటీకి పంపించవలసిందిగా నేను కోరడం, దానిని సెలక్టు కమిటీకి పంపించడానికి మంత్రిగారు ఆమోదించడం జరిగిందని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకుంటున్నాను.

ఈ బిల్లుకు సంబంధించిన అన్ని విషయాలు పరిశీలించిన తరువాత దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదనే భావనకు నేను వచ్చిన తరువాత దీనిని సపోర్టు చేయడానికి సిద్ధంగా ఉన్నానని, నేను కాన్షియస్‌తో మాట్లాడుతున్నాను.

ఈ బిల్లు గురించి మాట్లాడుతూ కొంత మంది మిత్రులు చెప్పారు ఇది అన్‌డెమక్రటిక్ అని. అదే విధంగా మరికొంత మంది అన్‌కానిస్టిట్యూషనల్ అని తెలియచెప్పడం జరిగింది. నేను డెమక్రాటిక్ పార్టీలో ఉండి డెమక్రసీ గురించి మాట్లాడుతున్నాను. సాధారణంగా స్టేట్ ఎన్నుకోబడిన తరువాత గవర్నమెంట్ ఫార్మ్ అవుతుంది.

రా. 11.10

ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ అన్నది స్టేట్ గవర్నమెంట్ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఆ యొక్క అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ ప్రకారం ఎగ్జిస్టింగ్ ఫ్యాక్ట్స్‌లో హీనియస్ క్రైమ్సు కంట్రోల్ చేయడానికి ఈ ఎనాక్ట్‌మెంటు చేసేటప్పుడు, ఇది స్టేట్ గవర్నమెంటు రెస్పాన్సిబిలిటీ అనే భావంతో చేయడం జరిగింది. ఇది ఎవరికో, లేక ఏ మైనారిటీస్‌కో గుదిబండగా చేద్దామని, ఏ రాజకీయ పార్టీలనో అణచివేయాలని గాని కాదు. డెమోక్రాటిక్ ఒపీనియన్‌తో ఉన్న వ్యక్తిగా చెబుతున్నాను, డెమోక్రసీలో క్రిటిసిజం అవసరం. దానిని ఖచ్చితంగా ఫేస్ చేసి, ఎక్స్‌ప్లనేషను ఇచ్చే సత్తా మాకు ఉంది. డెమోక్రాటిక్ ప్రిన్సిపుల్స్‌లో కావలసిన క్రిటిసిజం ఫేస్ చేసి, దానిలో ఉండే ప్రాస్ అండ్ కాన్స్ చెప్పే శక్తి మాకు ఉంది. అందుకొరకే తెలియజేస్తున్నాను, రామచంద్రారెడ్డి గారి టెరమ్సు ఆఫ్ కండిషన్సు తెలియజేయడానికి ప్రయత్నిస్తాను. ఈనాడు పోలీసు వ్యవస్థ ఎందుకు సక్రమంగాదర్యాప్తు చేయలేకపోతోంది? పోలీసు వ్యవస్థను ఎట్లా బలపరచాలి? దానిలో చాలా విధానాలు చెప్పారు.

దర్యాప్తు విషయం గురించి చెప్పాలంటే, భారత దేశంలో ఉన్న చట్టాలు చూస్తే, విదేశాలలో చట్టాలు చూస్తే సాధారణంగా పోలీసు అధికారులంటే నమ్మకం తక్కువగా ఉంటుంది. వారు ఏమి చేసినా తప్పే చేస్తారని మొదటి నుంచీ భావన. అందుకోసం పోలీసులు ఏం డిటెక్టు చేసినా, ఏం చెప్పినా నిజంగా యాక్సెప్ట్ చేయకూడదని మన చట్టాలలో ఉన్న రీతి. మన ఎవిడెన్సు యాక్టు ఉంది. క్రిమినల్ కోడ్ ఉంది. ఎక్కడ చూసినా అనిపిస్తుంది పోలీసులను నమ్మకూడదనే విధానం. ఇవి వారిలో ఆత్మస్థైర్యం కలగ జేయనప్పటికీ, ఆత్మగౌరవం ఇవ్వనప్పటికీ ఒక విధంగా ఆ వ్యవస్థను దుర్వినియోగపరుస్తున్నప్పటికీ, ప్రతిఫలంగా వారు దర్యాప్తు చేస్తున్నారు. నేను కోరేది, perception of the police-- దీనిని ఇంప్రూవ్ చేసుకోవాలి. ఇటీవల హోం మినిస్టరు గారు ఈ విషయంలో ఏదైతే తెచ్చారో దానికి వెల్‌కమింగ్ చెబుతున్నాను. ఎక్కడైనా కంప్లయింట్ ఇచ్చినపుడు రిసీట్ ఇవ్వాలి. సూపరింటెండెంట్ ఆఫీసులో రిపోర్టు చేసేటప్పుడు రికార్డు చేసుకోవాలి. ఇటువంటివి మనం తెచ్చిన విధానాలు. Perception of the police should be improved. ఒక నమ్మకం కలిగించాలి. వారి సంక్షేమం చూడాలి. ఒక పక్క పోలీసు ఇమేజి పెంచడానికి ప్రయత్నం చేస్తూ, మరో పక్క హీనస్ క్రైమ్సును కంట్రోల్ చేయాలనే విధానాలు చేయాలి. ప్రీ ఆక్యుపైడ్ మైండ్‌తో చేస్తే సక్రమంగా ఉండదని, బ్యాలెన్సుడుగా చేయాలని ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. The Bill tries to grant enough powers and tries to impose enough limitations. పోలీసులకు ఒక పక్క దర్యాప్తు చేయడానికి అధికారాలు ఇస్తూ, మరొక పక్క ఎబ్యూస్ ఆఫ్ పవర్ అని కొన్ని లిమిటేషన్సు ఇందులో జతపరచడం జరిగింది. సాధారణంగా ఐపిసి ప్రకారం పనిష్మెంట్సు, క్రిమినల్ కోడ్ ప్రకారం ప్రొసీజరు ఈ రెండూ మిళితం చేసి, హీనియస్ క్రైమ్సును ఏ విధంగా కంట్రోల్ చేయాలనే విధంగా ముందుకు వెడుతున్నాము. అదే సందర్భంలో కొన్ని ఉదాహరణలు మీ ముందుకు తెస్తున్నాను.

నిన్న సుమేధ అనే అమ్మాయిని కిడ్నాప్ చేశారు. దీని మీద వాయిదా తీర్మానం కొరకు కూడా ప్రయత్నం చేశాము. ఈ చట్టం ముస్లిమ్సుకు గాని మరెవరికీ గానీ వ్యతిరేకం కాదు. ముఖేష్ యాదవ్ 35 మర్డర్సు చేశాడు. బ్రహ్మానందరెడ్డి పార్కు దగ్గర అతడు పాల్పడినదానిలో విక్టిమ్ ఒక ముస్లిమ్. అందుకోసం మైనారిటీలకు ఇది ఎగైనెస్ట్ కాదని, ప్రతి ఒక్కరి రైట్సును ప్రొటెక్టు చేయడానికే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. అక్షయ కుమార్ గుప్త కేసు విన్నాం. లలిత్ కుమార్ గుప్త

డబ్బు ఇవ్వాలని అల్లరి చేశారు. కోటి రూపాయలు పే చేశారు. బోయినపల్లిలో జరిగింది. అదే విధంగా రాజా గంగారాం కేసుల వంటివి తెలంగాణాలో అనేక రకాల క్రైమ్సు జరుగుతున్నాయి. అందుకోసం హోం మినిస్టరు గారు చాలా ఆలోచన చేసి, బొంబాయిలో జరుగుతున్న ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్ వంటివి మనకు తప్పించాలని చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో కూడా ఇటువంటివి చోటు చేసుకున్నాయి. సినిమాలో నేను చెప్పినట్లు చేయకపోతే ఏం చేస్తానో చూడు అన్నట్లు సినిమాలలో కూడా చెయ్యి పెడుతున్నారు. హైదరాబాదులో ఇటువంటివి రాకుండా, మొదట్లోనే గట్టిగా కంట్రోల్ చేయాలనే మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఎమెండుమెంటు ఇది. కాని ఎవరో ఏ శివసేన వంటి వారో చెబితే చేసింది కాదు.

అలాగే పది సంవత్సరాల క్రితం నుంచి చూసి, కంటిన్యువస్‌గా కాగ్నిజబుల్ క్రైమ్సు చేస్తూ, 3 సంవతల్సరాల శిక్ష పడినట్లు రిపోర్టు ఉండాలని కండిషను పెట్టడం జరిగింది. అనగా రిపీటెడ్‌గా చేసిన వాళ్ల మీద యాక్షను తీసుకోవాలన్నది చట్టం. కనుక డెఫినిషన్ కూడా చాలా జాగ్రత్తగా తీసుకోవడం జరిగింది.

అదే విధంగా నాకు మొదటి నుంచీ ఫ్రీడం అంటే ఇష్టం. అది ఫండమెంటల్ రైట్. ఫండమెంటల్ రైట్సును ఏ మాత్రం టచ్ చేయకుండా, చాలా జాగ్రత్తగా చేయాలి. ఈ ఎనాక్ట్‌మెంటు వల్ల ప్రైవసీ దెబ్బ తినకూడదని, సెక్యూరిటీ విషయంలో గవర్నమెంటు స్థాయిలో పర్మిషను ఉంటే తప్ప ట్యాపింగ్ వంటివి ఉండకూడదనే ఉద్దేశంతో చేయడం జరిగింది. అయితే టెలిఫోన్ ట్యాపింగ్ ఎప్పుడో ఉంది కదా అని, అటువంటి పరిస్థితులలో ఎందుకు పెట్టడం అని అన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ it is not admissible. ఈనాడు ఎడ్మిజిబుల్ కాదు. ఆథరైజ్డ్‌గా సుపీరియర్స్ నుంచి పర్మిషను తీసుకుని, వీటిని అరికట్టడానికి ఆ విధానం పొందుపరచడం జరిగింది. అందుకోసం సెక్యూరిటీ టు గవర్నమెంటు ఇచ్చినపుడు రెవ్యూ కమిటీ స్థాయిలో శాటిస్‌ఫై కావాలని ఎనాక్ట్‌మెంటు పెట్టడం జరిగింది. ఫండమెంటల్ రైట్ దెబ్బ తిన కూడదు. ఫండమెంటల్ రైట్‌కు వెయిటేజ్ ఇవ్వాలి. హీనియస్ క్రైమ్సు చేసే వారి విషయంలో ఎవిడెన్సు దొరకదు కాబట్టి ఈ విధానం తీసుకోవడం జరిగింది. To explain problem is not a difficulty. కాని రెమిడీ గురించి చెప్పడం కష్టం. ఎంతమంది ఎన్ని చెప్పినప్పటికీ పోలీసు అధికారులు ట్యాపింగ్ చేయకపోతే ఎట్లా ఎవిడెన్సు తీసుకువస్తారు? కోర్టులలో దానిని ప్రూవ్ చేసి, క్రైమ్సును ఎట్లా కంట్రోల్ చేస్తారు? ఫండమెంటల్ రైట్ అనేది ఒక వర్గానికి సంబంధించిన మాట కాదు. అది మనకందరకూ ఉంది.

రా . 11 . 20

ఫండమెంటల్ రైట్స్ అడిగే విధానం సరైనది కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . మానవహక్కులు అందరికీ ఉండాలి . మనకు ఉండాలి, పోలీసులకు ఉండాలి, సమాజంలోని అన్ని వర్గాల వారికి ఉండాలి . ఎవరి వలన తప్పిదం జరిగినా మానవహక్కులకు భంగం కలుగుతుందని మనవి చేస్తున్నాను . దీనికోసం ఈనాడు చాలా చక్కగా చర్యలు తీసుకోవడం జరిగింది . ఇది చాలా చక్కగా ఉపయోగిస్తుంది . ఎందుకంటే ఇందులో చెక్స్, బ్యాలెన్సెస్ చాలా చక్కగా వున్నాయి . ఇందులో ఎడిషనల్ డిజి తప్పితే కేసులు ఎవరూ పట్టడానికి వీలులేదు . సబ్ ఇనస్పెక్టరుగానీ, డిఎస్‌పి గానీ, క్రిందిస్థాయి అధికారులు ఇటువంటి కేసులు పట్టడానికి వీలులేదు . చివరకు విట్‌నెస్ కలక్ట్ చేయాలన్నా డి ఐజి స్థాయి మాత్రమే విట్‌నెస్ కలక్ట్ చేయాలి . అంతేగాని క్రిందిస్థాయి వారికి అధికారం లేదు . అదేవిధంగా స్పెషల్ కోర్టుల గురించి మాట్లాడుతున్నారు . ఈనాడు అనేకరకాలుగా స్పీడ్ డిస్పోజల్ కొరకు స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేసుకుంటున్నాము . ఎప్పుడయినా ఆరోపణలు వస్తే చేద్దాము అవసరం అయితే స్పెషల్ కోర్టులు పెడదాము అనే విధానం కొత్తది కాదు . స్పెషల్‌కోర్టులు స్పీడ్ డిస్పోజల్‌కు సంబంధించిన ఇష్యూ . దీనికోసం జుడీషియల్ ప్రిన్సిపల్‌కు

వ్యతిరేకం  అని  అంటే సక్రమమైనది కాదని మనవిచేస్తున్నాను . స్టేట్ గవర్నమెంట్ కూడా చీఫ్ జస్టిస్‌ను కనుక్కొని ఆయన అనుమతిలో స్పెషల్ కోర్టులు వేసే అవకాశం ఉంది .  ఇందుకోసం జుడీషియల్ ప్రిన్సిపల్స్‌కు గాని, న్యాచురల్ జస్టిస్‌కు గానీ  ఫండమెంటల్ రైట్స్‌కు  గానీ  ఏ విధంగానూ  చూచినా  కూడా  వ్యతిరేకం  కాదని  ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఈవేళ 35 మర్డర్స్ చేశారు .  నేను అడుగుతున్నాను 35 మర్డర్స్ చేసిన అతనిని ఉరి తీయవద్దని అంటారా ?  లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ వద్దని అంటారా ?  మీరు చెప్పండి మానివేద్దాము . 30, 40 మందిని మర్డర్ చేసినవారి మీద యాక్షన్ తీసుకోవద్దా ? ఇది రిఫామేటివ్ థియరీలో చదివాను .  ఈ సందర్బంలో చెబుతున్నాను . వాల్మీకి పురాణాలలో చెప్పారు .  The administration of justice may be defined as the process of maintenance of justice with a political community by means of physical force of the State.  అదేవిధంగా వేదవ్యాస్ the ancient law giver rightly observed that where sanction is best administered righteousness will proceed. If sanction is withdrawn disease, debauchery and other sinful acts will improve.  అదే నేను చెప్పేది . ఆనాడు వేదవ్యాస్ చెబుతారు Punishment should be rigorous.  ఇష్టం వచ్చినట్లు హత్యలు చేస్తాము..  సూట్‌కేసు బాంబులు పెడతాము, హత్యలు చేస్తాము అంటే అది సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను .  పెద్ద పెద్ద క్రైమ్ విధానాలు  నా కాన్షస్ చెబుతోంది, ఇక్కడ హ్యూమిలిటీ చెప్పవలసిన అవసరం లేదు .  చిన్న చిన్న కేసులకు సంబంధించి పోలీసులు కేసులు పెట్టి పనిష్‌మెంట్  ఇవ్వవచ్చు .  అంతేగానీ  పెద్ద క్రైమ్స్ తీసుకుని , పిల్లలు పోయినప్పుడు తల్లిదండ్రులు ఎంత బాధపడతారు ?  తల్లిదండ్రులు పడే హింస ఏవిధంగా ఉంటుంది ? వారు పోయినప్పుడు  ఒక కోటి రూపాయలు పే చేసే ఆయన ఎక్కడా చెప్పుకోలేడు .  ఎందుకు చెప్పుకోలేరు అంటే తెలిస్తే ఎక్కడ కాల్చి చంపివేస్తారో అనే  భయంతో చెప్పుకోలేరు .  ఆయన దావూద్ తాలూకు ఆస్థులు వేలం వేస్తే మహారాష్ట్రలో ఎవరూ కొనడంలేదు . ఆయన అంటే భయపడుతున్నారు .  ఖచ్చితంగా ఆయన ఆస్థులు కొనవద్దని భయపడుతున్నారంటే, క్రైమ్స్ చేసేవారు ఎంత భయంకరంగా వ్యవహరిస్తున్నారో ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది . కేసులు పెడితే ఎవిడెన్స్ వారిని నానా రకాలు భయపెట్టడం, వారు విత్‌డ్రా అయితే మా మీద ఏమీ కేసు లేదని వారికి వారు న్యాయం గురించి  మాట్లాడేస్థితి ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో ఉందని మనవి చేస్తున్నాను .  ఇటువంటివి ఎన్నో వస్తున్నాయి కాబట్టి హోంమంత్రిగారు ఈ చక్కటిచట్టాన్నితెచ్చారు .  మీరు ధైర్యంగా పాస్ చేయండి .  ఖచ్చితంగా ఎబ్యూజ్ ఆఫ్ పవర్ ఉండదు . ఖచ్చితంగా వారి మీద యాక్షన్ తీసుకోడానికి ఈరోజు పీనల్ లైబిలిటీ అవసరం అయితే శిక్ష చెప్పడానికి అవకాశం ఉంది . ఆ ప్యానల్‌ను మీరు కూడా బ్యాలెన్స్ చేస్తారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . మీరు సమయం ఇస్తే ఉదయం వరకు మాట్లాడుతాను . ఈ సబ్జక్టు అటువంటిది .  ఇందుకోసం భయపడవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను .  ఇందుకు సంబంధించి పోలీసు శాఖకు కూడా అపీల్ చేస్తున్నాను . మా తాలుకు హక్కులను కాపాడే  సంస్థ పోలీసు వ్యవస్థ .  మీరు గౌరవంగా, మీ స్టేటస్, గౌరవం కాపాడుకోవలసిన అవసరం వచ్చింది .  మీ వ్యవస్థ బలంగా లేకపోతే  లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కాదు .  ఇటువంటి పరిస్థితిలో ఎంతో బలాన్ని, శక్తిని ఇచ్చినమీరు స్ట్రింగైన్ చేసుకోవాలని మనవిచేస్తున్నాను .  మిగతా వ్యవస్థలు కూడా  స్ట్రింగైన్ చేసుకోవలసిన అవసరం ఉంది .  రాజకీయనాయకులు గానీ  పర్‌సెప్షన్ పెంచుకోవలసిన అవసరం ఉంది .  ప్రతి డిపార్ట్‌మెంట్ పర్‌సెప్షన్‌ను పెంచుకోవాలని మనవిచేస్తున్నాను .  కానిస్టిట్యూషన్‌కు ఎక్కడ నొప్పి కలిగించని విధంగా  ఇంత మంచి చట్టాన్ని తేవడం , మైనారిటీలకు దెబ్బవస్తుందనే ఆందోళన కూడా  వ్యక్తమయింది .  ఈ సందర్భంలో ఎవరో ఫాల్ అయితే మేము ఫాల్ అయే శక్తిగాని, గతి గానీ లేదని మనవిచేస్తున్నాను .  మాకు ఇండివిడ్యుయల్ ఆలోచన ఉంది .  ఆ ఆలోచనతో ముందుకు వెళాతామని మా తాలూకు ఆలోచనను ఈ సందర్బంగా మనవిచేస్తున్నాను .  అనుకరణ అంటే మమ్ములను ఎవరైనా అనుకరించవచ్చుగాని, మేము  అనుకరించవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను .  ఇంకా మంచి చట్టాల కోసం ఆంధ్రరాష్ట్రాన్ని బలోపేతం చేసే ప్రయత్నం చేస్తామని  ఈ సందర్బంగా మనవిచేస్తూ,  మీరు మధ్యలో

బెల్ కొట్టకుండా నాకు సహకరించినందుకు , నాకు ఈ చక్కని అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా , గౌరవ శాసనసభ్యులు, అన్ని రాజకీయపార్టీలకు చెందిన అందరూ కూడా ఇంతకుముందు వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు . చాలా అనుమానాలు వ్యక్తం చేశారు . వ్యతిరేకించారు . అదేవిధంగా గట్టిగా సమర్థించారు . ఈ బిల్‌కు గౌరవ శాసనసభ్యులు వారి వారి ఆలోచనా విధానాల ప్రకారం అర్థం చేసుకుని మాట్లాడడం జరిగింది .

రా.11.30

అధ్యక్షా, ప్రభుత్వ పరంగా ఒకసారి ఆలోచన చేస్తే, ఈ బిల్లును తీసుకొచ్చేటపుడు మేము ఎంతో సంతోషంగా, ఆనందంగా వుండమని చెప్పడం లేదు. Unfortunately the society is driving. సొసైటీలో వస్తున్న నేర ప్రవృతి, నేరస్థులు ఏ విధంగా ఆర్గనైజ్డ్‌గా తయారైపోయి, రేపు రాబోయే కాలంలో బేసిక్ ప్రిన్సిపుల్స్‌ను, మన ఫౌండేషన్ ఆఫ్ ది డెమాక్రసీని ఏ విధంగా దెబ్బ తీస్తారు అనేది ఆలోచించి ప్రివెంటివ్‌గా కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోయినట్లయితే దీని పరిణామాలు చాలా భయంకరంగా వుంటాయనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం జరుగుతోంది తప్ప, ఇది ఏదో ఆలోచన లేకుండానో, లేక ఏదో తొందరపాటుతోనో చేసే చర్య కాదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచన చేయండి. We are in a free society. ఫ్రీ సొసైటీలో నార్మల్‌గా మనకందరికీ ఫ్రీడమ్ వుంది. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత, we have made it very clear. We the sovereign people of India.. సార్వభౌమాధికారాన్ని గురించి మన ప్రీయాంబుల్‌లోనే వ్రాసుకున్నాము. రెండవ వ్యక్తికి ఇబ్బంది కలిగించనంత వరకు ఒకరి స్వేచ్ఛను హరించే హక్కు మన దేశంలో ఎవరికీ లేదు. చాలా స్వేచ్ఛను మన రాజ్యాంగం కలుగజేసింది. This is one of the best Constiitutions of the world. ఇంప్లిమెంటేషన్‌లో కొన్ని ప్రాబ్లమ్స్ వున్నాయి. ఈ అర్ధరాత్రి మీ సమయాన్ని నేను పాడు చేయదలచుకోలేదు. అయితే ఎటొచ్చీ మనకు ఏదైనా ఒక కొత్త చట్టం వచ్చినపుడు చాలా అనుమానాలు వుంటాయి. This is an extraordinary thing. I am making it very clear. నార్మల్ సిట్యువేషన్ వుండి, అంతా ప్రశాంతంగా వున్నపుడు ఇటువంటి చట్టం అక్కరలేదు. కొంత మంది ఆర్గనైజ్డ్‌గా అవుతున్నారు, సమాజాన్ని ఛాలెంజ్ చేస్తున్నారు, ఇబ్బంది పెడుతున్నారు. మనకు వున్న బౌండరీస్ వారికి లేవు. ఎక్కడో లండన్‌లో కూర్చుని హైదరాబాదులో ఆపరేట్ చేయవచ్చు, అమెరికాలో కూర్చుని ఇక్కడ ఆపరేట్ చేయవచ్చు, ముంబాయి, కలకత్తా, ఢిల్లీలో కూర్చుని ఇక్కడ వున్న వ్యక్తులను డిక్టేట్ చేయగలుగుతున్నారు. Things are there. I have certain examples with me. In the capital of Andhra Pradesh మన దగ్గర హైదరాబాదులో ఆ విధంగా జరిగిన సంఘటనలు చాలా వున్నాయి. కాబట్టి ఆ విధంగా స్లోగా వారు ఎక్స్‌టెండ్ అవుతున్నారు. ఈ పరిణామాలను మనం ఇదే విధంగా చూస్తూ వూరుకున్నట్లయితే, భవిష్యత్తులో వచ్చే జనరేషన్ మనల్ని తప్పనిసరిగా తప్పు పడుతుంది. You have not taken proper precautions నా గుడ్ ఫ్రెండ్ ఒవైసీగారు చెప్పారు. ముంబాయ్‌లో ఎనాక్ట్‌మెంట్ తీసుకొచ్చారని చెప్పారు. The situation is totally different. I totally agree with him. అక్కడ వున్న సిట్యువేషన్ ఎంత భయంకరంగా తయారయ్యాయంటే they are dictating terms. ఏ వ్యక్తి ఎట్లా చెయ్యాలనేది వారు డిక్టేట్ చేస్తున్నారు. కొన్ని రంగాలను క్యాప్చర్ చేస్తున్నారు. The film industry in Mombai is no more a free society there. ఏ యాక్టర్ ఎక్కడ పని చేయాలి, ఏ ప్రొడ్యూసర్ ఎవరికి ఎంత డబ్బు ఇవ్వాలి, ఎవరికి రైట్స్ అమ్మాలి, ఎక్కడ అమ్మాలి, ఎంతకు అమ్మాలి అనేది they are deciding. It is not a free society there. అలాగే బిజినెస్ మెన్ కూడా ఎక్కడ వ్యాపారం చేసుకోవాలి అనేది కూడా certain businesses they are acquiring. ఇది అమ్మాలి అంటే అమ్మాల్సిందే. లేకపోతే నిన్ను చంపేస్తామని అంటున్నారు, అలాగే చంపుతూనే వున్నారు.

ఆ విధమైన వాతావరణం అక్కడ డవలప్ అయిపోయింది. ఇటువంటి యాక్ట్స్ వున్నా కూడా వారు అక్కడ అటువంటి సిట్యువేషన్స్‌ను ఫేస్ చేయలేకపోతున్నారు. ఆ విధంగా మెల్లగా అక్కడ ఫోర్సెస్ బిల్డ్ అప్ అయిపోయి, అక్కడ వారు మెల్లగా బయట ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. ఆ విధంగా మనకు వున్న సిట్యువేషన్స్‌లో కొంత మనం జాగ్రత్త పడవలసిన అవసరం వుందనేది ప్రభుత్వం ఉద్దేశ్యం తప్ప ఇండివిడ్యువల్ ఫ్రీడమ్‌ను దెబ్బ తీయాలని కాని, కర్టెయిల్ చేయాలని కాని కాదు, మాకు ఆ అవసరం కూడా లేదు. What is the necessity for curtailing individual freedom? అని కూడా తెలియజేస్తున్నాను. పొలిటికల్ అపోనెంట్స్ కోసం తీసుకు రావలసిన అవసరం మాకు లేదు. ఈ రోజు ఈ పార్టీ కొత్తగా వచ్చిన పార్టీ కాదు. ఈ రోజు ఇది కొత్తగా వచ్చిన ప్రభుత్వం కాదు. We have got lot of experience in running the Government also. మనకు వున్న చరిత్రను చూసినట్లయితే, We are not new to the total politics. అపోనెంట్స్‌పై ఇన్‌టాలరెన్స్‌తో యాక్ట్ చేసే వ్యక్తులం కాదు. We have our own history. మాకు హిస్టరీ వుంది. కాంగ్రెస్ వారికి వున్నట్లుగా 100 సంవత్సరాల చరిత్ర, 40 సంవత్సరాల పరిపాలనలో వున్న ఒడిదుడుకులను మేము చూసి వుండక పోవచ్చు కాని we have our own history and everybody is watching in this country and in this State.

మేము ఎవరినైనా ప్రజాస్వామ్య యుతంగా ఎదుర్కొన్నామే తప్ప, ఏదో ఒక చట్టాన్ని తీసుకొచ్చి చట్టపరంగా ఎవరినో ఇబ్బంది పెట్టాలనే ఆలోచనే లేదు. అటువంటి ఆలోచన వచ్చిన నాడు మాకు మేమే రాజకీయంగా భూస్థాపితం అయిపోతాము తప్ప వేరే ఎవరి అవసరం కూడా లేదు కాబట్టి we ourselves will withdraw from the politics. ఆ విధంగా పొలిటికల్ అపోనెంట్స్‌ను చట్టాలను అడ్డం పెట్టుకుని ఏదో రకంగా ఇబ్బంది పెట్టవలసిన అవసరం ఏ నాడూ కూడా మాకు లేదని తెలియజేస్తున్నాను. అవతలి వ్యక్తులను పొలిటికల్‌గా ఎదుర్కున్నామే తప్ప, హింసాత్మక పద్ధతులను ఉపయోగించి, లేక ఇంకొక పద్ధతులలో మేము అపోనెంట్స్‌ను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన మాకు ఏనాడూ, ఎప్పుడూ లేదు.

అధ్యక్షా, చాలా ఎగ్జాంపుల్స్ వున్నాయి. ఇది ఏదో మైనారిటీలకు వ్యతిరేకమని నా గుడ్‌ఫ్రెండ్స్ చాలా మంది చెబుతున్నారు. నాకు ఎక్కడా కూడా అలా అనిపించడం లేదు. మహారాష్ట్రలో బిల్లును పెట్టి 2 ఇయర్స్ అయిపోతోంది. They have only registered nineteen cases till today. They are notorious cases. ఆ 19 కేసెస్ కూడా చాలా నోటోరియస్ కేసెస్, చాలా డ్రకోనియన్ కేసెస్‌కు, చాలా భయంకరమైన కేసెస్‌కు తప్ప, ఎక్కడా నార్మల్ లా కూడా పర్మిట్ చేయదు. ఎవరిని పడితే వారిని తీసుకుపోయి, వారి మీద కేసులు పెడతారని చెబుతున్నారు. పవర్ యాజిటేషన్ వంటి వాటిలో పార్టిసిపేట్ చేసిన వారిమీద కేసులు పెడుతున్నారంటే అది సరి కాదు. If you go through the definition itself the "continuing unlawful activity" means an activity prohibited by law for the time being in force which is a cognizable offence punishable with imprisonment of three years or more. It is clearly defined there.

ఎవరిని పడితే వారిపై పెట్టడానికి అవకాశం లేదు. ఒక నేరం చేసిన వ్యక్తి, నేర ప్రవృతి వున్న వ్యక్తి, కంటిన్యువస్‌గా నేరాలు చేసే వ్యక్తులు, ఆర్గనైజ్డ్‌గా ఏర్పడి, సొసైటీను ఛాలెంజ్ చేసే పరిస్థితులు ఏర్పడినపుడు, అటువంటి వ్యక్తులపైన ఈ చట్టాన్ని ఉపయోగించడం జరుగుతుంది తప్ప, ఎవరి మీద పడితే వారి మీద దీనిని ఉపయోగించడానికి లేదు.

ఆ విధంగా మీరు చాలా విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. చాలా డిటెయిల్స్‌లోకి వెళ్లారు కూడా. కాకపోతే మీరు అనుమానాలతో వున్నారు. కొత్త చట్టం వచ్చినపుడు నాచురల్‌గా అనుమానాలు వస్తాయి. ఒక ఎనాక్ట్‌మెంట్ తీసుకొస్తున్నారంటే చాలా అనుమానాలు వస్తాయి. ఇంప్లిమెంటేషన్‌లో ప్రాబ్లమ్స్ వస్తాయి. నేను 100% ఇప్పుడున్న చట్టాలన్నీ కరెక్ట్‌గా జరుగుతున్నాయని చెప్పను. ఉన్న చట్టాలు మిస్‌యూజ్ కావడం లేదని కూడా చెప్పడం లేదు. మెషినరీ మిస్‌యూజ్

చేయదలచుకున్నపుడు,  వారు ఏదో రకంగా మిస్‌యూజ్ చేస్తున్నారు.  మిస్‌యూజ్ చేసే వారికి చట్టమే అక్కర లేదు.  వారి పద్ధతులలో వారు పోతునే వున్నారు.

మీరు పోలీసు అనే  అథారిటీని, వారి పవర్స్ గురించి ఆలోచన చేస్తే, This is a creation of the State.   అది మన వింగ్.  కాబట్టి, ఒకవేళ మనం పొరపాటు చేస్తే, పనిష్ చేయడానికి నీ దగ్గర అధికారం వుంది.  నువ్వు నిస్సహాయుడవు అయిపోతే దానికి ఎవరూ చెప్పలేరు కాని, Still we have the power. We can control them. We have sufficient provisions. సఫిషియంట్ ప్రొవిజన్స్ వున్నాయి.  సి.సి.ఎ. రూల్స్ వున్నాయి, వారికి సర్వీస్ రూల్స్ వున్నాయి.  వాటితో మనం కంట్రోల్ చేయగలుగుతాము.  But where is the power with you to control criminals who murdered 40 people?  Still they are openly visible in the society now.
రా.11.40

ఆ విధంగా వారిని కంట్రోల్ చేసే పరిస్థితి లేనప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా విశ్వాసం ఉంటుంది. ఈ విషయం ఆలోచించాలి.   I can give three or four examples.  Mukhesh Yadav was in Uttar Pradesh.  He settled in Hyderabad.  For the last two years he was here.  He started kidnapping.   మీర్ హుస్సేన్ అలీఖాన్‌అనే వ్యక్తిని పట్టపగలు కిడ్నాప్ చేయడానికి ప్రయత్నం  చేశారు.  అమీర్‌పేట నివాసి.  వాకింగ్‌కి వెళితే   వారిని పట్టుకోవడానికి ఫైర్ ఆర్మ్స్ వాడారు.  తీసుకువెళ్లడానికి ప్రయత్నాలు జరిగాయి.  నిన్న కూడా అలా చేశారు.  ఒక అమ్మాయి వెళుతూ ఉంటే, ఆమెను తీసుకువెళ్లారు.  ఒక స్టూడెంట్‌ని కి డ్నాప్ చేశారు.  జహీరాబాద్‌లో పెట్టారు. వారు రు.5 కోట్లు డిమాండ్ చేశారు.  ఆ పరిస్థితి చాలా భయంకరంగా ఉంది.  ఆ విధంగా తీసుకువెళ్లి  రాన్సమ్      ఇవ్వండి, ఇస్తామని చెప్పారు.  రీసెంట్‌గా ఒక అమ్మాయిని ఉస్మానియా యూనివర్సిటి బెల్ట్‌లో కిడ్నాప్ చేశారు.  అదేవిధంగా బిజినెస్‌మ్యాన్‌ని కిడ్నాప్ చేశారు.  ఒక కోటి రూపాయలు లండన్‌లో పే చేయమని  ఫోన్ చేశారు.  ఇది హైదరాబాద్‌లో జరిగిన సంఘటన ఎక్కడో జరిగింది కాదు.  సుధాకర్‌రాయుడు, సినీయాక్టర్ అక్షయకుమార్‌గుప్త కేస్ అందరూ చూశారు.  ఈ విధంగా చూసినట్లయితే, చాలా కేసులు ఉన్నాయి.

ఈఆర్గనైజ్డ్ క్రిమినల్స్ ఎక్కడ ఉంటారోతెలియదు.  ఎక్కడో ఒక దగ్గర టెలిఫోన్ మీద ఒకరు ఆర్డర్ ఇస్తారు.  రెండవ వ్యక్తి కలెక్ట్ చేసుకోవాలి.  అతను బుక్ చేసుకోవడానికి  ఐపిసిలో ఏమి ప్రొవిషన్స్ ఉన్నాయి? ఎక్కడకి తీసుకువెళ్లగలరు.  ఎక్కడ బుక్ చేస్తాము.  ఇటువంటి దుర్మార్గమయిన పని చేసె వ్యక్తి ఎవిడెన్స్ ఆక్ట్ క్రిందకు వస్తాడా,ఏమిటి?  ఎవిడెన్స్ ఆక్ట్‌లో చూపగలము. కాబట్టి కొన్ని  ప్రత్యేకమయిన ప్రొవిషన్స్, ప్రత్యేకమయిన సిట్యుయేషన్‌లో కావలసిన అవసరం ఉంది.  ఇక మిస్‌యూజ్  చేయడం మొదలుపెడితే, ప్రస్తుతం ఉన్న ఆక్ట్‌లు , పవర్స్ చాలు.  మిస్‌యూజ్ చేయడం మొదలుపెడితే, అవి చాలు.  ఒక్కో సిట్యుయేషన్ ఆ విధంగా డెవలప్ అవుతుంది.  దానిని ఏ విధంగా కంట్రోల్ చేయాలని ఆలోచన చేయాలితప్ప మరొకటి కాదు.  ఆ విధంగా when we are in a free society we have to sacrifice certain things to curtail crime.

మనం ఒక భయంకరమయిన సమస్యను ఎదుర్కోవడానికి కొన్ని విధాలుగ, కొన్ని సమస్యల్లో  కఠినంగా ఉండవలసిన సంధర్భాలు ఏర్పడతాయి.  మిస్‌యూజ్ అయితే తప్పకుండా పని చేయవచ్చు.  వారిని సరిచేయవచ్చు.  ఈ రోజు ఎవరయినా బ రితెగించి మిస్‌యూజ్ చేస్తె, ఏ చట్టమూ అక్కరలేదు. దొరికే వరకు పొరపాట్లు చేయడం మొదలుపెడతారు.  దాని కోసం చట్టాలు వేచి ఉండవు.  ఆ విధంగా చేస్తున్న వ్యక్తులను అక్కడక్కడ చూస్తున్నాము, వారు మా దృష్టికి వస్తే వారిని కఠినంగా శిక్షించడం, చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.  ఆ విధంగా అన్నీ ఉన్నాయి.  దయచేసి వారిని వినమనండి. పరిస్థితిని ఒక్కసారి విన్నవించుకుంటున్నాను. వెంకటేశ్వర్లుగారు చాలా విషయాలు చెప్పారు.  ప్రాపర్టీ అఫెన్సెస్ మొదలయిన విషయాలు చెప్పారు.  నేను ఒప్పుకుంటున్నాను.  చాలా విషయాలలో ప్రజెంట్ లాస్‌లో  వారు ఉన్న కొన్ని ప్రొవిషన్స్ కోట్ చేశారు. నేను చెప్పిన ఎక్స్‌ట్రార్డినరి సిట్యుయెషన్‌లో ఏ లా కూడా అక్కడ రావడం లేదు.  ఆదుకోవడానికి లేదనేది నా ఆర్గ్యుమెంట్.

ఇంద్రసేనారెడ్డిగారు ఆక్ట్ విషయాలలో రెవ్యూ కమిటి గురించి మాట్లాడడం జరిగింది. రెవ్యూ కమిటిలో ప్రిన్సిపల్ సెక్రటరి, ట్యాపింగ్‌కి పర్మిషన్ ఇస్తారు. దానిని చీఫ్ సెక్రటరి వారందరూ కూర్చొని వెంటనే ఇచ్చిన 10 రోజుల లోపల రెవ్యూ చేయడానికి పర్మిషన్ ఉంది. అయినా తరువాత మళ్లీ ఇదే శాసనసభకు ఎందుకు ఇవ్వవలసి వచ్చిందనేది క్లియర్‌గా రికార్డెడ్‌గా రికార్డ్ చేయాలి. ఈ రికార్డ్ చేసిన తరువాత ట్యాపింగ్ పర్మిషన్ ఇచ్చిన తరువాత నెట్ రిజల్ట్ ఏమిటనేది శాసనసభకు తెలపాలి. ప్రతి సంవత్సరం వారు రిపోర్ట్‌ను ప్రొడ్యూజ్ చేయాలి. ఆ ప్రొవిషన్ కూడా ఇందులో పెట్టడం జరిగింది. ఒక్కసారి ట్రైబల్ ఆక్ట్ 1/70 దానికీ, దీనికి ఎక్కడా పొంతన లేదు. అది డీటైల్‌గా చదివితే దానికి ఉన్న అనుమానాలు పోతాయి. ఒవైసీగారు చాలా విషయాలు చెప్పారు. మైనారిటీల గురించి మాట్లాడారు. దీనిమూలంగా మైనారిటీలకు ఎఫెక్ట్ అవుతుందని అన్నారు. ఇక్కడ క్రిమినల్ అనే అతను మెజారిటి కానీ మైనారిటికాని అలా ఏమీ ఉండదు. రిలీజియన్‌కానీ, కమ్యూనటికాని ఏదీ ఉండదు. ఎవరయినా సరే, దాని ప్రకారంగానే ఒక వ్యక్తి అన్నదే ఇక్కడ. నేను ఒక్క మాట చెప్పదలచాను. ఇది మైనారిటీలకు అగైనెస్ట్‌గా పని చేస్తుందన్న పదం ఈ ఆక్ట్‌లో ఎక్కడ, ఏ ప్రొవిజన్ ద్వారా ఉన్నదో వారిని చెప్పమనండి. ఈ ఆక్ట్ అందరికి యూనిఫార్మ్‌గా వర్తిస్తుంది. ఎవరు పొరపాటు చేసినా, వారిని శిక్షించడానికి ఉంది. ఇది ఏ ఒక్కరికో చెందినదని కాదు. ఆ అనుమానం ఉండవలసిన అవసరం లేదు.

నర్సింహయ్యగారు ఇతరులు మాట్లాడారు. కామన్‌గా కొన్ని డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. ఇది కొత్త ఆక్ట్. కొన్ని అనుమానాలు వస్తాయి. అనుభవంలో ఏ విధంగా ఉంటుందో మాకు తెలియదు. మహారాష్ట్రలో కొంతవరకూ అనుభవంలో ఉంది. 19 కేసులు మాత్రమే చేశారు. మొన్ననే కర్ణాటకలో వారు ఈ బిల్లును పెట్టారు. అక్కడ వారు తీసుకువచ్చారు. మనం పెట్టాము. అనుభవం ఉంది. ఒక్కటే ఏమంటే, మెజారిటి మిత్రులంతా రకరకాల అభిప్రాయాలు తెలుపుతున్నారు. మనకు కావలసింది సన్‌సెట్‌లాగా తయారుచేద్దాము. Let this House discuss. Then same Bill....మనం కావాలంటే ఈ సమావేశాలు ముగిసేలోపు పెట్టుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఆ విధంగా అఫీషియల్ అమెండ్‌మెంట్ తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాము. కావాలంటే మూడు సంవత్సరాలో, నాలుగు సంవత్సరాలో పెట్టి చూద్దాము. చూసినతరువాత ఇదే హౌస్ దీని మీద చర్చించి, కావాలనుకుంటే ఏ విధంగా కావాలో ఆ విధంగా ఎక్స్‌టెండ్ చేసుకోవడానికి అవకాశం ఉంది.ఏవయినా ప్రొవిజన్స్ మిస్‌యూజ్ అయితే, చాలా ఇబ్బందులు ఏర్పడతాయి. లాప్సెస్ కావాలంటే ఆటోమెటిక్‌గా అలాంటి ప్రొవిజన్ పెట్టుకోవచ్చు. ఇందుకుగాను వారంతా సహకరించాలని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః హోమ్‌శాఖామాత్యులు దయచేసి గమనించాలని కోరుతున్నాను. గడచిన ఐదారు సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ వ్యవహరించిన తీరుచూస్తె, ఒక పద్ధతి ప్రకారంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలను ఎందువల్లనో, వారికి సంబంధించిన ఆయుధాలు మరొకటి లేకుండా చేసి, అవతలి ఫాక్షన్‌కి అప్పజెప్పి కనీసం 200 మంది కార్యకర్తలను చంపిన పరిస్థితి సరిగ్గా ఈ రాష్ట్రంలో ఉంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాచెర్లలో 8 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అదే విధంగా చంపడం జరిగింది. 3 రోజుల క్రిందట తాడిపత్రిలో ఒకచోట నిద్రిస్తున్న కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను ఇద్దరిని చంపడం జరిగింది. ఇటువంటి చరిత్రగల పోలీస్ వ్యవస్థ ఏ విధంగా ఈ చట్టాన్ని పూర్తిగా న్యాయబద్ధంగా అమలుపరుస్తుందనే విశ్వాసం వారికి ఉందా? నూటికి నూరు పాళ్లు వారికి వ్యతిరేకమయిన రాజకీయవాదులపై, వారి కుటుంబాలపై, వారు చేస్తున్న ఉద్యమాలపైన ఈ రాష్ట్రానికి సంబంధించిన మైనారిటివర్గాలకువ్యతిరేకంగా పని చేస్తుందితప్ప మరొకటి కాదు. దీని ద్వారా చాలా స్వీపింగ్ పవర్స్ పోలీసులకు ఇస్తున్నారు. ఇటువంటి స్వీపింగ్ చట్టం this is against basic freedom, Constitution and Criminal Procedure Code. నాకు తెలిసి ఎక్కడయినా కూడా బెయిల్‌కి వ్యతిరేకమయిన

చట్టం అంటే, ఇంతకన్నా డ్రకోనియన్ లా మరొకటి ఉండదని అంటున్నాను. నాకు తెలిసి టాడా రెవ్యూకమిటీలో అధికారులే కాకుండా రిటైర్డ్ హైకోర్ట్ జడ్జస్ ఉన్నారు. ఈ రెవ్యూలో కూడా అధికారులను పెడతామంటున్నారు. నూటికి నూరు పాళ్లూ ఫాసిస్ట్ చట్టం ఇది. ఈ చట్టాన్ని విత్‌డ్రా చేసుకుంటే మంచిది, లేకపోతే కనీసం సెలెక్ట్ కమిటీకి పంపించమనండి. Let some number of legislaltors sit over this Bill. Take the House into confidence. Take the MLAs into confidence and please at least send the Bill to the Select Committee. Please react. మంచి చెడ్డలు ఆలోచిస్తారు. లోటుపాట్లు సవరించడానికి ప్రయత్నం చేస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః నేను ఇంతకుముందు చెప్పాను. చట్టం మన అవసరానికి చేసుకుంటున్నాము. ఎవరి చేతులో అయితె ఉంటుందో వారి విచక్షణని బట్టి వారు ఏమిచేసినా ఈ ప్రభుత్వం సమర్థిస్తుందనే పరిస్థితి ఉంటుంది. ముందే ఆ రకమయిన పవర్స్ ఇవ్వకుండా ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో చెప్పాను.

రా. 11.50,

మీరేమో ప్రక్క రాష్ట్రాలలో ఈ రకంగా ఉందని అంటున్నారు. అక్కడ ఎక్కువ కేసులు రిజిస్టర్ కాలేదని అంటున్నారు. కాబట్టి రెవ్యూ చేయడానికి సెలక్టు కమిటీకి పంపించాలని మా పార్టీ తరపున రిక్వెస్టు చేస్తున్నాను. ఒకవేళ గవర్నమెంటు సెలక్టు కమిటీకి పంపించే ఉద్దేశం లేకపోతే, కనీసం వారు తెచ్చిన క్లాజు after sub clause (3), clause 1 " it shall remain in force for a period of five years. " 5 సంవత్సరాలని ఉంది. ఆ విధంగా 5 సంవత్సరాలు కాకుండా కనీసం 2 లేక 3 సంవత్సరాలకు పెట్టండి. దాని వల్ల మనకున్న ఎక్స్‌పీరియెన్సుతో రెవ్యూ చేసుకోవచ్చు. అప్పుడే ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చు. ఇదే హౌసులో ఎక్స్‌టెండ్ చేసుకోడానికి ఉంటుంది. కాబట్టి మా పార్టీ తరపున ప్రపోజల్ చేస్తున్నాను, కనీసం సెలక్టు కమిటీకి పంపించాలని, లేని పరిస్థితిలో నేను చెప్పినది యాక్సెప్ట్ చేస్తారని ఆశిస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Hon'ble Deputy Speaker sir, the Home Minister in his reply has mentioned about 2-3 names of criminals who have committed murders. We totally condemn any sort of criminal activity and I am not a devils advocate The reason for putting all the points before him is to know from the Hon'ble Minister for Home that these particular people who have committee 35 murders, extortions, kidnapping, are they not convicted due to weak law? Is it due to weak law in force or due to the inefficient and corrupt police force? He has to understand two aspects. If there is lacunae in the law or if the law is so weak then it is not going to help. There are two sides of the coin. Merely making of laws which are undemocratic, which will curtail the individual's freedom of expression, his liberty, his right to have fair trial, his right to know who is his witnesses are, his right to privacy etc., have to be looked into. Some people are committing murders but what is the police force doing?

Last year, the budget for the Home Department was Rs.1100 crores. How was that money spent? You cannot tackle these people. More over, if a criminal activity takes place, what is that police people are doing? Are they immediately arresting them or are the criminals on their own surrendering to the police? The Government is not making the case stronger and not telling about the sort of investigation the police is doing. Do you keep a tab on the development of those criminal cases on a day to day basis? The police people are not interacting with the public prosecutors properly. These sorts of aspects have to be looked into. The Government is saying that the criminals go to jails and come back even before they file the chargesheet. In such cases, the Government should vehemently oppose their bail applications quoting the relevant sections. The Government did not want to do that, they want to have narrow view. The Minister for Home thinks that by invoking such Acts the crime rate will come down, extortion will come down but it is not going to happen. The inefficiency, corruption has to be eradicated from the Police Department. It is a known fact that whosoever may be the Home Minister and whoever was the Home Minister has favoured his own caste in appointing Assistant Commissioners of Police or the Deputy Commissioners of Police. Can he stop that?

MR.DEPUTY SPEAKER: What is that do you want to say?

SRI ASADUDDIN OWAISI: This sort of favoritism has led to all sorts of inefficiencies. If you are unbiased, if you put efficient police officers at the right place then you will get the desired results.

MR.DEPUTY SPEAKER: He has already denied it.

SRI ASADUDDIN OWAISI: This is a very important Bill. I am trying to put forth my argument to make him understand the situation.

If there is a secret voting, I can categorically say that even the Home Minister will vote against this Bill because I have been associated with him for the last five years. The way he stands for any thing ...

(Interruptions)

When he stands up he is wavering, he is dithering. My submission to the Home Minister is that the right to know the names of witnesses is fundamental right under Section 206 of Cr.P.C. How are you going to intercept the electronic communication? How can the bail be denied? Kindly withdraw this Bill, if it is not possible then atleast refer it to the Select Committee. Let the Select Committee decide.

Lastly, the Home Minister has not clarified his position as to how long this will be there. He says that 3-4 years. Let him give a time frame. As far as our opinion is concerned that this Bill has to be withdrawn. More over, the past experience of ours clearly shows that these sorts of Acts were blatantly used against the minorities. You see the TADA cases, it can happen next time also.

(Interruptions)

In the name of fundamentalists, in the name of extremists this Act can be invoked. I request the Home Minister to withdraw the Bill since there are enough provisions to deal with all these criminals. We are one with you in stopping criminal activities but we are totally against such sort of Bills, which will curb the fundamental rights of Indian citizens. These rights are not given by you but are given by the Constitution of India.

శ్రీ నోముల నర్సింహయ్య ః– అధ్యక్షా, నేను రెండు మూడు విషయాలే అడుగుతాను. మినిస్టరు గారు ఇప్పుడే ఇబ్బంది పడిపోతున్నారు. నేను ఇంతకు ముందు కేటగారికల్‌గా చెప్పాను ఐపిసిలో ఉన్న సెక్షన్సు గురించి. మీరు ఈ ఆర్గనైజ్డ్ క్రైమ్సును కర్బ్ చేయడంలో మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? మరొక విషయం . The burden of proof lies on the accused. ఇన్ కెమేరా అంటున్నారు. రహస్య విచారణ అంటున్నారు. అన్నీ గోప్యంగా ఉంచి, బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ ఎట్లా ఉంచుతారు? మరి ఏ రకంగా దీనిని ఆలోచిస్తున్నారు?

బెయిల్ గురించి రెస్ట్రిక్ట్ చేయడం అనేది ఫండమెంటల్ రైట్‌ని కర్బ్ చేయడం కాదా? రాజ్యాంగపరమైన హక్కును వయొలేట్ చేయడం కాదా?

ల్యాండ్ గ్రాబింగ్ అంటున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ గూండాలు చేస్తున్నారు, కొంతమంది పొలిటిషియన్స్ చేస్తున్నారు. ఉద్యమకారులు భూమి ప్రధానమైన ఆర్గాన్ కాబట్టి ఇవ్వాలంటున్నారు. There is no definition. మరి ఏ రకంగా గ్రాబింగ్ కోసం అడుగుతున్నారు? పేద ప్రజలు భూమి దున్నడం కోసం, సేద్యం కోసం భూమిని తీసుకుంటున్నారు.

ఇప్పుడున్న పరిస్థితులలో మంత్రి గారు చెబుతున్నారు, రాజకీయ నాయకులకు గాని, ఇతరులకు గాని మేము వ్యతిరేకం కాదని, నైతిక విలువలు మాకూ ఉన్నాయని అంటున్నారు. మరి ఆ మాట బిల్లు ఇంట్రడక్షనులో ఉండాలి. అందుకని మోటివేషను చూడాలి. ఇప్పటివరకూ ఇటువంటి చట్టం లేదు. మనం రక్షించబడుతున్నాం, మనకు నలుగురు గన్‌మెన్ ఉన్నారు, ఈ అరాచకానికి కారణం బిల్లు లేకపోవడమే అంటే ఎలా? We are lawmakers. We are sitting here and making laws. చట్టంలో లొసుగులు మనమే చేశాం. ఇది ఆలోచించండి. దీనికి కారణం పాలకులే. దీనికి వివరణ ఇవ్వాలి. కాబట్టి ప్రస్తుతానికి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలి.

చివరగా చెప్పేది, బాంబే, కర్ణాటక రాష్ట్రాలలో ఇది లేదు. మనకంటే వారు అన్ని రకాలా ముందుకు పోతున్నారు. The Government is meant for some principles. కాబట్టి ప్రస్తుతానికి బిల్లును విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను.
రా. 12.00

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :– అధ్యక్షా, గౌరవ అపోజిషన్ లీడరు గారు పోలీసులు మిస్‌యూజ్ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కర్సును టార్గెట్ చేశారని కొన్ని చెప్పారు. ఆ డిబేట్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు. He knows it very well. చాలాసార్లు ఇక్కడ డిబేట్ చేశాము. ఒకరిని ఒకరు కొన్ని ప్రాంతాలలో చంపుకోవడం, ఏవోచేయడం, పొలిటకల్ థియరీస్ ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో రాజకీయ కార్యకలాపాలు ఉన్నాయి. ఏ విధంగా ఎక్స్‌టార్షన్సు జరుగుతున్నాయి, కొందరు కాంట్రాక్టర్సును, ఆఫీసర్సును ఏ విధంగా బెదిరిస్తున్నారు? చాలా ఉన్నాయి ఎగ్జాంపుల్స్. It is no way concerned to it. పొలిటికల్ వర్కర్సు కోసం, మిస్యూజ్ ఆఫ్ పోలీస్ ఫోర్సు కోసం ఈ బిల్లు కాదు. It is no way concerned to it.

అదే విధంగా ఇంద్రసేనారెడ్డి గారు సెలక్టు కమిటీకి పంపాలన్నారు. వీరూ అన్నారు. ఒవైసీ గారు మాట్లాడుతూ పోలీసు డిపార్టుమెంటు గురించి చెప్పారు. కరప్షన్ ఎకౌంటబిలిటీని కూడా చెప్పారు. మీరు చూస్తున్నారు. గత ఏడాది, ఏడాదిన్నర కాలంలో చాలా రిఫారమ్సు తీసుకు రావడానికి ప్రభుత్వపరంగా చేస్తున్నాము. పోలీసు ఫోర్సు నీట్‌గా ఉందని, ఇంతకంటే మంచి ఫోర్సు లేదని చెప్పడం లేదు. Definitely, there are problems. ప్రజల వద్దకు తీసుకుపోవాలి. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టాలి. ఆ విధంగా చాలా విషయాలు చేయడం జరుగుతోంది. ఆ విధంగా రిఫారమ్సు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. అందుకే మైత్రీ సంఘాలను, సన్నిహిత కార్యక్రమాలను పెట్టాము. ఈ సందర్భంగా చేయాల్సింది చాలా ఉంది. పోలీసులకు టోటల్‌గా ఎకౌంటబిలిటీ తీసుకురావాలన్నదానితో మీతో నేను ఏకీభవిస్తున్నాను. నెక్స్టు యాక్టులో కొన్ని అనుకుంటున్నాము, పోలీసు గ్రీవెన్సెస్ సెల్ అథారిటీ క్రియేట్ చేయాలని. అవుటాఫ్ డిపార్టుమెంటు ఇండిపెండెంట్ అథారిటీని పెట్టి, రెవ్యూ చేసి, ప్రపోజల్ తీసుకురావాలనుకుంటున్నాము. We want to make them accountable. కొన్ని ఇబ్బందులు, సమస్యలు, ఇన్‌డిసిప్లిన్ అక్కడక్కడ ఉంది. అయితే ఒక విషయం. పోలీసు ఫోర్సు లేకుండా డిపార్టుమెంటు లేకుండా ఏ దేశమైనా ఎక్కడైనా ఉందా? Let me know one example. It is a reality. డిపార్టుమెంటులో సమస్యలున్నాయి. వాటిని పరిష్కారం చేసుకోవాలి, రిఫారమ్సు చేసుకోవాలే తప్ప పూర్తిగా వీరిని నమ్మడానికి వీలు లేదని అంటే ఎట్లా? పోలీసుల డ్యూటీ రెండవ వ్యక్తి చేసుకునేది కాదు. Only the police have to discharge specific duties. యంత్రాంగంలో పొరబాటు ఉంటే సరిదిద్దుకోవాలే తప్ప, ఏ మాత్రం నమ్మకూడదని, అధికారం ఇవ్వకూడదని అంటే ఎట్లా? పనిచేసే వ్యక్తులకు మీరు సజెషన్సు ఇవ్వాలి. కనుక let us reform it. సమస్యలుంటే పరిష్కరించుకోడానికి ప్రయత్నం చేద్దాం. పనిష్మెంట్సు ఇచ్చాము. ఛేంజెస్ ఏ విధంగా చేయాలో వాటి గురించి ఆలోచన చేయాలి తప్ప, స్పెసిఫిక్‌గా ఒక పర్పస్ కోసం ఏర్పడ్డ వింగ్‌ను టోటల్‌గా ట్రస్ట్ చేయకపోవడం భావ్యం కాదు. కాబట్టి దయచేసి ఈ బిల్లును పాస్ చేయాలని మరొకసారి అందరినీ రిక్వెస్టు చేసుకుంటూ, అవసరమైతే మళ్లీ ఈ హౌసులో డిస్కస్ చేద్దాము. కావాలంటే I will bring an official amendment to make this law for three years. After three years this House can discuss it. కావాలంటే ఎక్స్‌టెండ్ చేసుకుందాం. మిస్‌యూజ్

అయిందనుకుంటే we will forget about the Bill. ఆ విధంగా మీరు పెట్టండి 3 సంవత్సరాలని. తర్వాత రీ ఇంట్రడ్యూస్ చేయాలంటే చేద్దాము. అవసరం లేదని let us think about it. కాబట్టి పాస్ చేయాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, for record sake, let me clarify. మొత్తం పోలీసు డిపార్టుమెంట్ అంతా పనికిరానిదని నేను అన లేదు. సిన్సియర్ పోలీసు ఆఫీసర్సును, ఆనెస్ట్ ఆఫీసర్సును, ఎకౌంటబిలిటీ ఉన్న ఆఫీసర్సును ఎక్కడా పనికిరాని విధంగా వాడుకుంటున్నారని, ఆ విధంగా పోస్టింగ్సు ఇస్తున్నారని, కేవలం అధికారుల అడుగులకు మడుగులొత్తే ప్లేసుల్లో వేసుకుంటున్నారని అన్నాము. అన్ని రకాలుగానూ పనికిమాలిన పనులు చేయించుకుంటున్నారు. రికార్డ్ సేక్ క్లారిఫికేషను ఇవ్వవలసి వచ్చింది.

ఏది ఏమయినా ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం '' తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు '' అన్నట్టు, ఈ చట్టాన్ని తీసుకురావలసిందేనని అంటున్నారు. ఇది చీకటి చట్టం. ఇప్పుడు టైము అర్ధరాత్రి 12.06 గంటలు. అలనాడు 1947 ఆగస్టు 15 నాడు మహాత్మాగాంధి అర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు గానీ, ఈనాడు మటుకు అర్ధరాత్రి ప్రజాసామ్యం పూర్తిగా హత్య గావించబడుతోంది. చాలా అన్యాయమైన పరిస్థితి ఇది. ఇటువంటి చట్టాన్ని పాస్ చేసుకుంటున్న ఈ సభలో మేము ఉండటం మంచిది కాదని, మేము సభ నుంచి వాకవుట్ చేస్తున్నాము. మేము వాకవుట్ చేశాక ఈ చట్టాన్ని పాస్ చేసుకోమని కోరుతూ కనీసం మాకు please give us relief to go out of the House. We are staging a walk out.

(The Members from Congress Party staged a walk out)

SRI ASADUDDIN OWAISI: Deputy Speaker sir, before I register my protest, I would like to clarify that the Hon'ble Home Minister has wrongly assumed that we have completely blamed the police force. I would like to remind him about the words I have used. I had only said that the efficient officers had to be given important postings but it is not happening because of showing favoritism. As far as this Bill is concerned, if it is passed the State will turn into a policeraj and will drive away whatever minorities are left with you.

(Interruptions)

This Act will deny the fundamental right of expression, right of privacy, right to have a free trial. In view of this, I once again request the Minister for Home to withdraw it. I want to remind him that this Government has fallen into the trap of Union Home Ministry because they could not get the Prevention of Terrorist Act passed in Parliament but this Government is getting it here. As protest, my party is staging a walk out. We do not want to become a party to an undemocratic Act.

(The Members belonging to M.I.M. Party staged a walk out)

ఉ.0.10

శ్రీ గుమ్మడి నరసయ్య :అధ్యక్షా, రాజు తల్చుకొంటే దెబ్బలకు కొదవలేదు అన్నట్టుగా ఎంత ప్రమాదకరమైనటువంటి పరిస్థితి ఈ బిల్లులో ఇమిడి ఉందో తెలుసు. ఇంతకు ముందే దీనికి సంబంధించిన ఇషయాలను వివరించినా మెజారిటీ ఉంది కదా అని ఈ బిల్లును ఆమోదించడానికి ప్రయత్నం చేస్తున్నారు. చాలా బాధకరమైనటువంటిది. ఈ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మా పార్టీ తరుపున వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీ గుమ్మడి నరసయ్య సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ నోముల నరసింహయ్య:అధ్యక్షా, హోం మంత్రిగారు పోలీస్ ఆఫీసర్సులో మంచి వారు ఉన్నారు,కాబట్టే ఈ మేరకైనా ఉండగల్గుతున్నామని చెప్పారు. కాని మంచి వాళ్లను మంచి పోస్టులలో ఇవ్వడం జరగడం లేదు. ఇంతకు ముందే ఎసిబి వారు కరప్షన్‌కు సంబంధించి ఎన్నో రిపోర్ట్సు ఇచ్చారు. నిజాయితీగా వాళ్లు ఇచ్చిన రిపోర్ట్సును అమలు చేయడం లేదు. కష్టపడి పనిచేసే వాళ్ల గురించి పట్టించుకోవడం లేదు. భ్రష్టు పట్టించిన వాళ్లను భ్రష్టుపటించే వాళ్లకు మాత్రమే తాళం చేతులు ఇచ్చినట్లు ఉన్నది. దొంగలకు తాళం చేతులు ఇచ్చే విధానం వద్దు అని చెప్పాము. పూర్తిగా వ్యవస్థను ప్రక్షాళన చేయాలనే దానికి అడగాలి కాని ప్రభుత్వం ఆలోచించి ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించమంటున్నాము. ఒక వైపు ఫండ్లీగా ఉండడం కోసం అని మైత్రీ సంఘాలు అంటున్నారు. అవి జరగడం లేదని చెప్పాము. ప్రస్తుతం ఉన్న ఐపిసికి సంబంధించిన సెక్షన్సు ఎందుకు సరిపోలేదో చెప్పమన్నాము. అవి ఎక్కడ ఫైల్యూరు అయినాయో చెప్పమన్నాము. నిజాయితీ విచారణ జరిగిన దగ్గర అవి అన్నీ సరిపోతున్నాయి. నిజాయితీ విచారణ జరగకుండా అడ్డుపడిన దగ్గర మాత్రం ఇది జరిగింది. ఈ చట్టం అవసరాలను చెప్పమన్నాము. ఉన్న చట్టాలను సరిచేసుకొన్నట్లుగా లేదు. మాకు బ్రూటల్ మెజారిటీ వుంది మేము అయితే ఈ బిల్లు పాస్ చేసుకోగలమని అంటే మీకు కూడా చరిత్ర అనేది వుంటుంది అనేది ఆలోచించండి. మీ చరిత్రను మీరు మరొకసారి ఆలోచించుకోమని చెబుతున్నాను. ఈ దేశంలో ఈ చట్టం రెండు రాష్ట్రాలలోనే ఉన్నదని చెప్పి మీకు నిజాయితీ వుందని అనుకొంటే దీనిని విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉన్నది. మనకు ఉన్నటువంటి చట్టాలు సరిపోతున్నాయి అని చెప్పినా వినడం లేదు. మేము నిరశిస్తూ సిపిఐ(ఎం) పార్టీ పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Control of Organised Crime Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That in item (d) of sub-clause (1) of Clause 2 for "actively" substitute "activity"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That in item (d) of sub-clause (1) of Clause 2 for "actively" substitute "activity"

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 2, as amended, was added to the Bill.

**CLAUSE 3**

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That in sub clause (1) (ii) of Clause 3 for "extended" substitute "extend" and

"That in sub clause (2) of Clause 3 for "then" substitute "than"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That in sub clause (1) (ii) of Clause 3 for "extended" substitute "extend" and

"That in sub clause (2) of Clause 3 for "then" substitute "than"

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 3, as amended, do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clause 3, as amended, was added to the Bill.

**CLAUSES 4 TO 15**

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clauses 4 to 15 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 4 to 15 were added to the Bill.

**CLAUSE 16**

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That in sub-clause (e) (ii) of Clause 16 for "Ordinance" substitute "Act".

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That in sub-clause (e) (ii) of Clause 16 for "Ordinance" substitute "Act".

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 16, as amended, do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 16, as amended, was added to the Bill.

**CLAUSES 17 TO 20**

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clauses 17 to 20 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 17 to 20 were added to the Bill.

**CLAUSE 21**

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That in sub-clause (1) of Clause 21 for "ocognizable caseo" substitute "cognizable case".

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That in sub-clause (1) of Clause 21 for "ocognizable caseo" substitute "cognizable case".

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 21, as amended, do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clause 21, as amended, was added to the Bill.

**CLAUSES 22 TO 29**

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clauses 22 to 29 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 22 to 29 were added to the bill.

**CLAUSE - 1**

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That for sub-clause (3) of Clause 1 substitute "(3) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint", and

"That after sub clause (3) of Clause 1 add " sub clause (4), it shall remain in force for a period of three years from the date of coming into force"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That for sub-clause (3) of Clause 1 substitute "(3) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint", and

"That after sub clause (3) of Clause 1 add " sub clause (4), it shall remain in force for a period of three years from the date of coming into force"

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 1, as amended, was added to the bill.

**ENACTING FORMULA AND LONG TITLE**

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Enacting Formula and Long Title were added to the Bill.

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That the Andhra Pradesh Control of Organised Crime Bill, 2001 be passed"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Control of Organised Crime Bill, 2001 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR. DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again at 8.30 a.m. to-day.

(Then the House adjourned at 12.18 a.m. to meet again at 8.30 a.m. on the same day.)

---